ఆదివారం 7-5-2023



'స్వచ్ఛమైన రక్షిత జలాలను అందిస్తేనే గోండు, చెంచు, ఆదివాసి గిరిజనులు ఆరోగ్యంగా ఉంటారు.'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 | సంచిక: 45

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

NEET లాంగ్‌టర్మ్ శిక్షణలో సరికొత్త విప్లవం

NEET పరీక్ష వ్రాస్తున్న విద్యార్థులకు Best of Luck

శ్రీచైతన్య 'వైద్య-2024'



Infinity Learn

ఇక కఠినమైన ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రశ్నలపై యుద్ధం చేద్దాం రండి!

దేశవ్యాప్తంగా విస్తరించివున్న శ్రీచైతన్య విద్యాసంస్థల్లోని మేధావులైన అధ్యాపకులు, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌లైన ప్రొఫెసర్లు, Research & Analysis Wing నిరంతర మేధోమథనం ద్వారా సృష్టించిన సరికొత్త ప్రోగ్రామే ఈ శ్రీచైతన్య 'వైద్య-2024' లాంగ్‌టర్మ్ ప్రోగ్రామ్

Sri Chaitanya 'Vaidyah-2024' ప్రోగ్రామ్ ప్రత్యేకతలు

- Long-Term Programలో మొదటి 3 నెలలు Physics, Chemistry లపై Special focus
- Physics, Chemistryలో numerical solving abilities increase చేయడం కోసం 25 conceptual tests
- NEET Long-Term first phaseలో critical chapters పై deep focus
- NEET preparation లో ప్రతి విద్యార్థి 4 subjects కలిపి Total 23,347 questions practice చేస్తారు
- Internal NEET model exams లో ప్రతి విద్యార్థి 30 weekend tests, 6 unit tests, 15 model tests, 5 part test, 15 grand test, Total 71 tests ద్వారా speed, accuracy తో NEET final examకు ready అవుతారు
- ప్రతి NEET practice tests అనంతరం error analysis ఉంటుంది. తద్వారా further examలో similar questions అడిగితే విద్యార్థులు mistakes చెయ్యరు
- Expert NEET faculty తో Physics 480, Chemistry 480, Botany 250
- Zoology 250, Total 1460 periods Teaching

NEET 2022 Results

All India Open Category 5 RANK — E. SIDHARTH RAO, Appl. No.: 220410343140

All India Open Category 7 RANK — ARPIT NARANG, Appl. No.: 220410854064

All India Open Category 8 RANK — KRISHNA S R, Appl. No.: 220410005635

NEET -2022 ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 10 లోపు 3 టాప్ 100 లోపు 16 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యవే

17 RANK — SHUBA KAUSHIK
25 RANK — G. Harsha Vardhan Naidu
27 RANK — RISHIT AGARWAL
37 RANK — Lakshmi Charitha
41 RANK — K. Jeevan Kumar Reddy
50 RANK — VURUM AADHITHI
52 RANK — C. Yashaswini Sree
53 RANK — SPARSH CHAUDHARY
56 RANK — Sevita Laasya Vayyeti
69 RANK — Raghavan Guptha
75 RANK — Jadhav Varad Vaibhav
76 RANK — PRANEETH GANJI
96 RANK — B. Vishal Balamurugan

ఆలిండియా ఓపెన్ కేటగిరీ 100 లోపు 16 ర్యాంకులు

ఆలిండియా ఆల్ కేటగిరీ 100 లోపు 69 ర్యాంకులు

ఆలిండియా ఓపెన్ కేటగిరీ 1000 లోపు 82 ర్యాంకులు

ఆలిండియా ఆల్ కేటగిరీ 1000 లోపు 336 ర్యాంకులు

మెడికల్ సీట్స్ సాధించిన 8631 శ్రీచైతన్య విద్యార్థులు

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 3 సంవత్సరాలుగా సాధిస్తున్న ఈ టాప్ 10 లోపు ర్యాంకులే శ్రీచైతన్య ఆధిపత్యానికి నిదర్శనం

2021 Results — ALL-INDIA RANK OPEN CATEGORY: 715/720 — 5, 715/720 — 5, 715/720 — 5

2020 Results — ALL-INDIA RANK OPEN CATEGORY: 720/720 — 1, 715/720 — 3, 715/720 — 6

Sri Chaitanya Vaidyah NEET LONG-TERM 2024 అడ్మిషన్ల కొరకు సంప్రదించండి

VIJAYAWADA: GOSALA GIRLS- 9154128533, 9177954222 | GOSALA BOYS- 8309191128, 9912488394 | INDRA TOWERS- 8142566888, 9849488444 | SARASWATHI & MYTHREYEE - 9347536644, 9100493334 | SARADA NILAYAM - 9885312225, 9347536644 | **VISAKHAPATNAM:** Day Scholar Asilmetta: 9177524187, 7702704074 | Gajuwaka: 9908953988, 9177643514 | Kurmannapalem : 7989249344, 9848375896 | N.A.D : 9177209834, 9177640998 | Srikakulam : 9248781132, 9177533646 | **KAKINADA:** 9963445333, 9849581001 | **RAJAHMUNDRY:** 9177214815, 9177665465 | **GUNTUR:** 9912864435, 9177503518, 9177559606, 9704344666 | **NELLORE:** 9100091642, 9951327125 | **TIRUPATHI:** 9100091651, 9100503910, 9154935062, 9493222381 | **KURNOOL:** 9515953399, 9100092933 | **ANANTHAPUR:** 9177066584, 9704718999 |

Scan the QR code for offer on NEET Courses

Knowledge Hub NEET | IIT-JEE | FOUNDATION | Sri Chaitanya Educational Institutions


NEET 2024 COACHING CENTERS

www.srichaitanyaknowledgehub.com
KUKATPALLY : 91774 44352 | DILSUKHNAGAR : 91774 44326
AMEERPET: 91774 44350 | HIMAYATNAGAR : 91774 44341
KONDAPUR : 95151 11428 | KARKHANA : 91774 44837
VISAKHAPATNAM: 91774 44307 | 95151 11047

శ్రీచైతన్య విద్యాసంస్థలు

For more details & registration: 040-66 06 06 06 | www.srichaitanya.net

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం
వెల: ₹ 7.00
సంపుటి: 16
సంచిక: 45


'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు'

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



చెన్నై ధమాకా
సొంతగడ్డపై శనివారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌ను ఓడించింది. పతిరణ 3 వికెట్లతో, కాన్వే 44 పరుగులతో సత్తా చాటారు.
- వివరాలు 12లో



ఢిల్లీ ధనాధన్
ఐపీఎల్ మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై ఢిల్లీ క్యాపిటల్స్ మెరుపు విజయం సాధించింది. 183 పరుగుల లక్ష్యాన్ని 16.4 ఓవర్లలోనే ఛేదించింది. సాల్ట్ 87 పరుగులతో విజృంభించాడు.
- వివరాలు 12లో




'గరీబీ హఠావో' పెద్ద కుంభకోణం
కాంగ్రెస్ 50 ఏళ్ల క్రితం ఇచ్చిన గరీబీ హఠావో హామీ చరిత్రలోనే అతిపెద్ద కుంభకోణమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు.
వివరాలు 6లో ▸



ఖర్గే హత్యకు కుట్ర?
ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను హత్య చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందంటూ కాంగ్రెస్ ఓ 'ఆడియో' క్లిప్ విడుదల చేసింది.
వివరాలు 6లో ▸



బైడెన్ సర్కార్‌లో నీరా టాండన్
అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఇండియన్ అమెరికన్ నీరా టాండన్‌ను దేశీయ విధాన సలహాదారుగా నియమించారు.
వివరాలు 6లో ▸



ఫలించిన 80 ఏళ్ల పోరాటం
బ్రిటిష్ పాలకుల నాటి ఆస్తి వివాదంలో బాధిత కుటుంబం 80 ఏళ్ల పాటు చేసిన పోరాటం బాంబే హైకోర్టులో పరిష్కారమయ్యింది.
వివరాలు 6లో ▸

అన్నదాతకు భరోసా

అకాల వర్షాలు.. క్రియాశీలకంగా ప్రభుత్వ స్పందన

- రైతులను ఆదుకోవాలంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశం
- ప్రచారానికి దూరంగా, పనికి ప్రాధాన్యత
- జిల్లాకొక సీనియర్ ఐఏఎస్ అధికారి నియామకం
- ఇదివరకెన్నడూ లేని విధంగా గన్నీ సంచులు, లేబర్, రవాణా చార్జీలకు నిధులు విడుదల
- మూడు రోజులుగా జిల్లాల్లో ప్రత్యేక అధికారుల మకాం
- రంగంలోకి అధికారులు, శాస్త్రవేత్తల బృందాలు
- పంటకు నష్టం వాటిల్లకుండా చర్యలు.. తేమ, నూక శాతం తగ్గించేలా సూచనలు, సలహాలు
- తడిసిన ధాన్యం ఆఫ్‌లైన్‌లోనే కొనుగోలు.. ఇప్పటికే కొన్నది 6.18 లక్షల టన్నులు
- మొక్క జొన్న కొనుగోలుకు 3,330 కేంద్రాల ఏర్పాటు
- ఈ వాస్తవాలను మరుగుపరుస్తూ చంద్రబాబు రాజకీయం


బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని కొత్తపేటలో ధాన్యం బస్తాలను తరలిస్తున్న అధికారులు

సాక్షి, అమరావతి: కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చే వేళ కురుస్తున్న అకాల వర్షాలతో అన్నదాతలు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం క్రియాశీలకంగా వ్యవహరిస్తూ అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎక్కడికక్కడ ప్రత్యేక అధికారులు, స్థానిక అధికారులు రంగంలోకి దిగారు. ప్రచారానికి దూరంగా, పనికి ప్రాధాన్యత ఇస్తూ చేపట్టాల్సిన చర్యలన్నీ వెనువెంటనే తీసుకుంటూ ధాన్యం కొనుగోలుకు ఉపక్రమించి, రైతులకు భరోసా కల్పిస్తున్నారు. ఇదివరకెన్నడూ లేని విధంగా కనీస మద్దతు ధర కల్పించడమే కాకుండా ప్రభుత్వమే గన్నీ సంచులు, లేబర్, రవాణా చార్జీల కోసం
మిగతా 2వ పేజీలో ▶

వేగంగా స్పందించి కొన్నారు



"నేను 4 ఎకరాల్లో వరి సాగు చేశాను. ఎకరానికి 45 బస్తాల దిగుబడి వచ్చింది. అకాల వర్షాలు భయపెట్టాయి. ధాన్యం తడిసిపోయి 48 గంటలు దాటకుండానే ప్రభుత్వం ఆర్బీకే ద్వారా కొనుగోలు చేసింది. 75 కిలోల బస్తాకు రూ.1,530 చొప్పున ఇచ్చారు. 6 రోజుల్లోనే బ్యాంకు ఖాతాలో నగదు జమ చేశారు. ప్రభుత్వం ఇంత వేగంగా స్పందించడం ఎన్నడూ చూడలేదు. – కుసుమ శివప్రసాద్, ఈదరాడ, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

ఆర్చిబిషప్ ఆఫ్ కాంటర్‌బరీ సమక్షంలో వెస్ట్ మినిస్టర్ అబేలో పట్టాభిషిక్తుడవుతున్న చార్లెస్ 3



అంగరంగ వైభవంగా..
చార్లెస్ పట్టాభిషేకం

40వ రాజుగా ప్రమాణ స్వీకారం

- 2,200 మందికి పైగా ప్రముఖుల సమక్షంలో కార్యక్రమం
- భారత్ నుంచి హాజరైన ఉపరాష్ట్రపతి దంపతులు
- కార్యక్రమంలో హిందూ, ముస్లిం మత ప్రతినిధులు
- దూరదూరంగా చార్లెస్ రెండో కుమారుడు హ్యారీ

రవి అస్తమించినా అలనాటి రాజ వైభవానికి, అట్టహాసాలకు, ఆడంబరానికి మాత్రం ఏ లోటు లేని రీతిలో బ్రిటన్ రాజ సింహాసనంపై చార్లెస్ 3 కొలువుదీరారు. వెయ్యేళ్లకు పైగా కొనసాగుతున్న సంస్కృతీ సంప్రదాయాల ప్రకారం బ్రిటన్ 40వ రాజుగా పట్టాభిషిక్తుడయ్యారు. వివిధ దేశాల అధినేతల సమక్షంలో లాంఛనంగా కిరీట ధారణ చేశారు. లేటు వయసులో సింహాసనాన్ని అధిష్టించిన రికార్డును చార్లెస్ సొంతం చేసుకున్నారు.
- వివరాలు 2లో

న్యూస్‌రీల్

50 మంది డీఎస్పీల బదిలీ



రాష్ట్రంలో మొత్తం 50 మంది డీఎస్పీలను పోలీసు శాఖ శనివారం బదిలీ చేసింది. ఈ మేరకు డీజీపీ కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.
వివరాలు 14లో ▸

2 నెలల్లో 2 వేల ఐటీ ఉద్యోగాలు



ఐటీ దిగ్గజ కంపెనీలు తమ కార్యకలాపాలను విశాఖకు విస్తరిస్తుండటంతో నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. వచ్చే 2 నెలల్లో కనీసం 2 వేల మంది ఐటీ నిపుణులు అవసరమవుతారన్న అంచనా మేరకు ఏపీఎస్ఎస్‌డీసీ, ఐటాప్‌తో కలిసి శిక్షణ ఇచ్చేందుకు ఐటీ శాఖ ఏర్పాట్లు చేస్తోంది.
వివరాలు 5లో ▸

బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం



బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని.. ఇది ఈ నెల 8వ తేదీకి అల్పపీడనంగా.. ఆ తర్వాత వాయుగుండంగా, 9వ తేదీకి తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.
వివరాలు 3లో ▸

ఆ కంపెనీల్లో విజిలెన్స్ తనిఖీలు చేయొచ్చు



రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పరిధిపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే, పన్ను ఎగవేతకు పాల్పడే వ్యాపార సంస్థలు, కంపెనీల్లో తనిఖీ చేసే అధికారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఉందని తీర్పునిచ్చింది.
వివరాలు 5లో ▸

టెన్త్ ఫలితాల్లో.. తిరుగులేని 'మన్యం'

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 72.26 శాతం ఉత్తీర్ణత

- గతేడాది కంటే 5% పెరిగిన ఫలితాలు
- బాలికలు 75.38%, బాలురు 69.27% పాస్
- 87.47 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా టాప్.. 60.39 శాతంతో చివరి స్థానంలో నంద్యాల
- 933 పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత
- ఇంగ్లిష్ మీడియంలో 80.80 శాతం ఉత్తీర్ణత.. 'డిజిటల్' విధానంలో పరీక్షలు రాసిన ఆరుగురూ పాస్
- ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులకు ప్రోత్సాహం
- 4 రోజుల్లో వెబ్‌సైట్‌లో మార్కుల జాబితా
- నేటి నుంచి సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపు ప్రక్రియ.. జూన్ 2 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు
- ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- ఫలితాల విడుదల కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ


పదో తరగతి ఫలితాలను విడుదల చేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ. చిత్రంలో అధికారులు

సాక్షి, అమరావతి: టెన్త్ ఫలితాల్లో ఈ ఏడాది పార్వతీపురం మన్యం జిల్లా తిరుగులేని ఫలితాలు సాధించింది. 87.47 శాతం ఉత్తీర్ణతతో ఈ జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. 60.39 శాతం ఫలితాలతో నంద్యాల జిల్లా చివరి స్థానం దక్కించుకుంది. అలాగే, ఈ ఫలితాల్లో బాలుర కంటే బాలికలే పైచేయి సాధించారు. రాష్ట్రం మొత్తం మీద ఈ ఏడాది 6,05,052 మంది పరీక్షలకు హాజరుకాగా.. 4,37,196 మంది అంటే 72.26 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలికల ఉత్తీర్ణత శాతం 75.38 శాతమైతే
మిగతా 10వ పేజీలో ▶

శ్రీశైలం ఘాట్‌లో టూరిస్టు బస్సు బోల్తా

- నలుగురికి తీవ్రంగా.. 22మందికి స్వల్పంగా గాయాలు
- ప్రయాణికులంతా తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు

- వివరాలు 14లో

బీజేపీ కోటలో కాంగ్రెస్ పాగా వేసేనా?



- కరావళి కర్ణాటకలో హోరాహోరీ పోరు
- కుల, మత రాజకీయాలే అధికం
- హిజాబ్, హలాల్ అంశాలే కీలకం

- వివరాలు 6లో

నేడు నీట్ యూజీ

- దేశవ్యాప్తంగా 499 నగరాలు, పట్టణాల్లో.. దేశం వెలుపల 14 నగరాల్లో నిర్వహణ
- మధ్యాహ్నం 2 నుంచి 5.20 గంటల వరకు పరీక్ష
- మధ్యాహ్నం 1.30 దాటితే పరీక్షకు అనుమతించరు
- దేశవ్యాప్తంగా పరీక్ష రాయనున్న విద్యార్థులు 18.72 లక్షల మంది.. గత ఏడాది రాష్ట్రంలో 65 వేల మంది హాజరు
- ఈసారి విద్యార్థుల హాజరు పెరిగే అవకాశం

10లో



రూ.28 వేల కోట్లకు పైగా..
బ్యాంకులకు బురిడీ

- 79 కేసుల్లో రూ.100 కోట్లు అంతకన్నా ఎక్కువ మోసాలు
- 2021–22లో పీఎన్‌బీలో రూ.7,111 కోట్ల అతిపెద్ద మోసం
- నిధుల మళ్లింపు, అకౌంట్స్ పుస్తకాల్లో మార్పులు, తప్పుడు పత్రాలతో రుణాలు
- సంబంధిత ఆర్థిక నేరస్తుల ఆస్తుల అటాచ్‌కు చర్యలు
- కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడి



సాక్షి, అమరావతి: ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి తప్పుడు మార్గాల్లో రూ.28వేల కోట్లకు పైగా రుణాలు పొంది బురిడీ కొట్టించారని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2021–22 ఆర్థిక సంవత్సరంలో రూ.100 కోట్లు పైబడిన 79 మోసాల కేసుల్లో మొత్తం రూ.28,797.03 కోట్ల మేర మోసాలకు గురైనట్లు తెలిపింది. ఇందులో అత్యధికంగా పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.7,111.52 కోట్ల
మిగతా 10వ పేజీలో ▶

ఎగవేతదారులపై నిషేధం

సిబ్బందిలో జవాబుదారీతనం పెంచేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఉద్దేశపూర్వక ఎగవేతదారులకు బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు ఎలాంటి అదనపు సౌకర్యాలను మంజూరు చేయవు. సదరు యూనిట్‌తోపాటు వారు ఐదేళ్లపాటు కొత్త వెంచర్లను ప్రారంభించకుండా నిషేధం విధించినట్లు కేంద్రం వెల్లడించింది. పరారీలో ఉన్న ఆర్థిక నేరస్తుల ఆస్తులను అటాచ్ చేయడం, జప్తుచేయడం వంటి చర్యలను కూడా తీసుకుంటుంది. రుణ మోసాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలను తీసుకునే వ్యవస్థను అమలుచేస్తున్నట్లు వెల్లడించింది. ఉద్దేశపూర్వకంగా బ్యాంకులను మోసగించడం.. డిఫాల్టర్ల ప్రమోటర్లు, డైరెక్టర్లు, కంపెనీలు నిధులు సేకరించడానికి వీల్లేకుండా, క్యాపిటల్ మార్కెట్లను యాక్సెస్ చేయకుండా నిషేధించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది.

ఇదంతే సంగతి



అంగరంగ వైభవంగా..

చార్లెస్‌ పట్టాభిషేకం

40వ రాజుగా ప్రమాణస్వీకారం



పట్టాభిషేకానికి బంగారు గుర్రపు బగ్గీపై వెళ్తున్న రాచ దంపతులు. (ఇన్‌సెట్‌)లో బంగారు రథం



లండన్‌: రవి అస్తమించినా అలనాటి రాజ వైభవానికి, అట్టహాసాలకు, ఆడంబరానికి మాత్రం ఏ లోటు లేని రీతిలో బ్రిటన్‌ రాజ సింహాసనంపై చార్లెస్‌ 3 కొలువుదీరారు. వెయ్యేళ్లకు పైగా కొనసాగుతున్న సంస్కృతీ సంప్రదాయాల ప్రకారం బ్రిటన్‌ 40వ రాజుగా పట్టాభిషిక్తుడయ్యారు. పలువురు దేశాధినేతలు, ముఖ్య నేతలు తదితరుల సమక్షంలో లాంఛనంగా కిరీటధారణ చేశారు. దాంతో బ్రిటన్‌కు లాంఛనప్రాయ అధినేతగా చార్లెస్‌ అధికారికంగా పూర్తిస్థాయిలో పగ్గాలు చేపట్టినట్టయింది. లండన్‌ వీధుల గుండా భార్యాసమేతంగా బంగారు రథంలో ఊరేగుతూ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన పట్టాభిషేకానంతరం దారి పొడవునా ప్రజలు, అభిమానుల అభినందనలు స్వీకరిస్తూ బకింగ్‌హాం రాజప్రాసాదానికి చేరుకున్నారు. అనంతరం చారిత్రక బాల్కనీ నుంచి రాజ దంపతులు మరోసారి అందరికీ అభివాదం చేయడంతో కార్యక్రమం ముగిసింది. అత్యంత లేటు వయసులో బ్రిటన్‌ సింహాసనాన్ని అధిష్టించిన రికార్డును కూడా 74 ఏళ్ల చార్లెస్‌ సొంతం చేసుకున్నారు! ఆయనతో పాటు భార్య కెమిల్లా (75)కు కూడా రాణిగా పట్టాభిషేకం జరిగింది. 2022 సెప్టెంబర్‌లో తన తల్లి, బ్రిటన్‌ రాణి ఎలిజబెత్‌–2 మరణానంతరం బ్రిటన్‌ రాజుగా చార్లెస్‌ బాధ్యతలు స్వీకరించడం తెలిసిందే.

70 ఏళ్ల తర్వాత...

అప్పుడెప్పుడో 70 ఏళ్ల కిందట, అంటే 1953లో బ్రిటన్‌ రాణిగా ఎలిజబెత్‌–2కు పట్టాభిషేకం జరిగింది. తర్వాత మళ్లీ ఇంతకాలానికి జరిగిన పట్టాభిషేక క్రతువు అందరినీ ఎంతగానో ఆకర్షించింది. అప్పట్లాగే శనివారం కూడా కార్యక్రమం ఆసాంతం వాన పడటం విశేషం. దేశ విదేశాల్లో లక్షలాది మంది కార్యక్రమాన్ని అత్యంత ఆసక్తిగా వీక్షించారు. మరోవైపు ఈ ప్రజాస్వామిక యుగంలోనూ ఇంకా ఈ కాలం చెల్లిన రాచరికపు పోకడలు ఏమిటంటూ జోరుగా విమర్శలు కూడా వచ్చాయి. వందలాది నిరసనకారులు రాజ దంపతుల ఊరేగింపు మార్గంలో బారులు తీరి నినాదాలకు దిగారు. ముందుజాగ్రత్తగా వారందరినీ అదుపులోకి తీసుకున్నారు.

సునాక్‌ బైబిల్‌ పఠనం

- ఆర్చిబిషప్‌ ఆఫ్‌ కాంటర్‌బరీ సమక్షంలో మొదలైన కార్యక్రమం రాజుగా చార్లెస్‌ను గుర్తించడం, ప్రమాణం, ప్రకటన, కిరీటధారణ, పట్టాభిషేకం ... ఇలా ఐదు దశల్లో 2 గంటలపాటు సాగింది.
- ముందుగా చార్లెస్‌ను సభికులందరికీ ఆర్చిబిషప్‌ పరిచయం చేశారు. చార్లెస్‌ అందరికీ కన్పించేలా నాలుగు దిక్కులకూ తిరిగారు.
- తర్వాత చట్టాన్ని కాపాడుతూ న్యాయంగా, దయతో పాలిస్తానని, ఇంగ్లండ్‌ చర్చికి విధేయుడైన క్రైస్తవునిగా ఉంటానని చార్లెస్‌ రెండు ప్రమాణాలు చేశారు.
- ఈ సందర్భంగా సంప్రదాయం ప్రకారం కెమిల్లాకు చార్లెస్‌ ఉంగరం తొడిగారు. తద్వారా రాజ దంపతులు లాంఛనంగా మళ్లీ పెళ్లాడారు.
- అనంతరం బ్రిటన్‌ తొలి హిందూ ప్రధాని రిషి సునాక్‌ ప్రభుత్వ సారథి హోదాలో బైబిల్‌ పంక్తులు చదివి వినిపించారు!
- హిందూ, ముస్లిం, సిక్కు, బౌద్ధ, యూదుమత ప్రతినిధులను కూడా తొలిసారిగా కార్యక్రమానికి ఆహ్వానించారు. హిందూ ప్రతినిధి రాజ చిహ్నాన్ని చార్లెస్‌కు అందజేశారు.
- అనంతరం బంగారు అంగవస్త్రం ధరించి దాదాపు 800 ఏళ్ల నాటి సింహాసనాన్ని అధిష్ఠించారు. దాని కింది అరలో స్కాట్లాండ్‌ నుంచి తెప్పించిన పవిత్ర శిలనుంచారు.
- చార్లెస్‌పై తెరచాటుగా చాతి, చేతులు, ముఖంపై జెరూసలేం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన పవిత్ర తైలం చిలకరించారు.
- చార్లెస్‌కు తెరచాటు కోసం ఉపయోగించిన వస్త్రంపై 56 కామన్వెల్త్‌ దేశాలకు ప్రతీకగా 56 ఆకులతో కూడిన చెట్టును చిత్రించారు.
- తర్వాత శిలువతో కూడిన గోళాకారపు బంగారు రాజముద్ర, రాజదండాన్ని ఆర్చిబిషప్‌ చేతుల మీదుగా చార్లెస్‌ అందుకున్నారు.
- వేలికి రాజముద్ర తొడిగాక చివరగా అతి ప్రధాన ఘట్టంలో 360 ఏళ్ల నాటి సెయింట్‌ ఎడ్వర్డ్‌ స్వర్ణ కిరీటాన్ని చార్లెస్‌ ధరించారు. దీన్ని ఆయన మరింకెప్పుడూ ధరించబోరు.
- ఆ వెంటనే గాడ్‌ సేవ్‌ ద కింగ్‌ గీతాలాపనతో, గంటల మోతతో వెస్ట్‌ మినిస్టర్‌ అబే మారుమోగింది.
- అనంతరం చార్లెస్‌ రాజఖడ్గం చేబూని 1937లో క్వీన్‌ ఎలిజబెత్‌ దంపతులు పట్టాభిషేకానికి వాడిన సింహాసనంపై ఆసీనులయ్యారు.
- ఆర్చిబిషప్‌తో పాటు చార్లెస్‌ పెద్ద కుమారుడు ప్రిన్స్‌ విలియం మోకాళ్లపై కూర్చుని ఆయన కుడిచేతిని ముద్దాడారు.
- తర్వాత నిరాడంబరంగా కెమిల్లాకు రాణి కిరీటధారణ జరిగింది. ఆహూతుల కళ్లెదుట రాణిపై పవిత్ర తైలం చిలకరించారు. తర్వాత 1911లో క్వీన్‌ మేరీ ధరించిన 2,200 వజ్రాలు పొదిగిన కిరీటాన్ని ఆమె ధరించారు. కోహినూర్‌ సహా మూడు పెద్ద వజ్రాలతో ఈ కిరీటం మెరిసిపోయేది. వివాదాలకు తావు లేకుండా ఇటీవల కోహినూర్‌ను కిరీటం నుంచి తొలగించారు.
- అనంతరం ఎడ్వర్డ్‌ కిరీటాన్ని తీసేసి అధికారిక రాజ కిరీటాన్ని చార్లెస్‌ ధరించారు. రాణితో కలిసి దారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ బంగారు రథంలో బకింగ్‌హాం ప్యాలెస్‌కు తిరిగి వెళ్లారు.
- ప్యాలెస్‌ బాల్కనీ నుంచి పెద్ద కుమారుడు ప్రిన్స్‌ విలియం దంపతులతో కలిసి చార్లెస్‌ దంపతులు ప్రజలకు దర్శనమివ్వడంతో పట్టాభిషేక కార్యక్రమానికి తెరపడింది.
- చివరగా రాయల్‌ ఎయిర్‌ఫోర్స్‌ విమానాలు విన్యాసాలతో అలరించాయి.
- వర్షం కారణంగా చాలా కార్యక్రమాలను కుదించి త్వరగా ముగించారు.

2,200కు పైగా ప్రముఖుల సమక్షంలో కార్యక్రమం

- భారత్‌ నుంచి హాజరైన ఉపరాష్ట్రపతి దంపతులు
- కార్యక్రమంలో హిందూ, ముస్లిం మత ప్రతినిధులు

బంగారు ఆకుల డిజైన్లలో బైబిల్‌

చార్లెస్‌ ప్రమాణస్వీకారం కోసం వాడిన బైబిల్‌ను ఆక్స్‌ఫర్డ్‌ ప్రెస్‌లో ప్రత్యేకంగా తయారు చేయించారు. బంగారు ఆకులు తదితర డిజైన్లతో తీర్చిదిద్దారు. అందులో దాదాపు 350 అచ్చు తప్పులను సరిచేసి మరీ కార్యక్రమం కోసం సిద్ధం చేశారు. అచ్చం 1611 నాటి కింగ్‌ జేమ్స్‌ బైబిల్‌లా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు.



చార్లెస్‌–3తో ఉపరాష్ట్రపతి ధన్‌కడ్‌ దంపతులు



పట్టాభిషేకాన్ని టీవీలో వీక్షిస్తున్న ప్రజలు



పట్టాభిషేకం అనంతరం ప్యాలెస్‌ బాల్కనీ నుంచి రాచ దంపతుల అభివాదం



కుటుంబ సమేతంగా వేడుకకు హాజరైన ప్రిన్స్‌ విలియం



బకింగ్‌హాం ప్యాలెస్‌ వద్ద వేలాదిగా ప్రజలు

రాజు వెడలె...

లండన్‌లోని వెస్ట్‌ మినిస్టర్స్‌ అబేలో శనివారం చార్లెస్‌ 3 పట్టాభిషేక కార్యక్రమం కన్నులపండువగా జరిగింది. 1066లో విలియం ద కాంకరర్‌కి ఇక్కడే పట్టాభిషేకం జరిగింది. నాటి నుంచీ ఈ కార్యక్రమం ఇక్కడే జరుగుతోంది.

- చార్లెస్‌, కెమిల్లా దంపతులు ఉదయం 11 గంటలకు బకింగ్‌హాం ప్యాలెస్‌ నుంచి ప్రత్యేక బంగారు రథంలో ఊరేగింపుగా వెస్ట్‌ మినిస్టర్స్‌ అబేకు తరలి వెళ్లారు. ఈ రథాన్ని 1831 నుంచి ప్రతి పట్టాభిషేక వేడుకకూ ప్రత్యేకంగా వాడుతున్నారు.
- సైనిక సిబ్బంది గుర్రాలపై, కాలి నడకన రథాన్ని అనుసరించారు.
- వేలాదిగా ప్రజలు సెంట్రల్‌ లండన్‌ వీధుల నిండా బారులు తీరి రాజ దంపతులకు చేతులూపుతూ కన్పించారు.
- దేశ విదేశాల నుంచి వచ్చిన 2,200 మంది పై చిలుకు ఆహూతులు అబే వద్ద రాజ దంపతులకు స్వాగతం పలికారు.
- భారత్‌ తరఫున ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ ధన్‌ఖడ్‌ దంపతులు పాల్గొన్నారు. వారు కామన్వెల్త్‌ దేశాధినేతల వరుసలో కూర్చున్నారు.

దూరదూరంగా హ్యారీ



రాచరికాన్ని వదులుకుని రాజ కుటుంబానికి దూరమైన చార్లెస్‌ రెండో కుమారుడు హ్యారీ పట్టాభిషేక కార్యక్రమంలో అంటీ ముట్టనట్టుగా పాల్గొన్నారు. 10 వరుసల ఆవల మౌనంగా కూర్చుని కార్యక్రమాన్ని వీక్షించారు. ఆయన భార్య మెగన్‌ మార్కెల్‌, ఇద్దరు పిల్లలు కార్యక్రమానికి రాకుండా అమెరికాలోనే ఉండిపోయారు. శనివారమే నాలుగో పుట్టినరోజు జరుపుకున్న కుమారుడు ఆర్చీ కోసం కార్యక్రమం ముగియగానే హారీ అమెరికా పయనమయ్యారు. రాజ దంపతులు, అన్న విలియం తనను ఎన్నడూ సరిగా చూడలేదంటూ ఇటీవలి ఆత్మకథలో ఆయన తూర్పారబట్టడం తెలిసిందే.

చార్లెస్‌ తమ్ముడు కూడా...

రాచరిక హోదాను కోల్పోయిన చార్లెస్‌ తమ్ముడు ఆండ్రూ కూడా దూరంగా కూర్చుని కార్యక్రమాన్ని వీక్షించడానికే పరిమితమయ్యారు. లైంగిక వేధింపుల కేసు తదితరాల్లో చిక్కడంతో ఆండ్రూ రాచరికపు హోదాలను తల్లి ఎలిజబెత్‌ తొలగించారు.

అన్నదాతకు భరోసా





కళ్లంలోకి వెళ్లి ధాన్యాన్ని ట్రాక్టర్‌కు వేయిస్తున్న కాకినాడ జిల్లా కరప ఆర్బీకే సిబ్బంది.. కోనసీమ జిల్లా కాట్రేనుకోనలో ధాన్యాన్ని బస్తాల్లో నింపుతున్న దృశ్యం



డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ కోనసీమ జిల్లాలోని గొల్లవిల్లి గ్రామానికి చెందిన సలాది లక్ష్మణబాబు.. రబీలో రెండున్నర ఎకరాల్లో ఎంటీయూ–3626 (జయ) రకం ధాన్యం సాగు చేశాడు. ఎకరాకు రూ.25 వేలు ఖర్చు చేశాడు. దిగుబడి బాగా వచ్చింది. కోతలు కోసి కుప్పనూర్చాడు. అయితే తెల్లారేసరికి కుండపోత వర్షాలు. వారం పాటు ధాన్యాన్ని ఎలా రక్షించుకోవాలా అని ఆందోళన చెందాడు. కళ్లెదుటే ధాన్యంలో కొంత మేర మొలకలొచ్చేశాయి. కనీసం పెట్టుబడి అయినా దక్కుతుందో లేదోనని భయపడ్డాడు. అంతలో ప్రభుత్వం ఆగమేఘాల మీద స్పందించడం.. సీఎం వైఎస్‌ జగన్‌ ఆదేశించడంతో కలెక్టర్‌ సహా అధికారులంతా ఆ గ్రామానికి వచ్చారు. మొలకెత్తిన ధాన్యాన్ని చూశారు. వెంటనే బస్తాలకు ఎక్కించి మిల్లుకు తరలించారు. 'ఆందోళన చెందకండి.. కనీస మద్దతు ధరకు మీ ధాన్యం కొనుగోలు చేస్తాం' అని అభయమిచ్చారు. దీంతో లక్ష్మణబాబు ఆందోళన మాయమైంది. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడిన ప్రతి చోటా ప్రభుత్వం రైతుల వెన్నంటి ఉంటూ అండగా నిలుస్తోంది.

▶ మొదటి పేజీ తరువాయి

నిధులు విడుదల చేయడం ద్వారా మరో అడుగు ముందుకు వేసి ఆదుకుంటోంది. ఈ వాస్తవాలను స్థానికంగా రైతులు నిర్ధారిస్తున్నప్పటికీ.. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు మాత్రం ఎప్పటిలాగే అబద్ధాలతో కూడిన ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రచారం కోసం పాకులాడుతున్నారు. ఆయన హయాంలో గన్నీ సంచుల కోసం, రవాణా కోసం, లేబర్‌ కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించిన పాపాన పోలేదు. ఈ విషయాన్ని దాచిపెట్టి.. 'నేనొచ్చే వరకు గోతాలకూ దిక్కులేద'ని రైతులను రెచ్చగొట్టి.. రాజకీయ లబ్ధి పొందాలనే వ్యూహంతో ముందుకు వెళ్తున్నారు. ప్రస్తుత సహాయ కార్యక్రమాల్లో గత చంద్రబాబు ప్రభుత్వంలా ప్రచారార్భాటం లేకపోవడాన్ని ఆసరాగా తీసుకుని తప్పుడు ప్రచారానికి శ్రీకారం చుట్టడం ప్రత్యక్షంగా కనిపిస్తోంది.

తక్షణ స్పందన

రాష్ట్రంలో రబీలో 54 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. సకాలంలో విత్తనాలు, సమృద్ధిగా ఎరువులు అందుబాటులో ఉంచడంతో రైతులు సాగు వేళ ఏ దశలోనూ ఇబ్బంది పడలేదు. గత రబీ కంటే మిన్నగా 86.64 లక్షల టన్నుల దిగుబడులొస్తాయని అంచనా వేశారు. ముఖ్యంగా ధాన్యం 54.23 లక్షల టన్నులు, మొక్కజొన్న 18.44 లక్షల టన్నులు, జొన్నలు 2.02 లక్షల టన్నులు వస్తాయని లెక్కలేశారు. కోతలు మొదలయ్యే సమయంలో.. దాదాపు రాష్ట్రమంతా 40 శాతం మాసూళ్లు కూడా పూర్తవని దశలో అనూహ్యంగా వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులు రైతులను ఆందోళనకు గురిచేశాయి. రైతుల ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం క్షణం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. ఇంటిగ్రేటెడ్‌ కాల్‌ సెంటర్‌లోని టోల్‌ ఫ్రీ నంబర్‌ 155251తో పాటు ధాన్యం కొనుగోలు సందర్భంగా తలెత్తే సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా టోల్‌ ఫ్రీ నంబర్‌ 1967ను ఏర్పాటు చేశారు. ఆర్బీకేల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తూనే ఎవరు ఫోన్‌ చేసినా, క్షణాల్లో స్పందించేలా ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా కంట్రోల్‌ రూమ్‌లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

సీఎం వైఎస్‌ జగన్‌ దిశా నిర్దేశం

ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంఓ, వ్యవసాయ ఉన్నతాధికారులతో రోజువారీ సమీక్షించడమే కాకుండా, ఎప్పటికప్పుడు అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. సీఎం ఆదేశాలతో ప్రత్యేకాధికారులతో పాటు మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా రంగంలోకి దిగారు. శాస్త్రవేత్తలు, సంబంధిత అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలు గ్రామ స్థాయిలో పర్యటిస్తూ పంట నష్టం తీవ్రతను తగ్గించేందుకు రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్నాయి. వాట్సప్‌ గ్రూపుల ద్వారా చిన్న చిన్న వీడియో సందేశాలను పంపిస్తూ పంటను ఏ విధంగా కాపాడుకోవాలో అర్థమయ్యే రీతిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

జిల్లాకొక ఐఏఎస్‌ అధికారి

సీఎం వైఎస్‌ జగన్‌ ఆదేశాల మేరకు జిల్లాకో సీనియర్‌ ఐఏఎస్‌ అధికారిని నియమించగా, వారంతా గత మూడు రోజులుగా ఆయా జిల్లాల్లో మకాం వేశారు. ముంపు ప్రభావం ఉన్న గ్రామాల్లో పర్యటిస్తూ రైతుల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టారు. మంత్రులతో పాటు స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా పల్లెల్లో పర్యటిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారు. కల్లాల్లోని ధాన్యం రవాణాలో సమస్య రాకుండా జిల్లాకు రూ.కోటి చొప్పున కార్పస్‌ ఫండ్‌ను విడుదల చేశారు. ప్రభావిత జిల్లాల్లో ధాన్యం కొనుగోలుకు గన్నీ సంచుల కొరత లేకుండా చర్యలు చేపట్టారు. పొరుగు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున గన్నీ బ్యాగ్స్‌ను ముంపు ప్రభావిత జిల్లాలకు తరలించారు. ఇప్పటికే 40–50 శాతం మేర వరి కోతలు పూర్తి కాగా, మిగిలింది పంటపై ఉంది. జొన్న, మొక్కజొన్నలు కూడా 50–60 శాతం వరకు కోతలు పూర్తయ్యాయి. మిగిలిన పంటను మిషన్లపై కోసేలా అవగాహన కల్పిస్తున్నారు.

3 రోజుల్లో 80 వేల టన్నుల కొనుగోలు

రబీలో 30 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా 2,636 ఆర్బీకేల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 66 వేల మంది రైతుల నుంచి రూ.1315 కోట్ల విలువైన 6.18 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తున్నారు. వాటిని బాయిల్డ్‌ రకాలుగా గుర్తించి మద్దతు ధర కల్పిస్తున్నారు. ఇప్పటికే కోతలు పూర్తయి పంటలో 70 శాతం సేకరించగా మిగిలింది రెండ్రోజుల్లో కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. గత మూడు రోజుల్లో సుమారు 80 వేల టన్నులు సేకరించారు.

మొలక 7-10 శాతం ఉన్నా సరే..

మార్చిలో కురిసిన వర్షాలు, ఏప్రిల్‌లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా గోదావరి జిల్లాల్లో కొన్ని చోట్ల అధిక తేమ శాతం, గింజ విరుగుడు సమస్య ఎక్కువగా ఉంది. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల బారిన పడి బీఆర్‌ అంబేడ్కర్‌ కోనసీమ, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి, కాకినాడ జిల్లాల్లో పెద్ద ఎత్తున ధాన్యం రాశులు తడిచిపోయాయి. రైతులు వాటిని ఆరబెట్టు కోలేని పరిస్థితుల నేపథ్యంలో నేరుగా ఆఫ్‌లైన్‌లో (వాస్తవానికి పూర్తిగా ఆన్‌లైన్‌లో) కొనుగోలు చేస్తున్నారు. వాటిని బాయిల్డ్‌ రకంగా పరిగణించి బాయిల్డ్‌ మిల్లులకు తరలిస్తున్నారు. సాధారణంగా 5 శాతం మొలక ధాన్యానికి మినహాయింపు ఉంటుంది. వర్షాల వల్ల ప్రస్తుతం మొలక శాతం 7–10 వరకు ఉంటోంది. అయినా ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది. అవసరమైన చోట్ల ఉపాధి కూలీలతో పంట పొలాల్లో నిలిచిపోయిన ముంపు నీరు తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. మరో వైపు తేమ, నూక శాతం తగ్గించేందుకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. నూర్పిడులు పూర్తిగా మిషన్లపై చేయాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

మండలానికో మినీ మొబైల్‌ మిల్లు

నూక శాతం పేరుతో మిల్లర్లు రైతులను దోపిడీ చేయకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. మండలానికి ఒకటి చొప్పున డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌, గోదావరి జిల్లాల్లో మొబైల్‌ మినీ మిల్లులు ఏర్పాటు చేశారు. మండల వ్యవసాయశాఖాధికారి, టెక్నికల్‌ అసిస్టెంట్‌లు వీటిని పర్యవేక్షిస్తున్నారు. ఈ మినీ మిల్లుల ద్వారా మిల్లరు, రైతుల ఎదుటే ధాన్యాన్ని మరాడించి ఎంత శాతం నూక వస్తుందో పరిశీలిస్తున్నారు. కస్టోడియన్‌ ఆఫీసరు మిల్లుల వద్ద రైతులకు సమస్య రాకుండా చూస్తున్నారు. ఆర్బీకేలో ధాన్యం అప్పగించి రశీదు పొందే వరకే రైతు బాధ్యత. ఆ తర్వాత మిల్లర్లు పిలిచినా వెళ్లనవసరం లేదని రైతులకు స్పష్టం చేస్తున్నారు. ఏ మిల్లర్‌ అయినా పిలిస్తే టోల్‌ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. రైతులను ఇబ్బందిపెట్టిన కారణంగా ఇప్పటికే 39 రైస్‌ మిల్లులపై చర్యలు తీసుకున్నారు.

రంగంలోకి మార్క్‌ఫెడ్‌

వర్షాల వల్ల ఇబ్బంది పడుతున్న మొక్క జొన్న రైతులను ఆదుకునేందుకు మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపారు. 66 వేల టన్నులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. మొక్క జొన్న ఎక్కువగా సాగయ్యే ప్రాంతాల్లోని 3,330 ఆర్బీకేల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఇప్పటికే 5,036 మంది రైతులు సీఎం యాప్‌ ద్వారా రిజిస్ట్రేషన్‌ చేసుకున్నారు. వీరి నుంచి కనీస మద్దతు ధర రూ.1,962 చొప్పున ఫైన్‌ వెరైటీ మొక్కజొన్నను కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే 60 శాతం పంట కోతలు పూర్తయ్యాయి. బాపట్ల, ఏలూరు, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్‌, తూర్పుగోదావరి జిల్లాల్లో 17–18.5% తేమ ఉన్నట్టుగా గుర్తించారు. తేమ శాతాన్ని 14 శాతానికి తగ్గించేందుకు చర్యలు చేపట్టారు.

ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్లు ఇలా..

జిల్లా	రైతుల సంఖ్య	సేకరించిన ధాన్యం(టన్నుల్లో)
పశ్చిమగోదావరి	28,650	2,62,711
ఏలూరు	11,423	1,34,543
తూర్పుగోదావరి	12,998	1,19,748
కోనసీమ	5,975	46,669
కాకినాడ	2,481	18,357
కృష్ణా	2,598	15,298
బాపట్ల	1968	12,014
నెల్లూరు	281	4257
ప్రకాశం	411	2577
ఎన్టీఆర్‌	113	1456

రబీ సీజన్‌లో టీడీపీ హయాంలో కొనుగోళ్లు ఇలా..

సంవత్సరం	టన్నులు
2014–15	18,91,106
2015–16	20,70,540
2016–17	16,95,341
2017–18	18,12,994
2018–19 (మార్చి 31 వరకు)	16,47,193
మొత్తం	91,17,174

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక

సంవత్సరం	టన్నులు
2018–19 (ఏప్రిల్‌ 1నుంచి)	11,05,578
2019–20	34,73,827
2020–21	37,23,522
2021–22	26,22,386
2022–23 (మే 6వ తేదీ వరకు)	6,17,761
మొత్తం	1,15,43,074

ప్రభుత్వం వల్లే ధాన్యం అమ్మగలిగా



రెండెకరాలు కౌలుకు తీసుకుని సాగు చేశా. మిషన్‌తో కోయించా. వర్షానికి తడిసిపోయిందని తక్కువ రేటుకు అడిగారు. ఏం చేయాలో పాలుపోలేదు. శుక్రవారం కలెక్టర్‌, అధికారులు మా గ్రామానికి వచ్చినప్పుడు చూపించా. కలెక్టర్‌ ఆదేశాలతో ఆర్బీకే సిబ్బంది సంచులిచ్చి, దగ్గరుండి కాటా వేయించి, ట్రాక్టర్‌తో రైసు మిల్లుకు తీసుకెళ్లారు. మద్దతు ధరకు కొంటామని చెప్పడంతో గట్టెక్కగలిగాను. లేకపోతే అయినకాడకు అమ్ముకోవాల్సి వచ్చేది. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించినందుకు చాలా సంతోషంగా ఉంది.

– పేపకాయల వెంకటరమణ, కౌలురైతు, కరప, కాకినాడ జిల్లా

తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తున్నాం

జిల్లా అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నాం. రైతుల వద్ద ఉన్న తడిసిన, మొలకెత్తిన ధాన్యం కొనుగోలుపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. తుపాన్‌ను దృష్టిలో పెట్టుకొని రైతుల వద్ద కోత కోసిన ధాన్యాన్ని సేకరించేందుకు ఆదేశాలిచ్చాం. అలాగే చేలల్లో నీరు నిల్వ ఉన్న చోట్ల బయటకు పంపేందుకు చర్యలు చేపట్టాం.

– కె.కన్నబాబు, కమిషనర్‌, మత్స్యశాఖ, స్పెషలాఫీసర్‌, పశ్చిమగోదావరి జిల్లా

వేగంగా ధాన్యం తరలింపు

అకాల వర్షాలతో రైతుల ధాన్యం తడిచింది. ఎక్కడా ఆరబెట్టుకోలేని పరిస్థితి. రైతులకు అండగా ఉండేందుకు ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తోంది. అందుకు చాలా వరకు నిబంధనల్లో సడలింపులు ఇచ్చాం. తడిచిన, మొలకొచ్చిన ధాన్యాన్ని సైతం తీసుకుంటున్నాం. వాటిని బాయిల్డ్‌ రకాల జాబితాలో కొనుగోలు చేసి బాయిల్డ్‌ మిల్లులకు తరలిస్తున్నాం. కోసిన పంట కోసినట్టు ఆఫ్‌లైన్‌లో నమోదు చేసి సేకరిస్తున్నాం. ప్రత్యేక అధికారుల దగ్గర నుంచి జిల్లా కలెక్టర్లు, జేసీలు, పౌర సరఫరాల సంస్థ డీఎంలు, తహసీల్దార్లు, ఏవోలు, ఆర్బీకే సిబ్బంది ఇలా నిరంతరం రైతులకు అందుబాటులో ఉన్నారు.

– హెచ్‌.అరుణ్‌ కుమార్‌, కమిషనర్‌, పౌర సరఫరాల శాఖ

'మారాజు'లు

ప్రపంచంలో రాచరికం ఇంకా బతికే ఉంది

- యూకే, మరో 14 దేశాలకు రాజు ఛార్లెస్–3
- 14 దేశాల్లో కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ తదితర కామన్‌వెల్త్ రాజ్యాలు
- ప్రపంచంలో పలు దేశాల్లో ఇప్పటికీ రాచరికం
- రాచరికాలు 3 రకాలు
- రాజ్యాంగపరమైన రాచరికం, పూర్తి రాచరికం, మిశ్రమ రాచరికం
- రాచరికం ఉన్న దేశాల్లో బాగా అభివృద్ధి చెందినవీ ఉన్నాయి
- బలమైన ఆర్థిక వ్యవస్థలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణిస్తున్నాయి
- యూకే, జపాన్, కెనడా, డెన్మార్క్, స్పెయిన్.. తదితర దేశాలే ఉదాహరణలు
- వెనుకబడిన సమాజపు ఆనవాళ్లుగా రాచరికం లేదు



(ఎం.విశ్వనాథరెడ్డి, సాక్షి ప్రతినిధి)

ప్రపంచానికి ప్రజాస్వామ్య పాఠాలు నేర్పించిన బ్రిటన్ దేశపు రాణి ఎలిజబెత్–2 మరణం, ఛార్లెస్–3 పట్టాభిషేకం నేపథ్యంలో.. రాచరికానికి సంబంధించిన పలు ప్రశ్నలు సమాజంలో వస్తున్నాయి. ప్రపంచంలోని పలు దేశాల పార్లమెంట్లకు తల్లిలాంటిది బ్రిటన్ పార్లమెంట్. ప్రజాస్వామ్యానికి నిజమైన స్ఫూర్తిగా నిలుస్తున్న బ్రిటన్ ప్రజలకు రాచరికం పట్ల అంతులేని ఆకర్షణ ఉందని ఇటీవల ప్రస్ఫుటమయింది. మరణించిన రాణి ఎలిజబెత్ తర్వాత రాజుగా సింహాసనం ఎక్కిన ఛార్లెస్–3 కేవలం బ్రిటన్‌కే కాకుండా, మరో 14 దేశాలకూ రాజుగా (దేశాధినేతగా) ఉన్నారనే విషయం ఆశ్చర్యం కలిగించే అంశమే. ప్రపంచవ్యాప్తంగా మరికొన్ని దేశాల్లోనూ రాచరికమే ఉంది. కొన్ని దేశాల్లో రాజే సర్వాధికారి. మరికొన్ని దేశాల్లో పాక్షిక అధికారాలను కలిగి ఉంటారు. బ్రిటన్ పాలించిన వలస దేశాలను కామన్‌వెల్త్ దేశాలుగా పిలుస్తారు. మొత్తం 56 కామన్‌వెల్త్ దేశాలు ఉన్నాయి. వీటిలో 14 దేశాలు బ్రిటన్ రాజు/రాణినే తమ దేశ రాజు/రాణిగా అంగీకరిస్తాయి. మిగిలిన దేశాల్లో 36 పూర్తి గణతంత్ర రాజ్యాలుగా ఉన్నాయి. మిగిలిన దేశాలకు సొంత రాచరికాలు ఉన్నాయి.

బ్రిటన్ రాజునే తమ రాజుగా అంగీకరిస్తున్న 14 దేశాలు

1. కెనడా, 2. ఆస్ట్రేలియా, 3. న్యూజిలాండ్, 4. యాంటిగు అండ్ బార్బోడ, 5. ది బహామస్, 6. బెలీజ్, 7. గ్రెనాడ, 8. జమైకా, 9. పాపువా న్యూ గినీ, 10. సెయింట్ కిట్స్ అండ్ నెవస్, 11. సెయింట్ లూసియా, 12. సెయింట్ విన్సెంట్ అండ్ గ్రెనడీస్, 13. సోలోమన్ ఐలండ్స్, 14. తువాలు

మొత్తం 43 దేశాల్లో ఇప్పటికీ రాచరికమే

ప్రపంచవ్యాప్తంగా 43 దేశాల్లో ఇప్పటికీ రాచరికమే ఉంది. యూకేతో కలిపి మొత్తం 15 దేశాలకు రాజుగా బ్రిటన్ రాజు వ్యవహరిస్తున్నారు. రాచరిక వ్యవస్థ ఉన్న దేశాల్లో అభివృద్ధి చెందిన దేశాలూ ఉండటం గమనార్హం. బలమైన ఆర్థిక వ్యవస్థలుగా, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి నిలయాలుగా ఉన్న దేశాలూ ఉన్నాయి. యూకే, జపాన్, కెనడా, డెన్మార్క్, స్పెయిన్ తదితర దేశాలే ఇందుకు ఉదాహరణలు. వెనుకబడిన సమాజం ఆనవాళ్లకు రాచరిక వ్యవస్థ గుర్తుగా ఉందనే వాదన చాలా దేశాలకు వర్తించడంలేదని

ఆయా దేశాలు వివిధ రంగాల్లో పురోగమిస్తున్న తీరు చెబుతోంది.

రాచరిక వ్యవస్థ 3 రకాలు

ఆయా దేశాల సంస్కృతి, భాషను బట్టి రాచరికంలో దేశాధినేతను రాజు, రాణి, అమీర్, సుల్తాన్ వంటి హోదాలతో వ్యవహరిస్తున్నారు. రాచరిక స్వభావం, వాటికున్న అధికారాలను బట్టి 3 రకాలుగా విభజించవచ్చు.

రాజ్యాంగపరమైన రాచరికం

కేవలం రాజ్యాంగ విధులు (సెరిమోనియల్ డ్యూటీస్) నిర్వర్తించడానికి మాత్రమే రాచరికం పరిమితమవుతుంది. రాజకీయ అధికారాలు ఏమీ ఉండవు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమే నిజమైన అధికారాన్ని అనుభవిస్తుంది. ఇలాంటి రాచరికం బ్రిటన్ (యూకే), జపాన్, డెన్మార్క్ దేశాల్లో ఉంది.

పూర్తి రాచరికం

దేశంలో రాజుదే పూర్తి అధికారం. చట్టాలను రూపొందించే, సవరించే, తిరస్కరించే అధికారం రాజు/రాణికి ఉంటుంది. విదేశీ వ్యవహారాలను కూడా రాజే పర్యవేక్షిస్తారు. రాజకీయ నేతలను నామినేట్ చేస్తారు. సౌదీ అరేబియా, వాటికన్ సిటీ, యస్వటినీ తదితర దేశాలు ఈ కోవలోకి వస్తాయి.

మిశ్రమ రాచరికం

కొన్ని అంశాల్లో సంపూర్ణ అధికారాలను వినియోగించుకుంటూనే, కొన్ని అంశాల్లో ప్రజా ప్రభుత్వాలు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే అవకాశం ఉంటుంది. ఇలాంటి జాబితాలో జోర్డాన్, మొరాకో, లిక్టన్‌స్టైన్ తదితర దేశాలు ఉన్నాయి.

రాచరికం అమల్లో ఉన్న దేశాలు


దేశం	రాజు పేరు	దేశం	రాజు పేరు
ఆండోరా	జాన్ ఎన్‌రిక్ వైవ్స్, ఇమాన్యుయేల్ మక్రాన్ (ఫ్రాన్స్ అధ్యక్షుడు)	లగ్జెంబర్గ్	హెన్రీ
		మలేషియా	అబ్దుల్లా
		మొనాకో	అల్బర్ట్–2
		మొరాకో	మహ్మద్–6
బహ్రెయిన్	హమద్ అల్ ఖలీఫా	నెదర్లాండ్స్	విలియం అలెగ్జాండర్
బెల్జియం	ఫిలిప్	నార్వే	హరాల్డ్–5
భూటాన్	జిగ్మే వాంగ్‌ఛుక్	ఒమన్	హైతమ్ బిన్ తరీక్
బ్రూనై దారుస్సలం	హసనల్ బోల్కియా	ఖతార్	తమీమ్ బిన్ హమద్ అల్ తని
కాంబోడియా	నోరోడొమ్ సిహమోని	సౌదీ అరేబియా	సల్మాన్
డెన్మార్క్	మార్గరేట్–2	స్పెయిన్	ఫెలిప్–6
వాటికన్	ఫ్రాన్సిస్	స్వీడన్	కార్ల్–16 గుస్తాఫ్
యస్వటినీ	ఎంస్వతి–3	థాయ్‌లాండ్	రామా–10
జపాన్	నరుహితో	టొంగా	తుపోవ్–6
జోర్డాన్	అబ్దుల్లా–2	యూఏఈ	మహ్మద్ బిన్ నహ్యాన్
కువైట్	నవాఫ్ అల్ సబాహ్		
లెసోథో	లెట్సీ–3		
లిక్టన్‌స్టైన్	హన్స్ ఆడమ్–2		

నోట్: అండోరాకు ఫ్రాన్స్ అధ్యక్షుడు కో–ప్రిన్స్‌గా ఉంటారు

ఎంఎస్‌ఎంఈలకు రూ.59,497 కోట్లు అవసరం

- 2022–23తో పోలిస్తే 19 శాతం పెరిగిన రుణ లక్ష్యం
- నాబార్డు 2023–24 ఫోకస్ పేపర్‌లో వెల్లడి
- గతేడాది రుణ లక్ష్యం రూ.50,100 కోట్లు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 26 జిల్లాల్లో ఉన్న సూక్ష్మ, చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్‌ఎంఈ)లకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.59,496.98 కోట్ల రుణాలు అవసరమవుతాయని నాబార్డు అంచనా వేసింది. ఈ మేరకు 2023–24కి ఫోకస్ పేపర్ విడుదల చేసింది. ఈ మొత్తంలో ఇన్వెస్ట్‌మెంట్ క్రెడిట్ కింద 26 జిల్లాల్లోని ఎంఎస్‌ఎంఈలకు రూ.30,638 కోట్లు అవసరమవుతుందని అంచనా వేసింది. అలాగే వర్కింగ్ క్యాపిటల్ రుణం కింద రూ.28,859 కోట్లు అవసరమని తెలిపింది. కాగా గతేడాది రాష్ట్రంలో అన్ని బ్యాంకులు రూ.50,100 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ లక్ష్యాన్ని 2022–23 ఆర్థిక సంవత్సరంలో తొమ్మిది నెలల్లోనే చేరుకున్నాయి. ఈ మొత్తంతో పోలిస్తే ఈ ఏడాది సుమారు 19 శాతం అదనంగా రుణాలు అవసరమవుతాయని నాబార్డు అంచనా వేసింది. డిసెంబర్ నాటికి అన్ని బ్యాంకులు కలిపి రూ.53,419 కోట్ల రుణాలను మంజూరు చేశాయి. అయితే ఈ మొత్తం మార్చి 2023 నాటికి మరింత పెరిగే అవకాశం ఉందని బ్యాంకు అధికారులు అంచనా వేస్తున్నారు. అత్యధికంగా ఉపాధిని కల్పించే ఎంఎస్‌ఎంఈ రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుండటంతో బ్యాంకులు కూడా విరివిగా రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నాయి. గత ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రంలో 1,05,620 ఎంఎస్‌ఎంఈలు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య 2,13,826కు పెరగడమే ఇందుకు నిదర్శనం. అలాగే గత నాలుగేళ్లలో ఎంఎస్‌ఎంఈలు తీసుకున్న ఔట్‌స్టాండింగ్ రుణాల విలువ రూ.58,025 కోట్ల నుంచి రూ.84,922 కోట్లకు చేరింది. ఇప్పుడు ఇది ఈ ఏడాది రూ.లక్ష కోట్ల మార్కును అధిగమిస్తుందని నాబార్డు అధికారులు అంచనా వేస్తున్నారు.



బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

- 9వ తేదీకి తుపానుగా మారే అవకాశం
- మయన్మార్ దిశగా వెళుతుందన్న వాతావరణ శాఖ
- రాష్ట్రంపై ప్రభావం తక్కువే

సాక్షి, అమరావతి: ఆగ్నేయ బంగాళాఖాతంలో శనివారం ఒక ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 8వ తేదీకి ఇది అల్పపీడనంగా ఆ తర్వాత వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. అనంతపురం ఆగ్నేయ దిశగా కదిలి 9వ తేదీకి తుపానుగా మారి, ఉత్తర దిశగా మయన్మార్ వైపు కదిలే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు వాతావరణ శాఖాధికారులు తెలిపారు. అందువల్ల తుపాను ప్రభావం రాష్ట్రంపై పెద్దగా ఉండకపోవచ్చునని చెబుతున్నారు. అల్పపీడనం, వాయుగుండంగా ఉన్నంతవరకు కొద్దిమేర వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. ఇదిలా వుండగా తమిళనాడు తీరంలో నైరుతి బంగాళాఖాతంలోనూ ఒక ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో 2, 3 రోజులు రాష్ట్రంలో తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షాలు

శనివారం రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగలలో 7.8 సెంటీమీటర్ల వర్షం కురిసింది. శ్రీకాకుళం జిల్లా మెలియపుట్టిలో 6.4, ఏలూరు జిల్లా చాట్రాయిలో 5.9, బాపట్ల జిల్లా లోవలో 5, కొల్లూరులో 4.6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. తిరుపతి జిల్లా కేవీబీపురం మండలంలో శనివారం పిడుగుపాటుకు ఇద్దరు గొర్రెల కాపరులు గాయపడ్డారు. 13 గొర్రెలు మృత్యువాత పడ్డాయి.

తిరుమలలో భారీ వర్షం

తిరుమల: తిరుమలలో శనివారం మధ్యాహ్నం అకస్మాత్తుగా భారీ వర్షం కురిసింది. గత వారం రోజులుగా తిరుమలలో ఎండల తీవ్రత అధికంగా ఉంది. దీంతో భక్తులు ఇబ్బందిపడ్డారు. శనివారం వర్షంతో భక్తులు చల్లటి వాతావరణాన్ని ఆస్వాదించారు.



తిరుమల ఆలయం ముందు కురుస్తున్న వర్షం

రాజధానిలో పేదలు ఉండకూడదనేదే చంద్రబాబు ఉద్దేశం

- పేదలకు అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై చంద్రబాబు సుప్రీం కోర్టుకు వెళ్లడం దుర్మార్గం
- కమ్యూనిస్టులు మార్క్స్, బుద్ధుడి చిత్రపటాలకు దండలేస్తే సరిపోతుందా!
- ప్రతిపక్షాల తీరుపై ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ ధ్వజం

సాక్షి, అమరావతి: పేదలు, అణగారిన వర్గాల వారికి అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై నోరుమెదపని చంద్రబాబు.. ఆ అంశంపై సుప్రీం కోర్టులో అప్పీల్ చేయడం చాలా దారుణమని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు పెద్దఎత్తున ఇళ్ల కట్టడాన్ని టీడీపీ స్వాగతించకపోగా.. సుప్రీం కోర్టుకు వెళ్లి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా అడ్డుకునేలా తన వారితో అప్పీల్ పిటిషన్ వేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. 'సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్న క్లాస్ వార్‌లో టీడీపీ, చంద్రబాబు ఎటువైపు?, పేదల పక్షాన ఉన్నారా.. పేదలకు వ్యతిరేకంగా ఉన్నారా' అని నిలదీశారు. 'పేదలనేవారు అమరావతి ప్రాంతంలో ఉండకూడదా.. మీ ఆలోచనల్లో రాజధాని ప్రాంతం అంటే గేటెడ్ కమ్యూనిటీ ఏరియా అనుకుంటున్నారా? మీరనుకున్న ప్రత్యేక సామాజిక వర్గానికి చెందిన వారే ఇక్కడ ఉండాలనుకుంటున్నారా' అని ప్రశ్నించారు. పేదల పక్షాన ప్రభుత్వం పోరాడుతుంటే.. పెత్తందార్ల కోసమే టీడీపీ పని చేస్తోందని ఎద్దేవా చేశారు.



అందుకే.. జీవోనంబర్ 45పై హైకోర్టు తీర్పును చంద్రబాబు, టీడీపీ స్వాగతించలేదన్నారు. రాజధాని ప్రాంతంలో పేదలకూ సమాన అవకాశాలు ఉండాలనే అంబేడ్కర్ సిద్ధాంతమే సీఎం వైఎస్ జగన్ ఆలోచన అని చెప్పారు.

'కోర్టు తీర్పుపై వామపక్షాలు ఎందుకు స్పందించవు?'

'కార్ల్‌మార్క్స్, గౌతమ బుద్ధుడి జయంతిని కమ్యూనిస్టులు ఘనంగా జరుపుకున్నారు. అదే రోజున జీవో నంబర్–45ను సమర్థిస్తూ రాష్ట్ర హైకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది. రాజధాని ప్రాంతంలో పేద ప్రజలు నివాసం ఉండవచ్చని, వారికి కూడా ఇళ్ల కేటాయించండని ప్రభుత్వానికి తన తీర్పు ద్వారా హైకోర్టు తోడ్పాటు ఇచ్చింది. పేదల పక్షాన తరచూ మాట్లాడే వామపక్షాలు కనీసం మార్క్స్, గౌతమ బుద్ధుడి జయంతి రోజున అయినా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని స్పందించాలి కదా' అని ఎమ్మెల్సీ మాణిక్యవరప్రసాద్ ప్రశ్నించారు. 'మార్క్స్, బుద్ధుడి చిత్రపటాలకు దండలేస్తే సరిపోతుందా. రాజకీయ అంశాలు ఎలా ఉన్నప్పటికీ, పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉండి నివాసాల్ని కల్పించే క్రమంలో వామపక్షాలు, ప్రజాసంఘాలు సమర్థించకపోతే పేదలకు న్యాయం జరిగే అవకాశమే లేదు. కనుక, పేదల పక్షాన ఉండేవారంతా హైకోర్టు తీర్పును స్వాగతించాలి., సీఎం జగన్ నాయకత్వాన్ని సమర్థించాలి' అని కోరారు.



తుళ్ళూరులో వైఎస్సార్‌సీపీ భారీ ర్యాలీ



తుళ్ళూరు ప్రధాన కూడలిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పేదలకు రాజధాని ప్రాంతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని హర్షిస్తూ గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకులు శృంగారపాటి సందీప్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తుళ్ళూరు ప్రధాన కూడలిలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

– తాడికొండ

పేదలపై బాబు ప్రతీకారం.. క్షమించరాని నేరం

- అమరావతిని పెత్తందారుల రాజధానిగా మార్చాలనుకున్న చంద్రబాబు
- పేదలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు వెళ్లిన టీడీపీని తరిమికొడతాం
- బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటులోనూ బాబు వివక్ష
- పేదవర్గాలంతా సీఎం జగన్ వెంటే... • ఎంపీ నందిగం సురేష్



సాక్షి,అమరావతి: అమరావతిని పెత్తందారుల రాజధానిగా మార్చాలని చంద్రబాబు అనుకున్నారని, అందుకే పోరంబోకు స్థలాలు, శ్మశానాల్లోదళితులకు, విలువైనచోట తన వర్గీయులకు ప్లాట్లు కేటాయించారని వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ నందిగం సురేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పేదలకు వ్యతిరేకంగా మళ్లీ సుప్రీంకోర్టుకు వెళ్లిన టీడీపీని తరిమికొడతామని ఆయన హెచ్చరించారు. 'అమరావతిలో పేదలు ఉండకూడదనే హక్కు చంద్రబాబుకు ఎవరిచ్చారు. పేదలపై చంద్రబాబు ప్రతీకారం.. క్షమించరాని నేరం' అని ఆయన మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నందిగం సురేష్ విలేకరులతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

టీడీపీకి అభ్యంతరం ఎందుకు?

రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే టీడీపీకి ఉన్న అభ్యంతరం ఏమిటీ... చంద్రబాబు ఉద్దేశం ప్రకారం అమరావతిలో కేవలం ఒక వర్గమే ఉండాలా.. బాబు, ఆయన సామాజికవర్గం, టీడీపీ నేతలు రాజభోగాలు అనుభవిస్తుంటే అమరావతిలో పేదోడికి ఇల్లు కూడా ఉండకూడదా...? పేదలకు అనుకూలంగా హైకోర్టు తీర్పు వచ్చినప్పటి నుంచి టీడీపీ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. 'మేం అధికారంలోకి వస్తే రాజధానిలోని ఆర్–5 జోన్‌లో ఇచ్చిన భూములు వెనక్కి తీసుకుని లబ్ధిదారులను తరిమికొడతాం..' అంటూ అచ్చెన్నాయుడు మాట్లాడుతున్నారు. టీడీపీలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు కూడా చంద్రబాబుకు బానిసల్లా మాట్లాడుతున్నారు.

టీడీపీ నేతల చెంప చెళ్లుమనిపించేలా హైకోర్టు తీర్పు

అమరావతిలో అందరూ ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరుకుంటున్నారు. దానికి ప్రతిచోటా అడ్డుతగులుతూ వచ్చిన టీడీపీ నేతల చెంప చెళ్లుమనిపించే విధంగా హైకోర్టు తీర్పు ఉంది. ఎన్నో తరాల తర్వాత పెత్తందారుల పోకడలకు స్వస్తిపలికి పేదల రాజ్యానికి శ్రీకారం చుట్టిన సీఎం వైఎస్ జగన్ ఆలోచనను స్వాగతించకుండా చంద్రబాబు తగుదునమ్మా.. అంటూ తన బినామీలతో పేదలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో అప్పీల్ పిటిషన్ వేయించారు. హైకోర్టు కూడా పేదల పక్షాన నిలిచినా చంద్రబాబు కళ్లు తెరవలేదు. ఇక చంద్రబాబు కోరుకున్నట్టు పెత్తందారుల చేతిలోనే రాజధాని ఉండాలా... అన్ని వర్గాలు నివాసం ఉండే ప్రజారాజధానిగా ఉండాలా.. అనేది ప్రజలే తేల్చాలి. రైతులు రాజధానికి భూములు ఇచ్చినప్పుడు వాణిజ్య కేటగిరీలో వారికి ప్రభుత్వం ఎప్పుడో ప్లాట్లు కేటాయించింది. మిగులు భూములన్నీ ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. వాటిలో కొంత చట్టప్రకారం పేదలకు కేటాయించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంటే, మీకెందుకు అంత కడుపుమంట. సీఎం జగన్ రాష్ట్రంలో దాదాపు 30 లక్షల మంది ఆడబిడ్డలకు భూములు కొనుగోలు చేసి మరీ ఇళ్లస్థలాలు పంపిణీ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కుటుంబాలన్నీ సీఎం జగన్ వెంటనే నడుస్తున్నాయి.

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటులోనూ పక్షపాత ధోరణి

రాజధాని ప్రాంతంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో కూడా చంద్రబాబు పక్షపాత ధోరణి అవలంబించారు. మారుమూలన, వరద వస్తే మునిగిపోయే ప్రాంతంలో అంబేడ్కర్ విగ్రహం పెడతామని ప్రకటించారు. మా నాయకుడు వైఎస్ జగన్ మాత్రం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఉండాల్సింది ఒక మూలన మునిగిపోయే ప్రాంతంలో కాదని చెప్పి విజయవాడ నగరం నడిబొడ్డున 125 అడుగుల విగ్రహాన్ని, స్మృతివనం ఏర్పాటుచేస్తున్నారు.





తన యందు భయభక్తులు గల వారికి ఆయన కోర్కెలు నెరవేర్చును. వారి మొర ఆలకించి వారిని రక్షించును.

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, వైశాఖ మాసం, **తిథి:** బ.విదియ రా.8.55 వరకు, తదుపరి తదియ, **నక్షత్రం:** అనూరాధ రా.9.11 వరకు, తదుపరి జ్యేష్ఠ, **వర్జ్యం:** రా.2.34 నుండి 4.06 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.34 నుండి 5.25 వరకు, **అమృతఘడియలు:** ఉ.10.55 నుండి 11.44 వరకు.

సూర్యోదయం : 5.35
సూర్యాస్తమయం : 6.17
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

జో బైడెన్ (అమెరికా అధ్యక్షుడు)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

పిల్లలెవరైనా పనివేళల్లో ఆఫీస్ డెస్కుల మధ్య కనిపిస్తే వర్క్ కల్చర్‌లోని రాక్షసత్వం తటాలున పాత ఫైళ్ల బీరువాల వెనక్కు అదృశ్యమై పోతుంది ఆ కొద్దిసేపూ! టేబుల్ పైకెక్కి కూర్చున్న ప్రెసిడెంట్ ఆఫ్ అమెరికా బూట్ల పాదాలైనా సరే చటుక్కున సొరుగు కిందికి దిగిపోవాల్సిందే.

ఆ రోజు 'టేక్ యువర్ చైల్డ్ టు వర్క్' డే అన్న సంగతే నాకు గుర్తు లేదు! వైట్ హౌస్‌లో పనిచేసే వారి పిల్లలంతా గలగలమంటూ లోపలికి వచ్చేశారు.

"మిస్టర్ బైడెన్ ఇప్పుడు మమ్మల్ని ప్రశ్నలు అడుగుతారా..?"

"లేదు, మీరే మిస్టర్ బైడెన్‌ని ప్రశ్నలు అడుగుతారు!"... ప్రెస్ సెక్రెటరీ కెరీన్ జీన్ పియరీ ఆ పిల్లలకు చెబుతున్నారు.

పియరీ దట్టమైన బాయ్‌కట్ జుట్టుండే అమ్మాయి. ఆమె జీవిత భాగస్వామి సుజాన్ కురులైతే... అవి జలపాతాలే! సమయానుకూలతల్ని బట్టి వాళ్లిద్దరూ ఒకరు భర్త, ఒకరు భార్య అవుతుంటారు. వాళ్ల కూతురు సోలెయిల్. దత్తపుత్రిక.



"తనని తీసుకురాలేదా మిస్ పియరీ?" అని అడిగాను.

"లేదు, పెద్దదైపోయింది.." అన్నారు మిస్ పియరీ నవ్వుతూ.

"ఏడేళ్లకేనా!!" అని పెద్దగా నవ్వాను.

పిల్లలు పెద్దవాళ్లైపోతుంటే... వైట్ హౌస్ అయినా సరే.. అక్కడ నాన్న పని చేస్తున్నాడనో, అమ్మ పని చేస్తోందనో పిల్లల్లో ఆసక్తి ఏమీ జనరేట్ అవదనుకుంటాను.

"మిస్టర్ ప్రెసిడెంట్! మీరు చివరిసారిగా పర్యటించిన దేశం ఏది?"... చిన్నారి ఎవరో పెద్ద పరీక్షే పెట్టింది నాకు!

ఆలోచిస్తున్నాను. గుర్తుకు రావడం లేదు.

"చూడు బంగారం! ఇప్పటిదాకా నేను 89 దేశాల్లో పర్యటించాను. కానీ వాటిలో ఆఖర్న వెళ్లొచ్చిన దేశం ఏదో ఇప్పటికిప్పుడైతే వెంటనే చెప్పలేకపోతున్నాను.." అన్నాను.

"దట్ ఈజ్.. ఐర్లండ్"... పిల్లల్లోనే ఒకరు చెప్పారు.

"ఎస్.. ఐర్లండ్! యు ఆర్ కరెక్ట్. ఇప్పుడు గుర్తొచ్చింది.." అన్నాను.

ఒక్కసారిగా పిల్లల కేరింతలు. టీచర్ లేని క్లాస్‌రూమ్‌గా మారిపోయింది వైట్ హౌస్.

"నాదొక ప్రశ్న మిస్టర్ ప్రెసిడెంట్"... చిట్టి చెయ్యి ఒకటి పైకి లేచింది.

"వాట్ మీ.. బంగారం!"

"మిస్టర్ ప్రెసిడెంట్! మీకు ఎంతమంది గ్రాండ్‌సన్స్? ఎంతమంది గ్రాండ్‌డాటర్స్?"

జర్నలిస్టులు ఎవరూ ఎందుకని ఇంత మంచి ప్రశ్నలు వేయరు? వాళ్లెప్పుడూ ఎందుకని పుతిన్ గురించి, చైనా గురించి మాత్రమే అడుగుతుంటారు? లేదంటే అమెరికా గురించి!

"హనీ! నేను నా గ్రాండ్‌సన్స్, గ్రాండ్ డాటర్స్ పేర్లు చెబుతాను. మరి నువ్వు త్వరత్వరగా కౌంట్ చేసుకుంటావా?" అని, టకటకా పేర్లన్నీ చెప్పేశాను.

"కానీ మిస్టర్ ప్రెసిడెంట్.. మీరు ఐదు పేర్లు మాత్రమే చెప్పారు. ఆరో పేరు చెప్పలేదు..." గుంపులోంచి ఒక బుడతడు!


జర్నలిస్టులే నయం అనిపించింది! పాపం వాళ్లు చికాకు తెప్పించే ప్రశ్నలు మాత్రమే వేస్తారు... జ్ఞాపకశక్తిని గిల్లి, గిచ్చే ఇలాంటి ప్రశ్నలైతే అడగరు.

పిల్లలంతా వెళ్లిపోయాక లాంగ్ బెల్ కొట్టిన స్కూల్లా మిగిలిపోయింది వైట్ హౌస్. ఒక జ్ఞాపకంలా వచ్చి ఒక మరుపుగా వెళ్లిపోయారు!

ఇటీవల దక్షిణ కొరియా అధ్యక్షుడు వచ్చినప్పుడు వైట్ హౌస్ రోజ్ గార్డెన్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో హౌ ఓల్డ్ యామ్ ఐ అన్నది కూడా కూడా నేను చెప్పలేకపోయాను!

బైడెన్‌కు ఇప్పుడు 80 ఏళ్లు అని, ఇంకో టెర్మ్ కూడా ఉంటే, అప్పటికి ఆయనకు 86 ఏళ్లు వస్తాయని 'వాషింగ్టన్ పోస్ట్', 'న్యూయార్క్ టైమ్స్'... రోజూ రాస్తున్నాయి కనుక నా వయసెంతో గుర్తు పెట్టుకోవలసిన అవసరమైతే నాకు ఇప్పట్లో ఉండకపోవచ్చు.

ఈ బెదిరింపుల వెనుక...!



జనతంత్రం

వర్ధెల్లి మురళి

''అక్కరకు రాని చుట్టము, మ్రొక్కిన వరమీని వేల్పు, మోహరమున దానెక్కిన బారని గుర్రము, గ్రక్కున విడువంగ వలయు గదరా సుమతీ'' అన్నాడు శతకకారుడైన బద్దెన. అవసరానికి ఉపయోగపడని చుట్టాన్నీ, పూజించినా కోర్కెలు తీర్చని దేవుడినీ, యుద్ధంలో తానెక్కినప్పుడు పరుగెత్తని గుర్రాన్నీ వెంటనే వదిలేయాలని దాని అర్థం. అటువంటి అక్కరకు రాని ఒక చుట్టాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు నాలుగేళ్ల కింద వదిలించుకున్నారు. అలా వదిలించుకోవడం ఆయనకు బొత్తిగా నచ్చలేదు. కోపం తన్నుకొస్తున్నది. ఉక్రోషం లావాలా ఉప్పొంగుతున్నది. కళ్లెర్రబారుతున్నాయి. తనను వదిలించుకున్న ప్రజలకు శాపనార్థాలు పెడుతున్నారు. తనను ఓడించిన నాయకుడిపై బెదిరింపులకు దిగుతున్నారు. మధ్యేమధ్యే శోకం సమర్పయామి... వెక్కివెక్కి ఏడుస్తున్నారు.

ఓదార్పు కోసం పొరుగు రాష్ట్రాల నుంచి సెలబ్రిటీలను బతిమాలి పిలిపించుకుంటున్నారు. 'యే దిల్ మాంగే సింపతీ' అంటూ ఊరేగుతున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ఓదార్పు యాత్ర చేశారు. బాధలో ఉన్న వారిని ఓదార్చడానికి ఆయన ఈ యాత్రను చేపట్టారు. ఈ నాయకుడు మాత్రం తనను ఓదార్చండని యాత్రలు చేస్తున్నారు. ఇదీ ఇద్దరు నాయకుల ఫిలాసఫీల్లో ఉన్న మౌలికమైన తేడా!

'నూరు గొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకే గోవిందా' అంటారు. అలాగైంది ఆయన పరిస్థితి ఇప్పుడు. ఆయన మాత్రం భిన్నంగా ఆలోచిస్తున్నారు. కష్టాలన్నీ కట్టగట్టుకొని తన మీద దాడి చేస్తున్నాయని జనం నమ్మి తనను ఓదార్చాలి. తాను అధికారంలో ఉండగా చేసిన అవినీతి, అక్రమాలకు రాజ్యాంగబద్ధమైన ఇమ్యూనిటీ ఉండాలని ఆయన గట్టిగా నమ్ముతారు. కర్ణునికి కవచ కుండలాలెంత సహజమో, బాబుకు అవినీతి ఇమ్యూనిటీ అంత సహజమనీ మూడు దశాబ్దాలుగా యెల్లో మీడియా ప్రచారం చేసిపెట్టింది. ఈ ముప్పయ్యేళ్లలో ఎన్ని ఆరోపణలు కోర్టు మెట్లెక్కినా, బదిలీ లేని 'స్టే'షన్ మాస్టర్‌లా తాను పాతుకొనిపోలేదా? విచారణ జరగకుండా ఇరవైకి పైగా స్టేలు విజయవంతంగా తెచ్చుకోలేదా? ఇప్పుడేమైంది. తాను నగ్నంగా దొరికిపోయే కేసులో సుప్రీంకోర్టు స్టేను తొలగించడమేమిటి? కలికాలం కాకపోతే!... ఇదీ బాబు అండ్ కో భావజాలం.

రాష్ట్ర విభజన వెంటనే జరిగిన ఎన్నికల్లో మోదీ గాలి ఆసరాగా యెల్లో తెరచాప ఎత్తిపట్టి బాబు అధికారంలోకి వచ్చారు. ఫార్టీ ఇయర్స్ అనుభవజ్ఞుడు కనుక క్లిష్ట పరిస్థితుల్లో ఉపయోగపడతాడేమోనని కూడా కొందరు వయోధిక ఓటర్లు ఆలోచించి ఉండవచ్చు. నిజానికి అప్పుడు చంద్రబాబుకు లభించిన అవకాశం ఓ అద్భుతం. నవ్యాంధ్రను తీర్చిదిద్దడానికి లభించిన దివ్యమైన అవకాశం. సద్బుద్ధితో ఆలోచించి ఉంటే పాత పాపాలను కడిగేసుకోగలిగేవారు. ఆయన చంద్రబాబు కనుక అలా జరగలేదు! ''ఎలుక తోలు తెచ్చి యేడాది ఉతికినా, నలుపు నలుపే గాని తెలుపు గాదు, కొయ్యబొమ్మ తెచ్చి కొట్టిన పలుకునా, విశ్వదాభిరామ వినురవేమ!'' అన్నారు. స్వభావం మారకపోగా విశ్వరూపం దాల్చింది.

సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకోవాలనే మేనేజ్‌మెంట్ పాఠాన్ని బాబు పదేపదే వల్లెవేసేవారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని సొంత అవకాశంగా మలుచుకునేటందుకు ఒక అవినీతి క్రతువును ఆరంభించారు. అప్పటి ప్రతిపక్షం ఆ క్రతువు ఖరీదు ఆరు లక్షల కోట్లు ఉండవచ్చని ఉజ్జాయింపు అంచనా వేసింది. గ్రామస్థాయిల్లోనూ జన్మభూమి కమిటీల పేరుతో అవినీతి పిండారీ ముఠాలను ఎగదోశారు. ఆ అయిదేళ్లలో అవినీతి సెగ తగలని మనిషే లేడంటే అతిశయోక్తి కాదు. జనం కీలెరిగి వాతపెట్టారు. ఎన్నికల సమయానికి ఉప్పెనలా విరుచుకుపడి అక్కరకు రాని చుట్టాన్ని తరిమికొట్టారు.

ప్రజాభిప్రాయానికి అనుగుణంగా కొత్త ప్రభుత్వం బాబు అవినీతి పురాణంపై ఓ కేబినెట్ సబ్‌కమిటీని వేసింది. ఆ సబ్ కమిటీ అవినీతి తాలూకు నివ్వెరపోయే నిజాలను రూఢి పరుస్తూ ఒక నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. నివేదిక ఆధారంగా ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. బాబు ప్రభుత్వం అవినీతి విశ్వరూపానికి సంబంధించిన అనేక ఆధారాలను 'సిట్' సంపాదించగలిగింది. బ్రహ్మరాక్షసి లాంటి అవినీతిని తవ్వి తీయాలంటే కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా రంగంలోకి దిగాలని ప్రభుత్వానికి 'సిట్' సూచించింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఈలోగా చంద్రబాబు రంగంలోకి దిగిపోయారు. నాటి ప్రభుత్వంలో భాగస్వాములు కాని ఇద్దరు వ్యక్తుల చేత హైకోర్టులో పిటిషన్ వేయించారు. ఈ పిటిషన్

'నూరు గొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకే గోవిందా' అంటారు. అలాగైంది ఆయన పరిస్థితి ఇప్పుడు. ఆయన మాత్రం భిన్నంగా ఆలోచిస్తున్నారు. కష్టాలన్నీ కట్టగట్టుకొని తన మీద దాడి చేస్తున్నాయని జనం నమ్మి, తనను ఓదార్చాలి. తాను అధికారంలో ఉండగా చేసిన అవినీతి, అక్రమాలకు రాజ్యాంగబద్ధమైన ఇమ్యూనిటీ ఉండాలని ఆయన గట్టిగా నమ్ముతారు. కర్ణునికి కవచ కుండలాలెంత సహజమో, బాబుకు అవినీతి ఇమ్యూనిటీ అంత సహజమనీ మూడు దశాబ్దాలుగా యెల్లో మీడియా ప్రచారం చేసిపెట్టింది. ఈ ముప్పయ్యేళ్లలో ఎన్ని ఆరోపణలు కోర్టు మెట్లెక్కినా, బదిలీ లేని స్టేషన్ మాస్టర్‌లా తాను పాతుకొనిపోలేదా? విచారణ జరగకుండా ఇరవైకి పైగా స్టేలు విజయవంతంగా తెచ్చుకోలేదా? ఇప్పుడేమైంది. తాను నగ్నంగా దొరికిపోయే కేసులో సుప్రీంకోర్టు స్టేను తొలగించడమేమిటి? కలికాలం కాకపోతే!... ఇదీ బాబు అండ్ కో భావజాలం.

రాష్ట్ర విభజన వెంటనే జరిగిన ఎన్నికల్లో మోదీ గాలి ఆసరాగా యెల్లో తెరచాప ఎత్తిపట్టి బాబు అధికారంలోకి వచ్చారు. ఫార్టీ ఇయర్స్ అనుభవజ్ఞుడు కనుక క్లిష్ట పరిస్థితుల్లో ఉపయోగపడతాడేమోనని కూడా కొందరు వయోధిక ఓటర్లు ఆలోచించి ఉండవచ్చు. నిజానికి అప్పుడు చంద్రబాబుకు లభించిన అవకాశం ఓ అద్భుతం. నవ్యాంధ్రను తీర్చిదిద్దడానికి లభించిన దివ్యమైన అవకాశం. సద్బుద్ధితో ఆలోచించి ఉంటే పాత పాపాలను కడిగేసుకోగలిగేవారు. ఆయన చంద్రబాబు కనుక అలా జరగలేదు!

వేయడానికి వారికి ఎటువంటి అర్హత (లోకస్ స్టాండై) లేదనే న్యాయ నిపుణులు భావించారు. అయినప్పటికీ హైకోర్టులో 'సిట్' దర్యాప్తుపై స్టే మంజూరైంది. అదీ చంద్రబాబు ప్రత్యేకత.

దుర్యోధనుడికి జలస్తంభన విద్య వచ్చట. ఆ విద్య వలన ఆయన నీటిలో ఎంతసేపైనా మునిగి ఉండగలడు. కురుక్షేత్ర యుద్ధంలో కౌరవులందరూ చనిపోయిన తర్వాత మిగిలిన ఒక్క దుర్యోధనుడు ఓ మడుగులో దూరి దాక్కుంటాడు. రణశేషం ఉండకూడదు కనుక పాండవులు మడుగు వద్దకు చేరుకొని తిట్ల దండకం అందుకుంటారు. అభిమానధనుడైన దుర్యోధనుడు ఆ తిట్లు భరించలేక బయటకొచ్చి యుద్ధం చేస్తాడు. ఆ జలస్తంభన విద్య లాంటి న్యాయస్తంభన (స్టే ఆర్డర్) విద్య చంద్రబాబుకు తెలుసునని అభిజ్ఞవర్గాలు బలంగా నమ్ముతాయి. ఈ విద్య తెలిసినందున ఆయన దాని మాటున ఎంతకాలమైనా దాక్కోగలరు. దుర్యోధనుడి మాదిరిగా అభిమానధనం, గోంగూర ధనం వంటి సెంటిమెంట్లేవీ ఆయనకు లేవు. అందువల్ల కేసును ఎదుర్కోవాలని ఎవరెంత కవ్వించినా ఆయన చలించరు. 'స్టే'షన్ మాస్టర్‌గానే ఉండిపోతారు. ఈవిధంగా ఇప్పటికి ఇరవై రెండు పర్యాయాలు ఆయనలాగే ఉండిపోయారు.

కానీ ఇన్నాళ్లకు ఇన్నేళ్లకు ఇప్పుడేదో తేడా కొట్టడంతో బాబు కలవరపడిపోతున్నారు. 'సిట్' దర్యాప్తుపై హైకోర్టు విధించిన స్టేను సుప్రీంకోర్టు ఎత్తివేయడమేమిటి? దర్యాప్తు జరిగితే..? కేంద్ర సంస్థలు కూడా రంగంలోకి దిగితే ఏం చేయాలి? ఇప్పుడెవరికి చెప్పుకోవాలి? మార్గదర్శి లాంటి తన గురువు పరిస్థితే బాగాలేదు. ఆయన మంచం దిగనంటున్నారు. ఆపన్న హస్తం కోసం ఆయనే ఎదురుచూస్తున్నారు. కృష్ణపరమాత్ముడు పరమపదించారన్న వార్త విన్నప్పటి అర్జునుడి పరిస్థితి బాబుగారిది. ''మన సారథి, మన సచివుడు, మన వియ్యము, మన సఖుండు, మన బాంధవుడున్, మన విభుడు, గురుడు, దేవర, మనలను దిగనాడి చనియె మనుజాధీశా!'' అని ధర్మరాజు ముందు అర్జునుడు మొరపెట్టుకున్నాడట! ఇప్పుడు తానెవరి ముందు మొరపెట్టుకోవాలి? అకాల వర్షాలు ఆయన కంటికి ఒక సంక్షోభంలా కనిపించాయి. అవకాశాలు వెతుక్కోవడానికి గోదావరి జిల్లాలకు బయల్దేరారు.

సుప్రీంకోర్టు స్టే తొలగించిన రోజు. మీడియా ముందు ఆయన మొరపెట్టుకున్నారు. దాంతోపాటు గర్జనలకూ, గాండ్రింపులకూ, బెదిరింపులకూ కూడా పాల్పడ్డారు. ఆయన ఆవేశానికి ఎదురుగా వున్నవారు మ్రాన్పడిపోయారు. గత ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ప్రచారానికి సంబంధించి బాగా వైరలైన ఒక వీడియో చాలామందికి గుర్తుండే ఉంటుంది. అందులో పవన్ ఉన్నట్టుండి వీరావేశంతో చేసిన ఆంగిక వాచికాభినయాలకు పక్కనున్న కాకినాడ అభ్యర్థి జడుసుకుంటాడు. బిత్తరచూపులతో సదరు అభ్యర్థి ప్రదర్శించిన మూకాభినయం చార్లీ చాప్లిన్‌ను గుర్తుకు తెస్తుంది. మొన్నటి సమావేశంలో చంద్రబాబు ఎదురుగా ఉన్నవాళ్లలో కూడా పదిమందైనా చాప్లిన్లు ఉండి ఉంటారు.

ప్రజాస్వామ్య సంప్రదాయాలకు తిలోదకాలిస్తూ చంద్రబాబు బెదిరింపులకు దిగారు. బహుశా ఏ రాజకీయ నాయకుడూ తన ప్రత్యర్థిని ఉద్దేశించి ఇలాంటి బెదిరింపులు చేసి ఉండరు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని పరోక్షంగా ప్రస్తావిస్తూ ''అతనికి మిజరబుల్ ట్రీట్‌మెంట్ ఉంటుంది. చరిత్రలో ఏ నాయకుడికీ జరగని ట్రీట్‌మెంట్ ఇతనికి ఉంటుంది. అతిగా ప్రవర్తించే వారికి ఇలాంటి ఎండింగే ఉంటుంది. దానికి అతను సిద్ధంగా ఉండాలి. అతనే కాదు. అతని పార్టీ వాళ్లు కూడా ఇలాంటి ట్రీట్‌మెంట్‌కు రెడీ కావాలి'' – ఇదీ ఆయన బెదిరింపు. దీని తాత్పర్యమేమిటో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఆయనపై ఉన్నది. మిజరబుల్ ట్రీట్‌మెంట్ అంటే? ఏం చేస్తారు? నిస్పృహతో విసిరిన ఆఖరి బాణమా? ఏమైనా కుట్రనా? ఇది కోడ్ లాంగ్వేజా?... ఆయనే విడమర్చి చెప్పాలి.

ఈ పర్యటనలో బాబు ఉపయోగిస్తున్న అన్ పార్లమెంటరీ భాషను ఇక్కడ ప్రస్తావించడం లేదు. జనం నవ్వుకునేలా గొప్పలు చెప్పుకోవడం గురించి కూడా ఒకే ఒక అంశాన్ని ప్రస్తావించుకుందాము. 'తమ్ముళ్లూ! నేనే గనుక అధికారంలో ఉంటే మీ ధాన్యం తడిసే ఉండేదా?' అని ప్రశ్నించారు. వెంటనే జనంలో ఓ గొంతు 'మీరుంటే అసలు వర్షం పడితేగా?' అని వినిపించింది. తనకు నచ్చని కామెంట్లను ఆయన పట్టించుకోరు. తన ధోరణి తనదే! 'సముద్ర తీరంలో నిలబడి తుపాన్లను

ప్రజాస్వామ్య సంప్రదాయాలకు తిలోదకాలిస్తూ చంద్రబాబు బెదిరింపులకు దిగారు. బహుశా ఏ రాజకీయ నాయకుడూ తన ప్రత్యర్థిని ఉద్దేశించి ఇలాంటి బెదిరింపులు చేసి ఉండరు. ముఖ్యమంత్రి జగన్‌ని పరోక్షంగా ప్రస్తావిస్తూ "అతనికి మిజరబుల్ ట్రీట్‌మెంట్ ఉంటుంది. చరిత్రలో ఏ నాయకుడికీ జరగని ట్రీట్‌మెంట్ ఇతనికి ఉంటుంది. అతిగా ప్రవర్తించే వారికి ఇలాంటి ఎండింగే ఉంటుంది. దానికి అతను సిద్ధంగా ఉండాలి. అతనే కాదు. అతని పార్టీ వాళ్లు కూడా ఇలాంటి ట్రీట్ మెంట్‌కు రెడీ కావాలి" – ఇదీ ఆయన బెదిరింపు. దీని తాత్పర్యమేమిటో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఆయనపై ఉన్నది. మిజరబుల్ ట్రీట్‌మెంట్ అంటే? ఏం చేస్తారు? నిస్పృహతో విసిరిన ఆఖరి బాణమా? ఏమైనా కుట్రనా? ఇది కోడ్ లాంగ్వేజా? ఆయనే విడమర్చి చెప్పాలి.

ఈ పర్యటనలో బాబు ఉపయోగిస్తున్న అన్ పార్లమెంటరీ భాషను ఇక్కడ ప్రస్తావించడం లేదు. జనం నవ్వుకునేలా గొప్పలు చెప్పుకోవడం గురించి కూడా ఒకే ఒక అంశాన్ని ప్రస్తావించుకుందాము. 'తమ్ముళ్లూ! నేనే గనుక అధికారంలో ఉంటే మీ ధాన్యం తడిసే ఉండేదా?' అని ప్రశ్నించారు. వెంటనే జనంలో ఓ గొంతు మీరుంటే అసలు వర్షం పడితేగా?' అని వినిపించింది. తనకు నచ్చని కామెంట్లను ఆయన పట్టించుకోరు. తన ధోరణి తనదే!

కంట్రోల్ చేస్తున్నాను, తుపాకులతో వర్షం కురిపించాను'... వగైరా వ్యాఖ్యానాలు చేసిన మానసిక స్థితి లోంచే.. 'నేనుంటే మీ ధాన్యం తడిసేది కాద'న్న వ్యాఖ్యానం వెలువడి ఉంటుంది. జనానికి కొంత కాలక్షేపం.

బాబు అవినీతి దర్యాప్తుపై ఉన్న స్టేను సుప్రీంకోర్టు తొలగించిన తర్వాత ఆయన కూటమికి మరో పిడుగు లాంటి వార్త. రాజధాని ప్రాంతంలో కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన యాభైవేల మంది పేద ప్రజలకు సెంటు భూమి చొప్పున ఇళ్ల స్థలాల కోసం ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయానికి హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్ణయాన్ని అడ్డుకోవడానికి రెండేళ్లుగా బాబు కూటమి చేయని ప్రయత్నం లేదు. పేదలకు అక్కడ ఇళ్ల స్థలాలిస్తే 'సామాజిక సమతౌల్యత' దెబ్బతింటుందని కోర్టుకు వెళ్లారు. అదొక గంభీరమైన పదం మాత్రమే! ఆ ముసుగు పదాన్ని తొలగిస్తే పేద ప్రజల పట్ల అదొక భయంకరమైన అస్పృశ్య భావన. తమ పక్కన పేదవారు నివసిస్తే మైలపడిపోతామనే పెత్తందారీతనపు కొవ్వెక్కిన అహంకారం. ఈ మనోవికారానికి ముసుగు కప్పి సాంకేతిక కారణాలు జోడిస్తూ చేసిన అభ్యంతరాలను ప్రభుత్వ న్యాయవాది బలంగా తిప్పికొట్టారు.

ఈ తీర్పు వచ్చిన రోజు కూడా చంద్రబాబువి ఆగ్రహావేశాలే! కొంత తటస్థంగా ఉండే మీడియాను కూడా ఈసారి బెదిరించారు. తాను కోరుకున్నట్లు ప్రసారాలు చేయని రెండు చానల్స్‌ను నిషేధిస్తానని బ్లాక్‌మెయిలింగ్‌కు దిగజారారు. ఆ రెండు చానల్స్‌ను పేరుపెట్టి మరీ హెచ్చరించారు. 'సాక్షి' సంగతి సరేసరి. దాన్ని ముందే నిషేధిస్తారట! మీడియా మొత్తం ఈనాడు, ఆంధ్రజ్యోతి, ఏబీఎన్, టీవీ–5 మాదిరిగా ఉండాలి. లేదంటే తన ఆగ్రహానికి గురికాక తప్పదనే సందేశాన్ని ఆయన బహిరంగంగా పంపిస్తున్నారు. రాజకీయంగా చిట్టచివరి జారుడు మెట్టు మీదకు చేరుకోవడంతో ఆయన నిస్పృహ మాటల్లో స్పష్టంగా బయటపడుతున్నది.

పేదలకు ఇళ్లస్థలాలు రాజధానిలో ఇవ్వకూడదనీ, పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తే ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందనీ, పేద పిల్లలకు ఇంగ్లిషు చదువులొద్దనీ, అవి తమ పిల్లలకు మాత్రమే పరిమితం కావాలనీ హూంకరిస్తున్న పెత్తందారీతనంపై సాధారణ ప్రజలు మండిపడుతున్నారు. తమ పిల్లలు కూడా పెద్దవారితో సమానంగా నాణ్యమైన చదువులు చదవాలనీ, వైద్యరంగం అభివృద్ధితో పెరుగుతున్న ఆయుఃప్రమాణాలు తమకూ వర్తించాలనీ, తమ శ్రమకు లాభదాయకమైన విలువ, గౌరవం లభించాలనీ పేద ప్రజలు కోరుకుంటున్నారు. బలహీనవర్గాలు, మహిళలు సాధికారతను కోరుకుంటున్నారు. సామాజిక, రాజకీయ రంగాల్లో తగిన వాటానూ, గౌరవప్రదమైన స్థానాన్నీ అభిలషిస్తున్నారు. ఇవన్నీ న్యాయమైన కోర్కెలు. రాజ్యాంగం ఇచ్చిన హామీలే. కానీ ఇన్నాళ్లు ఈ సామాజిక న్యాయం తమకు దక్కకుండా చేసిన పెత్తందారి తోడేళ్లెవరో జనం గుర్తించగలుగుతున్నారు. తమకు అండగా నిలబడుతున్నవాళ్లెవరో ప్రజలకు తేటతెల్లమవుతున్నది. రాజధానిలో పేద ప్రజలకు ఇళ్ల పట్టాల సమస్యే ఒక లిట్మస్ టెస్ట్. ఈ అంశాన్ని వ్యతిరేకిస్తున్న వాళ్లంతా పెత్తందారీ తొత్తులే! వాడు ఎర్రజెండా ముసుగేసుకున్నా సరే! ఎవరేమిటనే సంగతి జనానికి స్పష్టంగా తెలిసిపోయిందన్న ఉక్రోషమే 'బాబు అండ్ కో'లో బుసకొడుతున్నది. వచ్చే ఎన్నికల్లో పాత ఫలితాలే పునరావృతమయ్యే పరిస్థితి విస్పష్టంగా కనిపిస్తున్నది. అందుకే ఈ నిస్పృహ. అందుకే ఈ బెదిరింపులు.

vardhelli1959@gmail.com

ఇవా పెరోన్ బాటలో ఏపీ

దాతృత్వం పేదల నుంచి సంపన్నులను ఎడంగా ఉంచుతుంది. సహాయం పేద లను సంపన్నులతో సమస్థాయికి పెంచు తుంది.
– ఇవా పెరోన్, అర్జెంటీనా దివంగత ప్రథమ మహిళ

మే 7 ఇవా పెరోన్ జయంతి. తన జన్మభూమిలోనే కాక, ప్రపంచంలో ఆకలి, పేదరికం, అనారోగ్యం మానవాళిని పట్టి పీడిస్తున్న ప్రతి మూలలోనూ ఈనాటికీ ఆమె భావాలు ఆమెను కారణజన్మురాలిని చేస్తూనే ఉన్నాయి. జీవితపు కనీసావసరాలకు పరిష్కారం చూపే నాయకులు లేనప్పుడు భారీస్థాయిలో ఆర్థిక అసమానతలు ఏర్పడతాయని నమ్మినవారు ఇవా పెరోన్.

శ్రామిక వర్గాల గౌరవాన్ని పొందిన 'అర్జెంటీనా ఆధ్యాత్మిక నాయకురాలు'గా ఆమె ప్రసిద్ధి చెందారు. మానవీయమైన ఆర్థిక సమానత్వ సాధనకు అంకిత భావంతో పని చేసినందుకే ఆమెకు ఆ పేరు వచ్చి ఉంటుందని నా భావన. ఎందుకంటే అవసరంలో ఉన్న వారి తక్షణ కష్టాలను అర్థం చేసుకోడానికి మనలో ఆధ్యాత్మికమైన బాధ్యత ఉండాలి. అదొక రోజువారీ పనిలానో, వేషధారణలానో ఉండకూడదు. ఇవా దీనిని అర్థం చేసుకున్నారు. ఆచరణలో పెట్టారు.

భవిష్యత్ సంరక్షణ అనే ముసుగులో నాయకులుగా చలామణీ అవుతున్నవారు.. ఆసరాతో ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు పాటుపడుతున్న నిజమైన నాయకులపై దుష్ప్రచారానికి ఒడిగట్టడం పేదల స్థితిగతులు ఏ మాత్రం మెరుగుపడకుండా అడ్డుకుంటుంది. అర్జెంటీనా అధ్యక్షుడు జువాన్ పెరోన్ సతీమణిగా ఇవా ఆ దేశంలోని ఉన్నత వర్గాలకు ప్రభుత్వ రాయితీలను తగ్గించడంలో కీలక పాత్ర పోషించారు. ఆమె తన సొంత 'ఇవా ఫౌండేషన్'తో వాలంటీర్ వ్యవస్థను ఏర్పరిచారు. వ్యాపార వర్గాలు సమకూర్చిన నిధులు, నేషనల్ లాటరీ, ఇతర నిధులలో గణనీయమైన కోతలతో మిగిలిన వనరులతో అర్జెంటీనా అంతటా ఆమె ఈ వాలంటీర్ వ్యవస్థతో వేలాది ఆసుపత్రులు, పాఠశాలలు; అనాథ, వృద్ధాశ్రమాలు, స్వచ్ఛంద సంస్థలను ప్రారంభించి ప్రజాసంక్షేమానికి తోడ్పడ్డారు. ఆ దేశంలో మహిళలకు ఓటు హక్కు చట్టం రూపుదాల్చడం ఇవా కృషి ఫలితమే. 1949లో ఆమె పెరొనిస్టా ఫెమినిస్టు పార్టీని స్థాపించారు.



ఇవా పెరోన్ : అర్జెంటీనాలో ఇవా స్మారకస్థలి వద్ద వ్యాస రచయిత్రి

ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే – ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, సహాయ పథకాలపై వినిపిస్తున్న కొన్ని ప్రతికూల అభిప్రాయాలు నా చెవిని సోకాయి. కానీ నిశితంగా పరిశీలించిన మీదట రాష్ట్రంలోని అట్టడుగు వర్గాల కోసం ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక తోడ్పాటు ఆదర్శవంతమైనదని నేను గ్రహించాను. ఆ సంకల్పబలం ఇవా పెరోన్‌ను తప్పక గుర్తు చేస్తుంది. రెండు ముఖ్యమైన పరిశీలనలతో నేనీ మాట అంటున్నాను. ఒకటి : ఏపీలో ప్రతి ఒక్క పేద వర్గం గత నాలుగేళ్లలో ఆర్థికంగా మెరుగు పడింది. రెండు: వ్యవస్థీకృత నిర్మాణం, ప్రక్రియల ద్వారా ఆర్థిక సహాయం పంపిణీ అవుతోంది. అది కూడా చాలా గౌరవప్రదంగా, అతి తక్కువ సమస్యలతో అత్యంత ప్రభావవంతంగా!

మరి అలాంటప్పుడు ఆర్థిక సహాయ పథకాలపై ఎందుకీ సణుగుడంతా?! ఎందుకంటే రాజకీయ ప్రయోజనాల కోసం విషయాన్ని వివాదాస్పదం చేయడానికే! ఎవరైనా నేలకు ఒక చెవిని ఆన్చితే రెండు స్పష్టమైన కథనాలు వినిపిస్తాయి. మొదటి కథనం.. సంతృప్తి చెందిన లబ్ధిదారుల గురించి, వారికి సరళంగా అందుతున్న సహాయం గురించి ఉంటుంది. రెండో కథనం మొదటి కథనానికి విరుద్ధంగా, నిందాపూర్వకంగా ఉంటుంది. హామీలను అమలు చేయడం కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడాన్ని ప్రత్యర్థులు ఆర్థిక వ్యవస్థకు జరుగుతున్న చేటుగా ప్రచారం చేస్తున్నారు.

ఇటాంటి ప్రచారాలు ఏదీ కూడా... నిబద్ధత కలిగి, పేదల సంక్షేమానికి కట్టుబడి నిశ్చయంతో ముందుకు సాగుతూ ఉన్న నాయకుడిని ఏమీ చేయలేవు. పూర్వం తమ పాలనలో, తమ విధానాలతో పరిశ్రమలను తెచ్చామనీ, నేటి మౌలిక సదుపాయాలన్నీ ఆనాటి తమ చొరవ వల్లే రూపుదిద్దుకున్నాయనీ, అవన్నీ దీర్ఘకాలికమైన ప్రయోజనాలిచ్చేవనీ చెప్పుకునే నాయకులు ఇవాల్టి గురించి పట్టించుకోరా? ఆకలితో ఉన్న పిల్లవాడికి ఆహారం ఇవ్వడానికి తల్లి ఈ రోజు పడుతున్న క్షోభను; వృద్ధులు, అశక్తులకు ఈరోజు అవసరమైన ఆసరాను, విద్యార్థి జీవితానికి విద్య ద్వారా ఈ రోజు ఏర్పరచవలసిన ధీమాను కేవలం భవిష్యత్ అవసరాల పెట్టుబడుల గురించి ఆలోచించే మనస్తత్వాలు గుర్తించలేవు. వర్తమానానికి, భవిష్యత్తుకు సమతుల్యత అవసరం. అదిప్పుడు కచ్చితంగా ఏపీలో ఉంది.

ఆర్థికాభివృద్ధి పథంలో జరుగుతున్న సహాయ పథకాలపై అబద్ధాలను ప్రచారం చేస్తూ, మంచిని తిరస్కరిస్తున్న ప్రత్యర్థి రాజనీతిజ్ఞులు పునరాలోచన చేయాలి. ఇవా పెరోన్ మాదిరిగా ప్రపంచంలో చిరస్మరణీయం అయేందుకు నిబద్ధతతో కూడిన నిజాయితీ, పట్టుదల అవసరం. ఇవా పెరోన్ తన 33వ ఏట మరణించారు. ఆమె జీవిత కాలం బహు స్వల్పమే అయినప్పటికీ ఆమె ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిజమైన నాయకులకు ప్రేరణగా పనిచేస్తూనే ఉంటుంది.

– రాణీ రెడ్డి

పేరాశ దుఃఖహేతువు

పూర్వం ఒక ఊరిలో కామయ్య అని ఒక పిసినిగొట్టు ఉండేవాడు. ఒకసారి అతడి భార్యకు జబ్బు చేసింది. నీరసంతో మంచం పట్టిన ఆమెకు మందులతోపాటు బలం కోసం కొబ్బరిబోండాం నీళ్ళు తాగించాల్సి వచ్చింది. దగ్గరలో ఉన్న దుకాణానికి వెళ్లి ధర అడిగాడు. రెండు అణాలన్నాడు దుకాణదారు. 'అబ్బో, రెండు అణాలా! అణాకు రాదా?' అని అడిగాడు కామయ్య. 'వస్తుంది, కానీ ఇక్కడ కాదు. పొరుగూరిలో' అని చెప్పాడు. 'సరే' అని పొరుగూరికి వెళ్ళాడు అక్కడి దుకాణంలో కొబ్బరిబోండాం 'వెల ఎంత?' అని అడిగాడు కామయ్య. 'అణాకి ఒకటి' చెప్పాడు దుకాణం మనిషి. 'అబ్బో, అణానే! అర్ధణాకు రాదా?' అడిగాడు కామయ్య. 'అర్ధణా ఎందుకు? ఊరికినే కూడా వస్తుంది. ఊరి పొలిమేరలో చెట్లున్నాయి. కావలసినన్ని కోసుకో' అని సమాధానం చెప్పాడు దుకాణం మనిషి.

జ్యోతిర్మయం

కామయ్యకు మహదానందం కలిగింది. గబగబా చెట్టెక్కాడు. చెట్టు మొవ్వలో గెలకున్న కాయలను లాగి కింద పడేసే క్రమంలో పట్టు తప్పి కింద పడ్డాడు. నడుముకు దెబ్బ తగిలింది. అలా పడివున్న కామయ్యను చుట్టుపక్కల పొలాల్లోని వాళ్ళు చూసి, సాయంపట్టి అటుగా వెళుతున్న ఎడ్లబండిలో పడుకోబెట్టి అతని ఊరు పంపించారు. అలా నడుముకు దెబ్బ తగిలించుకొని వచ్చి, జరిగిన విషయాన్ని భార్యకు చెప్పాడు 'ఇప్పుడు ఒకరికి ఇద్దరం మంచాల పాలయ్యాం. దిక్కెవరు దేవుడా!' అంటూ విలపించిందామె.

ఆ సమయంలో భిక్షాటనకు వచ్చిన ఓ సాధువు సంగతి తెలుసుకొని 'డబ్బు ఆదా చెయ్యాలని ఆశించడంలో తప్పు లేదు. ఆశ పేరాశగా మారితేనే ప్రమాదం. చెట్టు మీద నుంచి పడినా ఇంకా జీవించి ఉన్నందుకు దేవునికి కృతజ్ఞతలు చెప్పుకో' అంటూ హితోపదేశం చేశాడు కామయ్యకు.

– వెంకట్ భట్టు

క్లుప్తంగా...

తిరుపతమ్మ సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి



వేద పండితుల ఆశీర్వచనం తీసుకుంటున్న హైకోర్టు న్యాయమూర్తి వి.గోపాలకృష్ణారావు

పెనుగంచిప్రోలు : ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో కొలువైన తిరుపతమ్మ అమ్మవారిని శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి వి.గోపాలకృష్ణారావు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు.

సత్యదేవునికి హైకోర్టు న్యాయమూర్తుల పూజలు



ఆలయంలో జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్, జస్టిస్ మల్లికార్జునరావు కుటుంబ సభ్యులు

అన్నవరం: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్, జస్టిస్ టి.మల్లికార్జునరావు శనివారం రత్నగిరిపై సత్యదేవుని దర్శించి పూజలు చేశారు. ముందుగా వారికి వేద పండితులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం వేదపండితులు వేదాశీస్సులు అందించారు.

ఉదయగిరి నవాబు వారసురాలు ఖాదర్ నీసా బేగం కన్నుమూత



ఖాదర్ నీసా బేగం (ఫైల్)

కావలి: ఉదయగిరి నవాబుల వారసురాలు ఖాదర్ నీసా బేగం (75) నెల్లూరు జిల్లా కావలిలో శనివారం మరణించారు. స్వాతంత్య్రానికి పూర్వం ఉదయగిరి నవాబులకు చరిత్రలో ప్రత్యేకమైన స్థానం ఉంది. ఉదయగిరి జాగిర్దారు అబ్దుల్ ఖాదర్ సాహెబ్ చాబుదొర వారసురాలు ఖాదర్ నీసా బేగం. ఈమె భర్త పేరు గౌస్ సాహెబ్ రోజ్దార్. ఉదయగిరి కోట లోపల మసీదులు, ఆలయాల విశిష్టత గురించి, హిందు ముస్లింలు సోదరులుగా కలిసి జీవించే విధానాన్ని ఖాదర్ నీసా బేగం ప్రజలకు తెలియజేస్తుండేవారు. ఆమెకు ఏడుగురు కుమారులు, ఒక కుమార్తె సంతానం.

12న రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై చార్జిషీట్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

రాజమహేంద్రవరం సిటీ: రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఈ నెల 12వ తేదీన రాష్ట్రస్థాయిలో చార్జిషీట్ వేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు చెప్పారు. రాజమహేంద్రవరంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై నాలుగు రకాలుగా ఆందోళనలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో అభియోగపత్రాలను అందజేస్తామన్నారు. జిల్లాస్థాయిలో అవినీతిపై చార్జిషీట్ రూపొందించి ఎస్పీకి అందిస్తామని తెలిపారు.

పన్ను ఎగవేసే కంపెనీల్లో విజిలెన్స్ తనిఖీలు చేయొచ్చు

జీఎస్టీ కింద రిజిస్టర్ అయిన సంస్థల్లోనూ తనిఖీలు చేయొచ్చు

- రెండు శాఖల మధ్య సమాచార మార్పిడి తప్పేమీ కాదు
- ట్యాక్స్ విభాగం, ప్రభుత్వ శాఖలు విజిలెన్స్ పరిధిలోకి వస్తాయి
- ప్రభుత్వ రంగ సంస్థలు, మునిసిపాలిటీలు, జెడ్పీలు కూడా వస్తాయి
- సుధాకర్ ట్రేడర్స్ కేసులో హైకోర్టు ధర్మాసనం తీర్పు



సాక్షి, అమరావతి : రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పరిధిపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే, పన్ను ఎగవేతకు పాల్పడే వ్యాపార సంస్థలు, కంపెనీల్లో తనిఖీ చేసే అధికారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఉందని తీర్పునిచ్చింది. జీఎస్టీ చట్టం కింద రిజిస్టర్ అయిన కంపెనీలు, వ్యాపార సంస్థల్లో కూడా తనిఖీలు చేసే అధికారం కూడా ఈ విభాగానికి ఉందని తేల్చి చెప్పింది. ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ సైతం విజిలెన్స్ పరిధిలోకి వస్తుందని స్పష్టం చేసింది. తమ కంపెనీలో తనిఖీలు చేసి, అమ్మకాల టర్నోవర్‌ను తగ్గించి చూపినట్లు పేర్కొంటూ విజిలెన్స్ అధికారులు జీఎస్టీ అధికారులకు అలర్ట్ నోట్ పంపడం జీఎస్టీ చట్ట నిబంధనలకు విరుద్ధమంటూ కర్నూలుకు చెందిన సుధాకర్ ట్రేడర్స్ చేసిన వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. అయితే, విజిలెన్స్ అలర్ట్ నోట్ ఆధారంగా సుధాకర్ ట్రేడర్స్ వివరణ కోరుతూ వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ జారీ చేసిన నోటీసులను రద్దు చేసింది. జీఎస్టీ చట్టం ప్రకారం చీఫ్ కమిషనర్ లేదా అతని నుంచి ఆథరైజేషన్ పొందిన అధికారికి మాత్రమే నోటీసులు జారీ చేసే అధికారం ఉందని తెలిపింది. తిరిగి చీఫ్ కమిషనర్ లేదా అతని ఆథరైజేషన్ పొందిన అధికారులు సుధాకర్ ట్రేడర్స్‌కు నోటీసులు జారీ చేసి, వారి వివరణ తీసుకొని, ఆ తరువాత చట్ట ప్రకారం తగిన ఉత్తర్వులు జారీ చేయాలని అధికారులను ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు, జస్టిస్ జ్యోతిర్మయి ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది.

సమాచార మార్పిడిలో తప్పు లేదు

ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగించే అంశాలపై విచారణ, దర్యాప్తు చేయడం, ప్రభుత్వ ఆదాయ వనరులకు గండికొట్టే వారిపై చర్యలు తీసుకోవడం తదితర లక్ష్యాలతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏర్పాటైందని తెలిపింది. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, మునిసిపాలిటీలు, జెడ్పీలు విజిలెన్స్ పరిధిలోకి వస్తాయంది. పన్ను ఎగవేతను అడ్డుకునేందుకు రెండు శాఖల మధ్య సమాచార మార్పిడిలో ఎలాంటి తప్పూ లేదని స్పష్టం చేసింది.

అలర్ట్ నోట్ ఆధారంగా నోటీసులివ్వడం చట్ట విరుద్ధం

ఐరన్, స్టీల్ వ్యాపారం చేసే సుధాకర్ ట్రేడర్స్‌లో విజిలెన్స్ అధికారులు 2022 సంవత్సరంలో తనిఖీలు చేశారు. అమ్మకాల టర్నోవర్‌ను తక్కువ చేసి చూపారని వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అలర్ట్ నోట్ పంపారు. దీని ఆధారంగా వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ సుధాకర్ ట్రేడర్స్‌కు నోటీసులు పంపి, వివరణ కోరారు. దీనిపై సంస్థ యజమాని ఎస్.సుధాకర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ఎంవీకే మూర్తి వాదనలు వినిపిస్తూ.. జీఎస్టీ చట్టం కింద రిజిస్టర్ అయిన డీలర్‌కు చెందిన సంస్థల్లో తనిఖీలు చేసే అధికారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు లేదన్నారు. అందువల్ల విజిలెన్స్ అలర్ట్ నోట్ ఆధారంగా డిప్యూటీ కమిషనర్ ఇచ్చిన నోటీసులు చెల్లవన్నారు. హోంశాఖ తరఫున ప్రభుత్వ న్యాయవాది వేలూరి మహేశ్వరరెడ్డి వాదనలు వినిపిస్తూ.. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే వారి విషయంలో స్పందించే అధికారం విజిలెన్స్‌కు ఉందన్నారు. సుధాకర్ ట్రేడర్స్‌లో స్టాక్‌లో తేడాలున్నాయని, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేసినట్లు గుర్తించామన్నారు. దీంతో వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అలర్ట్ నోట్ పంపి, పన్ను ఎగవేతను అడ్డుకోవాలని కోరామన్నారు. వాణిజ్య పన్నుల శాఖ తరఫున ప్రభుత్వ న్యాయవాది వైఎస్ వివేకానంద వాదనలు వినిపిస్తూ, రిటర్న్స్‌లో లోపాలుంటే వాటిపై వివరణ ఇవ్వాలంటూ నోటీసులు జారీ చేసే అధికారం తమకుందన్నారు.

బహుజనుల పోరాటానికి 951 రోజులు

- పేదల హక్కులను అడ్డుకున్నందుకు ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమం
- కులవాదంతో తప్పుడు కేసులు వేసినా వెన్నుచూపని పోరాటం
- 54 వేల పట్టాలు సాధించి మూడు రాజధానుల దిశగా అడుగులు



సీఎం వైఎస్ జగన్ చిత్రపటం వద్ద సంతోషం వ్యక్తం చేస్తున్న బహుజన పరిరక్షణ సమితి నేతలు

తాడికొండ: అమరావతిలో అందరికీ సమాన హక్కులు.. అన్ని కులాల వారికీ సమాంతర జీవన హక్కులు కల్పించాలని కోరుతూ బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటం శనివారం 951వ రోజుకు చేరింది. బహుజనుల హక్కులను హరిస్తూ.. కులవాదంతో చంద్రబాబు అండ్ కో చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా 2020 మార్చి 9న రిలే దీక్షలు చేపట్టిన ఉద్యమం ఇప్పటికీ అవిశ్రాంతంగా కొనసాగుతోంది. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం నుంచి అసెంబ్లీకి వెళ్లే సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని కొనసాగిస్తున్నారు. మూడు రాజధానులు వద్దంటూ న్యాయస్థానం నుంచి స్టే ఉత్తర్వులు తెచ్చిన కులవాదుల ఆట కట్టించేందుకు బహుజన పరిరక్షణ పేరుతో 266 దళిత సంఘాలు, ప్రజాసంఘాలు పోరాటానికి దిగాయి. ఇందులో 70 సంఘాలు ప్రత్యక్షంగా పాల్గొని ఉద్యమం నిర్వహిస్తుండగా.. 194 సంఘాలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, పక్క రాష్ట్రాల నుంచి మద్దతు తెలిపాయి. ఒకే అంశంపై సుదీర్ఘంగా పోరాటం చేసిన ఏకైక ఉద్యమం బహుజన పరిరక్షణ సమితి ఉద్యమంగా ఈ ఉద్యమం చరిత్రకెక్కింది.

బహిరంగ నిరసనతో కదకంటూ పోరాటం..

అమరావతిలో 54 వేల పేద కుటుంబాలకు ఇళ్ల పట్టాలతోపాటు ఇళ్లు కట్టి ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించగా.. కులవాదులు కోర్టుకు వెళ్లి స్టే ఉత్తర్వులు తెచ్చారు. సీఆర్డీయే చట్టంలో పొందుపరచిన ప్రకారం 5 శాతం భూమిని పేదలకు కేటాయించి.. శాటిలైట్ సిటీ కట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా.. పేదలు ఈ ప్రాంతంలో ఉంటే సామాజిక అసమతుల్యత ఏర్పడుతుందంటూ కులవాదంతో అడ్డుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేశారు. పేదలకు ఇంగ్లిష్ మీడియం విద్య అందకుండా చేసేందుకు కుట్ర పన్నిన కులవాదులు కార్పొరేట్ స్కూళ్లతో కుమ్మక్కై తప్పుడు కేసులు వేయించారు. పూలింగ్ పేరిట ప్రభుత్వానికి భూములిచ్చిన రైతులకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నా.. రైతుల ముసుగులో కులవాదులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సేవ్ అమరావతి పేరిట దొంగ ఉద్యమం చేపట్టారు.

అడ్డంకులు ఎదురైనా..

2020 నవంబర్‌లో ఉద్దండరాయుని పాలెంలో ఎంపీ నందిగం సురేష్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు బహుజన పరిరక్షణ సమితి నాయకులు వెళితే అమరావతి శిబిరంలో ఉన్న కులవాదులు రాళ్లతో దాడి చేశారు. బహుజనులపై కవ్వింపు చర్యలకు పాల్పడి దుర్భాషలాడుతూ దాడులకు తెగబడ్డారు. దీనిపై కూడా పోలీసు కేసులు నమోదయ్యాయి. కాగా, 2021 ఫిబ్రవరి 21న కులవాదులంతా కలిసి ఆటోలలో ఉద్యమానికి వస్తున్న మహిళలపై దాడులకు తెగబడ్డారు. రైతుల ముసుగులో ఉన్న విచక్షణ రహితంగా దాడులు చేయడంతో మహిళలు సైతం దెబ్బలు తిని ఇబ్బందులకు గురయ్యారు. వీటన్నింటిని తట్టుకుని నిలబడి ఉద్యమం చేస్తున్న వారిపై బెదిరింపులకు పాల్పడినా అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్నారు.

ఇలాంటి ఆగడాలపై బహుజన పరిరక్షణ ఉద్యమం కన్నెర్ర చేసింది. వారి ఆగడాలను ఎండగడుతూ బహుజనుల కలలు సాకారమయ్యే వరకు కడకంటూ పోరాటం కొనసాగిస్తోంది.

'ఇకనైనా బుద్ధి తెచ్చుకుంటే బాబుకు మంచిది'

శనివారం నాటి 951వ రోజు దీక్షలో బహుజన పరిరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పుతో అయినా చంద్రబాబు తన తప్పుడు విధానాలను మార్చుకోవాలని.. కోర్టు తీర్పును స్వాగతించి పేదలకు ఈ ప్రాంతంలో అడ్డంకులు లేకుండా చూడాలని కోరారు. అలా కాదని వ్యవస్థలను ప్రలోభాలకు గురిచేసి బహుజనుల్ని ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని హైకోర్టు తీర్పు ఇస్తే వామపక్షాలు, ఇతర పార్టీలు స్వాగతించకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గురునాథం, న్యాయవాది పెరికే వరప్రసాద్, వివిధ సంఘాల నాయకులు నూతక్కి జోషి, బేతపూడి సాంబయ్య, ఈపూరి ఆదాం, పులి దాసు, బొలిమేర శ్యామ్యూల్, పల్లె బాబు, కారుమూరి పుష్పరాజ్ తదితరులు ఉన్నారు.

2 నెలల్లో 2 వేల ఐటీ ఉద్యోగాలు

నైపుణ్యం కలిగిన మానవ వనరుల అన్వేషణలో విశాఖ ఐటీ కంపెనీలు

- ఏపీఎస్ఎస్‌డీసీ, ఐటాప్‌తో కలిసి శిక్షణ ఇచ్చే విధంగా ఐటీ శాఖ ఏర్పాట్లు
- ఇన్ఫోసిస్, బీఈఎల్, అమెజాన్ డీసీ, రాండ్‌శాండ్‌ల రాకతో ఐటీ నిపుణులకు పెరిగిన డిమాండ్

సాక్షి, అమరావతి: ఐటీ దిగ్గజ కంపెనీలు తమ కార్యకలాపాలను విశాఖపట్నానికి విస్తరిస్తుండటంతో నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. త్వరలో కార్యకలాపాలు ప్రారంభించనున్న ఇన్ఫోసిస్‌తో పాటు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించిన కేంద్ర రక్షణ శాఖకు చెందిన భారత్ ఎలక్ట్రానిక్స్ (బీఈఎల్) సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సెంటర్, అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్, రాండ్‌శాండ్, టెక్నోటాస్క్, భారీగా విస్తరిస్తున్న టెక్ మహీంద్రా, డబ్ల్యూఏఎస్ఎస్ వంటి కంపెనీలు పెద్ద ఎత్తున నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం ఎదురుచూస్తున్నాయి. విశాఖలో ఉన్న ఐటీ కంపెనీలకు వచ్చే రెండు నెలల్లో కనీసం రెండు వేల మంది ఐటీ నిపుణులు అవసరమవుతారని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(ఐటాప్) అంచనా వేసింది. విశాఖలోని ఐటీ కంపెనీలకు అవసరమైన మానవ వనరులను ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఏపీఎస్ఎస్‌డీసీ) ద్వారా శిక్షణ ఇచ్చి, శిక్షణ పూర్తికాగానే ఉపాధి కల్పించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి కోన శశిధర్ 'సాక్షి'కి తెలిపారు. ఇందుకోసం రెండు నెలల్లో కనీసం రెండు వేల మందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో పలు ఐటీ కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి ముందుకువచ్చాయని, ఈ పెట్టుబడులను తక్షణం వాస్తవ రూపంలోకి తీసుకురావడంతో పాటు ప్రస్తుత ఐటీ కంపెనీల అవసరాలను తీర్చడంపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అదానీ డేటా సెంటర్ పనులు ప్రారంభించగా, త్వరలో మిగిలిన కంపెనీలు కూడా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

ఆర్టీసీ ఉద్యోగులకూ సెలవుల వర్తింపుపై హర్షం




టీఆర్ఎస్ వద్ద కృతజ్ఞతాపూర్వక నినాదాలు చేస్తున్న ఎన్ఎంయూఏ నాయకులు

వీసీ/ఎండీ, ఈడీలకు ఎన్ఎంయూఏ కృతజ్ఞతలు

భవానీపురం(విజయవాడపశ్చిమ): ప్రభుత్వంలో ఉన్న నాలుగవ తరగతి ఉద్యోగులకు మాదిరిగానే ఏపీ పీటీడీ (ఆర్టీసీ) ఉద్యోగులకు కూడా సెలవులు వర్తింప చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ (ఎన్ఎంయూఏ) ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డులోని ఆర్టీసీ టైర్ రీట్రేడింగ్ షాప్ (టీఆర్ఎస్) వద్ద శనివారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో వారు బాణాసంచా కాల్చడంతోపాటు మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్ఎంయూఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఏపీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత ప్రభుత్వ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్‌కు ఉన్న విధంగానే తమకూ సెలవులు ఇవ్వాలని తమ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గతంలో ఇచ్చిన విజ్ఞప్తులు ఫలించాయన్నారు. సంస్థ వీసీ/ఎండీ ద్వారకా తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) ఎ.కోటేశ్వరరావు ప్రభుత్వ ఉన్నతాధికారులను ఒప్పించి ఆ మేరకు ఉత్తర్వులు ఇప్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. దీని వలన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 800 మందికి ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని చెప్పారు. నాన్ ఆపరేషన్ యూనిట్స్ అధ్యక్షుడు అన్నదాసు నాగేశ్వరరావు, టైర్ రీట్రేడింగ్ షాప్ (టీఆర్ఎస్) అధ్యక్ష, కార్యదర్శులు జీఎం చిష్టీ, అర్జా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

48 గంటల శిశువుకు ల్యాప్రోస్కోపి ఆపరేషన్

దేశంలోనే అత్యంత అరుదైన ఆపరేషన్



శిశువుతో డాక్టర్ యర్రా రాజేష్

గుంటూరు మెడికల్: శిశువు జన్మించిన 48 గంటల్లోనే అత్యాధునిక ల్యాప్రోస్కోపి ఆపరేషన్ చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న శిశువును కాపాడినట్లు యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, ల్యాప్రోస్కోపిక్ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ యర్రా రాజేష్ చెప్పారు. శనివారం గుంటూరు కొత్తపేటలోని హాస్పిటల్‌లో వివరాలు వెల్లడించారు. కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం సొర్లగంధి గ్రామానికి చెందిన ఎం.గోపాలకృష్ణ, స్వాతి దంపతులకు మే1న ఆడశిశువు జన్మించినట్లు చెప్పారు. ప్రసవానికి ఒక రోజు ముందు గైనకాలజిస్టు డాక్టర్ లీలాకృష్ణకుమారి స్కానింగ్ చేసి గర్భంలో ఉన్న శిశువు కడుపులో ట్యూమర్ ఉన్నట్లు నిర్ధారించారన్నారు. ప్రసవం అనంతరం పుట్టిన శిశువు కడుపులో ఎనిమిది సెంటీమీటర్ల పరిమాణంలో పెద్ద గడ్డ ఉన్నట్లు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ నిర్ధారించి ఆపరేషన్ కోసం తమ వద్దకు రిఫర్ చేశారని తెలిపారు. మే 2వ తేదీ పసికందు దంపతులు తమ వద్దకు రాగా అత్యాధునిక ల్యాప్రోస్కోపిక్ ఆపరేషన్ చేశామన్నారు. ఆపరేషన్ చేసిన 24 గంటల తరువాత బిడ్డకు తల్లి పాలు ఇచ్చిందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు వెల్లడించారు. భారత దేశంలో ఇప్పటి వరకు ఇలాంటి అరుదైన శస్త్రచికిత్సలు రెండు మాత్రమే జరిగినట్లు మెడికల్ జర్నల్స్‌లో నమోదైనట్లు చెప్పారు.

నిత్యావసర ధరలను అందుబాటులోకి తెస్తాం

- ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి.. పోస్టులు భర్తీ చేస్తాం
- టీడీపీ నేత నారా లోకేశ్

కర్నూలు/కర్నూలు(లీగల్)/కర్నూలు(అర్బన్): టీడీపీ అధికారంలోకి వస్తే నిత్యావసర ధరలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తెస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చెప్పారు. శనివారం కర్నూలు నగరంలో యువగళం పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. దోచుకునేందుకే ఇంటి వద్దకే రేషన్ పథకం ప్రవేశపెట్టారని.. ఇసుకలో రూ.పది వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఇసుక విధానాన్ని సరళీకరిస్తామన్నారు. పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని అమల్లోకి తెస్తామన్నారు. ఎయిడెడ్ విద్యా సంస్థలను కొనసాగించి పేదలకు నాణ్యమైన విద్య అందిస్తామని చెప్పారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి.. ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామన్నారు.

న్యాయవాదుల నుంచి నిరసన సెగ

కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటుపై టీడీపీ వైఖరేంటో తెలియజేయాలని ఆ పార్టీ నేత నారా లోకేశ్‌ను న్యాయవాదులు డిమాండ్ చేశారు. శనివారం కర్నూలు కొత్తబస్టాండ్ సమీపంలో న్యాయవాదులు 'గో బ్యాక్ లోకేశ్' అంటూ నిరసనకు దిగారు. వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ పి.సువర్ణారెడ్డి, న్యాయవాదులు ఎం.ప్రభాకర్, మేరీ సంపత్‌కుమార్, పి.జగదీశ్‌బాబు, సోమశేఖర్, వి.కృష్ణమూర్తి, రాజేశ్ మాట్లాడుతూ.. రాయలసీమకు న్యాయం చేసేందుకు సీఎం జగన్ ప్రయత్నిస్తుంటే టీడీపీ నేతలు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. కాగా, తమను ఎస్టీ జాబితాలో చేరుస్తామని 2014 మేనిఫెస్టోలో పెట్టిన టీడీపీ దాని ఊసే ఎత్తకుండా మోసం చేసిందని కురుబ సంఘం మండిపడింది. కురుబ సంఘం జిల్లా నాయకులు రంగస్వామి, తిరుపాలు, శ్రీనివాసులు లోకేశ్‌ను కలిసి పలు డిమాండ్లతో వినతిపత్రం అందించారు.



కర్నూలులో గో బ్యాక్ లోకేశ్ ప్లకార్డులతో న్యాయవాదులు

క్లుప్తంగా

బైడెన్ ప్రభుత్వంలో మరో భారతీయురాలు

ప్రభుత్వ విధానాల సలహాదారుగా నీరా టాండన్ నియామకం



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇండియన్ అమెరికన్‌కు మరోసారి తన ప్రభుత్వంలో కీలక బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ విధానాల్లో నిపుణురాలైన భారత సంతతికి చెందిన నీరా టాండన్‌ను తన దగ్గర దేశీయ విధాన సలహాదారుగా నియమించారు. బైడెన్ ప్రభుత్వ విధానాలు రచించడం, వాటిని అమలు పరిచే బాధ్యతల్ని ఆమెకు అప్పగించారు. శ్వేత సౌధం విధాన మండలిలో ఒక ఆసియన్ అమెరికన్‌కు చోటు లభించడం అమెరికా చరిత్రలో ఇదే మొదటి సారి. ''ఆర్థిక విధానాల దగ్గర్నుంచి జాతి సమానత్వం వరకు ప్రభుత్వానికి సంబంధించిన అత్యంత కీలకమైన ఆరోగ్యం, విద్య, వలస విధానాలను రూపొందించడం, వాటిని పక్కాగా అమలు జరిగేలా చూడడానికి టాండన్‌ను డొమెస్టిక్ పాలసీ అడ్వయిజర్‌గా నియమిస్తున్నాను'' అని బైడెన్ ప్రకటించారు. టాండన్ ప్రస్తుతం అధ్యక్షుడికి సీనియర్ సలహాదారుగా ఉన్నారు. గతంలో ఒబామా, క్లింటన్ ప్రభుత్వాల్లో కూడా ఆమె పని చేశారు.

ఎయిరిండియా విమానంలో ప్రయాణికురాలిని తేలు కుట్టింది!

న్యూఢిల్లీ: ఎయిరిండియా విమానంలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. ఓ ప్రయాణికురాలిని తేలు కుట్టింది. గత నెల 23వ తేదీన నాగ్‌పూర్–ముంబై విమానంలో ఈ దురదృష్టకర ఘటన జరిగినట్లు తాజాగా ఎయిరిండియా తెలిపింది. విమానం ల్యాండయిన వెంటనే బాధిత ప్రయాణికురాలిని ఆస్పత్రికి తరలించి, చికిత్స చేయించినట్లు తెలిపింది. ఆమె అనంతరం డిశ్చార్జి అయ్యారని పేర్కొంది. సదరు విమానంలో పూర్తి స్థాయి తనిఖీలు జరిపి, ఒక తేలును పట్టుకున్నారు. క్షుణ్నంగా పరిశీలించాకే విమానంలోకి వస్తు, సామగ్రిని తీసుకురావాలని క్యాటరింగ్ విభాగాన్ని ఆదేశించినట్లు తెలిపింది. గత ఏడాది డిసెంబర్‌లో కాలికట్ నుంచి బయలుదేరి దుబాయ్ ఎయిర్‌పోర్టులో ల్యాండయిన ఎయిరిండియా కార్గో విమానంలో పాము కనిపించింది.

స్మార్ట్‌గా ఫోబియా

- నలుగురు భారతీయుల్లో ముగ్గురికి నోమో ఫోబియా
- ఫోన్ లేకుండా క్షణం కూడా ఉండలేని వారు 75%

న్యూఢిల్లీ: స్మార్ట్ ఫోనే మీ ప్రపంచమా ? అది లేకుండా ఒక్క క్షణం కూడా ఉండలేకపోతున్నారా ? ఫోన్ కనిపించకపోయినా, బ్యాటరీ అయిపోయినా వెంటనే మీలో టెన్షన్ పెరిగిపోతోందా ? అయితే మీరు ఒక రకమైన ఫోబియాతో బాధపడుతున్నట్టు లెక్క. మీరు ఒక్కరే కాదు భారత్‌లో స్మార్ట్ ఫోన్ వాడుతున్నవారిలో 75 శాతం మందికి ఇదే ఫోబియా పట్టుకుందని ఒప్పో, కౌంటర్‌పాయింట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ ఫోబియాని నోమో ఫోబియా అని పిలుస్తారు. అంటే నో మొబైల్ ఫోబియా అని అర్థం . స్మార్ట్ ఫోన్ పని చేయకపోయినా, సిగ్నల్స్ లేకపోయినా, కనిపించకపోయినా, బ్యాటరీ అయిపోయినా విపరీతమైన ఆందోళనకి గురికావడం, ఏదో కోల్పోయినట్టుగా ఉండడం, నిస్సహాయంగా మారిపోవడం, అభద్రతా భావానికి లోనవడం వంటివి దీని లక్షణాలు. భారతీయులు ప్రతీ నలుగురిలో ముగ్గురికి ఈ ఫోబియా ఉందని ఆ అధ్యయనం తేల్చింది. దేశంలోని టైర్ 1, టైర్ 2 నగరాల్లో 1,500 మంది స్మార్ట్ ఫోన్ వినియోగదారులపై ఒప్పో ఈ అధ్యయనం నిర్వహించింది. బ్యాటరీ లైఫ్ కోసం స్మార్ట్ ఫోన్లని మార్చే వారు చాలా మంది ఉన్నారని, ఒకరకంగా ఈ సర్వే తమ ఉత్పత్తులకి కూడా కీలకంగా మారిందని ఒప్పో చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ దమయంత్ సింగ్ ఖనోరియా చెప్పారు.



- బ్యాటరీ సరిగా పనిచేయడం లేదని 60% మంది ఏకంగా తమ స్మార్ట్ ఫోన్లు మార్చుకున్నారు
- ఫోన్ దగ్గర లేకపోతే మహిళల్లో 74 శాతం మంది ఆందోళనకు లోనవుతారు. పురుషులు మరింత అధికంగా 82% మంది ఒత్తిడికి లోనవుతారు
- బ్యాటరీ ఎక్కడ అయిపోతుందోనని 92% మంది వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. పవర్ సేవింగ్ మోడ్‌ని వినియోగిస్తున్నారు
- చార్జింగ్‌లో ఉండగా కూడా ఫోన్ వాడే వారు 87% మంది ఉన్నారు
- వినోద కార్యక్రమాలు చూడడానికే 42% స్మార్ట్ ఫోన్‌లను వినియోగిస్తున్నారు. అందులో సోషల్ మీడియాదే అగ్రస్థానం.
- స్మార్ట్ ఫోన్ మన జీవితాలు మార్చేసిందనడంలో ఎలాంటి సందేహం లేకపోయినప్పటికీ దాని వల్ల ఏర్పడుతున్న దుష్ప్రభావాల నుంచి బయట పడడానికి అందరూ ప్రయత్నించాలని నిపుణులు సూచిస్తున్నారు.

బీజేపీ కోటలో కాంగ్రెస్ పాగా వేసేనా?

కన్నడ పోరు


కరావళి కర్ణాటకలో హోరాహోరీ పోరు | కుల, మత రాజకీయాలే అధికం | హిజాబ్, హలాల్ అంశాలే కీలకం



సాక్షి బెంగళూరు: ఎంతో వైవిధ్యం, సాంస్కృతిక, సామాజిక, వారసత్వ సంపద కలిగిన ప్రాంతం కరావళి కర్ణాటక. సుదీర్ఘ తీరప్రాంతం, అటవీ భూభాగం కలిగిన ఈ ప్రాంతాన్ని బీజేపీ తన అడ్డాగా మార్చుకుంది. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతంలో బీజేపీ ఆధిక్యతను ప్రదర్శిస్తోంది. కరావళి కర్ణాటక పరిధిలోకి వచ్చే దక్షిణ కన్నడ, ఉడుపి జిల్లాల్లో గత ఎన్నికల్లో బీజేపీ తిరుగులేని పార్టీగా అవతరించింది. గతంలో ఉత్తర కన్నడ జిల్లా కరావళి కర్ణాటక పరిధిలో ఉన్నప్పటికీ ఆ తర్వాత దాన్ని కిత్తూరు కర్ణాటకలో కలిపేశారు. అలాగే కొడుగు జిల్లా దక్షిణ కర్ణాటక ప్రాంతంలో కలిసిపోయింది. ప్రస్తుతం ఉడుపి, దక్షిణ కన్నడ జిల్లాలను కరావళి కర్ణాటకగా పిలుస్తున్నారు. ఈ ప్రాంతంలో నియోజకవర్గాల అభివృద్ధి కంటే వ్యక్తిగత కీర్తి, కుల ఆధారిత రాజకీయాలు కీలకంగా ఉన్నాయి. ఈ రెండు జిల్లాల్లో మొత్తం 13 నియోజకవర్గాలు ఉన్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ 13 స్థానాల్లో బీజేపీ 12 చోట్ల గెలుపొందింది. బీజేపీకి కంచుకోటలో పాగా వేయాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోంది. జేడీఎస్ ఈ ప్రాంతంలో ఖాతా కూడా తెరవలేకపోయింది.

హిజాబ్ ప్రభావం చూపిస్తుందా?

కుల, మత ప్రాతిపదికన అంశాలు ఇక్కడ రాజకీయాలను శాసిస్తున్నాయి. హిజాబ్, హలాల్ వివాదాలు ఈ ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే కరావళి కర్ణాటకలో అత్యధికంగా ఆరుగురు సీనియర్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఈసారి బీజేపీ టికెట్ ఇవ్వలేదు. కోస్తా కర్ణాటకలో పార్టీ బలాన్ని చూసుకుని టికెట్ల పంపిణీలో సాహసోపేత నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాంతంలో సరస్వత్ బ్రాహ్మిణ్‌లు, మత్స్యకార సామాజికవర్గం మొగవీరలు ఎక్కువగా ఉన్నారు. వీరంతా ప్రస్తుతం బీజేపీకే మద్దతుగా నిలుస్తున్నారు. ఈ ప్రాంతంలోని ఉడుపి జిల్లా కార్కళ నియోజకవర్గం నుంచి శ్రీరామ సేన అధ్యక్షుడు ప్రమోద్ ముతాలిక్ ఈ సారి ప్రత్యక్ష ఎన్నికల్లో నిలవడం గమనార్హం. దీంతో కార్కళలో హిందూ సామాజికవర్గ ఓట్లు బీజేపీకి, ముతాలిక్ మధ్య చీలిక తెచ్చే అవకాశం ఉంది. విద్యా సంస్థల్లో హిజాబ్ నిషేధం, హలాల్ మాంసం నిషేధించి జట్కా మాంసంపై బీజేపీ ప్రచారం చేస్తుండడంతో ముస్లింలలో ఆగ్రహం పెరిగిపోతోంది. ఈ ప్రాంతంలో బలంగా ఉన్న పీఎఫ్ఐ సంస్థను నిషేధించడంతో ఆ ప్రతినిధులు బీజేపీ సర్కారుకు వ్యతిరేకంగా పని చేస్తున్నారు. మరోవైపు పోటాపోటీ హత్యలు, హింసాత్మక ప్రేరేపణలు, దాడుల నేపథ్యంలో కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. ఇవన్నీ తనకు అనుకూలంగా మార్చుకోవడానికి కాంగ్రెస్ పన్నుతున్న వ్యూహాలు ఫలిస్తాయో లేదో వేచి చూడాలి.



2 ఫ్లాట్స్, 80 ఏళ్లు

- ఎట్టకేలకు ఫలించిన పోరాటం
- 93 ఏళ్ల బామ్మకు ఆమె ఆస్తి అప్పగించాలని బాంబే హైకోర్టు ఆదేశం

ముంబై: బ్రిటన్ పాలకుల నాటి ఒక ఆస్తి వివాదం ఎట్టకేలకు బాంబే హైకోర్టులో పరిష్కారమైంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 80 ఏళ్ల పాటు బాధిత కుటుంబం చేసిన పోరాటం ఫలించింది. 93 ఏళ్ల వృద్ధురాలికి వారసత్వంగా వచ్చే ఆస్తిని అప్పగించాలంటూ మహారాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దక్షిణ ముంబైలోని రుబీ మాన్షన్ భవనంలో ఉన్న రెండు ఫ్లాట్స్ (ఒకటి 500 చదరపు అడుగులు, మరొకటి 600 చదరపు అడుగులు) 93 ఏళ్ల బామ్మ అలిస్ డిసౌజాకు అప్పగించాలంటూ జస్టిస్ ఆర్ డి ధనూకా, ఎం ఎం సతాయేలతో కూడిన హైకోర్టు బెంచ్ ఆదేశాలు జారీ చేసింది.

అసలేం జరిగిందంటే..?

దక్షిణ ముంబైలోని రుబీ మాన్షన్ భవనాన్ని 1942 మార్చి 28న నాటి బ్రిటన్ పాలకులు ప్రైవేటు ఆస్తుల్ని స్వాధీనం చేసుకునే హక్కుని కల్పించే ఆ నాటి డిఫెన్స్ ఆఫ్ ఇండియా చట్టం కింద స్వాధీనం చేసుకున్నారు. దీంతో డిసౌజా తండ్రి మొదటి అంతస్తులో తనకున్న రెండు ఫ్లాట్స్‌ను కోల్పోయారు. సివిల్ సర్వీసెస్‌లో పని చేసే డి.ఎస్. లాడ్ అనే ప్రభుత్వ అధికారికి తెల్లదొరలు ఆ ఫ్లాట్స్ కేటాయించారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత 1946 జులైలో ప్రైవేటు ఆస్తుల్ని స్వాధీనం చేసుకునే ఆదేశాలను భారత ప్రభుత్వం ఎత్తివేసింది. రుబీ మాన్షన్‌లో ఉన్న ఫ్లాట్‌లను ఆయా యజమానులకు అప్పగించే ప్రక్రియ చేపట్టింది. అప్పటికే డిసౌజాకు చెందిన ఫ్లాట్‌లో నివాసం ఉంటున్న లాడ్ కుటుంబం దానిని ఖాళీ చేయలేదు. డిసౌజా తండ్రి కలెక్టర్‌ని అభ్యర్థించినా ప్రయోజనం లేకుండా పోయింది. అప్పుడు మొదలైన వివాదం ఆ తర్వాత పిల్లల మధ్య కూడా కొనసాగింది. 2010లో కంట్రోలర్ ఆఫ్ అకామడేషన్ ఆ ఫ్లాట్స్‌లో ఉంటున్న లాడ్ కుమారుడు, కుమార్తెల్ని వెంటనే ఖాళీ చేయాలని ఆదేశించారు. అయినా వాటిని ఖాళీ చేయకుండా లాడ్ పిల్లలు 2012లో హైకోర్టుని ఆశ్రయించారు. ఆ ఫ్లాట్స్‌ను వెంటనే యజమాని డిసౌజాకు అప్పగించాలని హైకోర్టు కూడా ఆదేశించింది. అయినా ఆ తీర్పుని వారు లెక్కచేయలేదు. మళ్లీ డిసౌజా కోర్టుకెక్కితే ఆ ఫ్లాట్స్ ఖాళీ చేయించి ఇచ్చే బాధ్యతని మహారాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.



టీటీఈలకు బాడీ కెమెరాలు

ముంబైలో పైలట్ ప్రాజెక్టు

న్యూఢిల్లీ: టికెట్ల తనిఖీలో పారదర్శకత, రైలు ప్రయాణికుల అనుచిత ప్రవర్తనను అరికట్టేందుకు టికెట్ తనిఖీ అధికారుల(టీటీఈ)లకు బాడీ కెమెరాలు అమర్చేందుకు రైల్వే శాఖ నిర్ణయించింది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా సెంట్రల్ రైల్వే పరిధిలోని ముంబై డివిజన్‌కు చెందిన 50 మంది టీటీలకు బాడీ కెమెరాలను సిద్ధం చేసింది. ఒక్కో కెమెరా ఖరీదు రూ.9 వేలు. ఇవి 20 గంటల పుటేజీని రికార్డు చేయగలుగుతాయి. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే దేశమంతటా అమలు చేస్తామని అధికారులు తెలిపారు. ఇటీవల సెంట్రల్ రైల్వేలో ఓ టీటీఈ మహిళా ప్రయాణికురాలి పట్ల అనుచితంగా ప్రవర్తించడంతో అధికారులు సస్పెండ్ చేశారు. ఇటువంటి ఘటనలను నివారించి, సిబ్బందిలో బాధ్యత పెంచేందుకు కూడా ఇవి సాయపడతాయని సెంట్రల్ రైల్వే పేర్కొంది.

'గరీబీ హఠావో' అతిపెద్ద కుంభకోణం



బెంగళూరులో రోడ్‌షోలో ప్రజలకు మోదీ అభివాదం

కాంగ్రెస్ హామీలపై ప్రధాని మోదీ నిప్పులు • బెంగళూరు నగరంలో భారీ రోడ్ షో

శివాజీనగర: కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీలపై అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ ప్రజలను హెచ్చరించారు. శనివారం కర్ణాటకలోని బెంగళూరు, బాగల్‌కోటె, బాదామిల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మాట్లాడారు. 50 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ఇచ్చిన గరీబీ హఠావో హామీ చరిత్రలోనే అతిపెద్ద కుంభకోణమని పేర్కొన్నారు. ఈ ఒక్క పథకంతోనే కాంగ్రెస్ దేశవ్యాప్త ఎన్నికల్లో ప్రచారం చేసింది. ఈ కుంభకోణం నేటికీ కొనసాగుతూనే ఉందన్నారు. 'కాంగ్రెస్ అబద్ధాలు, వేధింపులపై కర్ణాటకలోని అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. కాంగ్రెస్ నిషేధ విధానాలు, బుజ్జగింపు రాజకీయాలు అందరికీ తెలిసిపోయాయి. బీజేపీ ఉప్పెనలో కాంగ్రెస్ అబద్ధాలన్నీ కొట్టుకుపోతాయి. భారీ మెజారిటీతో బీజేపీకే మళ్లీ పట్టం కట్టాలని ప్రజలు నిశ్చయానికి వచ్చారు. లభిస్తున్న భారీ స్పందనను చూస్తే.. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున పోరాడుతున్నది ప్రజలే అని నాకు నమ్మకం కలుగుతోంది'అని ప్రధాని అన్నారు. బీజేపీ హయాంలో బీఎస్ యడియూరప్ప, ప్రస్తుతం సీఎం బొమ్మైల డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు తక్కువ కాలమే అయినా రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. ప్రధాని మోదీ అంతకుముందు బెంగళూరు నగరంలో భారీ రోడ్‌షోలో పాల్గొన్నారు. రోడ్డుకు రెండు వైపులా నిలబడిన ప్రజలకు చేతులు ఊపుతూ ఆయన ముందుకు కదిలారు. దక్షిణ బెంగళూరులోని సోమేశ్వర్ భవన్ ఆర్‌బీఐ గ్రౌండ్ నుంచి మల్లేశ్వరంలోని సాంకే ట్యాంక్ వరకు 26 కిలోమీటర్ల మేర, 17 నియోజకవర్గాల మీదుగా చేపట్టిన ఈ రోడ్‌షో దాదాపు మూడు గంటలపాటు సాగింది.

85% కమీషన్లు కాంగ్రెస్‌కు అలవాటే

'కర్ణాటకలో కాంగ్రెస్ పాలన దశాబ్దాలపాటు సాగింది. కానీ, అభివృద్ధే జరగలేదు. కాంగ్రెస్ అంటే.. పూర్తి అవినీతి, కుంభకోణం, 85% కమిషన్, ఉగ్రవాదులకు దాసోహం, బుజ్జగింపు వ్యవహారాలు, విభజన రాజకీయాలు'అని ప్రధాని పేర్కొన్నారు. ఢిల్లీ నుంచి రూ.1 విడుదలైతే ప్రజలకు 15 పైసలు అందుతుందని అప్పట్లో కాంగ్రెస్ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చెబుతుండేవారని గుర్తు చేశారు. అప్పటి నుంచే 85 శాతం కమీషన్ కాంగ్రెస్‌కు అలవాటైందని ఎద్దేవా చేశారు. తప్పుడు హామీలివ్వడం అధికారంలోకి వచ్చాక వాటిని మర్చిపోవడం కాంగ్రెస్‌కు అలవాటేనన్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో మాదిరిగానే కర్ణాటకలోనూ అధికారంలోకి వస్తే ప్రజలకిచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ బుట్టదాఖలు చేస్తుంది'అని చెప్పారు. మాజీ సీఎం, బాదామి బరిలో ఉన్న కాంగ్రెస్ నేత సిద్దరామయ్యపైనా ప్రధాని విమర్శలు గుప్పించారు. 'గాలి ఎటువీస్తోందో సిద్దరామయ్య ఇప్పటికి గ్రహించే ఉంటారు. ఆయన ఇక్కడికి వస్తే.. గతంలో కనీస మౌలిక వసతులను ప్రజలకు ఎందుకు కల్పించలేకపోయారని నిలదీయండని పిలుపునిచ్చారు. 'బీజేపీకి వస్తున్న ప్రజల ఆదరణ చూసి కాంగ్రెస్‌కు భయం మొదలైంది. అందుకే నిరంతరం ఆరోపణలు చేస్తున్నారు'అని అన్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకోలేని కాంగ్రెస్‌వి నీచమైన విధానాలని ఆరోపించారు.

ఇంఫాల్ లోయ ప్రశాంతం

- మణిపూర్‌లో నెలకొంటున్న సాధారణ పరిస్థితులు
- హింసాత్మక ఘటనల్లో 54కు చేరిన మరణాలు

ఇంఫాల్: మణిపూర్‌లో ప్రశాంతత నెలకొంటోంది. బుధవారం నుంచి మొదలైన హింసాత్మక ఘటనలు శుక్రవారం రాత్రి కూడా కొనసాగాయి. అయితే, శనివారం ఉదయం ఇంఫాల్ లోయలో దుకాణాలు, మార్కెట్లు తిరిగి తెరుచుకున్నాయి. రోడ్లపై వాహనాల రాకపోకలు మొదలయ్యాయని అధికారులు తెలిపారు. మైతి వర్గం ప్రజలకు ఎస్‌టీ హోదా ఇవ్వరాదంటూ బుధవారం చేపట్టిన ర్యాలీ సందర్భంగా మొదలైన హింసాత్మక ఘటనలు రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకూ వేగంగా వ్యాపించాయి. హింసాత్మక ఘటనల్లో చనిపోయిన వారి సంఖ్య శనివారానికి 54కు చేరుకోగా, క్షతగాత్రులు 200కు పైనేనని అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి మరణాలు వందకు పైగానే ఉంటాయని అనధికార వర్గాల సమాచారం. ప్రభుత్వం, ఆర్మీ ఏర్పాటు చేసిన తాత్కాలిక షెల్టర్లలో సుమారు 13 వేల మంది తలదాచుకోగా కొందరు పొరుగునే ఉన్న మిజోరం, మేఘాలయ, నాగాలాండ్‌లకు తరలివెళ్లారు. రాష్ట్రంలోని ప్రధాన రహదారులు, కీలక ప్రాంతాల వద్ద పెద్ద సంఖ్యలో ఆర్మీ జవాన్లు, కేంద్ర బలగాల గస్తీ కొనసాగుతోంది.

తెరపైకి 'ప్రాజెక్ట్ సంజయ్'

- సమీకృత యుద్ధ క్షేత్ర నిఘాల కేంద్రాలకు రూపకల్పన
- చైనా, పాక్ సరిహద్దుల్లో ఏర్పాటుకు ఆర్మీ ప్రణాళికలు

న్యూఢిల్లీ: అగ్రరాజ్యాలు సైనికపరంగా అనేక నూతన అస్త్రాలను సమకూర్చుకుంటున్న వేళ..భారత్ కూడా ఆ దిశగా అడుగులు వేస్తోంది. అత్యాధునిక డిజిటల్ యుద్ధ క్షేత్రాల్లో పోరాటంలో సైతం పైచేయి సాధించేందుకు ఆర్మీ ప్రణాళికలు సిద్ధం చేసింది. 'ప్రాజెక్ట్ సంజయ్'పేరుతో యుద్ధ క్షేత్రంలోని వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు కచ్చితంగా బేరీజు వేసేందుకు సమీకృత రణక్షేత్ర నిఘా కేంద్రాల (ఇంటిగ్రేటెడ్ బ్యాటిల్‌ఫీల్డ్ సర్వైలెన్స్ అండ్ ఇంటెలిజెన్స్ సెంటర్ల)కు రూపకల్పన చేస్తోంది. ఇందులో ఏర్పాటు చేసే సెన్సర్లు రాడార్లు, శాటిలైట్లు, డ్రోన్ల నుంచి వచ్చే సమాచారాన్ని క్షేత్రస్థాయిలోని బలగాలకు అందజేస్తాయి. దీని సాయంతో ప్రత్యర్థి బలగాల ఆనుపానులను నిక్కచ్చిగా తెలుసుకునేందుకు వీలుంటుంది. 2025 డిసెంబర్ నాటికి సరిహద్దుల్లో ఇంటిగ్రేటెడ్ బ్యాటిల్‌ఫీల్డ్ సర్వైలెన్స్ అండ్ ఇంటెలిజెన్స్ సెంటర్లను డజన్ల కొద్దీ ఏర్పాటు చేయనుంది. తాజాగా వ్యూహం అమల్లోకి వస్తే యుద్ధ క్షేత్రంలో కార్యకలాపాలను, నిఘాను విస్తృతం చేసేందుకు వీలవుతుంది. ఫలితంగా ఆర్మీ కమాండర్లు ఫ్రంట్‌లైన్ బలగాల మోహరింపు, యుద్ధ సామగ్రి తరలింపు వంటి విషయాల్లో వెంటవెంటనే మెరుగైన నిర్ణయాలు తీసుకునే వీలుకల్పించడమే దీని లక్ష్యమని ఆర్మీ వర్గాలు తెలిపాయి. ఇందులోభాగంగా, పర్వత ప్రాంతాలు, ఎడారులు, మైదాన ప్రాంతాల్లో ఇప్పటికే ట్రయల్స్ పూర్తయ్యాయని పేర్కొన్నాయి. పొరుగుదేశం చైనా చాలా రోజుల నుంచి ఇదే రకమైన వ్యవస్థల ఏర్పాటులో నిమగ్నమై ఉంది. భారత్ ఎలక్ట్రానిక్స్ ఈ వ్యవస్థలను సమకూరుస్తోంది. దేశం 12 లక్షల పటిష్ట ఆర్మీ 'ఆటోమేషన్, డిజిటైజేషన్, నెట్‌వర్కింగ్'కోసం ఇప్పటికే పలు పథకాలు అమలవుతున్నాయి. ప్రాజెక్ట్ శక్తి పేరుతో ఇప్పటికే ఏసీసీసీఎస్(ఆర్టిలరీ కంబాట్, కంట్రోల్, కమ్యూనికేషన్ సిస్టం) కింద వ్యవస్థల అప్‌గ్రేడ్ చేపట్టారు. దీనిని కూడా కొత్తగా ఏర్పాటయ్యే ప్రాజెక్ట్ సంజయ్‌తో అనుసంధానిస్తారని అధికార వర్గాలు తెలిపాయి.

కర్ణాటకలో ఐటీ దాడులు.. రూ.22 కోట్ల సొత్తు స్వాధీనం

బెంగళూరు: కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఆదాయ పన్ను శాఖ అధికారులు వివిధ ప్రాంతాల్లో జరిపిన సోదాల్లో భారీగా సొత్తు బయటపడింది. రూ.15.3 కోట్ల నగదుతోపాటు రూ.7.08 కోట్ల విలువైన 10.14 కిలోల బంగారాన్ని పట్టుకున్నట్లు ఐటీ సీఈవో కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో, రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన మార్చి 29 నుంచి ఇప్పటి వరకు మొత్తం రూ.365 కోట్ల సొత్తు స్వాధీనం చేసుకున్నట్లయిందని పేర్కొంది.

ఖర్గే హత్యకు బీజేపీ కుట్ర

- కాంగ్రెస్ ఆరోపణలు
- ఆడియో క్లిప్పు విడుదల
- విచారణ జరిపిస్తామన్న సీఎం బసవరాజ్ బొమ్మై

సాక్షి బెంగళూరు: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయాలు వాడీవేడిగా మారుతున్నాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆయన భార్యాపిల్లల్ని హత్య చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందంటూ కాంగ్రెస్ విడుదల చేసిన ఒక ఆడియో క్లిప్పు సంచలనం సృష్టించింది. చిత్తాపుర నియోజకవర్గం బరిలో ఉన్న బీజేపీ అభ్యర్థి మణికంఠ రాథోడ్ మాట్లాడినట్టుగా చెబుతున్న ఒక ఆడియో క్లిప్‌ను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలా శనివారం విడుదల చేశారు. మణికంఠకి, ఒక బీజేపీ కార్యకర్తకి మధ్య కన్నడంలో జరిగిన సంభాషణలో ఖర్గే కుటుంబాన్ని అంతం చేస్తానంటూ మణికంఠ మాట్లాడారు. ఎన్నికల్లో ఓటమి భయంతో బీజేపీ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని సుర్జేవాలా మండిపడ్డారు. మణికంఠ నేరప్రవృత్తి అందరికీ తెలిసిందేనని, అలాంటి వ్యక్తికి టిక్కెట్ ఇచ్చారని ధ్వజమెత్తారు. మరోవైపు కాంగ్రెస్ చెబుతున్నవన్నీ అబద్ధాలేనని ఆ ఆడియోలో ఉన్న వాయిస్ తనది కాదని మణికంఠ చెబుతున్నారు. ఆడియో ప్రామాణికతపై విచారణ జరిపిస్తామని సీఎం బొమ్మై చెప్పారు. ఆడియోపై దర్యాప్తు జరిపిస్తామని బొమ్మై తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మణికంఠ రాథోడ్‌పై 40 క్రిమినల్ కేసులుయి. చిత్తాపురలో ఖర్గే కుమారుడు ప్రియాంక్‌పై మణికంఠ పోటీచేస్తున్నాడు.

ఆడియోలో ఏముందంటే..!

- **బీజేపీ కార్యకర్త:** ఎన్ని కేసులు ఉన్నాయి?
- **మణికంఠ:** ఎవడ్రా అడిగింది ? 44 కేసులు ఉన్నాయి. మణికంఠ చెప్పాడని చెప్పు..
- **కార్యకర్త:** ఖర్గే వైపు వారు అడుగుతున్నారు? మనవాళ్లెవరూ అడగడం లేదు?
- **మణికంఠ:** ఖర్గే సంబంధీకులకే చెప్పు
- **కార్యకర్త:** ఖర్గే ఫోన్ నంబర్ ఇవ్వు అన్న.. నేను నీ అభిమానిని. ఈ విధంగా ఎందుకు మాట్లాడుతున్నారని అడుగుతాను.
- **మణికంఠ:** నా వద్ద ఫోన్ నంబర్ ఉంటే వాళ్ల ఇంట్లో ఆడవాళ్లను, పిల్లలను ముగించే వాడిని.. నా దగ్గర వారి నంబర్ లేదు.
- **కార్యకర్త:** ఎవరి ఆడపిల్లలు అన్నా
- **మణికంఠ:** నీవు ఎవరి పేరు తీసుకొచ్చావ్?
- **కార్యకర్త:** ఖర్గే పేరు అన్నా
- **మణికంఠ:** నా దగ్గర వారి నంబర్ ఉంటే ఇప్పటికే వారి ఇంట్లోని ఆడవారు, పిల్లలను చంపేసేవాడిని. నా దగ్గర వారి నంబర్ లేదు.

లాహోర్‌లో ఖలిస్తానీ ఉగ్రవాది కాల్చివేత

లాహోర్: వాంటెడ్ ఖలిస్తానీ ఉగ్రవాది పరంజిత్ సింగ్ పంజ్‌వార్(63) పాకిస్తాన్‌లో గుర్తు తెలియని వ్యక్తి కాల్పుల్లో హతమయ్యాడు. పంజాబ్ ప్రావిన్స్ లాహోర్‌లోని తన నివాసానికి సమీపంలో శనివారం ఉదయం మార్నింగ్ వాక్‌కు వెళ్లిన అతడిపై గుర్తు తెలియని దుండగులు దగ్గర్నుంచి కాల్పులకు దిగారు. ఈ ఘటనలో అతడితోపాటు గార్డు కూడా చనిపోయాడు. ఖలిస్తానీ కమాండో ఫోర్స్–పంజ్‌వార్ గ్రూపునకు ఇతడే నాయకుడు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం–2020 ప్రకారం భారత ప్రభుత్వం అతడిని ఉగ్రవాదిగా ప్రకటించింది. పంజ్‌వార్ హత్యాఘటనపై వ్యాఖ్యానించేందుకు లాహోర్ పోలీసులు నిరాకరించారు. 1986లో ఖలిస్తానీ కమాండో ఫోర్స్‌లో చేరిన పంజ్‌వార్ అనంతరం సొంత కుంపటి పెట్టుకుని పాక్‌కు పరారయ్యాడు. పంజాబ్, హరియాణా, చండీగఢ్‌ల్లో జరిగిన పలు పేలుడు ఘటనలకు ఇతడి ప్రమేయం ఉంది.

క్రూర జీవి కాదు.. కూర జీవి



తమిళనాడులోని నీలగిరి జిల్లా కోటగిరిలో వార్షిక వేసవికాలపు కూరగాయల ప్రదర్శనలో భాగంగా బంగాళాదుంపలు, కాకరకాయలతో మొసలి ఆకృతిని రూపొందించిన దృశ్యం.

బీజేపీది చీకటి పాలన: సోనియా



హుబ్బళ్లి: అధికార బీజేపీని గద్దె దించకుండా దేశం అభివృద్ధి చెందదని కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ పేర్కొన్నారు. బీజేపీ పాలన లూటీ, మోసం, అహంకారం, విద్వేషాలతో నిండిఉందని ఆమె తూర్పారబట్టారు. సోనియా గాంధీ శనివారం మొట్టమొదటి సారిగా కర్ణాటకలో ని హుబ్బళ్లి ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్నారు. హుబ్బళ్లి సభలో ఆమె మాట్లాడారు. బీజేపీ దోపిడీ పాలన, చీకటి పాలనకు వ్యతిరేకంగా గొంతు కలపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని తెలిపారు. బీజేపీ అణచివేతలతో ప్రజలు వణికిపోతున్నారని ఆమె అన్నారు. 'లూటీ వ్యాపారంగా మారిం 2018లో మీరు వారికి అధికారం ఇవ్వలేదు కానీ, వారు బలవంతంగా చేజిక్కించుకున్నారు. ఆ తర్వాత వారి 40 శాతం కమీషన్ ప్రభుత్వం దోపిడీలో భాగంగా మారిపోయింది'అని సోనియా అన్నారు. ఇలా ఉండగా.. '40 శాతం కమీషన్ సర్కార్, భరించలేనంతగా పెరుగుతున్న ధరలు, పెచ్చరిల్లుతున్న నిరుద్యోగం, ఎప్పటికీ పూర్తికాని నిర్మాణాలతో బెంగళూరులో గుంతలు..వాస్తవమైన ఈ సమస్యలపై ప్రధాని ఏమాత్రం మాట్లాడరు'అని కాంగ్రెస్ పేర్కొంది.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
ఆదివారం । 7 । మే । 2023



జేవీకే కిట్ల పరిశీలన

జి.కొండూరు: జి.కొండూరు జెడ్పీ హైస్కూల్లో సిద్ధంగా ఉంచిన జగనన్న విద్యాకానుక కిట్లను శనివారం విద్యాశాఖ పీఎస్ ప్రవీణ్‌ప్రకాష్ పరిశీలించారు.



ఘనంగా శ్రీనివాస కల్యాణోత్సవం

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): టీటీడీ అర్చకులు సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియం ఆవరణలో శనివారం శ్రీనివాస కల్యాణ మహోత్సవాన్ని కనులవండువగా చేశారు.

దిశ డీఎస్పీగా నాగరాజు



కోనేరుసెంటర్: కృష్ణా జిల్లా దిశ పీఎస్ డీఎస్పీగా నాగరాజును నియమిస్తూ డీజీపీ కె.రాజేంద్రనాథ్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వెయిటింగ్‌లిస్టులో ఉన్న ఆయన్ను ఇక్కడకు బదిలీ చేశారు.

న్యూస్‌రీల్

నృసింహుని సేవలో హైకోర్టుల న్యాయమూర్తులు



వేదాద్రి(జగ్గయ్యపేట): ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రిలోని యోగానంద లక్ష్మీనరసింహస్వామిని ఏపీ, తెలంగాణ హైకోర్టుల న్యాయమూర్తులు శనివారం దర్శించుకున్నారు. ఉదయం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి గోపాలకృష్ణ సతీసమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సుధ దర్శించుకున్నారు. న్యాయమూర్తులకు ఆలయ ఈఓ కె.నాగరాజు స్వామివారి చిత్రపటాలు, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎస్సై దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీల బదిలీ

విజయవాడ స్పోర్ట్స్: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న పలువురు ఏసీపీలను బదిలీ చేస్తూ డీజీపీ కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పశ్చిమ ఏసీపీగా పని చేస్తున్న బి.జనార్ధనరావు తెనాలి ఎస్‌డీపీవోగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పోలవరం ఎస్‌డీపీవోగా పని చేస్తున్న కె.హనుమంతరావును నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న కె.స్రవంతిరాయ్‌ను జిల్లా క్రైం బ్రాంచ్ ఏసీపీగా, ఎ.జెస్సీప్రశాంతిని స్పెషల్‌బ్రాంచ్–2 ఏసీపీగా నియమించారు.

అన్నమయ్య జయంతి ఉత్సవాలు ప్రారంభం



విజయవాడ కల్చరల్: అన్నమయ్య జయంతి సందర్భంగా శ్రీ అన్నమయ్య సంకీర్తన అకాడమీ (శ్వాస), కంచికామకోటీ పీఠ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వారం రోజులు నిర్వహించే అన్నమయ్య జయంతి మహోత్సవాలు శనివారం లబ్బీపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. కట్టెదురా వైకుంఠము, అంతర్యామి అలసితి, తదితర కీర్తనలు గానం చేశారు. పోవూరి శ్యామ సుందర్, బుర్రా నీలకంఠశాస్త్రి, కస్తూరి గోపాలరావు, వైష్ణవి, మంజుల, వేమూరి విశ్వనాథ్ పాల్గొన్నారు.

• అన్నమయ్య జయంతి సందర్భంగా సంగీత విద్వాంసులు శోభాయాత్ర చేశారు. పున్నమ్మ తోటలోని టీటీడీ కల్యాణ మండపం నుంచి అన్నమయ్య విగ్రహంతో ప్రారంభించి లబ్బీపేట శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహం వరకు సాగింది.విద్వాంసుడు బ్రహ్మానందరావు అన్నమయ్య వేషధారణతో పాల్గొన్నారు.

సర్కారీ స్కూళ్ల సత్తా..

“ విద్యావ్యవస్థలో నూతన శకం మొదలైంది. విద్యారంగంలో ‘నాడు– నేడు’ అనే విధంగా స్పష్టమైన మార్పు వచ్చింది. గత ప్రభుత్వం సర్కారీ స్కూళ్లను నిర్లక్ష్యం చేసి, కార్పొరేట్‌కు ప్రాధాన్యమిస్తే.. నేడు జగనన్న ప్రభుత్వం గవర్నమెంట్ స్కూళ్లకు సకల సౌకర్యాలు అమరుస్తుండటంతో.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వాటిని వినియోగించుకుని విద్యలోనూ సత్తాచాటుతున్నారు. దానికి నిదర్శనం శనివారం విడుదలైన పది పరీక్ష ఫలితాలు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సత్యనారాయణపురంలోని ఏకేటీపీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి నందేపు జోయేల్ సుమన్ మున్సిపల్ స్కూల్స్ పరిధిలో అత్యుత్తమ మార్కులు సాధించారు. ఇలా అనేక ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పది పరీక్ష ఫలితాల్లో సత్తా చాటారు. ”

- పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విజయకేతనం
- ఎన్టీఆర్ జిల్లాలో 73.07 శాతం ఉత్తీర్ణత
- జిల్లా ఫలితాల్లో బాలికలదే పైచేయి



టెన్త్ ఫలితాల్లో ప్రతిభ చూపిన సుమన్, ఇతర విద్యార్థులను అభినందిస్తున్న ఏకేటీపీఎం స్కూల్ ఉపాధ్యాయులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఎన్టీఆర్ జిల్లా విజయకేతనం ఎగురవేసింది. జిల్లా నుంచి పరీక్షకు హాజరైన విద్యార్థుల్లో 73.07 శాతం ఉత్తీర్ణత సాధించి తమ సత్తా చాటుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటి చక్కటి మార్కులు పొందారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ నగరంలో శనివారం విడుదల చేశారు. ఈ ఏడాది పది పరీక్షలకు జిల్లా నుంచి 27,136 మంది విద్యార్థులు హాజరయ్యారు. 13,692 మంది బాలురు, 13,444 మంది బాలికలు పరీక్షలు రాశారు. వీరిలో 19,828 మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారు. అందులో 9,691 మంది బాలురు కాగా, 10,137 మంది బాలికలు ఉన్నారు.



అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రేమ్‌సాయిని అభినందిస్తున్న హెచ్‌ఎం పద్మారాణి

పరీక్ష ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. ఉత్తీర్ణత సాధించిన వారిలో బాలురు 70.78 శాతం సాధించగా, 75.4 శాతం బాలికలు ఉత్తీర్ణతను సాధించి సత్తా చాటారు.

పెరిగిన ఉత్తీర్ణత శాతం

ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఉత్తీర్ణత శాతం పెరిగినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఏడాది ఫలితాలను పరిశీలిస్తే 73.87 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 65.21 శాతం ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రంలోని ఫలితాల విషయంలో ఎన్టీఆర్ జిల్లా 14వ స్థానంలో నిలిచింది.

జూన్ 2 నుంచి సప్లిమెంటరీ

పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ రెండు నుంచి పదో తేదీ వరకూ నిర్వహించనున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. అపరాధ రుసుం లేకుండా ఈ నెల ఏడు నుంచి 17వ తేదీ వరకూ ఫీజు చెల్లించవచ్చని అధికారులు ప్రకటించారు. అలాగే 18 నుంచి 22వ తేదీ వరకూ అపరాధ రుసుంతో కట్టొచ్చు.

అవనిగడ్డ విద్యార్థి ప్రతిభ

అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఆకుల ప్రేమ్‌సాయి పది ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల స్థాయిలో ప్రతిభ చూపారు. ప్రేమ్‌సాయి తండ్రి ఆకుల శ్రీనివాసరావు టైలరింగ్ చేస్తుండగా, తల్లి నాలుగేళ్ల క్రితం చనిపోయింది.

మునిసిపల్ పాఠశాలల్లో

నగరపాలక సంస్థ పాఠశాలల్లోని విద్యార్థులు 63 శాతం ఉత్తీర్ణతను సాధించారు. వీఎంసీ పరిధిలో 29 హైస్కూల్స్ కొనసాగుతున్నాయి. అందులో మూడు ఉర్దూ పాఠశాలలు ఉన్నాయి. అన్ని పాఠశాలల నుంచి 2,545 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా అందులో 1,602 మంది ఉత్తీర్ణతను సాధించారు. పటమటలోని గోవిందరాజులు ధర్మ ఇనాం మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో అత్యధికంగా 81.48 శాతం ఉత్తీర్ణత పొందారు. వీఎంఆర్‌ఆర్ మున్సిపల్ హైస్కూల్ 79 శాతం ఫలితాలను సాధించింది. వించిపేటఎస్ఎంసీ ఉర్దూ హైస్కూల్ విద్యార్థులు 91 శాతం ఫలితాలను సాధించారు.

భూ సమస్యలు పరిష్కరిస్తాం

- స్పష్టమైన కార్యాచరణతో ముందడుగు
- రైతులు నష్టపోకుండా ప్రతి గింజ కొంటాం
- భూసేకరణ ప్రక్రియ తుదిదశకు..
- పేదల ఇంటి స్థలాల కేటాయింపునకు ప్రాధాన్యం
- స్పందనలో వచ్చే రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- ‘సాక్షి’తో జేసీ డాక్టర్ పి.సంపత్‌కుమార్



సాక్షి ప్రతినిధి, విజయవాడ: భూ సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణతో ముందుకు అడుగులు వేస్తున్నానని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ తెలిపారు. ప్రధానంగా ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. స్పందనలో వచ్చిన సమస్యలను మరింత సమర్థంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆయన ‘సాక్షి’తో మాట్లాడారు. ప్రజలతో ఎక్కువ సమయం గడిపితేనే వారి సమస్యల పరిష్కారానికి మార్గాలు స్ఫురిస్తాయని తెలిపారు. రీ సర్వేను నిర్దేశిత సమయానికే పూర్తి చేస్తామన్నారు. ధాన్యాన్ని రబీలో కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్లు, ఆర్ అండ్ బీ రోడ్లకు సంబంధించి భూసేకరణకు ప్రాధాన్యమిస్తామన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఏమన్నారంటే...

వేగంగా రీ సర్వే

‘భూ సమస్యల పరిష్కారానికి చేస్తున్న రీ సర్వేకు అధిక ప్రాధాన్యమిస్తాం. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయడానికి చర్యలు తీసుకొంటున్నాం. జిల్లాలో మొదటి విడతలో 14 గ్రామాల్లో రీసర్వే తుది దశకు చేరింది. ఇప్పటికే రైతులకు 10వేలకు పైగా భూహక్కు పత్రాలు పంపిణీ చేశాం. మొదటి విడతలో 25,834 స్టోన్స్ ప్లాంటేషన్ చేయాల్సి ఉండగా, ఇప్పటికే 24,1000 సర్వే రాళ్లను నాటాం. ఈ నెల 10లోపు తిరువూరు, విస్సన్నపేట ప్రాంతాల్లో మిగిలిన1,733 సర్వే రాళ్లను నాటడాన్ని పూర్తి చేస్తాం. రెండో విడతకు 15 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తైంది. దూర ప్రాంతాల్లోని రైతులు భూముల హద్దులు సరి చూసుకోవాలి. రికార్డులు నవీకరణ చేస్తున్నాం. మ్యూటేషన్లు చేస్తున్నాం. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

ధాన్యం కొనుగోలు వేగవంతం

జిల్లాలో రబీలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేశాం. 207 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరిస్తున్నాం. ఈ ఏడాది 60వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం. రైతులు నష్టపోకుండా ప్రతి గింజా కొనుగోలు చేస్తాం. తడిసి పోయిన 1000 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం. మొక్కజొన్న కొనుగోలుకు సంబంధించి ఆర్‌బీకేల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది

భూ సేకరణకు ప్రాధాన్యం

జాతీయ రహదారుల విస్తరణ, రైల్వేలైన్లు, ఆర్ అండ్ బీ రహదార్లు, ఇన్‌లాండ్ వాటర్‌కు సంబంధించి మిగిలిన ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేశాం. విజయవాడ నుంచి హైదరాబాద్ నేషనల్ హైవే–65 జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నందిగామ, అంబారుపేట ప్రాంతాల్లో భూమికి సంబంధించి మార్కెట్ విలువ అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదించాం. ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు భూమిని సేకరిస్తున్నాం. విజయవాడ–ఖమ్మం గ్రీన్ ఫీల్డ్ హైవేకు సంబంధించి ఎన్టీఆర్ జిల్లాలోని 15 గ్రామాల్లో భూమిని సేకరిస్తున్నాం. గొల్లపూడి–చిన్నఅవుటపల్లి బైపాస్ నిర్మాణ పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నాం. బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు, ఆర్‌అండ్‌బీ, రైల్వేకు సంబంధించి అవసరమైన భూమిని త్వరితగతిన సేకరిస్తాం.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తాం

నవరత్నాల్లో భాగంగా అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తాం. విజయవాడ ‘సెంట్రల్’లో 6,654, ‘తూర్పు’లో 6,975, ‘పశ్చిమ’లో 6,960, మొత్తం 20, 589 మందికి సీఆర్‌డీఏ పరిధిలో స్థలాలు కేటాయిస్తాం. లేఅవుట్లను త్వరిగతిన అభివృద్ధి చేస్తాం.పేదల బియ్యం పక్కదారి పట్టకుండా నిఘా ఏర్పాటుచేస్తాం. జిల్లా వ్యాప్తంగా కల్తీలకు అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటాం. జిల్లాను ప్రగతి పథంలో నడపడానికి ప్రణాళికలు రచిస్తున్నాం.

శిశువు పుట్టిన వెంటనే ఆధార్ నమోదు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



జూమ్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో శిశువు పుట్టిన వెంటనే ఆధార్ నమోదు చేయించాలని కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. ఆధార్ నమోదుతోపాటు ఐదేళ్లు పూర్తయిన వెంటనే బయోమెట్రిక్ నమోదు చేయించాలన్నారు. దీనిపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆధార్ నమోదుపై జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశం జూమ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన ప్రతి శిశువుకు ‘శిశు యాప్’ ద్వారా తల్లిదండ్రుల ఆధార్ వివరాలతో తప్పనిసరిగా చైల్డ్ ఆధార్ నంబర్ నమోదు చేయాలన్నారు. చిన్నారులకు ఐదు సంవత్సరాల నాలుగు నెలలు పూర్తయిన తర్వాత పిల్లల ఫింగర్ ప్రింట్‌తో బయోమెట్రిక్ సీడింగ్ చేయించాలన్నారు. శిశు ఆధార్‌పై ప్రైవేటు ఆసుపత్రులు చర్యలు తీసుకునేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ఇప్పటికే ఆధార్ కలిగి 10 సంవత్సరాలు దాటిన వారు తప్పనిసరిగా ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయించుకోవాలన్నారు. జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాలు, పోస్టాఫీసులు, జాతీయ బ్యాంకులు, బీఎస్ఎన్ఎల్, తదితర కేంద్రాల వద్ద ఆధార్ నమోదు అప్‌డేట్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కె. అనురాధ, జెడ్పీ సీఈవో జ్యోతి బసు, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారిని ఎం. సుహాసిని, డీఈఓ రేణుక తదితరులు పాల్గొన్నారు.



సందడే సందడి

పున్నమి ఘాట్‌లోని వీఎంసీ రివర్‌ఫ్రంట్ ఫుడ్‌ఫెస్టివల్‌లో పిన్న, పెద్ద సందడి చేశారు. శనివారం పెద్ద సంఖ్యలో నగరవాసులు తరలివచ్చారు. చిన్నారుల ఫ్యాషన్ షో అలరించింది. -సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

వారధిపై ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

- ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్లే విధంగా ప్రణాళిక
- కృష్ణా, గుంటూరు జిల్లాల పోలీసు ఉన్నతాధికారుల సమావేశం



సమావేశంలో విజయవాడ సీపీ టీకే రాణా, గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ తదితరులు

తాడేపల్లిరూరల్: కనకదుర్గ వారధిపై తరచూ ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడకుండా చూసేందుకు రెండు జిల్లాల పోలీసులు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. గుంటూరు, కృష్ణా జిల్లాల పోలీస్ ఉన్నతాధికారుల సమావేశం తాడేపల్లి బైపాస్‌రోడ్‌లోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం సాయంత్రం నిర్వహించారు. విజయవాడ సిటీ కమిషనర్ టీకే రాణా, గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్‌లు హాజరయ్యారు. కనకదుర్గ వారధిపై అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరిగినపుడు ఏవిధంగా వాటిని నివారిస్తున్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఎంత సమయం పడుతుందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారధికి రెండువైపులా ఆగిపోయిన వాహనాలను తీసుకు వెళ్లేందుకు ట్రోలింగ్ వాహనాలు ఏర్పాటు చేయాలని, క్రేన్‌లను అందుబాటులో ఉంచాలని అభిప్రాయపడ్డారు. ఎటువంటి ప్రమాదం జరిగినా నిమిషాల వ్యవధిలో క్లియర్ చేసేవిధంగా రెండు జిల్లాల పోలీసులు పనిచేయాలని నిర్ణయించారు. వారధిపై రెండు జిల్లాల పోలీసులు రెండు గంటలపాటు వాహనాల రాకపోకలను పరిశీలించగా నిమిషానికి 60 నుంచి 70 వాహనాలు కనకదుర్గ వారధివైపుగా వస్తున్నాయి. అక్కడి వరకు మూడు వరుసల్లో వచ్చిన వాహనాలు కనకదుర్గ వారధి చివరకు రాగానే రెండు వరుసల్లో వెళ్లాల్సి రావడంతో వాహనాలు నడిపేవారు కొంత ఇబ్బంది పడుతున్నారని గుర్తించారు. కనకదుర్గ వారధికి రెండువైపులా కొంచెం దూరంలోనే రెండు లైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో విజయవాడ ట్రాఫిక్ ఏడీసీపీ సర్కార్, ఏసీపీ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ల లక్ష్యం రూ.531 కోట్లు

- లక్ష్యాన్ని నిర్దేశించిన రిజిస్ట్రేషన్స్ శాఖ
- జిల్లాలోని 13 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు సూచనలు



మచిలీపట్నంలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం

కంకిపాడు: రిజిస్ట్రేషన్స్ శాఖ ఆదాయ లక్ష్యాన్ని నిర్దేశించింది. 2023–24 ఆర్థిక సంవత్సరానికి కృష్ణా జిల్లాలోని 13 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు వాటి సామర్థ్యాలకు అనుగుణంగా లక్ష్యాలిచ్చింది.

జిల్లా టార్గెట్ ఇది..

జిల్లాలో స్థిరాస్తి అమ్మకాలు, కొనుగోళ్ల రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి ఈ ఆర్థిక సంవత్సరం రూ 531.68 కోట్లు ఆదాయం సమకూరాలని ఆ శాఖ లక్ష్యం నిర్దేశించింది. 2021–22లో రూ.313.04 కోట్లు ఆదాయం లభించింది. 2022–23లో రూ 403.03 కోట్లు లక్ష్యమైతే.. రూ 357.60 కోట్లు లభించింది. 1,00,885 దస్తావేజులు ఆయా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరిగాయి.

ఏ కార్యాలయానికి ఎంతంటే..

జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. అక్కడ జరుగుతున్న స్థిరాస్తి వ్యాపారం అంచనా వేస్తూ లక్ష్యం కేటాయించింది.

అవనిగడ్డ రూ.18.53 కోట్లు, బంటుమిల్లి రూ.10.22 కోట్లు, చల్లపల్లి రూ.11.95 కోట్లు, గుడివాడ రూ.52.64 కోట్లు, కానుమోలు రూ. 22.71 కోట్లు, కొతవరం రూ.11.65 కోట్లు, మొవ్వ రూ.16.51 కోట్లు, పామర్రు రూ.17.93 కోట్లు, పెడన రూ.18.19 కోట్లు, మచిలీపట్నం రూ. 63.64 కోట్లు, గన్నవరం రూ.103.16 కోట్లు, కంకిపాడు రూ.148.82 కోట్లు, ఉయ్యూరు రూ.35.73 కోట్లు ఆదాయం లక్ష్యంగా నిర్దేశించనున్నారు.

ప్రధానంగా దృష్టి అక్కడే..

ప్రధానంగా కంకిపాడు, గన్నవరం, ఉయ్యూరు, మచిలీపట్నం, గుడివాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో స్థిరాస్తి వ్యాపారం అధికంగా జరుగుతుంది. విజయవాడకు చేరువగా ఉన్న పెనమలూరు, కంకిపాడు, గన్నవరం నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు, ఉయ్యూరు, గుడివాడల్లో అపార్టుమెంట్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. భూములు కొనుగోళ్లు చేసి ప్లాట్లు వేసి విక్రయిస్తున్నారు. ఆ మేరకు టార్గెట్‌లను నిర్ణయించారు.

పెట్టుబడులకు ప్రోత్సాహం

రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో స్థిరాస్తి వ్యాపారం ఊపందుకుంటోంది. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తోంది. బందరు పోర్టు, రోడ్ల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తోంది. అన్ని సేవలు అందుతుండటంతో ప్రశాంత జీవనం కోసం నగర చుట్టుపక్కల ప్రాంతాలను ఎంపిక చేసుకుంటున్నారు. త్వరితగతిన ప్రగతి సాధిస్తున్న ప్రాంతాలను ఎంపిక చేసుకుని అక్కడ స్థలాలు, పొలాలను కొనుగోలు చేసేందుకు స్థిరాస్తి వ్యాపారంలో పెట్టుబడులకు ముందుకొస్తున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME సెంటర్ (5017), ప్రకాశం రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ - 520011, ఎన్టీఆర్ జిల్లా.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

రిజర్వు ధర: రూ.71,51,000/- | ధరావత్తు: రూ.7,15,100/- | బిడ్ పెంపుదల: రూ.20,000/-
ఇ-వేలం తేదీ: 06-06-2023 | సమయం: ఉ. 12.00 గంటల నుండి మ. 02.00 గంటల వరకు

www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices
www.mstcecommerce.com/auctionhome/ibapi

తేది: 05-05-2023, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

టెన్నిస్ బాల్ క్రికెట్ బాలుర జట్టు ఎంపిక

కంకిపాడు: ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ క్రీడాకరుల ఎంపిక ఈడుపుగల్లు నలందా విద్యాలయంలో శనివారం నిర్వహించారు. అండర్ 17 విభాగం బాలుర జట్టును ఎంపిక చేశారు. ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నంద్యాల జిల్లా చాగలమర్రిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి టెన్నిస్ క్రికెట్ పోటీల్లో పాల్గొంటారని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి.సురేంద్రబాబు తెలిపారు. క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను పీఈటీలు వి.గణేష్, కె.గంగాధర్, బి.ప్రసాద్‌లు పర్యవేక్షించారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు

ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): ఆగి ఉన్న లారీని కారు ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా, ఇద్దరికి గాయాలయ్యాయి. గుంటుపల్లిలో 65వ నంబర్ హైవేపై ఈ ప్రమాదం శుక్రవారం రాత్రి ప్రమాదం జరిగింది. బాపట్ల జిల్లా చెంచలు గ్రామానికి చెందిన షేక్ కరీముల్లా కుటుంబం ఓ శుభకార్యానికని కోసం హైదరాబాద్ వెళ్లారు. కారులో తిరుగు ప్రయాణం అయ్యారు. గుంటుపల్లి వద్ద ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టగా మహ్మద్ షకినాజ్(45) తీవ్రగాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్లారు. 108 వాహనంలో వైద్యశాలకు తరలించగా మార్గం మధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం తరలించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించి, కేసు నమోదు చేశారు.

• పిడుగు పాటుకు వ్యక్తి మృతి

జగ్గయ్యపేట: పిడుగుపాటుకు వ్యక్తి మృతి చెందిన సంఘటన గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కె. అగ్రహారానికి చెందిన చింతల చెరువు కోటయ్య(55) వ్యవసాయ కూలీగా పని చేస్తున్నాడు. ఉదయం ఎప్పటిలాగే గ్రామంలో వ్యవసాయ పనులకు వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా ఈదురుగాలులతో వర్షం పడుతుండటంతో పొలంలో పనిచేస్తున్న కోటయ్యపై పెద్ద శబ్దంతో పిడుగు పడటంతో కుప్పకూలిపోయాడు. సమీపంలోని కూలీలు గమనించి, వచ్చేప్పటికే అతను మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పోలీస్‌లను ఆశ్రయించిన ప్రేమజంట

ఇబ్రహీంపట్నం: ఓ ప్రేమజంట పెళ్లికి కుటుంబ పెద్దలు ఆంక్షలు పెట్టడంతో వారు గుణదల మేరీమాత దేవాలయంలో కులాంతర వివాహం చేసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యుల నుంచి రక్షణ కల్పించాలని స్థానిక పోలీసులను శనివారం ఆశ్రయించారు. మండలానికి చెందిన పీతా నరసింహారావు, కొల్లిపర అలేఖ్య కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇరువురి కులాలు వేరుకావడంతో కుటుంబ పెద్దలు వీరి పెళ్లికి ఒప్పుకోలేదు. దీంతో స్నేహితుల సమక్షంలో వివాహం చేసుకుని సీఐ పి.శ్రీనును ఆశ్రయించారు. ఇద్దరు మేజర్లు కావడంతో ఇరువురి కుటుంబ సభ్యులను పిలిపించిన సీఐ వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



ఆటోనగర్(విజయవాడతూర్పు): పటమట పోలీస్ స్టేషన్ పరిధి హైస్కూల్ రోడ్డులో గుర్తుతెలియని వృద్ధుడు (59) మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. పోలీసుల వివరాల మేరకు.. మృతుడు తెల్లగడ్డం, చారల చొక్కా ధరించి ఉన్నాడు. కొన ఊపిరితో రోడ్డు మీద పడి ఉన్న వృద్ధుడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మధ్యాహ్నం ఒంటి గంటకు మృతి చెందినట్టు పోలీసులు చెప్పారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ మృతుడి గురించి ఎవరికైనా తెలిస్తే పటమట పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సీఐ కాశీవిశ్వనాథ్ కోరారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ
జిల్లా కార్యాలయం, జిల్లా పరిషత్ రోడ్, కృష్ణాజిల్లా, మచిలీపట్నం. ఫోన్: 7702008540
తేది: 07.05.2023
"DISTRICT MANAGER, APSCSCL, VIJAYAWADA"
సం./- Dr. అపరాజిత సింగ్ సిన్సిన్వర్ IAS.,
జాయింట్ కలెక్టర్ మరియు E.O.E.D
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, కృష్ణాజిల్లా

• 9న వాలీబాల్ జిల్లా జట్ల ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్: రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ వాలీబాల్ పోటీలకు ప్రాతినిధ్యం వహించే ఉమ్మడి కృష్ణాజిల్లా జట్లను ఈ నెల తొమ్మిదో తేదీన ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఎంపిక చేస్తున్నట్లు వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి డి.దయాకరరావు తెలిపారు. వివరాలకు 8978008450ను సంప్రదించాలన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | HIG-379, ఐకస్ కాంప్లెక్స్ ఎదురు, హెచ్.బి. కాలనీ, భవానీపురం, విజయవాడ-520 012. ఫోన్: 0866-2415629

APPENDIX: IV-A [See proviso to Rule 8 (6)]
SALE NOTICE FOR SALE OF IMMOVABLE PROPERTIES

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp
www.centralbankofindia.co.in

డిమాండ్ నోటీసు 13(2) తేది: 02-12-2021, రూ.46,86,007/-
రిజర్వు ధర రూ.41,14,000/- | ధరావత్తు రూ.4,11,400/- | బిడ్ పెంపుదల రూ.10,000/-
వేలం తేదీ మరియు సమయం: 24-05-2023 ఉ. 11.00 గం. నుండి మ. 2.00 గం. వరకు
ధరావత్తు మరియు డాక్యుమెంట్లు చెల్లించుటకు చివరితేది: 23-05-2023, సా. 5.00 గం.లోపు
ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తులను తనిఖీ చేసుకొను తేది: 22-05-2023
మాకు తెలిసి ఏ విధమైన బకాయిలు లేవు
అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనల కొరకు (సెక్యూర్డ్ & క్రెడిటార్) వెబ్‌సైట్ www.centralbankofindia.co.in or www.ibapi.in లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి.
తేది: 05-05-2023, ప్రదేశం: భవానిపురం | సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస బిస్నెస్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

■ Learn Automation Anywhere (RPA). RPA is now Leading in software industry. Batches starts from 15th May. Revanth Technologies Vijayawada. Contact 9177345872

COACHING

■ KR's Academy: Inter Betterment/ Supply coaching by 20 yrs exp in Maths, Phy, Che, San & Eng subjects. Mogalrajpuram, VJA ✆ 98485 58159, 70933 57265

DISTANCE EDUCATION

■ ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.A., M.Com, M.Sc., MBA, MCA అడ్మిషన్లు జరుగుచున్నవి. భవ్య అకాడమీ (Since : 2001) ఆథరైజ్డ్ స్టడీ సెంటర్ ✆ 80747 27692

HOME TUITIONS

■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT అల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA ✆ 92900 05677, 74165 35749

■ C.K.R. (ఆన్‌లైన్ & హోమ్) అల్ ట్యూషన్స్ LKG to PG, NEET, IIT, EAMCET, BITSAT, B.Tech, CA-CPT, E&H, Olympiads, all Computers ✆ 94924 83175, 89853 57002

SPOKEN HINDI / ENGLISH

■ Learn Online / Offline Spoken Hindi / English & French within 30 days. 100% Guarantee for all ages. Free Demo. Cont ✆ 98495 42456

MUSIC INSTITUTE

■ తాళ్ మ్యూజిక్ ఇన్‌స్టిట్యూట్ : సమ్మర్ స్పెషల్ క్లాసులు గిటార్, కీబోర్డు, జాజ్, రిథమ్ పాడ్, కాంగో డ్రమ్స్, ఓకల్ మొ॥ నేర్పబడును ✆ 93921 13553

PARAMEDICAL

■ పారామెడికల్: ఇంటర్, MLT, MPHW (F), Diploma in Medical Lab Technician, Diploma in Medical Imagining, Diploma in Anesthesia, Diploma in Cardiology Tech, Diploma in Opthalmic Assistant అడ్మిషన్లు జరుగుచున్నవి. డా॥ టి. రామకృష్ణ ✆ 98482 42880.

REAL ESTATE

■ కుందవపల్లి అవర్గా కన్‌స్ట్రక్షన్స్ ఎదురు రోడ్డులో అపార్ట్‌మెంట్స్ మరియు విల్లాలకు దగ్గరలో వెంటనే ఇల్లు మరియు అపార్ట్‌మెంట్స్ కట్టుకొనుటకు అనువైన స్థలములు కలవు. ✆ 90596 00573, 90526 75370

■ కానూరు, పోరంకి, తాడిగడప, పెనమలూరు గంగూరు, ఈడుపుగల్లు, కంకిపాడు, జనార్దనపురం, రాఘవ, లింగమనేని ఇతర వెంచర్‌లలో ప్లాట్లు అ॥కొ॥ 9347868747, 9345289999

FLAT FOR SALE

■ LIC కాలనీ, జయప్రకాష్ నగర్ 'O' లైన్ 4 BHK ఫ్లాట్స్ 2600 S.ft. తో గృహప్రవేశానికి సిద్ధంగా వున్నవి అమ్మకానికి కలవు. రెడీ టు ఆక్యుపై ✆ 90305 06249

■ న్యూ 2 BHK & 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ ఆయుష్ హాస్పిటల్ దగ్గర, శ్రీ కనకదుర్గ నగర్ కాలనీ నందు కలవు. సంప్ర : PVR Constructions ✆ 97034 19192

■ మహానాడు రోడ్, గణేష్‌నగర్ కాలనీ, 1వరోడ్డులో ఫ్లోర్‌కి 1 చొప్పున 3 BHK; అంబాపురం 5వ రోడ్డులో 2 BHK; మారుతీ నగర్, ప్రకాశరావు వీధిలో 4 BHK; పైపులరోడ్డులో గ్రౌండ్ & ఫస్ట్‌ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్ (102 చ॥గ॥) అమ్మకం ✆ 94403 20398, 93943 24991, 92945 61111

■ లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టార్ 4లో పడమర ఫేసింగ్‌తో ఫ్లోర్‌కి ఒకటి చొప్పున 3 BHK ఫ్లాట్ అమ్మకం. (2000sft) ✆ 93953 01959, 93943 24991, 97007 76672

■ VJA కేదారేశ్వరిపేట 8వ లైనులో 2 BHK తూర్పు ఫేస్ ఫ్లాట్ కారు పార్కింగ్, గ్యాస్ పైపులైన్, లిఫ్ట్, జనరేటర్ సౌకర్యంతో అమ్మకము. ✆ 88976 36519

■ 2 BHK ఫ్లాట్ (అపార్టుమెంట్) అమ్మకానికి కలదు. తాడిగడప, టీచర్స్ కాలని, వివరాలు కొరకు ✆ 9966190153, 950 SFT కార్ పార్కింగ్, Lift కలదు.

■ శివపార్వతి ప్రెస్టేజ్ ఎస్టేట్స్ పంటకాలువ రోడ్డు ఆనుకొని తులసీనగర్‌లో 2000, 2200 Sft గల East & North ఫేస్ Land Owner ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 94908 72459

■ బందరురోడ్డు, ట్రైమ్ హాస్పిటల్ వెనుక, వరలక్ష్మీ పురంలో న్యూ 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. కానూరు నవత రోడ్డు, వినాయక్ నగర్‌లో న్యూ 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యం ✆ 94407 70992, 63006 61266

■ కానూరు టర్న్ ఏజ్ హోమ్ దగ్గర శ్రీనివాసము అపార్టుమెంట్ నందు 40L బడ్జెట్‌లో 2 BHK (2 మాత్రమే) ఫుల్లీ ఫర్నిష్డ్ డీలక్స్ ఫ్లాట్స్, కార్ పార్కింగ్ సహా గృహ ప్రవేశమునకు సిద్ధముగా కలవు. 89779 39669

■ Gated community East Facing Luxury 3BHK 2050 Sq.ft Flat for sale in SLV Amaravati Grand. Call : 96767 15522

■ Premium 3BHK Flats for sale. Ready to Move 2300 Sq.ft E,W,N Facing flats available, near Vikas School Rd, Ballem Vari Street. Cont : 92810 16248

■ 2 & 3 Bed Room flats for sale. Price 3600/- Per Sft. G+4 Apartments Near Pipula Road Junction, Ambapuram, Singh Nagar, Vijayawada. Ph : 94922 50021, 99594 71959

■ Luxury 3 Bed Room Flats for Sale. Total area 1920 Sft, price Rs. 4000/- per Sft. 3 Floors, Each Floor one Flat Girijapuram Colony Poranki to Nidamanuru Road, Poranki, Krishna Dist. Ph : 63023 95244

■ 3 BHK Flat East Facing Sri Sai Plaza, 1526 Sft. With car Parking at Eluru Road, Gunadala Vijayawada. Ph : 76748 41359

■ కానూరు, మన కళ్యాణ మండపం దగ్గరలో, సాయి రెసిడెన్సీ నందు New 2 BHK ఫ్లాట్స్ అమ్మకం. ఫోన్ : 88010 60777, 85558 65222

HOUSE FOR SALE

■ గాంధీనగర్, సాంబమూర్తిరోడ్‌లో ఇల్లీ హోటల్, గౌతమ్ స్కూల్ మధ్య 125 గ॥ల్లో 2 అంతస్తుల బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 89773 15652

■ విజయవాడలో Novotel హోటల్ దగ్గర. నెలకు 1.5 లక్షలు అద్దెలు వచ్చు 311 చ॥గ॥ల G+3 బిల్డింగ్ అన్ని సౌ॥లతో వున్నది అమ్మకం ✆ 98481 29345

■ మధురానగర్ దగ్గరలో జి.వి.ఆర్.నగర్ నందు గ్రూప్ హౌస్ 3 BHK ఫ్లాట్ లిఫ్ట్, కారు పార్కింగ్ సౌకర్యంతో అమ్మకం. సంప్ర॥ ✆ 92463 79777, 70136 34148

■ ఇండిపెండెంట్ హౌస్‌లు ఉయ్యూరు సౌభాగ్యనగర్‌లో గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. కావలసినవారు సంప్ర : 70735 72345, 99083 44976

■ 3 BHK, Individual House, 299 Sq.yds 1700 Sq feet, East Facing, Plot No.69, Golden Home's Edupugallu. Cont : 70323 77070, Mikkilineni Srinivasa Rao, HYD.

■ కానూరు, మహాదేవపురం కాలనీ దగ్గర, 150 చ॥గ॥లో నూతనంగా నిర్మించిన G+1 ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. ఫోన్ : 94405 38422

BUILDING FOR SALE

■ ఉయ్యూరులో మసీదు సెంటర్‌లో బందర్ రోడ్డు నుండి 2వ బిట్టు 272 చ॥ గజములు ఉన్న బిల్డింగ్, ఖాళీ స్థలము కలిపి అమ్మబడును. ✆ 93969 02324

■ విజయవాడ క్రొత్త బైపాస్ దగ్గరలో, రోజుకి రూ 8,000 అద్దె వచ్చే బిల్డింగ్ అమ్మకము. కానూరులో 227 చ.గ. & ఎయిర్‌పోర్ట్ దగ్గరలో, 454 చ.గ. స్థలాలు అమ్మకము. 9346207177

LAND FOR SALE

■ బందరు రోడ్డు గోసాల సెంటర్ హైవేకి దగ్గరలో ఇళ్ళకు మధ్యన 33 అ॥ సిమెంట్ రోడ్ 480 చ॥గ॥ (10 సెంట్లు) ఇంటి స్థలము తూర్పుఫేస్ మొత్తంగా / విడిగా అమ్మకం. ✆ 84808 99999

AGRI LAND FOR SALE

■ బాపట్లజిల్లా, కోరిశపాడు (మం.), దైవాల రావూరు గ్రామంలోని యిక-81 సెంట్లు వ్యవసాయ భూమి (పొలము) (Agri - Land) అమ్మబడును. సంప్ర ✆ 97047 96098, 99088 62323

PLOT FOR SALE

■ నాగార్జుననగర్, Road No. 5లో 280 Sq.yards (40x63) West side Face ఖాళీ స్థలం (Opp. NTR Health University) అమ్మబడును. ✆ 96767 23049, 94906 93169

■ బందరు రోడ్డుకి 1 కి.మీ. ఈడుపుగల్లులో సెంటు 4 లక్షలు, వణుకూరులో RK వెంచర్ ప్రక్కన సెంటు 3.50 వేలు ప్రక్కన అపార్ట్‌మెంట్స్ కలవు. ✆ 94902 21722

■ గొల్లపూడి 1 సెంటర్, హైవేకి దగ్గరలో 260 చ॥గ॥ ఖాళీస్థలము ఇండ్లు, అపార్ట్‌మెంట్స్ మధ్య అఫీషియల్ క్లాస్ ఏరియాలో క్లియర్ టైటిల్స్‌తో అమ్మకం ✆ 94924 33953

■ కంకిపాడు మండలం, ఉప్పులూరు గ్రామంలో ఇండ్ల మధ్యలో 3 సెంట్లు స్థలము తూర్పు ఫేసింగ్‌తో అమ్మకం. సంప్ర॥ ✆ 93465 29209, 99481 68080

■ బయోల కాలేజీ Opp 400గ, కామినేని హాస్పిటల్ రోడ్‌లో 350గ, సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ దగ్గరలో 390గ, పోరంకి 200గ, గంగూరు 400, 1100గ, గోసాల 227గ, కంకిపాడు 200గ, సేల్‌కు ✆ 83329 96699

■ మైలవరం దగ్గరలో ఉడా లే-అవుట్‌లో 147 చ॥గ॥ ప్లాట్లు శ్రీగంధం చెట్లతో అమ్మకం. 40 అ॥ రోడ్డు. సంవత్సరానికి రెంట్ & చెట్ల మీద ఆదాయం కలదు ✆ 96030 66789

■ VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందర్ రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 17,500. సంప్ర : ✆ 99668 71039

■ విజయవాడ, నిడమానూరు Best Price వెనుక తూర్పు ఫేసింగ్‌తో, 40॥ల రోడ్డు ప్రక్కన 130, 140, 350 చ॥గ లే-అవుట్ ప్లాట్లు అమ్మకానికి కలవు. ✆ 86390 57576, 92484 46680

■ గోసాలలో సెంటు 4,50,000/-, వణుకూరులో 3,00,000/-, వణుకూరులో 20 సెంట్లు 2,50,000/-, గంగూరులో 20 సెంట్లు 2,00,000/-లలో ప్లాట్లు కలవు. ఫోన్ : 93921 20399

■ గొల్లపూడిలో 100 చ॥గ॥ 28 లక్షలు, 127 చ॥గ॥ 32 లక్షలు, 190 చ॥గ॥ 48 లక్షలు, 248 చ॥గ॥ 60 లక్షలు ప్లాట్లు కొనబడును, అమ్మబడును. సంప్ర: 9494881699

■ 180 & 550 గజాలు వెస్ట్ ఫేస్ 13800/- గజం, SBI సెంటర్‌కి 1 కి.మీ. దూరంలో వికాస్ కాలేజి రోడ్ నున్న, విజయవాడ. సంప్ర.: 8971062957, 7670940371

■ HMDA Final Approved Residential premium villa & Villa plots luxury bank approved gated community, entire Layout compound wall. 100 feet road facing with all amenities on Tellapur to Shankarpally main road, near Financial District, Hyderabad. Plot sizes 183 to 600 sq yards. Ph: 9948082907/8, 8886770068 WhatsApp/SMS only

COMPLEX FOR SALE

■ విజయవాడ, గవర్నర్‌పేట, అన్నపూర్ణ థియేటర్ బ్యాక్‌సైడ్, NTR కాంప్లెక్స్ ఎదురు రోడ్లో 186 గం॥ ఈస్ట్‌ఫేస్, G+3 కమర్షియల్ కాంప్లెక్స్, న్యూ బిల్డింగ్ మొత్తంగా లేదా 1, 2, 3 ఫ్లోర్లైడ్గా గాని అమ్మబడును ✆ 98663 55572

FACTORY FOR SALE

■ హనుమాన్‌జంక్షన్‌లో మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న ఓవెన్ బ్యాగ్స్, నాన్ ఓవెన్ బ్యాగ్స్ మాస్కులు తయారుచేయు కంపెనీ అమ్మకము / లీజు కలదు. ✆ 62812 83808, 81433 64567

LEASE / SALE

■ కృష్ణలంక నదీవే దగ్గర 5184 Sft. G+3 ఫ్లోర్ న్యూ కమర్షియల్ బిల్డింగ్ (each ఫ్లోర్ 1296 S.ft) కార్ పార్కింగ్, లిఫ్ట్‌తో లీజు లేదా అమ్మకమునకు కలదు ✆ 98856 92302

RENT / LEASE

■ విజయవాడ & గుంటూరు నగరములలో మెయిన్ రోడ్‌లో మంచి రన్నింగ్‌లో గల మెడికల్ & ఫ్యాన్సీ షాపులు ఎటాచ్డ్ డాక్టర్ క్లినిక్స్‌తో కలిపి లీజునకు ఇవ్వబడును. ✆ 99851 59141

TO-LET

■ రాయనపాడు రనన కోల్డ్ స్టోరేజి దాటిన తర్వాత 2250 చ॥అ॥ స్థలంలో 1200 చ॥అ॥ గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీసు / ఫ్యాక్టరీ, గోడౌన్స్‌కు & 2వ ఫ్లోర్ బ్యాచిలర్స్‌కు అద్దెకు కలదు. ✆ 90301 00133

■ కామయ్యతోపు, కానూరులో పొట్లూరి రెసిడెన్సీ-1 Apt. 102, కారు పార్కింగ్, మార్బుల్ ఫ్లోరింగ్‌తో అద్దెకు యివ్వబడును. ✆ 96767 23049, 94906 93169

■ 2 BHK హౌస్ @ కౌండిన్యనగర్, జ్యోతి విద్యాలయం రోడ్డు, 850 SFT, 1st ఫ్లోర్ ఈస్ట్ ఫేస్, పెనమలూరు బస్టాండ్ దగ్గరలో అద్దెకు కలదు. అద్దె : 6750/- ✆ 94932 12434

■ విజయవాడలో తాడిగడప వంతెన దగ్గర రామానగర్ కరకట్ట, విజయదుర్గ వాటర్ ప్లాంట్ ప్రక్కరోడ్, సౌమ్యనగర్‌లో 1st Floor, 2nd Floor అద్దెకు కలవు. 2 BHK, 1500 SFT, 1st Floor Rs. 12000/- 2nd Floor Rs.11,500/- సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్: 9611105698, 9741100891

■ 2 BHK ఫ్లాట్ ఆఫీసులకు అద్దెకు కలదు. విజయవాడ లబ్బీపేట వాటర్ ట్యాంక్ రోడ్డులో Karway బిల్డింగ్ ప్రక్కన, అంజనా అపార్టుమెంట్ GF-2 కలదు. 8309487836

TO-LET COMMERCIAL

■ విజయవాడ, పాయకాపురం, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర చికిత్సా హాస్పిటల్ దగ్గర గ్రౌండ్ ఫ్లోర్ 1250 S.ft., గోడౌన్, 2 BHK (1250 S.ft) ఆఫీస్ అద్దెకు కలదు ✆ 89785 52432

■ 2 BHK ఇండిపెండెంట్ ఫ్లాట్ ఆఫీసు / కమర్షియల్ / గోడౌన్‌కు అద్దెకు కలదు. సెంటినీ హాస్పిటల్ లయోలా కాలేజి దగ్గర, విజయవాడ. ✆ 70132 95446

■ Rent for Show Rooms గుడివాడ, బందర్ రోడ్ ఆటోనగర్, మహీంద్రా ట్రాక్టర్ షోరూమ్ ప్రక్కన షోరూమ్స్ అద్దెకు కలవు. వివరములకు : నిర్మలా ఇండస్ట్రీస్, గుడివాడ. ✆ 94403 37206

BUILDING & CONSTRUCTIONS

■ తక్కువ ఖర్చు, పూర్తి క్వాలిటీతో మీ ఇల్లు మరియు ఇతర ఏ కట్టడాలలైన కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టబడును. సంప్ర : PVR Constructions ✆ 77805 69091

■ మేము పల్లపు ప్రాంతాలలోని ఇళ్లను పైకి ఎత్తుతాము, తరలిస్తాము. సంప్రదించండి. ఫోన్ : 93806 02669, 79048 67117

SERVICES

BUSINESS OFFER

■ అద్భుత వ్యాపార అవకాశం గ్యాస్ ప్రమాదాలను అరికట్టే సేఫ్టీ డివైస్ ప్రమోటర్‌లు రో॥ 5000/- వరకు సంపాదించే అవకాశం, ఏరియా వైజ్ ఫ్రాంఛైజీలకై సంప్ర: 9100 532 959

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్: 9310515624, 8800496710

ASTROLOGY

■ తాళపత్రములు చూసి మీ బొటన వేలిముద్రతో మీ పేర్లు, మీ కుటుంబ సభ్యుల పేర్లు, మీ భవిష్యత్తు, మీ సమస్యలు వాటి పరిష్కారాలు చెప్పబడును. విజయవాడ. ఫీజు 1000/- ✆ 83176 84903, 98943 44159

BEAUTY CARE

■ గోట్ మిల్క్, డి టాన్ సోప్, వైటనింగ్ సోప్, క్లానిక్ వైట్ (200) ఫెరెవర్ క్రీం, వాటర్ హెయిర్ ఆయిల్, స్త్రీల ఛాతిఫిట్ ఆయిల్స్, బ్యూటీ. ✆ 888 648 7778.

ENGINEERS & ARCHITECTS

■ JS Architects, Vijayawada. ఆర్కిటెక్చరల్ ప్లాన్స్, ప్లాన్ అప్రూవల్స్, ఇంటీరియల్ డిజైనింగ్, కన్‌స్ట్రక్షన్స్ & ఎస్టిమేషన్స్‌కు సంప్ర ✆ 9963223379

PEST CONTROL

■ Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ: ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

వధువు కావలెను

■ కాపు, 53 సం॥ విడోయర్, ఒంటరి స్థితిమంతుడైన వ్యక్తికి కులప్రసక్తి లేని సాంప్రదాయమైన వధువు కావలెను. సంప్ర: 9441275534

WANTED

■ Wanted All Subjects Teachers with Good Communication Skills. Indira Nayak Nagar Singhnagar, Vja - 15 ✆ 96664 28234, 96496 49878

■ SBI Life nandu, Life Mitra, Part / Full time reqd., Qln. 10th to degree. PG, income 50K to 1 Lakh pm. Age 30 to 65, Teachers, house wifes call ✆ 96183 66239

■ శ్రీరామ్ ఫైనాన్స్ లి. ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, మైలవరం బ్రాంచ్‌ల నందు పనిచేయుటకు మార్కెటింగ్ & రికవరీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత : డిగ్రీ VTPS రోడ్, పోలీస్‌స్టేషన్ ఎదురు, ఇబ్రహీంపట్నం, సంప్ర. ✆ 7569777898, 9966396786

■ ప్రముఖ చెదల నివారణ సంస్థలో పని చేయుటకు సర్వీస్ బాయ్స్ కావలెను, వెహికల్ తప్పనిసరి. క్వాలిఫికేషన్ 10th, జీతం : రూ. 15,000/- నెం॥ ✆ 94945 69895

■ VJAలో ప్రముఖ జిరాక్స్ మిషన్స్ సేల్స్ & సర్వీస్ కంపెనీకి సీనియర్ ఎకౌంటెంట్ M/F, సేల్స్ & సర్వీస్ కోఆర్డినేటర్స్ (F), టెక్నీషియన్స్ (M), టెలీకాలర్స్ (F) కావలెను. శ్రీరామసాయి ఆఫీస్ సొల్యూషన్స్ ప్రై.లి., కామయ్యతోపు బస్టాప్, VJA ✆ 92464 99456, 94408 93357

■ ప్రముఖ రొటోవేటర్స్ కంపెనీకి ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్-2, మెకానిక్స్-2, 30 సం॥ లోపువారు కావలెను. QUL : ITI / పాలిటెక్నిక్ ✆ 99897 71188, 99897 71199

■ Vijayawada Training Institute నందు పనిచేయుటకు అనుభవం గల లేడీ టెలీకాలర్స్ కావలెను. ✆ 63011 63966 / 73961 11747

■ ప్రముఖ టీ పొడి ట్రేడింగ్ కంపెనీకి విజయవాడ సిటీలో పనిచేయుటకు 23 సం॥పైన గల సేల్స్‌మెన్స్ కావలెను. ✆ 63010 94511

■ విజయవాడ సిటీ బెంజ్ సర్కిల్ ప్రాంతంలో పని చేయుటకు లేడీస్ & జెంట్స్ సెక్యూరిటీ గార్డ్స్ డ్యూటీ 8 (గం), 12 (గం) & డిగ్రీ చదివిన లేడీ ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. ✆ 92464 00592

■ Staff Required for Clinic in Gunadala, Vijayawada. 1) Marketing Executive with Minimum 5 years Experience in Medical Field. 2) Lady Pharmacist with Minimum 5 years Experience (Graduate) Contact ✆ 91339 15678

■ విజయవాడ సమీపంలో తాడేపల్లి నందు ఇంటిపని, వంటపని చేయుటకు మనిషి కావలెను. జీతం 15,000/- మరియు ఉండుటకు ఉచిత సపరేట్ ఇల్లు ఇవ్వబడును. Ph: 99662 28370

■ ప్రముఖ ఎయిర్ కంప్రెస్సర్స్ కంపెనీ నందు పని చేయుటకు *సేల్స్ ఇంజనీర్స్ *సర్వీస్ ఇంజనీర్స్ కావలెను. వెంటనే సంప్ర॥ ✆ 98481 13083, 77805 26322 Mail: coastguru@gmail.com

■ విజయవాడలోని ప్రముఖ హాస్పిటల్‌లో పని చేయుటకు Tally తెలిసిన అకౌం టెంట్, IP బిల్లింగ్ ఇన్సూరెన్స్ Exp ఉన్న చేయుటకు Persons Full Time చేయుటకు కావలెను. ✆ 89785 54040

■ Walk-in-interview: రిసెప్షనిస్ట్, PRO's, బ్లడ్‌బ్యాంక్ టెక్నీషియన్స్ (Q: D.MLT, B.Sc MLT) సంప్ర: విజయశ్రీ బ్లడ్‌బ్యాంక్, HDFC & UBI ATM ఎదురుగా, దోర్నకల్ రోడ్, విజయవాడ.

■ JSK Technologies Hiring Web DATA Analys's - 6 No's, Qul: BE / B.Tech / Any Degree (English Medium Only) Freshers Prefered. Sal: 15K permonth. ✆ 8522054578 Email: careers@jsktechnologies.in

■ Wanted Engineers & Computer Graduates for Reputed Company in Vijayawada. ✆ 6300559029. Send resume to hydsalesak1@gmail.com

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30 సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646

■ సౌత్ ఇండియా వంటకాలు చేయుటకు కృష్ణాజిల్లా "CHEF"లు Vizagలో పని చేయుటకు కావలెను. అసిస్టెంటులు కావలెను. చైనీస్, తందూరి సౌత్ ఇండియా వంటకాలకు "CHEF" కావలెను. ✆ 92472 56007

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు. హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ నమ్మకంగా పనిచేయు మరియు కన్‌స్ట్రక్షన్స్ అనుభవం గల ఇద్దరు సైట్ సూపర్‌వైజర్స్ కావలెను. జీతం 10 to 12 వేలు. KSB కన్‌స్ట్రక్షన్స్. VJA ✆ 95531 31548

■ విజయవాడ Dr. గారి ఇంటిలోనే ఉంటూ పనిచేయుటకు M/F కావలెను. 10th Pass/ Fail, భోజనం + వసతి. ✆ 91005 54419

■ IOCL పెట్రోల్ బంకునందు 8 గం॥లు పనిచేయుటకు స్త్రీ/పు॥లు అనుభవం గల సేల్స్ పర్సన్ కావలెను. సైలెట్ సర్వీసుస్టేషన్, MG Road, G.Pet, VJA-2. ✆ 94412 49912, 92463 75420

■ VJA ఆటోనగర్‌లో ప్రముఖ కంపెనీకి పికింగ్ & ప్యాకింగ్ బాయ్స్ (హెల్పర్స్) కావలెను. జీతం : 11000 + ESI + PF. టైమ్ : 9 am - 7 pm ఆదివారం సెలవు ✆ 88855 58892

■ ఆటోనగర్ బస్టాండ్ సమీపంలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గం॥ డ్యూటీ, జీ: 12000, 50 సం॥లోపు వారు సంప్ర : ✆ 95020 64738

■ సెక్యూరిటీ గార్డ్స్ & వార్డ్ బాయ్స్ : విజయవాడ, భారతినగర్, బందర్‌రోడ్డు, మొగల్‌రాజపురం & రామవరప్పాడులో పనిచేయుటకు కావలెను. ✆ 93982 32899, 79817 83436

■ Telephone Operator Inter (P/F)-3 Female, Office Assistant Inter Pass-3 Female, Office Assistant B.Tech, P/F-2,M/F ✆ 94 90 66 66 56

■ Wanted Teachers: An English Medium School at Pamarru (Near Vuyyuru) Krishna Dt requires Experienced Teachers to Teach English & Social, Maths & Science for Higher Classes, &. To teach All Subjects for Primary Classes* PET Also required. Contact immediately to 99487 54447

■ విజయవాడలోని రామచంద్ర బ్రదర్స్ ఫర్నిచర్ షోరూంలో Sales Executives (Male)గా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. ఆసక్తి గలవారు ది.08.05.2023 సోమవారము ఉ॥ 11గం.ల నుండి సా. 6 గం. వరకు రామవరప్పాడు రింగు వద్ద గల బ్రాంచిలో Resumeతో హాజరు కావలయును. సంప్రదించండి : 9848821774

■ రిలయన్స్ వేర్ హౌస్‌లో కంకిపాడు నందు పని చేయుటకు సూపర్‌వైజర్స్ & DEO'S కావలెను. Q: ఇంటర్ ఆపైన mail: hr@tssupplychain.com 62819 85267

■ VJA: రియల్‌ఎస్టేట్ మార్కెటింగ్ చేయుటకు రిటైర్డ్ జెంటిల్ మెన్స్, నిరుద్యోగ యువతీ /యువకులు కావలెను.జీతం+కమీషన్ పద్ధతి. మీ ఆర్థిక సమస్యలను అధిగమించే ఏకైక ప్లాట్‌ఫామ్ రియల్‌ఎస్టేట్. సంప్ర॥ 93900 37605

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రసు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 83413 71684

■ హృదయాలయం మానసిక దివ్యాంగుల ఆశ్రమం తూర్పుగోదావరి, నిడదవోలు, శంకరాపురంలో జీతం పై పనిచేయుట సేవ భావం గల వంట చేయువారు, సహాయకులు, వార్డెన్లు, ఆయాలు, డ్రైవర్, కార్యదర్శి కావలెను. సంప్రదించండి: 94409 42148, 6281704979

■ సర్వే (గ్యాస్) చేయుటకు బాయ్స్ & గర్ల్స్ కావలెను. రూం+ఫుడ్ ఫ్రీ. జీతం : 10K-15K. రూములో ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 9989984872, ఇది కన్సల్టెన్సీ కాదు.

■ మా వద్ద స్థలము కొనుగోలు చేసి ప్రతినెల ఆదాయం పొందండి. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సం: 8008919777, 7780785119

■ లేడీ టెలికాలర్స్(అర్హత డిగ్రీ,జీతం 15k-20k) చక్కని ఆకారము కలిగి భాష నందు స్పష్టత కలిగిన న్యూస్ రీడర్ కమ్ యాంకర్ (లేడీ) జీతం: 30k-40k, లేడీ ఆఫీస్ ఇన్‌చార్జ్, జీతం 15k-20k కావలెను. 6303076155

■ Wanted Staff to Teach Computers, English Statistics, Physics for Degree College in Mangalagiri, Gnt. Send resumes vjpdlb262@gmail.com. ph: 85238 74111

■ Job Vacancy: Age:18 to 30, 10th to Any Degree, Office Job 18000 to 25000/- work from home 15000 to 18000/- ✆ 9346416039.

■ ప్రభుత్వ పాఠశాల, ఇంటర్ కాలేజ్, గురుకుల పాఠశాలల్లో Outsourcing పద్ధతిన పనిచేయుటకు ఫ్యాకల్టీ కావలెను.జీతం: 20 వేలు ✆ 82977 97197

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజీలు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520

■ ప్రముఖ బ్యాంకింగ్ అనుబంధ సంస్థ నందు పార్ట్ టైం & ఫుల్ టైం, ఉద్యోగ అవకాశాలు ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ ఏజెంట్స్, రిటైర్డ్ పర్సన్స్, హౌస్ వైఫ్‌లకు ప్రాధాన్యత. Cont: ✆ 96037 57365, 94409 24725

■ పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు క్రీమ్ సిటీ నందు పనిచేయడానికి యువకులు కావలెను. జీతం+ఉచిత భోజనం+టిఫిన్+రూమ్ వసతి కలదు. ఫోన్ : 9490165188

■ Wanted Drivers For Dost Vehicle for Vijayawada Local Contact Modern Food Products Phase-III, Plot no -31 Auto Nagar Vijayawada Contact 9848650567

■ త్రివేణి హోమ్స్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం, జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. Ph: 9848571888

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ. 10-30 వేల జీతం. భో+రూం ఫ్రీ. Hyd. Ph: 7995365999

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని పరిశీలించి పరిశీలించుకొని పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులకు కోరడమైనది. ప్రకటనదారు తెలిపిన క్లెయిమ్‌లు చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

స్కేటర్ తనూషకు అభినందన



పటమట(విజయవాడతూర్పు): మొహాలిలో ఈ నెల 2న ముగిసిన జాతీయ(అంతర్ రాష్ట్ర) రోలర్ స్పీడ్ స్కేటింగ్ ఈవెంట్‌లో యల్లపు తనూష పతకాల్లో సత్తా చాటగా శనివారం వీఎంసీ మేయర్ రాయన భాగ్యలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిశారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె ఛాంబర్‌లో కలిసిన కోచ్ చంటి, తనూష రింక్–3, రింక్–2 పోటీల్లో అండర్ 5–7 ఏజ్ గ్రూప్‌లో స్వర్ణం, కాంస్యం సాధించామన్నారు. ఈ సందర్భంగా వారిని మేయర్ రాయన భాగ్యలక్ష్మి అభినందించారు. తనూష భవిష్యత్‌లో మరిన్ని పతకాలను సాధించాలని, విజయవాడ నగరానికి మరింత ఖ్యాతి తీసుకురావాలన్నారు.

ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించాలి



కృష్ణలంక(విజయవాడతూర్పు): నేటి పోటీ ప్రపంచంలో ఏ రంగంలో రాణించాలన్నా ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించాల్సిన అవసరం పెరిగిందని బీఎస్ఎన్ఎల్ సబ్ డివిజనల్ ఇంజినీర్ పాగోలు రాజు అన్నారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ భవన్‌లో ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాగోలు రాజు మాట్లాడుతూ.. స్పోకెన్ ఇంగ్లిషు నేర్చుకుని జీవితంలో ఉపయోగపడేలా మార్చుకోవాలన్నారు. ఇంగ్లీషు నేర్చుకోవాలంటే ఆసక్తితో పాటు పట్టుదల కూడా ఉండాలని చెప్పారు. శిక్షణ తరగతుల్లో చెప్పింది నేర్చుకోవడంతో పాటు ఇంగ్లిషు వినాలన్నారు. కార్యక్రమంలో ఎం.బి. విజ్ఞాన కేంద్రం బాధ్యులు ఎస్పీ రామరాజు, మురళీకృష్ణ., యు.వి.రామరాజు పాల్గొన్నారు

8 నుంచి వేసవి విజ్ఞాన శిబిరం



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): బందరు రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఈనెల 8 నుంచి జూన్ 11వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించనున్నట్లు గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ జమలపూర్ణమ్మ తెలిపారు. దీనికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను శనివారం ఠాగూర్ గ్రంథాలయంలోని ఆమె కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జమల పూర్ణమ్మ మాట్లాడుతూ.. వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వేసవి సెలవుల్లో విజ్ఞానం, వినోదం అందించే ఇలాంటి శిబిరాలకు పంపాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కె.రమాదేవి, గ్రేడ్ – 3 గ్రంథ పాలకురాలు వై.ధనలక్ష్మి, రికార్డ్ అసిస్టెంట్ కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులపై చంద్రబాబు మొసలి కన్నీరు

భవానీపురం(విజయవాడపశ్చిమ): రైతులపై చంద్రబాబు మొసలి కన్నీరు కారుస్తున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు ఆకుల శ్రీనివాస్ కుమార్ ఒక ప్రకటనలో విమర్శించారు. అమరావతి ఆర్–5 జోన్‌కు సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రాజధానిని అమరావతిలో నిర్మించానని, ఆ ప్రాంతంలో పేదలు నివసిస్తే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని కోర్టును ఆశ్రయించిన చంద్రబాబు అండ్ కో కు ఈ తీర్పు చెంప దెబ్బలాంటిదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీఓ 45ను సవాల్ చేస్తూ రైతుల ముసుగులో టీడీపీ నాయకులు హైకోర్టులో వేసిన పిటీషన్‌ను కొట్టి వేస్తూ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు హర్షణీయమన్నారు. చంద్రబాబు స్వార్థ రాజకీయం కోసం రైతులను రెచ్చగొడుతున్నాడని ఆయన విమర్శించారు. బాబును రైతులు నమ్మే పరిస్థితి లేదన్నారు.

హైకోర్టు తీర్పుపై హర్షాతిరేకాలు

కృష్ణలంక(విజయవాడతూర్పు): రాజధాని అంటే అన్ని వర్గాల ప్రజలు నివసించేలా ఉండాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయమని 18వ డివిజన్ కార్పొరేటర్, ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ అన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి అడ్డంకులు తొలగిపోవడంతో రాణిగారితోటలోని సిమెంట్ గోడౌన్స్ ప్రాంగణంలో శనివారం లబ్ధిదారులతో కలిసి ఆయన కేక్ కట్ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో సొంతిల్లు లేని వారు ఎవ్వరూ ఉండకూడదనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదలందరికీ ఇళ్లస్థలాలు ఇస్తున్నారన్నారు. కృష్ణలంక ప్రాంతంలోని 17, 18, 20, 21, 22 డివిజన్లలోని 8,500 మంది పేదలకు త్వరలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామన్నారు.



కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ వెంకట సత్యనారాయణ, నాయకులు



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ కొండారెడ్డి తదితరులు

కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బిక్షాలురెడ్డి, నాగేశ్వరరావు, బాలరాజు, వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ కొండారెడ్డి ఆధ్వర్యంలో..

22వ డివిజన్‌లో కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి ఆధ్వర్యంలో ఇళ్ల పట్టాల లబ్ధిదారులు మలేరియా ఆస్పత్రి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కడియాల బుచ్చిబాబు, ఎన్టీఆర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొరివి చైతన్య, నాయకులు ఎస్ఎస్ రాజు, జోగారాజు, రమణారెడ్డి, నాగిరెడ్డి, ఫజులుద్దీన్, ఆసిఫ్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ పనుల పరిశీలన

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం బొమ్ములూరులోని సాయి శిల్పా కేంద్రంలో రూపుదిద్దుకుంటున్న అంబేడ్కర్ కాంస్య విగ్రహం పనులను విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. విజయవాడలోని స్వరాజ్యమైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాకంగా చేపట్టిన అంబేడ్కర్ స్మృతివనంలో ఏర్పాటు చేయనున్న 125 అడుగుల ఎత్తయిన అంబేడ్కర్ కాంస్య విగ్రహంలో ముఖ్య భాగాన్ని ఢిల్లీలో తయారు చేస్తుండగా, మరికొంత భాగాన్ని గత నాలుగు నెలలుగా బొమ్ములూరులోని సాయి శిల్పా కేంద్రంలో తయారీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అంబేడ్కర్ కాంస్య విగ్రహ తయారీ పనుల నాణ్యతను శనివారం పరిశీలించారు. విగ్రహ తయారీలో కచ్చితంగా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, ఏ విధమైన పొరపాట్లు దొర్లకుండా పనులు చేయాలని ఆయన శిల్పులను ఆదేశించారు.



అంబేడ్కర్ విగ్రహ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ఉబ్బసం వ్యాధిపై అవగాహన అవసరం

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఉబ్బసం వ్యాధిపై ప్రజలకు అవగాహన అవసరమని ఫిజీషియన్ డాక్టర్ కె.హరీష్ తెలిపారు. బెంజిసర్కిల్ సమీపంలోని వాసవ్య నర్సింగ్ హోమ్‌లో శనివారం ఉబ్బసం వ్యాధిపై ఆరోగ్య సదస్సు జరిగింది. ఈ సదస్సులో డాక్టర్ హరీష్ మాట్లాడుతూ.. ఉబ్బసం ఏ వయస్సు వారికైనా రావచ్చునని, దానికి ప్రధాన కారణం ఎలర్జీ అని చెప్పారు. దుమ్ముధూళి, పూల పుప్పొడి, పెంపుడు జంతువుల వెంట్రుకలు ఉబ్బసానికి కారణాలన్నారు. చల్లగాలి, కొన్ని ఆహార పదార్థాలు, మానసిక వత్తిడి, కొన్ని రకాల మందులు, ధూమపానం, రకరకాల ఇన్ఫెక్షన్లు, వ్యాయామం కూడా ఉబ్బసం తత్వం ఉన్న వాళ్లకి దానిని ప్రకోపించేటట్లు చేస్తాయన్నారు. వ్యాధి రావడానికి కారణాలను గుర్తిస్తే చాలా వరకూ అదుపులో ఉంచుకోవచ్చని చెప్పారు. ఉబ్బసం వచ్చిన వారిలో ప్రధానంగా ఆయాసం, పిల్లికూతలు ఉంటాయన్నారు. అలాగే ఛాతిలో నొప్పి, నిద్రపట్టక పోవడం, తలనొప్పి, అలసట, దగ్గు, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఉబ్బసాన్ని స్పైరోమీటర్ టెస్టు ద్వారా నిర్ధారణ చేసుకోవచ్చునని తెలిపారు. సదస్సుకు డాక్టర్ సమరం అధ్యక్షత వహించగా, డాక్టర్ మారు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ హరీష్, పక్కన వైద్యులు సమరం, మారు

కమనీయం.. శ్రీనివాసుని కల్యాణోత్సవం



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చక స్వాములు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులచే సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య మున్సిపల్ స్టేడియం ఆవరణలో నిర్వహించిన శ్రీశ్రీనివాస కల్యాణోత్సవం శనివారం కనులపండువగా జరిగింది. తొలుత ఇందిరానాయక్‌నగర్‌లో ఏర్పాటుచేసిన యాగశాలలో మహాగణపతి హోమం, చండీ హోమం, పూర్ణ హోమాలను చేపట్టారు. డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, శ్రీనివాసరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం యాగశాల నుంచి స్టేడియం ఆవరణ వరకూ ఉత్సవ మూర్తులను అత్యంత వైభవంగా ఊరేగించారు. తిరుమలలో మాదిరిగా టీటీడీ ప్రధాన అర్చకులు శ్రీభూదేవి సమేత తిరుమలేశ్వరునికి వసంతోత్సవం, శ్రీనివాస కళ్యాణ వైభోగాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఏపీఐడీసీ చైర్మన్ బండి పుణ్యశీల, శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్పొరేటర్లు ఇసరపు దేవి, ఎండీ షాహీనా సుల్తానా, అలంపూరు విజయలక్ష్మి, ఉమ్మడి రమాదేవి, నాయకులు బొప్పన భవకుమార్, ఇసరపు రాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా

ఎంబీ స్టేడియంలో చేపట్టిన శ్రీనివాసుని కల్యాణోత్సవాల్లో ఉత్సవమూర్తులకు ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా పట్టువస్త్రాలను సమర్పించారు. యాగశాలలో జరిగిన హోమం వద్ద కార్యక్రమ నిర్వాహకులు డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, శ్రీనివాసరెడ్డి దంపతులకు ఆయన పట్టు వస్త్రాలను అందజేశారు.

టీడీపీ శవ రాజకీయాలు మానుకోవాలి

వైఎస్సార్ సీపీ ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ



మాట్లాడుతున్న వెంకట సత్యనారాయణ

గుణదల(విజయవాడ తూర్పు): ప్రజా సమస్యలు పట్టించుకోకుండా టీడీపీ నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ తెలిపారు. గుణదలలోని పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 4వ డివిజన్ పరిధిలోని సీటీవో కాలనీలో శుక్రవారం బాలుడు అభిరామ్ మృతి చెందిన సంఘటన దురదృష్టకరమన్నారు. బాధితులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నామన్నారు. ఒక వైపు బాలుడు గల్లంతై స్థానికులు, వైఎస్సార్ సీపీ నాయకులు, వీఎంసీ అధికారులు ఆందోళన చెందుతుంటే టీడీపీ నాయకులు ఈ విషయాన్ని సైతం రాజకీయం చేయడం బాధాకరమన్నారు. డివిజన్ కార్పొరేటర్ సాంబశివరావు, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు బాధితులను పట్టించుకోలేదని తెలిపారు. వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ విదేశీ పర్యటనలో ఉన్నా ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుని వీఎంసీ అధికారులను అప్రమత్తం చేశారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు సహాయక చర్యలు చేశారని గుర్తు చేశారు. కానీ దురదృష్టవశాత్తు బాలుడు మృతిచెందడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. టీడీపీ నాయకులు కనీసం మానవత్వాన్ని మరచిపోయి బాధితులను పట్టించుకోలేదని దుయ్యబట్టారు. టీడీపీ నేతల తీరు దారుణమన్నారు. సమావేశంలో 3వ డివిజన్ కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక, 4వ డివిజన్ ప్రెసిడెంట్ గల్లా రవికుమార్ పాల్గొన్నారు.

టీడీపీ నేతపై చీటింగ్ కేసు

పెనమలూరు: పెదపులిపాక గ్రామంలో టీడీపీ నేతపై పోలీసులు శనివారం చీటింగ్ కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ ఎం.కిశోర్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం పెదపులిపాక శివాలయం సమీపంలో ఉంటున్న కొడాలి నాగలక్ష్మి, నరేంద్ర దంపతులు నివసిస్తున్నారు. అయితే అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ముసునూరి నిర్మల్‌కుమార్ తన లారీల వ్యాపారం నిమిత్తం 2015లో నాగలక్ష్మి వద్ద వడ్డీకి రూ. 5 లక్షలు అప్పు తీసుకున్నాడు. తీసుకున్న అప్పు తిరిగి చెల్లించమని ఆమె కోరగా సొమ్ము ఇవ్వటంలేదు. పైగా నాగలక్ష్మిని బెదిరించసాగాడు. దీంతో బాధితురాలు పోలీసులు ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఘటన పై పోలీసులు కేసు నమోదు చేశారు.

• వీకెండ్ జోష్ @ ఫుడ్ ఫెస్టివల్







పున్నమి ఘాట్ వద్ద వీఎంసీ రివర్ ఫ్రంట్ ఫుడ్ ఫెస్టివల్‌లో వీకెండ్ జోష్ నెలకొంది. ఫుడ్ ఫెస్టివల్‌కు శనివారం భారీగా నగర వాసులు తరలివచ్చారు. డాగ్ షో, మైమ్ షోలతో పాటు చిన్నారుల ఫ్యాషన్ షో అలరించింది.

- సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

ఛాంగురే బంగారు రాజా కడుపుబ్బ నవ్విస్తుంది

చిత్ర కథానాయకుడు కార్తీక్ రత్నం



లబ్బీపేట(విజయవాడ తూర్పు): ఛాంగురే బంగారు రాజా సినిమా ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తుందని ఆ చిత్ర హీరో కార్తీక్‌రత్నం అన్నారు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా శనివారం విజయవాడ నగరానికి విచ్చేసిన చిత్ర బృందం ఎంజీ రోడ్డులోని ఓ హోటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్ రత్నం మాట్లాడుతూ ప్రముఖ హీరో రవితేజ ఛాంగురే బంగారు రాజా చిత్రాన్ని నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రముఖ కమెడియన్ హీరో సునీల్ తమ చిత్రానికి వాయిస్ ఓవర్ ఇచ్చారని, ఆయన వాయిస్‌తో వచ్చిన ట్రైలర్‌కి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ చిత్రంలోని సన్నివేశాలను దర్శకుడు చాలా చక్కగా తీశారని, ప్రేమకులను కచ్చితంగా ఆకట్టుకునే విధంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హీరోయిన్ నిస్సీ మాట్లాడుతూ నా తొలి చిత్రానికి హీరో రవితేజ నిర్మాతగా వ్యవహరించడం సంతోషంగా ఉందన్నారు. తనకు, హీరోకు మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తాయన్నారు. దర్శకుడు సతీష్‌వర్మ మాట్లాడుతూ ఈవేసవిలోనే సినిమా రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. చిన్న చిత్రమైనా ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుందన్నారు. ఈ సమావేశంలో నిత్య, జోష్ రవి, పుష్ప రవి తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన పదో తరగతి విద్యార్థులు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): శనివారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక జమ్మిచెట్టు సెంటర్‌లోని ఉన్న బోయపాటి శివరామకృష్ణయ్య మున్సిపల్(బీఎస్ఆర్కే) హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. పాఠశాల నుంచి 131 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హజరు కాగా వారిలో 99 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ఎం.ప్రతిమ, ఎం.దీపిక, కె.మహేష్ కుమార్ ఉత్తమ మార్కులు సాధించారు. 14 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులను సాధించారని హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కె.నాగరాజు చెప్పారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

లిటిల్ బ్రెయిన్స్ విద్యార్థుల విజయ దుందుభి

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): పదో తరగతి ఫలితాల్లో తమ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపి మంచి మార్కులను పొందారని సిద్ధార్థ నగర్‌లోని లిటిల్ బ్రెయిన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధా ప్రవీణ ముక్తేవి ఒక ప్రకటనలో తెలిపారు. యం.ఈశ్వర్‌వర్ధన్, డి.యశ్వంత్‌కుమార్, ఎం.తేజో రవిరామ్, పి.సిరిశ్రావణి అత్యుత్తమ మార్కులు సాధించారన్నారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి తదితరులు అభినందించారు.

వీఎంసీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరపాలక సంస్థ పాఠశాలలో చదువుతున్న పలువురు పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. నగరంలోని 29 పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంలో మొత్తం 2,345 మంది విద్యార్థులు హాజరవ్వగా వారిలో 1,477 మంది విద్యార్థులు (63శాతం) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మీడియంలో 70 శాతం ఉత్తీర్ణతతో 233 మందికి 177 మంది విద్యార్థులు, ఉర్దూ మీడియంలో 63 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా 56 మంది ఉత్తీర్ణత సాధించి 88 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. వించిపేటలోని ఉర్దూ బాలికల ఉన్నత పాఠశాలలో 23 మంది విద్యార్థులకు గాను 21 మంది ఉత్తీర్ణత సాధించి 91 శాతం ఉత్తీర్ణత సాధించి నగరంలో మొదటి స్థానంలో సాధించింది. ఇస్లాంపేటలోని మమూ ఉర్దూ హైస్కూల్‌లో 90 శాతంతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో రాజీవనగర్ ఆర్‌జీఎంసీహెచ్ స్కూల్‌లో 82 శాతం, పటమటలోని జీడీఈఎంసీహెచ్‌లో 81 శాతం, కృష్ణలంకలోని వీఎమ్మార్ బాలిక ఉన్నత పాఠశాలలో 79 శాతం, భవానీపురంలోని ఎస్ఎంఏకె స్కూల్‌లో 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. సత్యనారాయణపురం లోని ఏకేటీపీఎం పాఠశాలలో నందెపు జోయెల సుమన్, పటమటలోని జీడీఈటీ విద్యార్థి జేమమ్ డెబోరా, కండ్రికలోని ఎస్‌బీవీఎస్ఆర్ స్కూల్ విద్యార్థి ఓ.ప్రణీత సాయి, పటమటలోని జీడీఈటీ విద్యార్థి శ్యామ్ ఉత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పదోతరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవాలని మేయర్ ఆకాంక్షించారు.

కొమ్మా సీతారామయ్య జెడ్పీ బాలికల పాఠశాలలో..

పటమటలంకలోని కొమ్మా సీతారామయ్య బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో 59 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 162 మంది విద్యార్థులు హాజరవ్వగా 95 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 20 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ తెలిపారు. విద్యార్థి ఎస్.నాగసాయి మానస్వి ఉత్తమ మార్కులు సాధించిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

పది ఫలితాల్లో ‘శ్రీ చైతన్య’ విజయభేరి

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తమ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని విజయవాడ శ్రీచైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ మద్దినేని మురళీకృష్ణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ జోన్ పరిధిలోని తమ విద్యాసంస్థల నుంచి ఈ ఏడాది మొత్తం 3,300 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 98 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. శనివారం విడుదలైన ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ మంచి మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మురళీకృష్ణ అభినందించారు.

నేడు నీట్ యూజీ

దేశవ్యాప్తంగా 499 నగరాలు, పట్టణాలు, దేశం వెలుపల 14 నగరాల్లో నిర్వహణ

- మధ్యాహ్నం 2 నుంచి 5.20 గంటల వరకు పరీక్ష
- మధ్యాహ్నం 1.30 దాటితే పరీక్షకు అనుమతించరు



సాక్షి, అమరావతి: వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్ యూజీ) - 2023ని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఆదివారం నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా 499 నగరాలు, పట్టణాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5:20 గంటల వరకు పరీక్ష ఉంటుంది. దేశం వెలుపల 14 నగరాల్లో పరీక్ష నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 1.30 గంటల్లోగా విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. ఆ తరువాత పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని ఎన్‌టీఏ ఇప్పటికే ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, కర్నూలు, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు వంటి నగరాలతో పాటు, పలు పట్టణాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.

దేశవ్యాప్తంగా 18.72 లక్షల మంది

ఈ ఏడాది దేశవ్యాప్తంగా 18,72,341 మంది పరీక్షకు హాజరవనున్నారు. గత ఏడాది 17.64 లక్షల మంది పరీక్ష రాశారు. ఏపీ నుంచి గత ఏడాది 65,305 మంది పరీక్ష రాయగా, 40,349 మంది (61.77 శాతం) అర్హులుగా నిలిచారు. ఈ ఏడాది పరీక్ష రాసేవారి సంఖ్య 20 శాతం మేర పెరిగే అవకాశం ఉంది.

నీట్ విద్యార్థులు పాటించాల్సిన నిబంధనలు

- పెన్ను, అడ్మిట్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో తీసుకెళ్లాలి
- ఆధార్, పాన్, ఓటరు ఐడీ వంటి ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు ఏదైనా ఒకటి తీసుకెళ్లాలి
- ఫోన్లు, కాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు
- ఉంగరాలు, చెవి పోగులు, నగలు, ఆభరణాలు వంటివి ధరించకూడదు

ప్రశ్నలను సరిగా చదివి అర్థం చేసుకోవాలి

నీట్‌లో సమయం చాలా విలువైనది. అయితే, సమయం అయిపోతుందని విద్యార్థులు కంగారు పడుతుంటారు. దీంతో ప్రశ్నలను పూర్తిగా చదవకుండా, సరిగా అర్థం చేసుకోకుండా తప్పులు చేస్తుంటారు. ఇలా జరగకుండా ప్రశ్నలను పూర్తిగా చదివి, అర్థం చేసుకొని జవాబు ఇవ్వాలి. ప్రతి సబ్జెక్టులో ఎ, బి సెక్షన్లు ఉంటాయి. సెక్షన్ బిలో 15 ప్రశ్నల్లో కచ్చితంగా సమాధానం తెలిసిన 10 ప్రశ్నలు పూర్తి చేయాలి. చాలా మంది తొలుత ప్రశ్నాపత్రంలో సమాధానాలను టిక్ చేసుకొని చివర్లో ఓఎంఆర్ షీట్‌లో బబుల్ చేస్తుంటారు. ఇలా చేయడంలో పొరపాటు జరిగే అవకాశం ఉంటుంది. ఒకేసారి ఓఎంఆర్ షీట్‌లో బబుల్ చేయాలి.

– కొండముది రవీంద్రకుమార్, సీనియర్ ఫ్యాకల్టీ, శ్రీ చైతన్య విద్యా సంస్థలు

టెన్త్ ఫలితాల్లో.. తిరుగులేని 'మన్యం'

▶ మొదటి పేజీ తరువాయి

బాలురది 69.27 శాతం. 933 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, 38 పాఠశాలల్లో 'జీరో' ఉత్తీర్ణత నమోదైంది. ఈ ఫలితాలను విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం విజయవాడలోని ఓ హోటల్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యా రంగంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. అందుకు ఈ ఏడాది పదో తరగతి ఫలితాలే నిదర్శనమన్నారు. గత విద్యా సంవత్సరం ఫలితాల్లో 67.26 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది ఐదు శాతం అధికంగా ఉత్తీర్ణులయ్యారన్నారు. ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అత్యధికంగా 95.25 శాతం ఉత్తీర్ణత నమోదైందని చెప్పారు. ఇంగ్లిష్ మీడియంలో సైతం 80.82 శాతం మంది ఉత్తీర్ణత సాధించడం విశేషమని ఆయన తెలిపారు. జీరో శాతం ఉత్తీర్ణత నమోదైన 38 పాఠశాలల్లో కారణాలను విశ్లేషిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నూరు శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులను ప్రోత్సహించే దిశగా కార్యక్రమం నిర్వహిస్తామని మంత్రి బొత్స చెప్పారు. మార్కులు తక్కువగా వచ్చిన విద్యార్థులు రీకౌంటింగ్ లేదా రీవెరిఫికేషన్ కోసం సబ్జెక్టుకు రూ.500 చొప్పున.. జవాబు పత్రాల నకలు కావాల్సిన వారు సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి పొందవచ్చని ఆయన తెలిపారు. ఆయా విద్యార్థులు ఈనెల 13వ తేదీలోగా www.cfms.ap.gov.in వెబ్‌సైట్‌లో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

జూన్ 2 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ..

ఈ పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులు ఆందోళన చెందొద్దని, ఈ విద్యా సంవత్సరం వృథా కాకుండా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని.. అధైర్య పడకుండా దీనిని ఒక సవాలుగా తీసుకుని సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని మంత్రి బొత్స తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు అండగా ఉండాలన్నారు. జూన్ 2 నుంచి 10 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని, టైంటేబుల్‌ను త్వరలో ప్రకటిస్తామని ఆయన చెప్పారు. అలాగే, ఫెయిలైన విద్యార్థుల కోసం సంబంధిత పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి సప్లిమెంటరీ పరీక్షల్లో విజయం సాధించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. వీటికి హాజరయ్యేవారు ఆదివారం (ఈనెల 7వ తేదీ) నుంచి మే 17వ వరకూ ఫీజు చెల్లించవచ్చని, రూ.50 అపరాధ రుసుంతో మే 22 వరకూ అవకాశం కల్పించామన్నారు. ఇక ఈ పరీక్షా ఫలితాలను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల వెబ్‌సైట్ www.bse.ap.gov.inలో పొందుపరిచామని, మరో నాలుగు రోజుల్లో మార్కుల జాబితాలను కూడా వెబ్‌సైట్‌లో ఉంచుతామని బొత్స వివరించారు. నిర్ణీత సమయంలో ఎస్సెస్సీ మార్కుల జాబితాలను పాఠశాలలకు పంపిస్తామన్నారు. మరో వైపు.. సీఎం ఆలోచనల మేరకు మన విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దేలా కృషిచేస్తున్నామన్నారు. పాఠశాల విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడుతూ.. పరీక్షల్లో ఫెయిలైన వారు అధైర్యపడొద్దని హితవు పలికారు. విద్యార్థులు ఉన్నత చదువుల వైపు పయనించేలా రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన విద్యా ప్రమాణాలు అందిస్తోందన్నారు.

ఆ ఆరుగురూ పాస్..

దృష్టిలోపం విద్యార్థుల కోసం డిజిటల్ విధానంలో నిర్వహించిన పదో తరగతి పరీక్షలకు హాజరైన ఆరుగురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ తరహాలో పరీక్షలు నిర్వహించడం దేశంలోనే తొలిసారి కావడం విశేషం. అనంతపురం జిల్లాలోని పొలిమెర చైత్రిక, చెంచుగారి పావని, యక్కలూరి దివ్యశ్రీ, మేకా శ్రీధాత్రి, యేకుల సౌమ్య, ఉప్పర నాగరత్నమ్మల కోసం డిజిటల్ రూపంలో ఈ పరీక్షలు నిర్వహించారు.

జీరో ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల ఒక్కటే..

ఈసారి జీరో ఫలితాలు వచ్చిన 38 స్కూళ్లలో 29 ప్రైవేటు, ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. మరో 9 మాత్రమే ఇతర యాజమాన్యాల స్కూళ్లు ఉన్నాయి. వీటిల్లో ప్రభుత్వ పాఠశాల ఒక్కటే ఉండడం గమనార్హం. పాఠశాలల వారీగా చూస్తే.. ప్రైవేటువి 22, ప్రైవేటు ఎయిడెడ్‌వి 7, ప్రభుత్వ 1, జెడ్పీవి 5, ఆశ్రమ పాఠశాలలు మూడు జీరో ఫలితాలు సాధించాయి.

'ప్రైవేటు' అనుమతులకు వెబ్‌సైట్

రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు, గుర్తింపునిచ్చేందుకు తీసుకొచ్చిన సింగిల్ విండో ఆన్‌లైన్ పోర్టల్‌ను మంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు. కొత్తగా ప్రైవేట్ పాఠశాలలు ఏర్పాటుచేసేవారు, ఇప్పటికే ఉన్న స్కూళ్లకు నిర్ణీత వ్యవధిలో ఆర్ అండ్ బీ, ఫైర్, మున్సిపాలిటీ, పంచాయతీ, రిజిస్ట్రేషన్ శాఖ, పోలీస్ శాఖ నుంచి అనుమతులు పొందాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్. సురేష్‌కుమార్ ప్రభుత్వ పరీక్షల సంచాలకులు డి. దేవానంద్‌రెడ్డి, డైరెక్టర్ (కో–ఆర్డినేషన్) పి. పార్వతి, ఓపెన్ స్కూల్ డైరెక్టర్ కే. శ్రీనివాసరెడ్డి, కేజీబీవీ కార్యదర్శి మధుసూదనరావు, జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగం పాల్గొన్నారు.

ఆ ఆరుగురూ ఎంతో ప్రత్యేకం

- దేశంలోనే తొలిసారి డిజిటల్ విధానంలో పరీక్ష
- పాసై చరిత్ర సృష్టించిన దివ్యాంగ విద్యార్థులు



డిజిటల్ విధానంలో పదో తరగతి పరీక్షలు రాసి పాసైన దివ్యాంగ విద్యార్థినులు (ఫైల్)

సాక్షి, అమరావతి: దేశంలోనే తొలిసారిగా డిజిటల్ విధానంలో సహాయకులు (స్క్రైబ్) లేకుండా పదో తరగతి పరీక్షలు రాసిన దృష్టిలోపం ఉన్న విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించడంపై విద్యాశాఖ అధికారులు వారికి అభినందనలు తెలిపారు. వీరందరూ ఎంతో ప్రత్యేకమని వారు అభివర్ణించారు. అనంతపురం జిల్లాలోని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) ఇన్‌క్లూజివ్ హైస్కూల్‌లో టెన్త్ చదివిన దృష్టిలోపం గల విద్యార్థినులు డిజిటల్ విధానంలో 2022–23 విద్యా సంవత్సరంలో పరీక్షలు రాశారు. వీరిలో పొలిమెర చైత్రిక, చెంచుగారి పావని, ఎక్కలూరు దివ్యశ్రీ, మేఖ శ్రీధాత్రి, ఏకుల సౌమ్య, ఉప్పర నాగరత్నమ్మ ఉత్తీర్ణత సాధించారు. వారికి పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్, కమిషనర్ ఎస్. సురేష్‌కుమార్, సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

తొలి ప్రయోగంతోనే చక్కటి విజయం

ఏపీ విద్యాశాఖ తొలిసారిగా పదో తరగతి దివ్యాంగ (దృష్టి లోపం) విద్యార్థులను డిజిటల్ విధానంలో పరీక్షలు రాయించేందుకు సిద్ధంచేసింది. వారు ల్యాప్‌టాప్‌లో హిందీ మినహా మిగతా సబ్జెక్టులన్నీ స్వయంగా డిజిటల్ విధానంలో రాయడానికి కేవలం 45 రోజుల్లో సిద్ధమయ్యారు. ఈ విద్యార్థులకు ప్రత్యేకంగా డిజిటల్‌గా ప్రశ్నపత్రాలను రూపొందించారు. దేశంలో ఇలాంటి విద్యార్థులకు డిజిటల్ విధానంలో పరీక్షలు రాసే సౌలభ్యం ఎక్కడా కల్పించలేదు. తొలిసారిగా ఏపీలో ఈ తరహా పరీక్షలు విజయవంతంగా నిర్వహించి, ఉత్తమ ఫలితాలు సాధించి చరిత్ర సృష్టించారు. ఈ విద్యార్థుల కోసం 'నాన్ విజిబుల్ డెస్క్‌టాప్ యాక్సెస్' (ఎన్‌వీడీఏ) సాఫ్ట్‌వేర్‌తో ప్రశ్నలను విని సమాధానాలు టైప్ చేశారు. డిజిటల్ పరీక్షల్లో విజయం సాధించడంతో భవిష్యత్‌లోను వారు పోటీ పరీక్షలు స్వయంగా రాయడానికి నాంది పలికారు.

అందరికీ ఆదర్శనీయం

ప్రయత్నమే విజయానికి దారి చూపుతుంది. దివ్యాంగ విద్యార్థులైనా కంప్యూటర్ ద్వారా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించడం ఆదర్శనీయం. మన రాష్ట్రంలో పాఠశాలలను డిజిటల్‌గా మార్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఆలోచన చేస్తోంది. దివ్యాంగ విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు అంకిత భావంతో ఈ ప్రభుత్వం పనిచేస్తోంది.

– బొత్స సత్యనారాయణ, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి

బీసీ గురుకులాల్లో 90 శాతం ఉత్తీర్ణత

- 11 గురుకులాల్లో 100 శాతం పాస్

సాక్షి, అమరావతి: ఈ ఏడాది పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ విద్యార్థులు సత్తా చాటారు. ఈ పరీక్షల్లో తమ గురుకులాల విద్యార్థులు 90 శాతం ఉత్తీర్ణత సాధించారని కార్యదర్శి కృష్ణమోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5,114 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 4,586 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. సంతబొమ్మాళి, పాతపట్నం, బొబ్బిలి, పాయకరావుపేట, కొవ్వూరు, టంగుటూరు, సాదూం, కమలాపురం, తొండూరు, కలికిరి, అరేకల్‌లోని మొత్తం 11 గురుకులాల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. గతేడాదికి మించి అత్యధిక ఉత్తీర్ణత సాధించినట్టు కృష్ణమోహన్ తెలిపారు.

ఎస్టీ గురుకులాల్లో 71శాతం ఉత్తీర్ణత

రాష్ట్రంలోని గిరిజన గురుకులాల్లో 71.76 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 5,075 మంది పరీక్షలు రాయగా, వారిలో 3,642 మంది పాసయ్యారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, ఇందుకు కారణమైన ఉపాధ్యాయులకు గిరిజన గురుకుల సంస్థ జాయింట్ సెక్రటరి ఎం.రమణమూర్తి అభినందనలు తెలిపారు.

గ్రామీణ ప్రజలకు మరింత మంచి వైద్యం

- కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు నైపుణ్య శిక్షణ
- ఫస్ట్ ఎయిడ్, సీపీఆర్, ఇతర ప్రాథమిక వైద్య విధానాల్లో శిక్షణ
- రాష్ట్రంలో 10,032 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు
- ఒక్కో క్లినిక్‌లో ఒక్కొక్కరు చొప్పున సీహెచ్‌వోలు
- బ్యాచ్‌కు 40 మంది.. వారం పాటు శిక్షణ



సాక్షి, అమరావతి: గ్రామాల్లో డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్‌లో పని చేసే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌వో)లలో నైపుణ్యాల పెంపునకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తద్వారా గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు లభించనున్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక గ్రామాల్లో ప్రతి 2,500 మంది జనాభాకు ఒకటి చొప్పున 10,032 విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కేంద్రాల్లో ప్రజలకు సేవలందించడానికి బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగిన వారిని సీహెచ్‌వోలుగా నియమించారు. ఆరోగ్య అత్యవసర సమయాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించడం, ఇతర క్లినికల్ మేనేజ్‌మెంట్‌కు వీలుగా వీరిలో సామర్థ్యాలను పెంచాలని సీఎం జగన్ ఆదేశించారు. సీఎం ఆదేశాలతో సీహెచ్‌వోలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి వైద్య శాఖ కార్యాచరణ రూపొందించింది. బ్యాచ్‌కు 40 మంది సీహెచ్‌వోలు చొప్పున జిల్లా, బోధనాస్పత్రుల్లో వారం రోజులు శిక్షణ ఇస్తారు. కాలిన గాయాలు, రోడ్డు ప్రమాదాల్లో ఎమర్జెన్సీ మెడికల్ కేర్, గాయాలకు కట్లు కట్టడం, కుట్లు వేయడం, ఇంజెక్షన్లు చేయడం, ఐవీ ఫ్లూయిడ్స్ ఎక్కించడం, ప్రాథమిక చికిత్సతో, ఇతర నర్సింగ్ కేర్ సేవల్లో శిక్షణ ఇస్తారు. వీరు బీఎస్సీ నర్సింగ్ చేసిన సమయంలో ఈ అంశాలపై అవగాహన కలిగి ఉంటారు. వీటిపై మరింత లోతైన అవగాహన కల్పించడంతో పాటు, క్లినికల్ మేనేజ్‌మెంట్‌లో సామర్థ్యాలను అభివృద్ధి చేయడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం. ఎమర్జెన్సీ మెడికల్ కేర్‌లో భాగంగా సీపీఆర్ నిర్వహణ, పాము కాటుకు గురైన వారిని ప్రాణాపాయం నుంచి తప్పించడానికి తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఇస్తారు. ప్రస్తుతం గుండెపోటు ఘటనలు పెరుగుతున్నాయి. పాఠశాల విద్యార్థులు సైతం గుండెపోటుతో మృతి చెందుతున్న ఘటనలు రోజూ ఎక్కడో ఒక చోట జరుగుతున్నాయి. ఇలాంటి సందర్భాల్లో సీపీఆర్ నిర్వహణ ద్వారా గుండెపోటు మరణాలను తగ్గించవచ్చు.

రోజుకు 30వరకూ ఓపీలు

విలేజ్ క్లినిక్స్ ద్వారా గ్రామాల్లోనే 12 రకాల వైద్య, 14 రకాల పరీక్షలను అందుబాటులోకి తెచ్చారు. అంతేకాకుండా టెలీమెడిసిన్ విధానంలో గైనిక్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, పీహెచ్‌సీ వైద్యుడి కన్సల్టేషన్ సౌకర్యం కల్పించారు. మరోవైపు విలేజ్ క్లినిక్స్‌లో అందుబాటులో ఉండే మందుల సంఖ్యను 67 నుంచి 105కు ప్రభుత్వం పెంచింది. ఈ క్రమంలో టీబీ, థైరాయిడ్, రక్తంలో కొలెస్ట్రాల్ సాంద్రతను తగ్గించే మందులు సైతం గ్రామాల్లో అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఒక్కో విలేజ్ క్లినిక్‌లో రోజుకు 20 నుంచి 30 ఓపీలు నమోదవుతున్నాయి. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా పీహెచ్‌సీ డాక్టర్లు నెలలో రెండు సార్లు క్లినిక్స్‌ను సందర్శించి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు.

పది రోజుల్లో శిక్షణ ప్రారంభం

పది రోజుల్లో అన్ని జిల్లాల్లో సీహెచ్‌వోలకు శిక్షణ ప్రారంభిస్తాం. ఇప్పటికే మాస్టర్ ట్రైనర్లను ఎంపిక చేశాం. కరిక్యులమ్‌ను సిద్ధం చేశాం. శిక్షణకు ముందు, తర్వాత సీహెచ్‌వోలకు ఓ పరీక్ష నిర్వహిస్తాం. సీహెచ్‌వోల్లో నైపుణ్యాల పెంపు ద్వారా గ్రామీణ ప్రజలకు మరింత మెరుగ్గా వైద్య సేవలు అందుతాయి.

– జె.నివాస్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్

క్లుప్తంగా...

బీజేపీ నేత విష్ణుకుమార్‌రాజుకు షోకాజ్ నోటీస్?

- సంబంధం లేని వ్యాఖ్యలు చేసిన ఫలితం!
- నోటీసు జారీ చేసిన పార్టీ క్రమశిక్షణ సంఘం

సాక్షి, విశాఖపట్నం: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజుకు ఆ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిసింది. ఓ టీవీ చానల్ ఇంటర్వ్యూలో విష్ణుకుమార్ రాజు సంబంధం లేని వ్యాఖ్యలు చేసినందుకు ఈ నోటీసు జారీ చేసినట్లు సమాచారం. పార్టీ వర్గాల కథనం ప్రకారం.. విష్ణుకుమార్ రాజు వ్యాఖ్యలపై బీజేపీ అధిష్టానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో క్రమశిక్షణ సంఘం ఆయనకు నోటీసు జారీ చేసింది. వ్యాఖ్యలపై ఆదివారం సాయంత్రంలోగా వివరణ ఇవ్వాలని, లేకుంటే సస్పెన్షన్‌కు గురికావలసి వస్తుందని హెచ్చరించింది. కేంద్ర దర్యాప్తు సంస్థలపై అసత్య ఆరోపణలు, ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశానికి పిలవకపోయినా పిలిచినట్లు ప్రస్తావిస్తూ అబద్ధపు మాటలు ఎలా చెబుతారని ఆగ్రహం వ్యక్తంచేసింది. పొత్తులపై స్థాయిని మరిచి మాట్లాడినందుకు వివరణ ఇవ్వాలని ఆదేశించింది. గతంలో కూడా ఇటువంటి వ్యాఖ్యలు చేయరాదని హెచ్చరించామని ఆ నోటీసులో పేర్కొన్నట్లు తెలిసింది.

మణిపూర్‌లోని ఆంధ్రా విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్

ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

సాక్షి, న్యూఢిల్లీ/సాక్షి, అమరావతి: ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో హింసాత్మక ఘటనల నేపథ్యంలో అక్కడ ఉన్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. న్యూఢిల్లీలోని ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్‌తో పాటు హెల్ప్‌లైన్ నంబర్లు 011–23384016, 011–23387089 అందుబాటులోకి తీసుకువచ్చింది. మణిపూర్ ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు ఏపీ అధికారులు సంప్రదిస్తున్నారు. అక్కడ ఉన్న ఆంధ్రా విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో మణిపూర్‌లో చదువుతున్న విద్యార్థుల వివరాలను ఏపీ భవన్‌లోని హెల్ప్‌లైన్ నంబర్ ద్వారా కంట్రోల్ రూమ్‌కు అందించాలని తల్లిదండ్రులను ప్రభుత్వం కోరింది. మణిపూర్‌లో సహాయం కోసం అక్కడి రాష్ట్ర ప్రభుత్వం కూడా స్థానిక అధికారుల నంబర్లు ఇచ్చిందని, విద్యార్థుల వివరాలు, సహాయం కోసం ఏపీ భవన్ హెల్ప్‌లైన్ నంబర్ లేదా మణిపూర్ అధికారుల నంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది.

మణిపూర్‌లోని అధికారుల ఫోన్ నంబర్లు

ఎంఎన్ మైఖల్ అఖోమ్, ఐఆర్ఎస్: 8399882392

రెహోనుద్దీన్ చౌదరి, హోం శాఖ జాయింట్ సెక్రటరీ: 9436034077

పీటర్ సలాం, హోం శాఖ జాయింట్ సెక్రటరీ : 7005257760

డాక్టర్ టీహెచ్ చరణ్‌జిత్ సింగ్, హోంశాఖ జాయింట్ సెక్రటరీ: 8794475406

డాక్టర్ ఎంటీ సింగ్, హోం శాఖ డిప్యూటీ సెక్రటరీ: 8730931414

ఎస్.రుద్రనారాయణ సింగ్, డీఎస్పీ : 7085517602

రాష్ట్రంలో అంబేడ్కర్, తెలుగు వర్సిటీల ఏర్పాటు

అధ్యయనం చేసేందుకు కమిటీ

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్థాపనకు మార్గం సుగమమైంది. ఇప్పటి వరకు వర్సిటీ ప్రధాన కేంద్రం తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లోనే ఉంది. ఈ వర్సిటీని ఆంధ్రప్రదేశ్‌లోనూ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించింది. వర్సిటీ ఏర్పాటుకు అవసరమైన మార్గదర్శకాలు, విధివిధానాలను ఈ కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదించనుంది. కమిటీ చైర్మన్‌గా రాష్ట్ర రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ డ్యూటీ శాఖ డైరెక్టర్ వి.రామకృష్ణ, మెంబర్ కన్వీనర్‌గా ఉన్నత విద్యా మండలి జాయింట్ డైరెక్టర్ టీవీ కృష్ణమూర్తి, సభ్యులుగా పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఓఎస్డీ నిరీక్షణబాబు, బి.ఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్డీ వెలగా జోషి, ఉన్నత విద్యా మండలి డిప్యూటీ సెక్రటరీని ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో కొనసాగుతున్న 76 అధ్యయన కేంద్రాల్లో 26 మంది రెగ్యులర్ ఉద్యోగులు, 13 మంది పెన్షనర్లు సహా 456 మంది పార్ట్‌టైం ఉద్యోగులు ఉన్నారు. 30 వేలకు పైబడిన డిగ్రీ, పీజీ, డిప్లొమా విద్యార్థులతో సుమారు రూ.11 కోట్ల వార్షికాదాయం, జీపీఎఫ్ ద్వారా మరో రూ.36 లక్షలను హైదరాబాద్‌లోని వర్సిటీ వసూలు చేస్తున్నప్పటికీ వాటిని ఏపీకి బదిలీ చేయలేదు.

14న లా సెట్ ఉచిత మోడల్ పరీక్ష

పట్నంబజారు: ఆంధ్రప్రదేశ్ బీసీ అడ్వొకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన లా సెట్ ఉచిత మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు కృష్ణ తెలిపారు. గుంటూరులోని అసోసియేషన్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లా సెట్ ఉచిత మోడల్ పరీక్షను గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురంలలో నిర్వహిస్తామని చెప్పారు.

టెన్త్ ఫలితాల్లో 'శ్రీచైతన్య' విజయభేరీ

అమరావతి/ గుంటూరు ఎడ్యుకేషన్/ఉండ్రాజవరం/రాజమహేంద్రవరం రూరల్ : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సీమ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తల్లిదండ్రులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని శ్రీచైతన్య విద్యాసంస్థల ఫౌండర్–చైర్మన్ డాక్టర్ బీఎస్ రావు అభినందించారు.

'నారాయణ' జైత్రయాత్ర

పదో తరగతి ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణలు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను నారాయణ డైరెక్టర్లు అభినందించారు.

'భాష్యం' ప్రభంజనం

పదో తరగతి ఫలితాల్లో భాష్యం ప్రభంజనం సృష్టించిందని భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ చెప్పారు. గుంటూరు చంద్రమౌళీనగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో జరిగిన విద్యార్థుల అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారకులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు భాష్యం రామకృష్ణ, సంస్థ డైరెక్టర్ భాష్యం హనుమంతరావు అభినందనలు తెలిపారు.

'కేకేఆర్ గౌతమ్' హవా

పదో తరగతి ఫలితాల్లో కేకేఆర్ గౌతమ్ స్కూల్స్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ ఓ ప్రకటనలో తెలిపారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందిని అభినందించారు.

'శశి' జయకేతనం

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో తూర్పుగోదావరి జిల్లా శశి విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ శనివారం తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని శశి విద్యాసంస్థల వైస్ చైర్మన్ బూరుగుపల్లి లక్ష్మీసుప్రియ అభినందించారు.

'తిరుమల' విజయదుందుభి

పదో తరగతి ఫలితాల్లో తిరుమల ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని తూర్పుగోదావరి జిల్లా కాతేరులోని తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు ఓ ప్రకటనలో తెలిపారు. 1,640 మంది విద్యార్థుల్లో 1,637 మంది ఉత్తీర్ణత సాధించి 99.8 శాతం సక్సెస్ రేటు పొందారని పేర్కొన్నారు.

టెన్త్‌లో ప్రతిభ చాటిన కేశవరెడ్డి విద్యార్థులు

సాక్షి, అమరావతి: పదో తరగతి ఫలితాల్లో కేశవరెడ్డి విద్యాసంస్థల విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించారని సంస్థ అధినేత ఎన్.కేశవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తమ విద్యార్థులు 25 మంది రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారని పేర్కొన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

'ప్రత్యేక' విద్యార్థులకు మాత్రమే మినహాయింపు

- 'టెన్త్ పాస్ సర్టిఫికెట్ జారీ'పై తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు
- పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్

సాక్షి, అమరావతి: పదో తరగతి పరీక్షల్లో ఐదు సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పాస్ సర్టిఫికెట్ జారీ చేస్తున్నట్లుగా తప్పుడు ప్రచారం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వాటిని నమ్మవద్దని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ విజ్ఞప్తి చేశారు. కేవలం ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు మూడు భాషా సబ్జెక్టుల్లో ఒక పేపర్‌కు పరీక్ష మినహాయింపు ఉందన్నారు. ఆ మేరకు గతంలోనే జీవో నంబర్ 86 జారీ చేశామని వివరించారు. కేవలం ఐదు సబ్జెక్టుల్లోనే ఉత్తీర్ణత సాధించిన వారికి పాస్ సర్టిఫికెట్లు అందజేయడం లేదన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు మినహా ఎవరికీ ఐదు సబ్జెక్టులతో పాస్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు.

రూ.28 వేల కోట్లకు పైగా.. బ్యాంకులకు బురిడీ

▶ మొదటి పేజీ తరువాయి

మోసం జరిగింది. నిధుల మళ్లింపు, ఖాతా పుస్తకాల్లో వివరాలు తప్పుగా సూచించడం, తారుమారు చేయడం, రుణగ్రహీతలు తప్పుడు ఆర్థిక నివేదికలు సమర్పించడం, నిర్దేశించిన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని పాటించకపోవడమే ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో మోసాలకు ప్రధాన కారణంగా తేలిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. రుణగ్రహీతలు మూడో పార్టీ ఏజెన్సీలు, న్యాయవాదులు, చార్టర్డ్ అకౌంటెంట్లు కుమ్మక్కు కావడం కూడా ప్రధాన కారణమని తెలిపింది. ఈ నేపథ్యంలో.. బ్యాంకు మోసాలను నివారించేందుకు ఆన్‌లైన్‌లో శోధించదగిన డేటాబేస్, సెంట్రల్ ఫ్రాడ్ రిజిస్ట్రీ రూపంలో గుర్తించనున్నట్లు పేర్కొంది. మోసాలను నియంత్రించడం క్రెడిట్ మంజూరు ప్రక్రియలో తగిన శ్రద్ధ వహించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసినట్లు వివరించింది. అలాగే, బ్యాంకుల్లో జరిగిన మోసాల కేసులను లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, పోలీసు స్టేషన్లు, సీబీఐ తదితరాల ద్వారా విచారణకు ఆదేశిస్తున్నట్లు ఆ శాఖ తెలిపింది. అంతేకాక.. ప్రత్యేక కమిటీ ద్వారా కేసులను పర్యవేక్షించడంతో పాటు బ్యాంకు బోర్డుల ఆడిట్ కమిటీల ముందు త్రైమాసిక సమాచారాన్ని ఉంచడం ద్వారా ఈ మోసాలపై వార్షిక సమీక్ష చేస్తున్నట్లు కేంద్ర మంత్రిత్వ శాఖ తెలిపింది.

2021–22లో ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో రూ.100 కోట్లు, అంతకంటే ఎక్కువ జరిగిన మోసాలు.. (రూ.కోట్లలో)

బ్యాంకు	మోసాలు	విలువ
బ్యాంక్ ఆఫ్ బరోడా	9	2,860.85
బ్యాంక్ ఆఫ్ ఇండియా	15	4,668.00
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర	2	896.30
కెనరా బ్యాంక్	6	2,774.26
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	3	388.24
ఇండియన్ బ్యాంక్	7	1,628.36
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్	3	874.76
పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్	2	364.03
పంజాబ్ నేషనల్ బ్యాంక్	13	7,111.52
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	12	4,856.71
యూకో బ్యాంక్	1	374.96
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	6	1,999.31

వైరల్



ఆ అయిదు రోజులు... అయితే ఏంటీ!

మెనుస్ట్రుయేషన్‌కు సంబంధించిన విషయాలు బహిరంగంగా మాట్లాడడానికి సంకోచించే రోజుల్లో, శానిటరీ యాడ్స్‌లో నటించడానికి నటీమణులు ససేమిరా అనే రోజుల్లో కెరీర్ తొలి అడుగుల్లో శానిటరీ ప్యాడ్ యాడ్ లో నటించింది స్మృతి ఇరానీ.

అది తన తొలి యాడ్.

'అది ఫ్యాన్సీ యాడ్ కాదు. వదిలేయ్'

'ఈ యాడ్ చేస్తే తక్కువ చేసి చూస్తారు. నటిగా అవకాశాలు రావు' అని అందరూ భయపెట్టారు.

కానీ వాటిని పట్టించుకోకుండా ఆ యాడ్‌లో నటించింది స్మృతి.

25 సంవత్సరాల క్రితం నాటి ఆ వీడియోను స్మృతి ఇరానీ(ప్రస్తుతం కేంద్రమంత్రి) ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తే వైరల్ అయింది.

ఆ వీడియోలో...

పీరియెడ్స్, వాటిపై ఉండే అపోహలు... మొదలైన వాటి గురించి స్మృతి ఇరానీ మాట్లాడింది.

'ఆ అయిదు రోజులు. అయితే ఏంటీ? పీరియెడ్స్ అంటే వ్యాధి కాదు. ప్రతి మహిళకు ఉండే సహజ లక్షణం.

నేను, మా అమ్మ, మీరు... లక్షలాది మంది భారతీయ మహిళల కోసం శానిటరీ ప్యాడ్‌లు ఉన్నాయి...' అంటూ సాగే స్మృతి మాటలకు ఆ రోజుల్లో ఎలాంటి స్పందన వచ్చిందో తెలియదుగానీ ఇప్పుడు మాత్రం వైరల్ అవుతోంది.

'ఇది తప్పనిసరిగా గుర్తుచేసుకోదగిన జ్ఞాపకం' అని తన వీడియో గురించి కాప్షన్ రాసింది స్మృతి ఇరానీ.

'ఈరోజుల్లో శానిటరీ ప్యాడ్ యాడ్‌లు చేయడానికి నటీమణులు సంకోచించడం లేదు. కాని ఆరోజుల పరిస్థితి వేరు. ఆ రోజులు నాకు ఇంకా బాగా గుర్తు ఉన్నాయి. పీరియెడ్స్ గురించి మాట్లాడడానికి ఇబ్బంది పడే రోజుల్లో ధైర్యంగా స్మృతి ఆ యాడ్ చేయడం అభినందనీయం' అంటూ ఒక యూజర్ కామెంట్ సెక్షన్‌లో స్పందించారు.

70 ప్లస్... తగ్గేదేల్యా!

గోవాలో గ్రామీణ బామ్మలు సర్ఫ్‌బోర్డులతో సర్ఫింగ్‌కు వెళితే? అనే ఊహను ఏఐ సాంకేతికతతో నిజం చేసిన ఫొటో వైరల్ అవుతోంది. ఆశిష్ జోస్ అనే యూజర్ ఈ ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. 'నానీస్ ఎట్ ది బీచ్' అని క్యాప్షన్ ఇచ్చిన ఈ ఫోటోపై యూజర్స్ నుంచి రకరకాల కామెంట్స్ వచ్చాయి.

'ఫొటో కాదు. బామ్మలు నిజంగానే సర్ఫింగ్ చేస్తే ఎంత బాగుండేదో' అని ఒకరు కామెంట్ రాస్తే, మరొకరు 'వెండి వొరెల్ వీడియో చూడండి చాలు' అని సలహా ఇచ్చారు.

టెక్సాస్‌కు చెందిన వెండి వొరెల్ వయసు 70 సంవత్సరాల పైమాటే. ఈ వయసులోనూ సర్ఫింగ్ చేస్తూ 'ఉమెన్ ఆఫ్ ది వేవ్'గా పేరు తెచ్చుకొని ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతోంది.



ముగ్గురు ఆడపిల్లల మురిపాల తండ్రి



ముగ్గురు ఆడపిల్లల మురిపాల తండ్రి మెటా సీయివో మార్క్ జుకర్ బర్గ్. మాగ్జిమా (7), ఆగస్ట్(5)లకు తోడుగా గత మార్చి నెలలో ఈ లోకంలోకి వచ్చింది ఔరేలియ. 'వెల్ కమ్ టూ ది వరల్డ్' అంటూ ఆ చిట్టి ఫోటోను పోస్ట్ చేసి స్వాగతం పలికాడు జుకర్‌బర్గ్.

తాజా విషయానికి వస్తే...

పెద్దమ్మాయి, రెండో అమ్మాయిల కోసం తానే స్వయంగా త్రీడీ ప్రింటింగ్ డ్రెస్‌లను డిజైన్ చేయడంతో పాటు కుట్టుపని కూడా నేర్చుకున్నాడు జుకర్‌బర్గ్.



తాను డిజైన్ చేసిన గౌన్‌ను పిల్లలు ధరించారు. ఆ ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు జుకర్‌బర్గ్. ఈ ఫొటో బాగా వైరల్ అయింది.

'జుకర్ బర్గ్... మీరు ఎన్ని గొప్ప విజయాలు సాధించినా సరే, పిల్లల డ్రెస్ కోసం కేటాయించిన సమయం అత్యంత విలువైనది. భవిష్యత్‌లో మీ పిల్లలకు ఎప్పుడూ గుర్తుండిపోయే విలువైన సందర్భం ఇది' అంటూ నెటిజనులు స్పందించారు.

దెయ్యం కాదు మడిసే

ఎదురుగా ఉన్నది దెయ్యమో మనిషో తేల్చుకోవడానికి కాళ్లు వెనక్కు తిరిగి ఉండటాన్ని ప్రామాణికంగా తీసుకుంటారు జానపదులు.

ఇక్కడ ఉన్న కెల్సీ గ్రబ్ దెయ్యమేమో అని అనుమానం వస్తే తప్పులేదు. ఎందుకంటే ఏకంగా ఆమె తన పాదం మొత్తాన్ని వెనక్కు తిప్పి గిన్నెస్ రికార్డును బద్దలు కొట్టింది.

మే 2న ఈ రికార్డు నమోదైంది. ప్రస్తుతం ఈమె కాళ్ల వైపే లోకం అబ్బురంగా చూస్తోంది.

'పిల్లలకు గిన్నెస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అంటే క్రేజ్ ఉంటుంది. చిన్నప్పటి నుంచి నాక్కూడా ఉండేది. కాని నేను కూడా ఆ రికార్డ్ సాధిస్తాననుకోలేదు' అని సంబరపడుతోంది కెల్సీ గ్రబ్.

అమెరికాలోని న్యూ మెక్సికోలో ఆల్బకాకీ అనే ఊరికి చెందిన 32 ఏళ్ల కెల్సీ తన కాలిని171.4 డిగ్రీలు వెనక్కు తిప్పడం ద్వారా గిన్నెస్ రికార్డు స్థాపించింది. 'గత సంవత్సరం ఏదో షాపులో గిన్నెస్ రికార్డ్-2021 పుస్తకం తిరగేశాను. అందులో కాలు వెనక్కు తిప్పే వ్యక్తి ఫొటో ఉంది. అతని కంటే ఎక్కువగా వెనక్కు ఎందుకు తిప్పకూడదు అనిపించింది' అంది కెల్సీ.

ఐస్ స్కేటింగ్‌ను తరచూ సాధన చేసే కెల్సీ స్కేటింగ్‌లో పాదాలు చురుగ్గా ఉండాలి కనుక తను సాధన చేస్తే కాలిని వెనక్కు తిప్పగలదు అనుకుంది. 'నేను పెద్దగా కష్టపడలేదు. అప్పుడప్పుడు పాదాన్ని వెనక్కు తిప్పుతూ ఉండేదాన్ని. కొన్నిసార్లు మోకాల్లో నొప్పి అనిపించేది. అప్పుడు మాత్రం కొంచెం మెల్లగా తిప్పేదాన్ని' అని తెలిపింది కెల్సీ.

ఆమె ఇప్పుడు ఎంత సాధన చేసిందంటే 'జనం వెనక్కు తిరిగిన పాదాన్ని కాకుండా అంత సులభంగా పాదాన్ని తిప్పినందుకే ఎక్కువ ఆశ్చర్యపోతుంటారు' అని నవ్వింది.

స్నేహితులు ఆమె విన్యాసాన్ని పూర్తిగా గమనించాక గిన్నెస్ రికార్డ్స్ వారికి మెయిల్ పెట్టింది కెల్సీ. 'ఇదేదో రికార్డు స్థాయి ఫీట్ లాగానే ఉంది. వచ్చి పరీక్షించండి అని మెయిల్ పెట్టాను. చిన్నపిల్లల్లాగే ఉత్సాహంగా ఎదురు చూశాను. రికార్డు కన్ఫర్మ్ అయ్యాక చాలా సంబరపడ్డాను' అందామె.





సాధారణ జనంలో చాలా మంది కాలిని 90 డిగ్రీల వరకూ వెనక్కు తిప్పగలరు. కాని కెల్సీ దాదాపు 180 డిగ్రీలు వెనక్కు తిప్పడంతో ఈ వార్త వైరల్‌గా మారింది.



ఒక్క నిమిషం.. 9 భాషలు... 13 పాటలు!

'ఎన్ని పాటలు పాడగలరు?' అని అడిగితే 'ఎన్నయినా సరే' అంటారు పాటలను ప్రేమించే గాయకులు.

'ఒకే ఒక్క నిమిషంలో ఎన్ని పాడగలరు?' అని అడిగితే మాత్రం– 'మీరెవరండీ బాబూ' అంటారు. అయితే సౌత్ కొరియాకు చెందిన ఒక యువ జంట ఇండోనేషియా నుంచి ఇండియా (బాలీవుడ్ సినిమా సుఖూన్‌లోని దిల్ కో ఖరార్ ఆయా...పాట) వరకు తొమ్మిది భాషలలో 13 పాటలు పాడారు. ఈ వీడియో 2.1 మిలియన్‌ల వ్యూస్ సొంతం చేసుకొని దూసుకుపోతోంది.

'ఇది సరేగానీ... ఒక్క నిమిషంలో 13 పాటలు ఎలా సాధ్యం?' అనే సందేహం అందరికీ వస్తుంది. 13 పాటలలోని ఒక్కో చరణాన్ని తీసుకొని ఒకే పాటలా చాలా స్పీడ్‌గా పాడారు.

సెల్ఫ్ ఎంపవర్‌మెంట్



కోల్‌కతాకు చెందిన దీప్తి ఘోష్ ఇంజనీరింగ్ చదువుకుంది. తండ్రి చనిపోవడంతో కుటుంబ బరువు బాధ్యతలు తనపై పడ్డాయి. ఉద్యోగాల వేటలో పడింది. అయితే వచ్చిన ఒకటీ రెండు ఉద్యోగాలు 'ఔట్ ఆఫ్ కోల్‌కతా' వచ్చాయి.

తల్లి, చెల్లిని విడిచి దూరంగా ఉండలేని పరిస్థితి.

సిటీలో ఉద్యోగం ఎప్పుడు దొరుకుతుందో ఏమో అనుకునే పరిస్థితుల్లో ఖాళీగా ఉండడం ఎందుకని క్యాబ్ డ్రైవర్‌గా మారింది. మంచి ఆదాయాన్ని ఆర్జిస్తూ కుటుంబానికి అన్నిరకాలుగా అండగా నిలుస్తోంది. దీప్తి క్యాబ్‌లో ప్రయాణించిన ఢిల్లీకి చెందిన పరమ్ కల్యాణ్‌సింగ్ ఆమె స్టోరీని పోస్ట్ చేస్తే సోషల్ మీడియాలో వైరల్ అయింది.

'సెల్ఫ్ ఎంపవర్‌మెంట్ అంటే ఇదే'

'చదువుకు తగ్గ ఉద్యోగం దొరకడం లేదని బాధపడుతూ కూర్చోవడం కంటే ఇది ఎంత గొప్ప పని!'

'దీప్తి తన వృత్తిని గౌరవిస్తుంది. శ్రమజీవుల లక్షణం ఇది. స్త్రీ సాధికారతకు తిరుగులేని ఉదాహరణ దీప్తి'... ఇలాంటి కామెంట్స్ ఎన్నో నెటిజనుల నుంచి వచ్చాయి.

హెల్త్

మే 10 వరల్డ్ లూపస్ డే

లూపస్ అంటే తోడేలు అని అర్థం. ఈ వ్యాధి ఉన్నవారిలో ముక్కుకు ఇరువైపులా ముఖం మీద రెక్కలు విప్పుకున్న సీతాకోకచిలుక ఆకృతిలో ర్యాషెస్ ఏర్పడతాయి. దాంతో చూడడానికి ముఖం తోడేలు మారిదిగా కనిపించడంతో ఈ వ్యాధికి ఆ పేరొచ్చింది. దీన్నే సిస్టమిక్ లూపస్ ఎరిథెమటోసస్ (సంక్షిప్తంగా ఎస్ఎల్ఈ) లేదా లూపస్ అంటారు. నిజానికి ఇది దేహంలోని ఏ భాగాన్నైనా తేలిగ్గా దెబ్బతీయగలదు. కాబట్టి దీన్ని ప్రమాదకరమైన వ్యాధిగానే పరిగణించాలి. తమ సొంత వ్యాధి నిరోధక వ్యవస్థకు సంబంధించిన కణాలు సొంత అవయవాలపైనే దాడి చేయడం వల్ల దీన్ని 'ఆటో ఇమ్యూన్ వ్యాధి'గా పేర్కొనవచ్చు. ఈ నెల 10న వరల్డ్ లూపస్ డే సందర్భంగా ఈ వ్యాధిపై అవగాహన కోసం ఈ కథనం.



తోడేలు వ్యాధిగా పిలిచే 'లూపస్'!

శరీరంలోని దాదాపు ఏ అవయవాన్నైనా దెబ్బతీయగల వ్యాధి కావడం వల్ల ఇది సోకిన వారిలో ప్రభావితమైన అవయవం పనితీరు అస్తవ్యస్తమవుతుంది. దాంతో అనేక వైకల్యాలు ఏర్పడవచ్చు. గతంలో దీని ఉనికి పెద్దగా కనిపించకపోయినప్పటికీ ఇటీవల దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తుండం వల్ల దీన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఏర్పడింది.

■ ఎస్ఎల్ఈ తీవ్రత ఇలా...

లూపస్ తీవ్రత అందరిలోనూ ఒకేలా ఉండదు. వ్యక్తి నుంచి వ్యక్తికి మారుతుంది. ముందే కనుగొని చికిత్స అందించకపోతే తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. ఇన్ఫెక్షన్లు సోకడం వల్ల లేక గుండె సంబంధిత సమస్యలతో ఇది కొన్నిసార్లు ప్రాణాంతకం అయ్యే ప్రమాదమూ ఉంది. అందుకే ముందుగానే గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం మేలు. అయితే దీనికి పూర్తిగా నయం చేసే చికిత్స అందుబాటులో లేదు. ఈ వ్యాధి తాలూకు లక్షణాలు తీవ్రరూపం దాల్చి కనిపిస్తున్నప్పుడు వాటిని 'ఫ్లేర్స్'గా పిలుస్తారు. ఈ ఫ్లేరప్ ఎక్కువగా ఉన్నప్పుడు ఇది ప్రాణాలకూ ముప్పు తెచ్చిపెట్టవచ్చని గ్రహించి, ఆ పరిస్థితికి వెళ్లకుండా డాక్టర్లు చెప్పిన మందులు తీసుకుంటూ, వారి సూచనలను జాగ్రత్తగా పాటిస్తూ ఉండాలి.

■ ముప్పు ఎవరెవరిలో...

ఈ వ్యాధి పెద్దలు పిల్లలు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరిలోనూ కనిపించవచ్చు. అయితే 15 నుంచి 44 ఏళ్ల మధ్యవారిలోనూ, గర్భధారణకు అవకాశమున్న మహిళల్లోనూ ఇది ఎక్కువ. పురుషుల్లో కంటే మహిళల్లో మరికాస్త ఎక్కువ. నిష్పత్తిని పరిశీలిస్తే ఒక పురుషుడికి 12 మంది స్త్రీలు ఈ వ్యాధికి గురయ్యే అవకాశముంది.

■ ప్రభావితమయ్యే అవయవాలివే...

మన వ్యాధి నిరోధక శక్తి ఏ అవయవంలోని ఆరోగ్యకరమైన కణజాలాన్ని (టిష్యూలను) దెబ్బతీస్తే ఆ అవయవం ప్రభావితమవుతుంది. ఇలా కళ్లూ, కీళ్లు, చర్మం, కిడ్నీలు, రక్తకణాలు, గుండె, ఊపిరితిత్తులు... ఈ వ్యాధి తాలూకు ప్రభావంతో దెబ్బతినే అవకాశాలుంటాయి.

కారణాలు

లూపస్ వ్యాధికి నిర్దిష్టమైన కారణాలంటూ ఏవీ లేవు.

- ఎస్ఎల్ఈ వంశపారంపర్యమని చెప్పడానికి అవకాశం లేదుగానీ... కుటుంబంలో ఎవరికైనా ఈ వ్యాధి ఉన్నప్పుడు అదే కుటుంబాలకు చెందినవారిలో కొంతమందికి ఇది కనిపించడం మామూలే.
- ఏవైనా వ్యాధుల బారిన పడ్డ తర్వాత అంటే వైరల్ ఇన్ఫెక్షన్స్ సోకిన తర్వాత లేదా కొన్ని మందుల దుష్ప్రభావాల కారణంగా కూడా ఇది కనిపించవచ్చు.
- తీవ్రమైన ఒత్తిడికి లోనవ్వడం కూడా ఈ వ్యాధికి ఒక కారణం.

■ లక్షణాలు...

లూపస్ తాలూకు లక్షణాలన్నీ ఒక్కొక్కరిలో ఒక్కోలా కనిపిస్తాయి. ప్రభావితమైన అవయవాన్ని బట్టి లక్షణాలూ మారవచ్చు. అందువల్లనే ఈ వ్యాధి నిర్ధారణ ఒక్కోసారి జటిలంగా మారుతుంది. కొన్నిసార్లు ఇన్ఫెక్షన్‌గానూ, ఆర్థ్రైటిస్‌గానూ పొరబడి, తప్పుగా నిర్ధారణ జరిగే అవకాశాలూ లేకపోలేదు.

● నీరసం, కీళ్ల నొప్పులు, కీళ్ల వాపు వంటి ఆర్థ్రైటిస్ లక్షణాలతో ఇది వ్యక్తమయ్యే అవకాశాలు ఎక్కువ. అందుకే దీన్ని ఆర్థ్రైటిస్‌గానూ, కండరాల నొప్పులతో కూడిన ఫైబ్రోమయాల్జియాగానూ, తీవ్రమైన నిస్సత్తువ, అలసట వంటి లక్షణాలతో వ్యక్తమైనప్పుడు క్రానిక్ ఫెటీగ్‌గానూ, కొన్ని సందర్భాల్లో మానసిక సమస్యగా నిర్ధారణ చేయడానికి అవకాశాలు ఎక్కువ. అందుకే దీన్ని చాలా నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది. ● తీవ్రతను బట్టి తేలికపాటివి, ఓ మోస్తరు నుంచి తీవ్రమైన లక్షణాలు కనిపించవచ్చు. ● జ్వరం, ఆకలి లేకపోవడం, అన్నం సయించకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలూ సాధారణం. ● ఒళ్లంతా మంటలుగా అనిపించవచ్చు. ● లూపస్‌ను గుర్తించడానికి తోడ్పడే కీలకమైన లక్షణాల్లో ముఖ్యమైనది చర్మం, మ్యూకస్ పొరలు ప్రభావితం కావడం. ఇందువల్ల ఎండ తీవ్రతను ఏమాత్రమూ భరించలేరు. ముఖ్యమైన లక్షణం ఏమిటంటే ముఖం చర్మం మీద ముక్కుకు ఇరువైపులా సీతాకోకచిలుక ఆకృతిలో ర్యాష్ వస్తుంది. నోరు, ముక్కుపొరల్లో పూత కనిపిస్తుంది. ఈ లక్షణాల్ని బట్టి దీన్ని కనుగొనడానికి ఆస్కారం ఎక్కువ. ● దీని బాధితుల్లో 50 శాతం కంటే ఎక్కువ మంది రక్తహీనతతో బాధపడుతుంటారు. ● కొందరిలో తీవ్రమైన తలనొప్పి, తెల్లరక్తకణాల సంఖ్య తగ్గడం, ప్లేట్‌లెట్ల సంఖ్యలోనూ తగ్గుదల వంటి లక్షణాలూ కనిపిస్తాయి. ● ఎస్ఎల్ఈ వల్ల కిడ్నీలు ప్రభావితమైనవారిలో రక్తపోటు, మూత్రంలో రక్తం, ప్రోటీన్ పోవడం, క్రియాటినిన్‌లో పెరుగుదల కనిపిస్తాయి. దీంతో లూపస్ నెఫ్రైటిస్‌ను అనుమానించి, ఆ దిశగా వ్యాధి నిర్ధారణ చేసేందుకు బయాప్సీ వంటి పరీక్షలూ చేయాలి. ● ఊపిరితిత్తులు ప్రభావితమైనప్పుడు ఊపిరాడకపోవడం, ఛాతీలో నొప్పి, ఊపిరితిత్తుల్లో ద్రవాలు పేరుకోవడం, దగ్గినప్పుడు రక్తం పడటం కనిపించవచ్చు. ● గుండె ప్రభావితమైనప్పుడు చిన్నవయసులోనే గుండెపోటు రావచ్చు. ● ఎస్ఎల్ఈ బాధితుల్లో ఆందోళన, డిప్రెషన్ లేదా రెండూ, సైకోసిస్, ఉన్మాదంగా ప్రవర్తించడం వంటి మానసిక సమస్యలతో పాటు నిద్రలేమి, చిరాకు వంటి లక్షణాలూ కనిపిస్తాయి. ● కళ్లు ప్రభావితమైనప్పుడు కంట్లో శుక్లం, మాక్యులోపతి, గ్లకోమా, చూపు తగ్గడం, ఒక్కోసారి చూపు కోల్పోవడమూ జరగవచ్చు. ● జీర్ణవ్యవస్థలో పేగులు మొదలుకొని ఇలా దేహంలో ఏ భాగం ప్రభావితమవుతుందో, వాటి తాలూకు లక్షణాలు కనిపించవచ్చు. ● ఇది ఉన్న మహిళల్లో గర్భస్రావాలు సాధారణం. వీళ్లు గర్భం దాల్చి బిడ్డను కనేందుకు తమ ప్రెగ్నెన్సీని జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవాలి.

నివారణ

వ్యాధి నివారణ కోసం ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం. పొగతాగడం – మద్యం అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండటం. సన్‌స్క్రీన్ వాడుతూ ఎండ నుంచి రక్షించుకోవడం. బయటికి వెళ్లాల్సి వచ్చినప్పుడు లేత రంగు దుస్తులను ధరించడం వంటి జాగ్రత్తలను పాటించాలి.

■ నిర్ధారణ : యాంటీ న్యూక్లియర్ యాంటీ బాడీ టెస్ట్ అనే వైద్యపరీక్ష సహాయంతో దీన్ని నిర్ధారణ చేస్తారు. అయితే కొంతమంది ఆరోగ్యవంతుల్లోనూ ఈ పరీక్ష పాజిటివ్‌గా వస్తుంది కాబట్టి ఈ విషయంలో అనేక శారీరక, మానసిక లక్షణాలను పరిగణనలోకి తీసుకుని రుమటాలజిస్టులు చాలా జాగ్రత్తగా వ్యాధి నిర్ధారణ చేయాల్సి ఉంటుంది.

■ చికిత్స : ఇది ఓ ఆటోఇమ్యూన్ వ్యాధి కాబట్టి దీనికి చికిత్స కష్టమవుతుంది. ఏ అవయవాన్ని దెబ్బతీస్తుందో దాన్ని బట్టి కూడా చికిత్స మారుతుంది. చికిత్సలో భాగంగా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మందులు, ఇబుప్రొఫెన్, నాప్రోక్సెన్ సోడియం వంటివి వాడుతారు. లక్షణాలను బట్టి మందులిస్తూ, తీవ్రత (ఫ్లేర్స్‌ను) తగ్గించడానికి ఒక్కోసారి స్టెరాయిడ్స్ ఇస్తూ, చర్మంపై దద్దుర్లు తగ్గించడం కోసం స్టెరాయిడ్ క్రీమ్స్‌తోనూ చికిత్స చేయాల్సి ఉంటుంది. క్లిష్టమైన కేసుల్లో ఇమ్యూనోసప్రెసివ్ డ్రగ్స్ అనే రోగనిరోధక వ్యవస్థ తీవ్రతను తగ్గించే మందుల్ని వాడతారు.



డాక్టర్ విజయ ప్రసన్న పరిమి
సీనియర్ రుమటాలజిస్ట్

బాలింతకు పాలు బాగా పడాలంటే..?

చాలా సందర్భాల్లో ప్రసవం అయిన వెంటనే తల్లికి తగినంతగా పాలు పడక, బిడ్డకు సరిపోయినన్ని పాలు స్రవించని సందర్భాల్లో వెంటనే పోతపాలకు అలవాటు చేస్తుంటారు. మామూలు తల్లిపాలతో పోలిస్తే కాస్త రుచిగా ఉండి, బాటిల్‌తో సులువుగా తాగగలిగిన పోత పాలకు బిడ్డ తేలిగ్గా అలవాటు పడడం సహజం. దాంతో చిన్నారులకు పోతపాలు బాగా నచ్చుతాయి. ఆ తర్వాత తల్లి దగ్గర పాలు తాగడానికి పెద్దగా ఇష్టపడరు. అందుకే ముందుగా బిడ్డకు తల్లి పాలను అలవాటు చేయడమే మంచిది.



కొంతమంది మహిళల్లో ప్రసవం తర్వాత బిడ్డకు సరిపోయినంతగా పాలు పడకపోవచ్చు. అలాంటివారిలో నేచురల్‌గానే పాలు బాగా పడటానికి చేయాల్సి పనులివి...

ఇందుకోసం... ● బాలింత తన ఆహారంలో పాలు, పెరుగు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు బాగా తీసుకుంటూ ఉండాలి. ● నీళ్లు కూడా ఎక్కువగా తాగుతూ ఉండటం అవసరం. ●అంతేకాదు... ఆహారంలో నువ్వులు, వెల్లుల్లి, పాలు, కోడిగుడ్లు, కొబ్బరి, కొబ్బరి నీళ్లు, మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల తల్లికి స్వాభావికంగానే బాగా పాలు పడే అవకాశం ఉంటుంది.

సిజేరియన్ తర్వాత బిడ్డ పుట్టాక చాలామంది తల్లులు తమకు సర్జరీ అయిన ప్రాంతంలో కుట్లు చీము పడతాయని పప్పుధాన్యాలను తీసుకోరు. ఒంటికి నీరు పడుతుందనే అపోహతో ద్రవపదార్థాలనూ, బిడ్డకు జలుబు చేస్తుందంటూ తమకు ఆరోగ్యాన్ని, పోషకాలను ఇచ్చే పండ్లను తీసుకోరు. అందువల్ల తల్లికి పాలు సరిగ్గా పడకపోవడం, అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి.

అందుకే ఇలాంటి అపోహల జోలికి పోకుండా బాలింతకు మంచి పోషకాహారంతో పాటు, ద్రవాహారాలు, నీళ్లు, పండ్లు ఇస్తూ ఉండటం అవసరం.

మరికొంత మంది తల్లులు తమ బిడ్డకు పాలు సరిపోవడం లేదనే అపోహతో పోతపాలు పడుతుంటారు. నిజానికి... బిడ్డ పాలు తాగిన తర్వాత రెండు నుంచి మూడు గంటల సేపు హాయిగా నిద్రపోవడంతో పాటు... రోజు మొత్తంలో ఆరుసార్ల కంటే ఎక్కువగా మూత్రం పోస్తున్నా, వయసుకు తగినట్లు బరువు పెరుగుతున్నా తల్లి పాలు బిడ్డకు సరిపోతున్నట్లుగా గుర్తించాలి.

పైన పేర్కొన్న సూచనలు పాటించాక కూడా ఇంకా పాలు సరిపోనట్లయితే డాక్టర్ సలహా మేరకు ట్యాబ్లెట్లు, పాలలో కలిపే పొడులు వాడాల్సి రావచ్చు. అలాంటి సందర్భాల్లో డాక్టర్‌ను సంప్రదించాలి.

హెర్నియా సర్జరీ తర్వాత వ్యాయామం చేయవచ్చా?

పొత్తికడుపు కండరాలు బలహీనంగా ఉన్నవారికి హెర్నియా సమస్య వస్తుంది. మలబద్ధకం కారణంగా మలవిసర్జన సమయంలో బాగా ముక్కాల్సిన పరిస్థితి ఉన్నవారిలోనూ, వారు దగ్గినప్పుడు, ఏవైనా బరువులెత్తినప్పుడు ఈ సమస్య మరింత పెరుగుతుంది. ఈ సమస్యకు సర్జరీయే పరిష్కారం. అయితే హెర్నియా సర్జరీ తర్వాత ఎక్సర్‌సైజ్ మొదలుపెట్టవచ్చా లేదా అనే సందేహం చాలామందిలో ఉంటుంది. హెర్నియా సర్జరీ తర్వాత కూడా వ్యాయామం మొదలుపెట్టవచ్చు. అయితే ఎక్సర్‌సైజ్‌లు మొదలుపెట్టడానికి ముందుగా ఒకసారి సర్జన్‌ను సంప్రదించి తగిన సూచనలు తీసుకోవడం అవసరం. హెర్నియా సర్జరీ అయిన వారు తమ గాయం బాగా తగ్గాక... రోజూ ఉదయం సాయంత్రం 20 నిమిషాల చొప్పున రెండుసార్లు వాకింగ్ లాంటి తేలికపాటి వ్యాయామాలు చేయవచ్చు. వాకింగ్ సమయంలో వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలివి... ● బలంగా గాలి పీల్చుతూ చేసే బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు చేయకూడదు. ● కడుపుపై ఒత్తిడి పెంచే ఆసనాల జోలికి పోకూడదు. ● బరువులు ఎత్తే వ్యాయామాలకూ దూరంగా ఉండాలి. ఎందుకంటే అవి కడుపుపై ఒత్తిడిని పెంచుతాయి. అలాగే హెవీ వెయిట్ లిఫ్టింగ్, రన్నింగ్, తీవ్రమైన జిమ్ వ్యాయామాలకు కనీసం ఆర్నెల్ల పాటు దూరంగా ఉండాలి.

ఈ జాగ్రత్తలు తీసుకుంటూ కడుపుమీదగాని, ఆపరేషన్ చేసిన చోటగాని ఎలాంటి వాపు లేకపోతే ఇతర వ్యాయామాలు కూడా చేస్తూ, వాటి వ్యవధినీ, రిపిటీషన్లను క్రమంగా పెంచుకుంటూ పోవచ్చు.



స్పోర్ట్స్



మరింత మెరుగైన ప్రదర్శన కనబరుస్తా: నీరజ్ చోప్రా

డైమండ్ లీగ్ తొలి రౌండ్‌లో విజేతగా నిలిచిన భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ఈ సీజన్‌లోని రాబోయే రౌండ్‌లో మరింత మెరుగైన ప్రదర్శన కనబరుస్తానని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశాడు. లీగ్‌లో డిఫెండింగ్ చాంపియన్ అయిన నీరజ్ ఇదే తరహా నిలకడ కొనసాగిస్తానని అన్నాడు. 'శుక్రవారం తొలి రౌండ్‌లో గెలుపు కోసం ఎంతో శ్రమించాను. అయితే ఫలితం ఆనందాన్నిచ్చింది. దీనిని శుభారంభంగా భావిస్తున్నా. గాలి వేగంలో మార్పు వల్ల పోటీ సవాల్‌గా మారింది. పైగా అత్యుత్తమ ఆటగాళ్లంతా బరిలో నిలిచారు. ఈ సీజన్ మొత్తం ఫిట్‌నెస్‌తో ఉండి నిలకడగా రాణించడం ముఖ్యం. తర్వాతి రౌండ్‌లోనూ అగ్రస్థానంలో నిలిచేందుకు ప్రయత్నిస్తా. నాపై నమ్మకముంచి ఎంతో మంది భారత అభిమానులు ఇక్కడకు వచ్చారు. దానిని నిలబెట్టుకోగలిగినందుకు సంతోషం' అని నీరజ్ వ్యాఖ్యానించాడు.

చెన్నై 'డబుల్' ధమాకా

ఐపీఎల్ తాజా సీజన్‌లో ఇంటాబయటా ముంబై ఇండియన్స్‌పై చెన్నై సూపర్‌కింగ్సే ఆధిపత్యం కొనసాగించింది. నెల రోజుల క్రితం ముంబైని మరాఠా వేదికపై ఓడించిన ధోని సేన, ఇప్పుడు దాదాపు అదే ప్రదర్శనను పునరావృతం చేసింది. పైగా వరుసగా గత ఆరు సార్లు చెపాక్ మైదానంలో ముంబై చేతిలో ఎదురైన పరాజయాలకు ఈ గెలుపుతో బ్రేక్ వేసింది.

- 6 వికెట్లతో ముంబైపై గెలుపు
- రాణించిన పతిరణ, కాన్వే



'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' పతిరణ

చెన్నై: ఐపీఎల్‌లో హేమాహేమీ జట్లు ముంబై, చెన్నై మధ్య వరుసగా మరో మ్యాచ్ ఏకపక్షంగా ముగిసింది. శనివారం జరిగిన పోరులో చెన్నై 6 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌పై ఘన విజయం సాధించింది. మొదట రోహిత్ సేన 20 ఓవర్లలో 8 వికెట్లకు 139 పరుగులు చేసింది. నేహల్ వధేరా (51 బంతుల్లో 64; 8 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీ చేయగా...'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' మతీశ పతిరణ (3/15) దెబ్బ తీశాడు. సూపర్‌కింగ్స్ 17.4 ఓవర్లలో 4 వికెట్లే కోల్పోయి 140 పరుగులు చేసింది. డెవాన్ కాన్వే (42 బంతుల్లో 44; 4 ఫోర్లు), రుతురాజ్ గైక్వాడ్ (16 బంతుల్లో 30, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు.

రోహిత్ మళ్లీ విఫలం

ముంబై బ్యాటింగ్‌కు దిగడంతోనే కష్టాల్లో కూరుకుపోయింది. గ్రీన్ (6), ఇషాన్ (7), రోహిత్ (0)లు 14 పరుగుల స్కోరుకే పెవిలియన్‌లో కూర్చున్నారు. హైదరాబాద్ కుర్రాడు తిలక్‌వర్మ స్వల్ప గాయంతో బరిలోకి దిగలేకపోవడంతో మూడో స్థానంలో వచ్చిన కెప్టెన్ మళ్లీ డకౌటయ్యాడు. సూర్యకుమార్ (22 బంతుల్లో 26; 3 ఫోర్లు) తర్వాత స్టబ్స్ (21 బంతుల్లో 20; 2 ఫోర్లు)తో నేహల్ వధేరా ఇన్నింగ్స్‌ను కుదుటపరిచాడు. 123/4 స్కోరు దాకా బాగానే ఉన్నా... 14 పరుగుల వ్యవధిలోనే 4 వికెట్లను కోల్పోయింది.

చెన్నై సులువుగా...

చెన్నై ముందున్న లక్ష్యం 140 పరుగులు. ఇందులో సగంకంటే ఎక్కువ పరుగుల్ని ఓపెనర్లు రుతురాజ్, కాన్వే చేసేయడంతో ఛేదనలో సూపర్‌కింగ్స్ సాఫీగా సాగిపోయింది. కాన్వే నింపాదిగా ఆడుకుంటే... రుతురాజ్ ధాటిని ప్రదర్శించాడు. తర్వాత రహానె (17 బంతుల్లో 21; 1 ఫోర్, 1 సిక్స్), రాయుడు (12) తక్కువ స్కోర్లే చేసినా చెన్నైపై ఇదేమంత ప్రభావం చూపలేదు.

స్కోరు వివరాలు

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: గ్రీన్ (బి) తుషార్ 6; (బి) ఇషాన్ (సి) తీక్షణ (బి) చహర్ 7; రోహిత్ (సి) జడేజా (బి) చహర్ 0; నేహల్ (బి) పతిరణ 64; సూర్యకుమార్ (బి) జడేజా 26; స్టబ్స్ (సి) జడేజా (బి) పతిరణ 20; డేవిడ్ (సి) రుతురాజ్ (బి) తుషార్ 2; అర్షద్ (సి) రుతురాజ్ (బి) పతిరణ 1; ఆర్చర్ నాటౌట్ 3; చావ్లా నాటౌట్ 2; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 139. వికెట్ల పతనం:** 1-13, 2-13, 3-14, 4-69, 5-123, 6-127, 7-134, 8-137. **బౌలింగ్:** దీపక్ చహర్ 3-0-18-2, తుషార్ 4-0-26-2, జడేజా 4-0-37-1, అలీ 1-0-10-0, తీక్షణ 4-0-28-0, పతిరణ 4-0-15-3.

చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్: రుతురాజ్ (సి) ఇషాన్ (బి) చావ్లా 30; కాన్వే (ఎల్బీ) (బి) ఆకాశ్ 44; రహానె (ఎల్బీ) (బి) చావ్లా 21; రాయుడు (సి) గోయల్ (బి) స్టబ్స్ 12; దూబే నాటౌట్ 26; ధోని నాటౌట్ 2; ఎక్స్‌ట్రాలు 5; మొత్తం (17.4 ఓవర్లలో 4 వికెట్లకు) 140. **వికెట్ల పతనం:** 1-46, 2-81, 3-105, 4-130. **బౌలింగ్:** గ్రీన్ 1-0-10-0, ఆర్చర్ 4-0-24-0, అర్షద్ 1.4-0-28-0, చావ్లా 4-0-25-2, రాఘవ్ 4-0-33-0, స్టబ్స్ 2-0-14-1, ఆకాశ్ 1-0-4-1.



16 ఐపీఎల్‌లో రోహిత్ డకౌట్లు. ఎక్కువ సార్లు 'సున్నా' చేసిన ఆటగాడిగా అతను నిలిచాడు.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ర	పా	నె.ర.
గుజరాత్	10	7	3	0	14	0.752
చెన్నై	11	6	4	1	13	0.409
లక్నో	10	5	4	1	11	0.639
రాజస్తాన్	10	5	5	0	10	0.448
బెంగళూరు	10	5	5	0	10	-0.209
ముంబై	10	5	5	0	10	-0.454
పంజాబ్	10	5	5	0	10	-0.472
కోల్‌కతా	10	4	6	0	8	-0.103
ఢిల్లీ	10	4	6	0	8	-0.529
హైదరాబాద్	9	3	6	0	6	-0.540

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ర-రద్దు పా-పాయింట్లు, నె.ర.-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

గుజరాత్ × లక్నో (మధ్యాహ్నం గం. 3:30 నుంచి)
రాజస్తాన్ × హైదరాబాద్ (రాత్రి గం. 7:30 నుంచి)
స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

బింద్యారాణికి రజతం



జింజు (దక్షిణ కొరియా): మహిళల ఆసియా వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన బింద్యారాణి దేవి పతకంతో మెరిసింది. శనివారం జరిగిన 55 కేజీల విభాగం పోటీల్లో రెండో స్థానంలో నిలిచిన ఆమె రజతపతకాన్ని సొంతం చేసుకుంది. గత ఏడాది కామన్వెల్త్ క్రీడల్లో కూడా రజతం నెగ్గిన మణిపూర్ లిఫ్టర్ బింద్యా ఈ పోరులో క్లీన్ అండ్ జర్క్, స్నాచ్‌లలో కలిపి మొత్తం 194 కేజీల (83 కేజీలు + 111 కేజీ) బరువెత్తింది. చెన్ గ్వాన్ లింగ్ (చైనీస్ తైపీ -204 కేజీలు) స్వర్ణం గెలుచుకోగా, వో తి క్యూ ను (వియత్నాం - 192 కేజీలు) కాంస్యం గెలుచుకుంది.

ప్రిక్వార్టర్స్‌లో ఆకాశ్, నిశాంత్

తాష్కెంట్: పురుషుల ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు ఆకాశ్ సాంగ్వాన్, నిశాంత్ దేవ్ ముందంజ వేశారు. 67 కేజీల విభాగంలో ఆకాశ్ 5-0తో వు మింగ్కే (చైనా)పై... 71 కేజీల విభాగంలో నిశాంత్ 5-0తో లీ సంగ్‌మిన్ (కొరియా)పై ఘన విజయాలు సాధించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు. తర్వాతి మ్యాచ్‌లలో దులాత్ బెక్‌బావ్ (కజకిస్తాన్)తో ఆకాశ్... ఫొఖాహా నిదాల్ (పాలస్తీనా)తో తలపడతారు.

రన్నరప్‌గా బోపన్న జోడి



మాడ్రిడ్: ఏటీపీ మాస్టర్స్ 1000 టెన్నిస్ టోర్నీ మాడ్రిడ్ ఓపెన్‌లో టైటిల్ సాధించేందుకు బరిలోకి దిగిన భారత ఆటగాడు రోహన్ బోపన్నకు నిరాశే ఎదురైంది. శనివారం జరిగిన ఫైనల్లో ఏడో సీడ్ బోపన్న - మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడి ఓటమిపాలైంది. డబుల్స్‌లో జత కట్టిన సింగిల్స్ స్పెషలిస్టులు, రష్యాకు చెందిన కరెన్ ఖచనోవ్ - ఆంద్రీ రుబ్లెవ్ 6-3, 3-6, 10-3 స్కోరుతో బోపన్న - ఎబ్డెన్‌పై విజయం సాధించారు. 69 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో బోపన్న - ఎబ్డెన్ ద్వయం 4 ఏస్‌లు సంధించగా, రష్యా జంట 3 ఏస్‌లు కొట్టింది.

ఢిల్లీ ధనాధన్



సాల్ట్

- 183 పరుగుల లక్ష్యం 16.4 ఓవర్లలోనే ఉఫ్
- 7 వికెట్లతో బెంగళూరుపై జయభేరి
- చెలరేగిన సాల్ట్

న్యూఢిల్లీ: ఢిల్లీ క్యాపిటల్స్ ఆట ఈ మ్యాచ్ ముందు వరకు తీసికట్టుగానే ఉంది. గెలిచిన మ్యాచ్‌లలో కూడా అంతంతమాత్రం పడుతూ లేస్తూ సాగిన ఆటతో పట్టికలో చివరి స్థానంలో ఉంది. అయితే శనివారం కానీ బెంగళూరుపై దంచిన తీరు, లక్ష్యఛేదనలో దూకుడు మాత్రం ఈ సీజన్‌లో మేటి మ్యాచ్‌లలో ఒకటిగా నిలిపింది. మెరుపుల విందు పంచిన ఈ మ్యాచ్‌లో ఓపెనర్ ఫిల్ సాల్ట్ (45 బంతుల్లో 87; 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) విధ్వంస రచనతో ఢిల్లీ 7 వికెట్ల తేడాతో బెంగళూరుపై జయభేరి మోగించింది. మొదట బెంగళూరు 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. ఓపెనర్లు కోహ్లి (46 బంతుల్లో 55; 5 ఫోర్లు), డుప్లెసిస్ (32 బంతుల్లో 45; 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. మ్యాక్స్‌వెల్ (0) డకౌటైనా... మహిపాల్ (29 బంతుల్లో 54 నాటౌట్; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) దంచేయడంతో బెంగళూరు భారీ స్కోరు చేసింది. తర్వాత ఢిల్లీ 16.4 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఫిల్ సాల్ట్ ఉప్పెనకు వార్నర్ (14 బంతుల్లో 22; 3 ఫోర్లు, 1 సిక్స్), మార్ష్ (17 బంతుల్లో 26; 3 ఫోర్లు, 1 సిక్స్), రోసో (22 బంతుల్లో 35 నాటౌట్; 1 ఫోర్, 3 సిక్స్‌లు) కలిసి క్యాపిటల్స్‌ను గెలిపించారు.

7000 ఐపీఎల్‌లో 7 వేల పరుగులు పూర్తి చేసుకున్న తొలి ఆటగాడిగా కోహ్లి నిలిచాడు.

సిరాజ్ వర్సెస్ సాల్ట్

బెంగళూరు గత మ్యాచ్‌లో కోహ్లి-గంభీర్-నవీన్ ఘటన వివాదం రేపగా...ఇప్పుడు సిరాజ్ కూడా మైదానంలో ప్రత్యర్థి ఆటగాడిపై దూషణలకు దిగాడు. సిరాజ్ ఓవర్లో సాల్ట్ వరుసగా 6, 6, 4 కొట్టగా తర్వాతి షార్ట్ పిచ్ బంతిని అంపైర్ వైడ్‌గా ప్రకటించాడు. దాంతో సిరాజ్ దూసుకుపోయి సాల్ట్‌ను ఏదో అన్నాడు. వార్నర్ వారించే ప్రయత్నం చేసినా అతను ఆగలేదు. కెప్టెన్ డుప్లెసిస్ పరిస్థితిని చక్కదిద్దాల్సి వచ్చింది.

స్కోరు వివరాలు

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: కోహ్లి (సి) ఖలీల్ (బి) ముకేశ్ 55; డుప్లెసిస్ (సి) అక్షర్ (బి) మార్ష్ 45; మ్యాక్స్‌వెల్ (సి) సాల్ట్ (బి) మార్ష్ 0; మహిపాల్ నాటౌట్ 54; దినేశ్ కార్తీక్ (సి) వార్నర్ (బి) ఖలీల్ 11; రావత్ నాటౌట్ 8; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 181. వికెట్ల పతనం:** 1-82, 2-82, 3-137, 4-172. **బౌలింగ్:** ఖలీల్ 4-0-45-1, అక్షర్ 3-0-17-0, ఇషాంత్ 3-0-29-0, ముకేశ్ 3-0-30-1, మార్ష్ 3-0-21-2, కుల్దీప్ 4-0-37-0.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: వార్నర్ (సి) డుప్లెసిస్ (బి) హాజల్‌వుడ్ 22; సాల్ట్ (బి) కరణ్ శర్మ 87; మార్ష్ (సి) మహిపాల్ (బి) హర్షల్ 26; రోసో నాటౌట్ 35; అక్షర్ నాటౌట్ 8; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (16.4 ఓవర్లలో 3 వికెట్లకు) 187. వికెట్ల పతనం:** 1-60, 2-119, 3-171. **బౌలింగ్:** సిరాజ్ 2-0-28-0, మ్యాక్స్‌వెల్ 1.4-0-14-0, హాజల్‌వుడ్ 3-0-29-1, హసరంగ 4-0-32-0, కరణ్ శర్మ 3-0-33-1, మహిపాల్ 1-0-13-0, హర్షల్ 2-0-32-1.

సినిమా

ఆలస్యంగా వస్తున్న జవాన్

షారుక్ ఖాన్ హీరోగా నటించిన తాజా చిత్రం 'జవాన్'. ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటించగా, ప్రధాన పాత్రలో విజయ్ సేతుపతి, కీలక పాత్రల్లో సంజయ్ దత్, దీపికా పదుకోన్ నటించారు. తమిళ దర్శకుడు అట్లీ తెరకెక్కించిన ఈ 'జవాన్' సినిమాను షారుక్ భార్య గౌరీ ఖాన్ నిర్మించారు. కాగా ఈ సినిమాను తొలుత జూన్ 2న విడుదల చేయాలనుకున్నారు. కానీ సెప్టెంబరు 7న రిలీజ్ చేస్తున్నట్లు శనివారం ప్రకటించారు. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పెండింగ్ ఉండటం 'జవాన్' రిలీజ్ వాయిదా పడటానికి ముఖ్య కారణమని బాలీవుడ్ సమాచారం.



షారుక్ ఖాన్

అది మా అదృష్టం

- నిర్మాతలు ప్రియాంకా దత్, స్వప్నా దత్



ప్రియాంక, స్వప్న

''ఏ సినిమానీ చిన్న సినిమా, పెద్ద సినిమా అనలేం. ఆ తేడాలు మాకు లేవు. మంచి కథ చేయడం ముఖ్యం. 'ప్రాజెక్ట్ కె' (ఇందులో ప్రభాస్ హీరో) చాలా పెద్ద ప్రాజెక్ట్. కానీ మేము 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమాతో మొదలయ్యాం. మా జీవితం ఓ మలుపు తీసుకుంది ఆ చిత్రంతోనే. సో.. మా వరకు అది బిగ్ ఫిల్మ్. ఓ మంచి కథ చెప్పాలనే ఉద్దేశంతో 'అన్నీ మంచి శకునములే' సినిమా తీశాం'' అన్నారు నిర్మాత స్వప్నా దత్. సంతోష్ శోభన్, మాళవికా నాయర్ జంటగా నందినీ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'అన్నీ మంచి శకునములే'. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంకా దత్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 18న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో నిర్మాతలు స్వప్నా దత్, ప్రియాంకా దత్ చెప్పిన విశేషాలు.

- 'అన్నీ మంచి శకునములే' రెండు కుటుంబాల మధ్య జరిగే కథ. మంచి ఎమోషనల్ మూవీ. ఆడియన్స్ కంటతడి పెడతారు. దర్శకురాలు నందిని ఈ కథ చెప్పినప్పుడు అది కున్నూర్ బ్యాక్‌డ్రాప్‌లో లేదు. కథ రీత్యా ఆ లొకేషన్స్ అవసరం కాబట్టి అక్కడ తీశాం. హిల్‌స్టేషన్ బ్యాక్‌డ్రాప్‌లో ఓ ఫ్యామిలీ కథ తీయాలనే ఆశ 'అన్నీ మంచి శకునములే..'తో నెరవేరింది. ఈ సినిమా కోసం నందినీ విక్టోరియా అనే చిన్న ప్రదేశాన్ని సెట్ చేశారు. ఆడియన్స్‌ని మరో లోకంలోకి తీసుకెళ్లే సినిమా ఇది. ఇక ఈ సినిమాతో సంతోష్ శోభన్‌కు కొత్త ఇమేజ్ వస్తుందని నమ్ముతున్నాం. తన కెరీర్ మారుతుంది. నందినీ రెడ్డిగారి 'అలా.. మొదలైంది' చిత్రం యూత్‌ఫుల్ ట్రెండ్ సెట్టర్. 'కళ్యాణ వైభోగమే' కొత్తగా పెళ్లి చేసుకున్న జంట కథ. 'ఓ బేబీ' డిఫరెంట్ స్టోరీ. ఈ కోవలో 'అన్నీ మంచి శకునములే' చిత్రం ఓ డిఫరెంట్ ఫ్యామిలీ స్టోరీ. ఆడియన్స్‌కు ఈ సినిమా నచ్చుతుంది.
- దుల్కర్ పరభాష హీరో, ఖరీదైన లొకేషన్స్, మార్కెట్ ఎదురీత .. 'సీతారామం' సినిమా విషయంలో ఇలా ప్రతి అడుగూ ఓ సవాలే. కానీ నమ్మి చేశాం. విజయం సాధించింది. మనం నమ్మింది జరిగిందనే తృప్తి కలిగింది.
- ప్రతి సినిమాపై మాకు ఒత్తిడి ఉంటుంది. మా మనసుకు నచ్చిన కథలనే సినిమాలుగా తీస్తున్నాం. అయితే మేం ఇష్టపడి చేసిన చిత్రాలు ప్రేక్షకుల అభిరుచికి దాదాపుగా మ్యాచ్ కావడం అనేది మా అదృష్టంగా భావిస్తున్నాం.
- సినిమా ఇండస్ట్రీలో నాన్నగారు (నిర్మాత అశ్వినీదత్) 50 ఏళ్ళుగా నిలబడ్డారు. ఇప్పుడు ఆయన పిల్లలు సినిమాలు తీస్తున్నారు. ఆయన ఏ రోజూ లెక్కలు వేసుకుని సినిమాలు తీయలేదు. ఈ దారిలో మేం కూడా వెళ్తున్నాం. సినిమాల్లోకి వచ్చామంటే ప్యాషన్‌తోనే. లెక్కలు వేసుకుంటే సినిమాలు తీయలేం.
- అందరం చర్చించుకునే ఓ జడ్జిమెంట్‌కు వస్తాం. 'జాతిరత్నాలు' సినిమాను నేను (స్వప్న) ఓటీటీకి అమ్మేద్దాం అన్నాను. కానీ నాగీ ('మహానటి' ఫేమ్ దర్శకుడు నాగ్ అశ్విన్), ప్రియాంక ఆ సినిమాను నమ్మారు. 'ఈ సినిమా అయితే బ్లాక్ బస్టర్ అవుతుంది. పోతే మొత్తం పోతుంది. థియేటర్స్‌లో రిలీజ్ చేద్దాం' అన్నాడు నాగీ. సినిమా మంచి హిట్ అయింది. 'మహానటి'ని నేనెక్కువగా నమ్మాను. చాలా బాధ్యతతో ఆ సినిమా చేశాం. నాగీ నిర్ణయాలు మా బ్యానర్‌కు బలం.
- నిర్మాతలుగా మీరు కష్టపడుతున్నారు. నేను కూడా ఎందుకని మా చెల్లి (స్రవంతి) అన్నారు. ఇంట్లో పిల్లలు సేఫ్‌గా ఉన్నారు, అమ్మా, చెల్లి చూసుకుంటున్నారనే ధైర్యం ఉండబట్టే మేం సినిమాలు తీస్తున్నాం.

ట్రైలర్ రెడీ



ప్రభాస్

రామాయణం ఆధారంగా రూపొందిన తాజా చిత్రం 'ఆది పురుష్'. ఈ చిత్రంలో రాముడిగా ప్రభాస్, సీతగా కృతీసనన్, లక్ష్మణుడిగా సన్నీ సింగ్, హనుమంతుడిగా దేవదత్త, రావణుడిగా సైఫ్ అలీఖాన్ నటించారు. ఓం రౌత్ దర్శకత్వం వహించారు. భూషణ్ కుమార్, క్రిషణ్‌కుమార్, ఓం రౌత్, ప్రసాద్ సుతారియా, రాజేష్ నాయర్, వంశీ, ప్రమోద్‌లు నిర్మించిన ఈ చిత్రం జూన్ 16న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్ ఈ నెల 9న విడుదల కానుంది. 70 దేశాల్లో 'ఆది పురుష్' ట్రైలర్‌ను లాంచ్ చేసేలా చిత్ర యూనిట్ ఏర్పాట్లు చేస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: అజయ్-అతుల్, కెమెరా: కార్తీక్ పల్నాని.

ఆ రెసిపీ ఎవరికీ తెలియదు

- కృతీ శెట్టి

"నాకు షూటింగ్ లొకేషన్ హాలిడే స్పాట్‌లాంటిది. షూటింగ్ చేస్తుంటే ఆనందంగా ఉంటుంది. ఏ రోజైనా షూటింగ్ లేదంటే నాకు బోర్ అనిపిస్తుంది. అంతగా ప్రొఫెషన్ అంటే నాకు ప్రేమ" అన్నారు కృతీ శెట్టి. నాగచైతన్య సరసన కృతీ నటించిన 'కస్టడీ' ఈ నెల 12న విడుదల కానుంది. పవన్ కుమార్ సమర్పణలో వెంకట్ ప్రభు దర్శకత్వంలో శ్రీనివాసా చిట్టూరి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం విడుదల సందర్భంగా కృతీ శెట్టి చెప్పిన విశేషాలు.

● ముందుగా 'కస్టడీ' స్టోరీ లైన్ గురించి..

సాధారణంగా ఏ సినిమాలో అయినా విలన్‌ని చంపడం, ఓడించడం... కథ ఇలా ఉంటుంది. అయితే 'కస్టడీ'లో మాత్రం విలన్‌ను కాపాడటానికి హీరో ప్రయత్నిస్తుంటాడు. కొత్త స్టోరీ. చాలా ఆసక్తికరంగా ఉంటుంది.

● స్టోరీ లైన్ కొత్తగా ఉంది... మీ పాత్ర?

ఇందులో నటనకు మంచి స్కోప్ ఉన్న క్యారెక్టర్ చేశాను. సీరియస్‌గా నడుస్తున్న కథను నా పాత్ర బ్యాలెన్స్ చేయడమే కాకుండా స్క్రీన్‌ప్లేతో పాటు ప్రయాణం చేస్తుంది. నేనిప్పటివరకూ చేసిన సినిమాలన్నింట్లోకీ ఈ సినిమాలో చేసిన పాత్ర నిడివి ఎక్కువ.

● కానీ యాక్షన్ సినిమాల్లో హీరోయిన్‌కు తక్కువ ప్రాధాన్యత ఉంటుంది కదా?

అది కొంత నిజమే. అయితే 'కస్టడీ' యాక్షన్ సినిమా అయినప్పటికీ హీరోయిన్ క్యారెక్టర్ లెంగ్త్ ఎక్కువ. ఈ సినిమాలో నాకు నచ్చిన అంశం కూడా అదే. ఇంకో విషయం ఏంటంటే.. వేరే సినిమాలకు డ్యాన్స్ ప్రాక్టీస్ చేశాను. కానీ ఈ సినిమా కోసం జిమ్నాస్టిక్స్ ప్రాక్టీస్ చేశాను. అందుకే డైరెక్టర్ వెంకట్ ప్రభుగారితో ఈ సినిమా చూశాక హాలీవుడ్ నుంచి నాకు మార్వెల్ ఫిలింస్‌కి, డిస్నీ సంస్థ నుంచి ఫోన్ వస్తుందేమో అని సరదాగా అన్నాను.

● 'కస్టడీ'లో అండర్ వాటర్ యాక్షన్ సీన్స్ కూడా ఉన్నాయి. ఆ చిత్రీకరణ ఎలాంటి అనుభూతిని మిగిల్చింది?

ఈ యాక్షన్ సీన్స్ తీయడానికి 15 రోజులు పట్టింది. ఇందులో 5 రోజులు పూర్తిగా 20 ఫీట్ల వాటర్ పూల్‌లో షూటింగ్ చేశాం. తీసే ముందు రెండు రోజులు ప్రాక్టీస్ చేశాం. కొన్నిసార్లు 40 సెకండ్ల నుంచి ఒక నిమిషం వరకు ఊపిరి తీసుకోకుండా చేయాల్సి వచ్చింది. ఈ సీన్లలో చైతూ, సంపత్‌గారు, అరవింద్ స్వామిగారు, నేను ఉంటాం. అందుకే భయం వేసింది. ఎందుకంటే ఎవరికి 'అన్ ఈజీ'గా అనిపించినా మళ్లీ సీన్ తీయాల్సి ఉంటుంది. నా కారణంగా అలాంటి ఇబ్బంది ఎదురు కాకూడదని కోరుకున్నాను.

● 'బంగార్రాజు' తర్వాత నాగచైతన్యతో 'కస్టడీ' సినిమా చేశారు.. మీ కెమిస్ట్రీ గురించి?

చైతన్య నా ఫేవరెట్ కో-స్టార్, అలాగే తన వ్యక్తిత్వం అంటే నాకు చాలా ఇష్టం. జనరల్‌గా ఆఫ్ స్క్రీన్‌లో కో-స్టార్స్ మధ్య మంచి రిలేషన్ ఉంటే అది ఆన్ స్క్రీన్ మీద రిఫ్లెక్ట్ అవుతుంది. ఆఫ్ స్క్రీన్ చై, నా రిలేషన్ బాగుంటుంది. తనతో ఉన్న సాన్నిహిత్యం మా కెమిస్ట్రీని మరింత అందంగా పండించింది. కొన్నిసార్లయితే ప్రాక్టీస్ చేయకుండానే సహజంగానే నటించాం. చైతూతో ఆ కంఫర్ట్ ఉంటుంది.



● 'ఉప్పెన' తర్వాత మీరు చేసిన సినిమాలు పెద్దగా ఆశించిన ఫలితం సాధించలేదు. తప్పు ఎక్కడ జరిగిందో విశ్లేషించుకున్నారా?

'ఉప్పెన' తర్వాత 'శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు' వంటి మంచి సినిమాలు చేశాను. ఆ విషయం పక్కన పెట్టి ఫలితం గురించి చెప్పాలంటే.. పరిశ్రమలో ఎంతో అనుభవం ఉన్న నటులు ఉన్నారు. అయితే వారితో పాటు సక్సెస్ రెసిపీ ఎవరికీ తెలియదు. అది తెలిస్తే అన్నీ హిట్లే వస్తాయి. మా వంతుగా మేం చేయగలిగింది కష్టపడి పని చేయడమే. నేను చేసిన సినిమా ఫ్లాప్ అయినా పశ్చాత్తాపపడను. ఎందుకంటే ఆ సినిమా కూడా ఎంతో కొంత అనుభవాన్ని మిగుల్చుతుంది కదా. ఆ అనుభవం నా భవిష్యత్ సినిమాల ఎంపికకు పనికొస్తుంది. ప్రస్తుతం స్క్రిప్ట్ సెలక్షన్ విషయంలో ఇంకా జాగ్రత్తలు తీసుకుంటున్నాను.

● నటన కాకుండా మీకున్న వ్యాపకాలు?

దర్శకత్వం చేయాలనుంది. షూటింగ్ జరుగుతున్నప్పుడు డైరెక్షన్‌కి సంబంధించిన విషయాల మీద ఆసక్తి చూపిస్తుంటాను. సెట్స్‌లో అందరూ ఆటపట్టిస్తుంటారు.. అయితే పదేళ్ల తర్వాతే డైరెక్షన్ చేస్తాను.

● తదుపరి సినిమాల గురించి...

మలయాళంలో ఒక సినిమా, శర్వానంద్‌తో తెలుగులో ఒక సినిమా చేస్తున్నాను. మరికొన్ని ఉన్నాయి. వాటి వివరాలు త్వరలో చెబుతాను.

పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించాలి

- తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీఆర్



పాపారావు, కేటీఆర్, ఇళయరాజా, శ్రియ, షాన్, 'దిల్' రాజు

''దాదాపు 16 ఏళ్లుగా పాపారావుగారితో నాకు పరిచయం ఉంది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారునిగా చేశారాయన. పాపారావుగారు 'మ్యూజిక్ స్కూల్' సినిమా తీస్తున్నారని న్యూస్‌పేపర్స్‌లో చూసి తెలుసుకున్నాను. మంచిగా సినిమా చేయాలని కోరుకున్నాను. మ్యూజిక్ స్కూల్ ట్రైలర్, సాంగ్స్ బాగున్నాయి. ఈ సినిమా టైటిల్ 'మ్యూజిక్ స్కూల్'. కానీ నాకు ఇప్పుడు మ్యూజిక్ యూనివర్సిటీ (ఇళయరాజాని ఉద్దేశించి) పక్కన నిలబడే అవకాశం కలిగింది'' అని తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీఆర్ అన్నారు. శ్రియా శరన్, శర్మాన్ జోషి, షాన్ ప్రధాన పాత్రల్లో నటించిన ద్విభాషా (తెలుగు, హిందీ) చిత్రం 'మ్యూజిక్ స్కూల్'. ఇళయరాజా సంగీత సారథ్యంలో పాపారావు బియ్యాల స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 12న రిలీజ్ కానుంది. తెలుగురాష్ట్రాల్లో 'దిల్' రాజు, హిందీలో 'పీవీఆర్' ద్వారా ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో 'మ్యూజిక్ స్కూల్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకలో తెలంగాణ మంత్రి కేటీఆర్, ఇళయరాజా సంయుక్తంగా 'మ్యూజిక్ స్కూల్' ఆడియోను విడుదల చేశారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ – ''అయితే ఇంజనీర్ కావాలి.. లేకపోతే డాక్టర్ కావాలి అంటూ పిల్లల్లో ఆర్ట్స్ పట్ల ఉండే సృజనాత్మకను చంపేస్తున్నాం. అలా చేయకూడదు' అనే అంశంతో 'మ్యూజిక్ స్కూల్' సినిమా తీశామని పాపారావుగారు చెప్పారు. నా కొడుకుకి 17 ఏళ్లు. ఒక పాట పాడానని, రిలీజ్ చేస్తున్నానని మూడు నెలల క్రితం 'గోల్డెన్ అవర్' అనే ఆల్బమ్ కవర్ చూపించాడు. మ్యూజిక్‌లో శిక్షణ తీసుకోనప్పటికీ తన స్కిల్స్, వాయిస్ చూసి చాలా సర్‌ప్రైజ్ అయ్యాను. ఇలా చాలా మంది పిల్లల్లో ప్రతిభ దాగి ఉంటుంది. ఆ ప్రతిభను మనం తొక్కేయకుండా వారి (పిల్లలు) మనసుకు నచ్చింది చేసేలా ప్రోత్సహించాలంటూ ఈ 'మ్యూజిక్ స్కూల్' తీసినందుకు పాపారావుగారికి అభినందనలు'' అన్నారు. ''ఇరవయ్యేళ్ల క్రితం ఓ డాక్యుమెంటరీ తీశాను. అది చూసి రమేష్ ప్రసాద్‌గారు నాకు జాతీయ అవార్డు వస్తుందన్నారు. ఆయన చెప్పినట్లే ఆరు నెలల తర్వాత ఆ డాక్యుమెంటరీ ఫిల్మ్‌కి అవార్డు వచ్చింది. ఇళయరాజాగారి వద్దకు 'మ్యూజిక్ స్కూల్' స్క్రిప్ట్ తీసుకుని వెళ్లి, 'ఈ సినిమాలో 11 పాటలు ఉన్నాయి సార్' అనగానే.. పది నిమిషాల్లో ఓకే అన్నారు. ఇళయరాజాగారు ఈ ప్రాజెక్ట్‌లోకి రాకపోయి ఉంటే నేను రాసిన కొన్ని స్క్రిప్ట్స్‌లాగే ఈ కథని కూడా పక్కన పెట్టేవాడిని'' అన్నారు పాపారావు. ''ఓ సినిమాకు, ఓ ఐఏఎస్ ఆఫీసర్‌కు సంబంధం లేదు. ఎంతో ప్యాషన్ ఉండబట్టి పాపారావుగారు ఈ సినిమాను నిర్మించి, దర్శకత్వం వహించారు. పిల్లలకు, తల్లిదండ్రులకు ఈ సినిమా ఓ మంచి సందేశంలాంటిది. 'మ్యూజిక్ స్కూల్'ను స్కూల్స్‌లోనూ ప్రదర్శించాలనుకుంటున్నాం'' అన్నారు 'దిల్' రాజు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



యాదవ/31/5'7"/DBS Bank ఎంప్లాయి/4 L P/A గల వరునికి అందమైన డిగ్రీ వధువు కావలెను నో బ్రోకర్స్ డైరెక్ట్ సంప్ర: 9030665544, 9032055444 [H-781202]

గంగపుత్ర (బెస్త)/31y/5'9"/B.Com హైదరాబాద్‌లో Private Job, జీతం 30,000/- గల వరునికి తగిన వధువు కావలెను. స్వస్థలం కామారెడ్డి జిల్లా. Ph: 9393048048 [H-781202]

ముదిరాజ్/కట్నం ప్రసక్తిలేదు/M.Com / C. Govt.మేనేజర్/కెనరా బ్యాంక్/1 Lakh. PM /5'11"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-13755]

రజక/కట్నం ప్రసక్తిలేదు/B.Tech/C.Govt. ఇన్స్‌పెక్టర్/ఇన్‌కమ్‌టాక్స్ Dept/85000/-PM/ 5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-13755]

SC హిందూ మాల/M.Tech/Govt.Asst. ఇంజనీర్/సోషల్ వెల్ ఫేర్ Dept/1 Lakh. PM/6'ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8297439565 [HA-13755]

క్రిస్టియన్ మాల/కట్నం ప్రసక్తి లేదు/ B.Tech/C.Govt.బ్యాంక్ మేనేజర్/SBI/1 Lakh.PM/5'9"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13755]

మాదిగ/M.Tech / Govt.A.E / జెన్కో / 1 Lakh PM/5'10"ఎత్తు/28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9642469724 [HA-13755]

యాదవ/B.Tech (Civil)/ Govt. JE (Irrigation)/ 85,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8008965895 [HA-10768]

మాల క్రిస్టియన్/B.Com/ C. Govt. (Income Tax Inspector)/ 90,000/- pm/ 5'8" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-10768]

హిందూ మాదిగ/ కట్నం ప్రసక్తిలేదు/ 28/5'10"/B.Tech, MS/ SWE/4 Lakhs pm/ కోట్ల ఆస్తి గల వరునికి వధువు కావలెను. Ph: 8367619529 [HA-13758]

కాపు/కుల పట్టింపులేదు/2వ పెళ్లి/ పిల్లలు లేరు/47/5'10"/ PG/ Govt. Job/ 1 Lakh pm/ కోట్ల ఆస్తి గల వరునికి వధువు కావలెను. Ph: 8367619529 [HA-13758]

నాయుడు/42/5'9"/ బిజినెస్ & 36/5'10"/ MA, Ph.D, C. Govt., వెల్‌సెటిల్డ్ వరులకు సెటిల్డ్ అయిన వధువులు కావలెను. డైరెక్ట్ (నో బ్రోకర్స్). Ph: 9849236252, 9491113069 [HA-13758]

Mala Christian Groom/29 సం॥లు/5'10" ఎత్తు, ఫెయిర్, B.Tech, Govt. Job, వెల్‌సెటిల్డ్ వరునికి తగిన వధువు కావలెను. సంప్ర: 9985737295 [HA-13758]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: koreddy43@gmail.com, Facebook.com/koreddymarriagebureau

వధువు కావలెను

Reddy/B.Tech/MS/USA Citizen/1994/ 5'9"/120K/200Cr/5L/M Rentals/Needs India or USA alliance. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/USA / Citizen / BS/MS/Un Married/1988 / 6'/1Cr/yr/10Cr/Needs Married or Un Married. No Dowry. * Cont:K.C.Reddy-Hyd. Ph: 9347807015

Reddy/(Divorcee)B.Tech / MBA / 1994/ 5'10"/Job/300Cr.*Business/Hyd/1981/5'8/ 250 Cr. * 1979/5'9"/300Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech(VIT)/ MBA(IIM) / Hand some Boy/Business/1993/6' / 50Cr. * 1993/ 5'7"/50Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Business/B.Tech / MBA /1989/ 5'11" / 500Cr. *1990 / 6'/ 1000Cr. *1993/ 5'10" /500Cr. * Cont : K.C. Reddy-Mar-Bur-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/Now in Hyd/B.Tech/MS/H1/USA /1991/5'10"/200Cr/150K. *1992/6'/130K/ 10Cr. *Cont: K.C.Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech / MS / H1/USA/Very Handsome Boy/1992/5'9"/185K/50Cr. *Needs India or USA alliance * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/MBBS / PG/DM.*1994 / 5'10"/ 75Cr. *1993/5'10"/50Cr. *1989/5'9"/30 Cr. * 1995/5'10"/400Cr. *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309 / 9347807015

Reddy/IIT/ BITS / 1994/5'10"/35L/yr. *1992/5'9"/25L/yr. *32L/yr/1992/5'7"/USA-1992/400K. *1995/300K/5'7" *1994/5'7"/ 230K. * Cont: K.C.Reddy-Ph: 9849321309

Reddy/(Divorcee USA) B.Tech/MS/USA/ 1986/ 5'11"/350K/40Cr. *1986/6'/220K/15Cr. 1974/5'11"/50Cr. *1988/5'11"/200K/100Cr. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309

వరుడు కావలెను

Reddy/MBBS/MD/DM /Beautiful/ 1994/5'6"/200Cr/Needs any well settled. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/Most Beautiful/ 1997/5'5"/25Cr/Needs any well settled or USA alliance. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Beautiful/1997/5'5"/10Cr. * Needs USA or India well settled. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/B.Tech/MS/H1/USA/Royal Family/1990/5'8"/160K/30Cr & Needs India or USA well settled. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/IIT/B.Tech/MS/USA/1994/5'4 "/10Cr. *1996/5'7"/ *1997/5'4"/200K. * K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/Job/Hyd/B.Tech/1994/5'7"/2 0Cr. *1990/5'3"/50 Cr *1991/5'4"/10Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy / Most Beautiful (Divorcee)/ B.Tech/1988/5'6"/50Cr/5L/M Rental income/2.5 Cr-Bank Balance. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/Most Beautiful(Divorcee) B.Tech(CBIT) 1991/5'4"/ SWE/Hyd/ 10Cr. *Needs India or Abroad. *Cont: K.C. Reddy -Hyd Ph: 9347807015

Reddy/Most Beautiful/Rich/Family. *B.Tech /1993/5'3"/1000Cr. *1997/5'4"/ 100Cr. *1994/5'6"/100Cr. * Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309

Reddy/Most Beautiful/ V.Young/ 2001/ 5'3"/20Cr. *1998/5'4"/25Cr. *2002/ 5'7"/ 20Cr. *1998/5'7"/50Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

[D-512]

మాల/28/5'8"/ B.Tech Civil, TRANSCO AEE (Govt.), 14 Laksh P/A వరుడికి తగిన వధువు కావలెను. No Brokers. Ph: 9493285326 [HA-13758]

SC మాల & క్రిస్టియన్/M.Tech (IT) C.Govt. డిప్యూటీ మేనేజర్/SBI/ 10 Lakhs PA/5'9" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9676995093 [H-13761]

BC-B/2nd మ్యారేజ్/46/5'9" బిజినెస్ గల వరునికి తగిన వధువు కావలెను. కుల పట్టింపు లేదు. ఇల్లరికమైన ఓకే సంప్ర: Ph: 9440077219 [H-13761]

బ్రాహ్మణ/ 39Yr./ Height 5'9" ఫెయిర్ B.Sc., B.A., MA (Psychology) A WC & NIIT, లేట్ మ్యారేజ్ వరుడుకి తగిన వధువు కావలెను. ఫోన్: 8688671906. [HA-781672]

కాపు/41Yr./5'11"/Un Married Govt.ఆఫీసర్, 75000/- P.M. దృష్టి లోపం) గల వరునికి, వివాహం అయ్యేమైన 30 Yrs. పై బడిన Un Married హిందూ వధువు కావలెను. ఫోన్: 9177904999 (No Brokers). [HA-781672]

SC మాదిగ: 29సం॥/ 5'10"/ B.Tech/ MBA/ Govt Job 12-L P.A వెల్‌సెటిల్డ్ Family వరునికి తగిన వధువు కావలెను. Ph: 6281925716 [H-10924]

పద్మశాలి: 29సం॥/ 5'8"/ B.Tech/ IIT/ S/W/E Job 25-L P/A వెల్‌సెటిల్డ్ వరునికి తగిన వధువు కావలెను. Ph: 8897091964 [H-10924]

★★

రెడ్డి/32 సం॥/ 5:10/ ఫెయిర్/ MS USA/ 20L Per Year/2.5 కోట్లు ప్రాపర్టీ గల వరునికి డిగ్రీ చదివిన 26+ వయస్సు గల చురుకైన వధువు కావలెను. సంప్ర: 94932 42896 [G-795372]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS (USA), MBA (ISB), 29, 5' 11", Manager, 36 L P/A, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MTech (IIT), MS, 28, 6' 0", 293 K, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK BE (BITS), 28, 5' 10", SWE, 150 K Pounds, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA Citizen BS, 27, 6' 0", SWE, 200 K, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen BS, 23, 5' 10", Data Analyst, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK BE, MS, 24, 5' 8", 20 Crores, Fair & Slim, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5' 4", SWE, 20 L P/ A, 20 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 4", SWE, 72 K, 3 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 23, 5' 8", Engineer, 40 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 6' 0", Developer, 150 K, 5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK MBBS, MRCP, 44, 5'6", Doctor, 10 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru BE (IIT), MBA (IIM), 32, 5' 10", Manager, 34 L P/A. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 24, Manager, 8 L P/A, 1.5 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 25, 5' 4", SWE, 70,000 P/M, 50 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.


రెడ్డి MBBS, MD, 28, 5' 3", PG Doctor, 15 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 4", Engineer, 200 K, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

డైరెక్ట్: మంచి వ్యక్తికి ఆస్తి ఉన్న వధువు కావాలి. వయస్సు, కుల, మత పట్టింపులు లేవు. Ph: 9113679022 [WB-4408]

వరుడు కావలెను



No Caste bar, 1,2 వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే Ph: W: 7794960803 [H-796835]

2వ పెళ్లి డైవర్సీ: 36yrs/MCA చదివిన 15 కోట్ల ఆస్తి గల బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. కుల పట్టింపు లేదు (పిల్లలు ఉన్న & ఇల్లరికం అయినాOK) సంప్రదించండి: 9959815362 [H-797675]

సెకండ్ మ్యారేజ్/డైవర్సీ/45y/Environment Polution Control (Dept) E.E./1L PM/సొంత విల్లా/ 30 ఎ॥ పంట పొలాలు/కోట్ల ప్రాపర్టీగల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8977507606 [H-781202]

కాపు/విడో/50y/భీమవరం/Fair/Govt.లెక్చరర్/ 1L PM/Own House Rents Lands/Well Settled ఏ బాదరబందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. ఇల్లరికం OK. Ph: 7997175138 [H-781202]

కమ్మ/31/5'3"SWE. * కాపు/ 46/ 5'5"/MD రేడియాలజీ గల వెల్ సెటిల్డ్ వధువులకు తగిన వరులు కావలెను. Ph: 9618637613 [H-781202]

యాదవ/ఏకైక కుమార్తె/B.Tech/Govt. Asst. ఇంజినీర్ / జెన్కో / 65000/-PM/ 5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-13755]

క్రిస్టియన్ మాదిగ/ఏకైక కుమార్తె/ B.Tech /C.Govt. P.O/SBI బ్యాంక్/ 50,000/-PM/ 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-13755]

యాదవ/B.Tech(EEE)/C.Govt.Asst. మేనేజర్ / కెనరా బ్యాంక్/65000/-PM/ 5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [HA-13755]

హిందూ మాల/B.Tech/Govt.బ్యాంక్ P.O/గ్రామీణ బ్యాంక్/40,000/-PM/5'4" ఎత్తు /24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-13755]

వడ్డెర/B.Tech/C.Govt.బ్యాంక్ క్లర్క్ & క్యాషియర్/ SBI/ 45000/-PM/5'4" ఎత్తు / 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-13755]

యాదవ/B.Tech / C.Govt. Asst. Manager (Bank of Baroda)/ 50,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8008965895 [HA-10768]

మాల హిందూ/B.Tech / C.Govt. Scientist (DRDO) / 40,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9866034870 [HA-10768]

గౌడ/కుల ప్రసక్తిలేదు/B.Tech / C.Govt. Tax Asst. (Income Tax Dept.)/ 50,000/- pm/5'4"ఎత్తు/26సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8008965895 [HA-10768]

రెడ్డి:విడో/52y/ప్రాపర్ గుంటూరు సొంత అపార్ట్‌మెంట్స్/సొంత హాస్టల్స్/ రెంట్స్ మంచి ఆస్తి గల వధువుకి కుల ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. (అర్జెంట్) (నో బ్రోకర్స్) (ఇల్లరికం OK) 7799083500, 7386660643 [H-797675]

కుల పట్టింపులేదు: డైవర్సీ 2వ పెళ్లి/ 38yrs/ Govt ఎంప్లాయ్ 2,50,000/- (PM) బాగా స్థిరపడిన అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & ఇల్లరికం OK) సంప్రదించండి: 9502046384 [H-797675]

రెడ్డి: 40yrs/ కులపట్టింపులేదు/ Govt ఎంప్లాయ్ 70k (PM), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ, బిజినెస్ & 3 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం, 1st & 2nd మ్యారేజ్ OK) సంప్ర: 9492081545 [H-797675]

రజక/గుడ్ లుకింగ్/27/5'4"/ B.Tech/ SWE / వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [HA-13758]

కమ్మ/ చాలా అందమైన / 24/ 5'4" / B.Tech / SWE / కోట్ల ఆస్తి గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [HA-13758]

పద్మశాలి/చాలా అందమైన / 24/ B.Tech / SWE / కోట్ల ఆస్తి / గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [HA-13758]

రెడ్డి/విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తిలేదు/A:30, Qly: డిగ్రీ/ బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి 1st or 2nd మ్యారేజ్ వరుడు కావలెను. (ఇల్లరికం Ok). Ph: 9515673252 [HA-13758]

రెడ్డి/డైవర్సీ/60Y/5'4"/ బిజినెస్, సొంత ఇల్లు, రెంట్స్, పెన్షనర్, 5 ఎకరాల పొలం గల, ఆస్తి, కుల పట్టింపులేని వధువుకు వరుడు కావలెను. Ph: 7386647732 [HA-13758]

రెడ్డి: విడో/58yrs/Very Fair/Govt Retd/ సొంత ఇల్లు & రెంట్స్/ గల వెల్ సెటిల్డ్ పిల్లలులేని ఒంటరి వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. 9121509718 [H-781481]

OC : 48yrs/విడో/ Central Govt Job/ Own Rice Mill/ Suger Factory/ 18 Acres Land/ 5 Lac Income/ కోట్ల ప్రాపర్టీ కలిగిన వధువుకి FC/BC వరుడు కావలెను. 9989394054 [H-781481]

బ్రాహ్మణ: విడో/ 60Y/ తెల్లనిచాయ/ ప్రభుత్వ రిటైర్డ్/ సొంత ఇల్లు/ మంచి ఆర్థిక స్థోమత గల సాంప్రదాయ వధువుకు కులప్రసక్తిలేని వరుడు కావలెను. 8125891659 [H-781481]

పద్మశాలి: విడో/ 54Y/5'4"/VFair/ డిగ్రీ/ సొంత ఇల్లు/ కమర్షియల్ కాంప్లెక్స్/ 2 వాటాల ఇల్లు కల వధువుకి కుల, ఆస్తి పట్టింపులేని మధ్యతరగతి వరుడు కావలెను. 8688368288 [H-781481]

కులప్రసక్తి లేదు: 2వ పెళ్లి/B.Tech/ C.Govt. ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్/45000/- PM/ 5'4" ఎత్తు/ 29 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963757612 [H-13761]

SC మాల: ఏకైక కుమార్తె/M.Sc బయోటెక్/ C.Govt. టెక్నికల్ Asst/ FCI/ గ్రేడ్-II ఆఫీసర్/ 60,000/- PM/ 5'3" ఎత్తు/ 27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [H-13761]

SC మాదిగ: & క్రిస్టియన్/B.Tech, MBA/ C.Govt. డిప్యూటీ మేనేజర్/ SBI/ 65,000/- PM/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [H-13761]

కుల పట్టింపు లేదు: 48yrs / 2వ పెళ్లి/Govt. ఎంప్లాయి/ 40,000/- PM/ Own House గల వధువుకు వరుడు కావలెను. Ph: 8978651721 [H-13761]

క్రిస్టియన్ 2వ పెళ్లి/ కులప్రసక్తి లేదు/ B.Tech/ C.Govt. P.O / SBI / 55,000/- PM / 5'4" ఎత్తు / 33 సం॥ల పిల్లలు లేని అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9550650024 [H-13761]

కుల ప్రసక్తి లేదు: B.Tech/ Govt. Asst. ఇంజినీర్/ ట్రాన్స్‌కో/ 60,000/-PM/ 5'4" ఎత్తు/ 27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618579861 [H-13761]

SC మాదిగ: ఏకైక కుమార్తె /BE / C.Govt. Asst. మేనేజర్/ కెనరాబ్యాంక్/ 60,000/- PM/ 5'3" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7032058965 [H-13761]

2వ పెళ్లి/కులప్రసక్తి లేదు/35Yrs M.Sc.,M.Ed/ Govt.లెక్చరర్/ 1లక్ష (PM) 20 కోట్ల ఆస్తిగల పిల్లలు లేని తెల్లని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్నా & ఇల్లరికం OK) ఫోన్: 7729937291 [HA-781672]

రెండో పెళ్లి/కులపట్టింపు లేదు/54/5'3"/Govt./ 1L (PM) 2 కోట్లు & 45/5'2"/ Govt./80 వేలు/ కోటి & 36/5'4"/ 50వేలు/ 70 లక్షలు & 27/5'3"/40 వేలు/60 లక్షలు/"మాసీవ" ఫోన్:9291503949. [HA-781672]

కమ్మ 33సం॥/B.Tech సొంత ఇల్లు 8 ఎకరాల స్థిరాస్తి కలిగి తండ్రి లేని ఏకైక వధువుకు వరుడు కావలెను. (ఆస్తి కుల పట్టింపు లేదు) Send Photos Only Whatsapp ఫోన్: 7207516654. [HA-781672]

SC, మాల హిందు/డైవర్సీ, 37 సం॥లు, C. Govt. టీచర్ వధువుకు Any Govt. ఎంప్లాయ్/బిజినెస్ సెటిల్ అయిన 42 సం॥ల లోపు వరుడు కావలెను. డైరెక్ట్ కాల్. Ph: 7013362957 [HA-13772]

కాపు: CNB డైవర్సీ 40 సం॥ 5'4" సెంట్రల్ Govt Job 12-L P/A G+1 House వెల్‌సెటిల్డ్ అమ్మాయికి తగిన వరుడు కావలెను. 9390933661 [H-10924]

మాల: 26 సం॥ 5'4" B.Tech /IIT / 20-L P/A S/W/E Job అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. 7702195227 [H-10924]

★★

రెడ్డి, ఎం.డి, జనరల్ మెడిసిన్ చేసిన యువతికి 32 సం.లు వరుడు కావలెను. సెల్: 98481 67477. [T-998]

మాల క్రిస్టియన్ వయస్సు 42, H-5'3", B.Tech. వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ కావలెను. మాల క్రిస్టియన్ వయస్సు 43, MBBS డాక్టర్ వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్, డాక్టర్ కావలెను. నోబ్రోకర్స్ ✆ : 77949 11019 [R-1788]

వేదికలు



కుల పట్టింపు లేని అన్ని కులాల వారికి 1వ/2వ/లేట్/ విడో/విడోయర్/ ఒంటరి/ పెన్షనర్స్ (స్త్రీలకు & పురుషులకు) వ॥ 21-80 సం॥ పెళ్లి సంబంధాలు త్వరగా కుదుర్చబడును సంప్ర: 8374802603 [H-797675]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-781481]

ప్రీ. ప్రీ. ప్రీ.: రెడ్డి, కమ్మ, కాపు, వైశ్య, బ్రాహ్మణ & అన్ని కులాల NRI, డాక్టర్, Govt, 1వ, 2వ, లేటు, రిచ్‌మ్యారేజెస్ త్వరగా సెటిల్‌మెంట్కై సంప్ర: Ph: 9247217621 [H-13761]

Brahmin పెళ్లి సంబంధాలకై సంప్ర॥ Verified Profiles తో నమ్మకమైన సంస్థ *Nikhil. Ph:7093016945, Blue Trend Matrimonial (P) Ltd. [HA-13759]

Kamma-Kapu పెళ్లి సంబంధాలకై సంప్ర॥ Verified Profiles తో నమ్మకమైన సంస్థ *Nikhil. Ph : 7093016945, Blue Trend Matrimonial (P) Ltd. [HA-13759]

Reddy పెళ్లి సంబంధాలకై సంప్ర॥ Verified Profiles తో నమ్మకమైన సంస్థ *Nikhil. Ph: 7093016945, Blue Trend Matrimonial (P) Ltd. [HA-13759]

Madiga-Mala పెళ్లి సంబంధాలకై సంప్ర॥ Verified Profiles తో నమ్మకమైన సంస్థ *Shyam. Ph: 8522047149, Blue Trend Matrimonial (P) Ltd. [HA-13759]

Christian పెళ్లి సంబంధాలకై సంప్ర॥ Verified Profiles తో నమ్మకమైన సంస్థ *Shyam. Ph: 8522047149, Blue Trend Matrimonial (P) Ltd. [HA-13759]

శెట్టిబ(కోమట్ల)/ 33yrs/5'4"/Govt.జాబ్ వరునికి వధువు (CNB) కావలెను. * క్రిస్టియన్/ 51yrs/Govt.జాబ్ వధువుకు క్రిస్టియన్ వరుడు కావలెను. అన్ని కులాల సంబంధాలు చూడబడును. ప్రీ రిజి. Ph: 72072 11109 [HA-063]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ త్వరిత సంబంధాల కొరకు సంప్రదించండి : 9381553423 [HA-13737]

40 సం॥ వేలాది సంబంధాలు కుదిర్చిన సంస్థ కాకతీయ మ్యారేజెస్. అన్ని కులాల/కులాంతర సంబంధాలకై kaakateeya.com. Ph: 9121393060 [HA-10745]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ Sవాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-781479]

ఫాస్ట్ సెటిల్‌మెంట్ IInd Match విడో, డైవర్సీ 25 సం॥ నుండి 65 సం॥ వరకు S/W/E, PVT, Govt, మెడికో మొదలగు వారికి సంబంధములు చూడబడును. 9391646037 [H-10924]

పెళ్లి ప్రయత్నాలు చేసి విసిగిపోయారా? మేమున్నాము!! Only సాఫ్ట్‌వేర్, డాక్టర్స్, NRI, Govt. 20years గా Fast Settlement, పూర్ణ మాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1349]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-100]

★★

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 9885144375 / 8555980066 [HA-10770]

మాల క్రైస్తవ, హిందూ, వివాహ పరిచయ వేదిక 14-05-2023 ఆదివారం సా॥ 4 గం॥ నుండి 8 గం॥ వరకు AP సోషల్ సర్వీస్ సెంటర్, JVR నగర్, ఏలూరు ✆ 94405 45049 [B-1165887]

1వ, 2వ, తోడు, ఒంటరి, రిటైర్డ్ సంబంధాలు కలవు. అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర : 83095 25477 [V- 776914]

వరద గోదారి.. వయ్యారి కృష్ణమ్మ!

- 2001–11లో కన్నా 2011–21లో గోదావరిలో పెరిగిన వరద ప్రవాహం
- అదే సమయంలో కృష్ణాలో మందగించిన ప్రవాహం
- కృష్ణాలో అధిక నీటి వినియోగమే వరద తగ్గడానికి కారణం
- కేంద్ర జలసంఘం అధ్యయనంలో వెల్లడి

సాక్షి, అమరావతి: వరద ప్రవాహం గోదావరిలో క్రమేణ పెరుగుతుంటే.. కృష్ణా నదిలో క్రమేణ తగ్గుతోందని కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) వెల్లడించింది. గడచిన రెండు దశాబ్దాలలో దేశంలో హిమాలయ, ద్వీపకల్పంలోని ప్రధానమైన 13 నదుల్లో ప్రవాహాలపై సీడబ్ల్యూసీ అధ్యయనం చేసింది. ఆ నదీ పరివాహక ప్రాంతంలో అత్యంత దిగువన ఉన్న గేజ్ పాయింట్(ప్రవాహాన్ని లెక్కించే కేంద్రం)లలో నమోదైన గణాంకాల ఆధారంగా వరద ప్రవాహాలపై అధ్యయనం చేసింది. అంటే.. ఆ వరద జలాలన్నీ కడలిలో కలిసేవన్న మాట. ద్వీపకల్పంలోని గోదావరి, మహానదిలలో వరద ప్రవాహం పెరుగుతుంటే.. హిమాలయ నదులైన గంగా, బ్రహ్మపుత్రాల్లో వరద క్రమేణ తగ్గుతున్నట్లు ఆ అధ్యయనంలో వెల్లడైంది. దీనికి ప్రధాన కారణం ఉత్తర భారతదేశంలో 2001–11 మధ్య అధికంగా వర్షాలు కురవడం, 2011–21 మధ్య తక్కువగా వర్షాలు కురవడమేనని తేల్చింది.

గోదారిలో ఉరుకులు పరుగులు..

మహారాష్ట్రలో పశ్చిమ కనుమల్లో నాసిక్ వద్ద పురుడు పోసుకునే గోదావరి.. మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా 1,465 కి.మీ. దూరం ప్రవహించి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తుంది. గోదావరిపై పోలవరం ప్రాజెక్టు వద్ద సీడబ్ల్యూసీ చివరి గేజ్ పాయింట్ ఉంది. పోలవరం ప్రాజెక్టు వద్దకు 2001–11 మధ్య ఏటా సగటున 2,854 టీఎంసీల ప్రవాహం వస్తే.. 2011–21 మధ్య ఏటా సగటున 3,044.39 టీఎంసీల వరద వచ్చింది. వీటిని పరిగణనలోకి తీసుకుంటే.. గోదావరిలో వరద ప్రవాహం క్రమేణా పెరుగుతున్నట్లు స్పష్టమవుతోంది.

కృష్ణాలో వినియోగం పెరగడం వల్లే..

మహారాష్ట్రలో పశ్చిమకనుమలు మహాబలేశ్వర్ పర్వత శ్రేణుల్లో జన్మించే కృష్ణా నది.. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మీదుగా 1.400 కి.మీ. దూరం ప్రవహించి.. కృష్ణా జిల్లా హంసల దీవి వద్ద కడలిలో కలుస్తుంది. కృష్ణా నదిపై సాగర్‌కు దిగువన వాడపల్లి వద్ద సీడబ్ల్యూసీ గేజ్ పాయింట్ ఉంది. వాడపల్లి వద్దకు 2001–11 మధ్య ఏటా సగటున 662,55 టీఎంసీలు వస్తే.. 2011–21 మధ్య ఏడాదికి సగటున 458.78 టీఎంసీలు ప్రవాహమే వచ్చింది. అంటే కృష్ణాలో వరద ప్రవాహం క్రమేణ తగ్గుతున్నట్లు స్పష్టమవుతోంది. గోదావరితో పోల్చితే కృష్ణా నదిలో నీటి వినియోగం ఎక్కువ. కృష్ణా బేసిన్‌లోని రిజర్వాయర్ల నీటి నిల్వ సామర్థ్యం ఎక్కువే. రిజర్వాయర్లన్నీ నిండాక.. వరద జలాలు మాత్రమే దిగువకు వస్తాయి. కృష్ణాలో వరద తగ్గడానికి ఇదే కారణమని సీడబ్ల్యూసీ పేర్కొంది.

మధ్యవర్తిత్వానికి ఈ విచారణ అడ్డంకి కాదు

- తెలంగాణ, ఏపీ విద్యుత్ బకాయిల వివాదంపై హైకోర్టు
- రూ.6,757 కోట్లపై ఏపీకి అనుకూలంగా గతంలో కేంద్రం ఆదేశాలు
- దీనిపై హైకోర్టును ఆశ్రయించిన తెలంగాణ సర్కార్
- నోట్ ఫైల్ సమర్పించాలని తాజాగా కేంద్రానికి హైకోర్టు ఆదేశం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రవిభజన తర్వాత (2014–2017) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య నెలకొన్న విద్యుత్ బకాయిల వివాదాన్ని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునేందుకు ఈ విచారణ ఎలాంటి అడ్డంకికాదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. తెలంగాణకు కేంద్రం ఆదేశాలు జారీచేసే ముందు పరిశీలించిన రికార్డుల(నోట్ షీట్)ను న్యాయస్థానానికి సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన స్టాండింగ్ కౌన్సిల్ కేఎల్ఎన్ రాఘవేంద్రారెడ్డిని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ నాటికి నోట్‌షీట్‌ను అందజేయాలంది. విచారణను జూన్ 9వ తేదీకి వాయిదావేసింది. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ, ఏపీ మధ్య 'విద్యుత్'పంచాయితీ నడుస్తోంది. తెలంగాణ తమకు విద్యుత్ చార్జీలు బకాయి పడిందంటూ ఏపీ ఫిర్యాదు చేయడంతో కేంద్రం గతేడాది ఆగస్టులో కీలక ఉత్తర్వులిచ్చింది. ఏపీ వాదనతో ఏకీభవించిన కేంద్రం అసలు(రూ.3,442 కోట్లు), లేట్ పేమెంట్ సర్‌చార్జి కింద(రూ.3,315 కోట్లు) కలిపి మొత్తం రూ.6,757 కోట్లను ఏపీకి చెల్లించాలని తెలంగాణను ఆదేశించింది. 30 రోజుల్లోగా చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఏపీకి తక్షణమే బకాయిలు చెల్లించాలన్న కేంద్రం ఆదేశాలను సవాల్ చేస్తూ తెలంగాణ సర్కార్ హైకోర్టును ఆశ్రయించింది. కేంద్రం ఆదేశాలపై సీజే ధర్మాసనం స్టే విధించిన విషయం తెలిసిందే. అయితే ఈ పిటిషన్‌పై ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీ ధర్మాసనం ఇటీవల మరోసారి విచారణ చేపట్టింది. ఏపీ తరఫున సీనియర్ న్యాయవాది సీవీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ ఏపీ విద్యుత్ సంస్థలు ఆర్థికసాయం పొంది, విద్యుత్తును ఉత్పత్తి చేసి, తెలంగాణకు సరఫరా చేశాయన్నారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం విభజన సందర్భంగా ఏర్పడిన వివాదాస్పద సమస్యలకు మాత్రమే వర్తిస్తుందని, ఈ విద్యుత్ బకాయిలకు దానితో సంబంధం లేదన్నారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని నిబంధనల ప్రకారం బకాయిల వసూలుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నుంచి మాత్రమే ఆదేశాలు రావాలని, విద్యుత్ శాఖ కార్యదర్శికి ఆ అధికారంలేదని గతంలో తెలంగాణ వాదించింది. అయితే తెలంగాణ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ వాదనలు వినిపించాల్సి ఉండటంతో ధర్మాసనం విచారణను జూన్ 9కి వాయిదా వేసింది.

జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మహిళ మృతి

- సిబ్బంది నిర్లక్ష్యంపై బంధువుల ఆందోళన
- వైద్యుల సూచన పెడచెవిన పెట్టడం వల్లే అంటున్న సూపరింటెండెంట్

లబ్బీపేట(విజయవాడతూర్పు): శస్త్ర చికిత్స చేసిన కొద్ది సేపటికే మహిళ ఆకస్మికగా మృతి చెందిన ఘటన విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో శనివారం ఆందోళనలకు దారితీసింది. సేకరించిన వివరాల ప్రకారం.. నులకపేటకు చెందిన మహేశ్వరి(30)కి స్వరపేటికలో గడ్డ(మాస్) ఉండటంతో కొంత కాలంగా ప్రభుత్వాస్పత్రిలోని ఇఎన్‌టీ విభాగంలో చికిత్స పొందుతోంది. గర్భిణి కావడంతో గతంలో శస్త్ర చికిత్స చేయడం కుదరలేదు. రెండు నెలల కిందట ప్రసవం కాగా స్వర పేటికలోని గడ్డ కారణంగా తరచూ శ్వాస ఇబ్బందులు తలెత్తడంతో కొద్ది రోజుల కిందట మళ్లీ ఆస్పత్రిలో చేరింది. ఇఎన్‌టీ వైద్యులు శనివారం ఉదయం ఆమెకు శస్త్ర చికిత్స చేశారు. అనంతరం మూడు గంటల పాటు పోస్టు ఆపరేటివ్ వార్డులో అబ్జర్వేషన్‌లో ఉంచి, అనంతరం వార్డు మార్చారు.

టాయిలెట్‌కు వెళ్లొచ్చే సరికి..

ఈ క్రమంలో మహేశ్వరి సాయంత్రం 4 గంటల సమయంలో మూత్ర విసర్జన కోసం టాయిలెట్‌కు వెళ్లింది. తిరిగొచ్చే సరికి శ్వాస అందని పరిస్థితి తలెత్తింది. దీంతో అప్రమత్తమైన వైద్యులు ఆమెను వెంటనే ఐసీయూకు తరలించి వెంటిలేటర్‌పై ఉంచారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో ఆమె మృతి చెందింది. కాగా రోగి పరిస్థితి విషమంగా మారిన సమయంలో వార్డులో విధులు నిర్వహించే స్టాఫ్ నర్సు అక్కడ లేరని, పక్క వార్డుకు వెళ్లినట్లు మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. తాము ఎంత పిలిచినా రాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ఈ విషయంపై ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.సౌభాగ్యలక్ష్మిని వివరణ కోరగా, సర్జరీ అనంతరం బెడ్‌పై నుంచి ఎట్టి పరిస్థితుల్లో లేవొద్దని వైద్యులు రోగికి సూచించారని, కానీ ఆమె వినకుండా టాయిలెట్‌కి వెళ్లడంతో ఒక్కసారిగా పరిస్థితి విషమించినట్లు తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద ఎత్తున నిధులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ వార్డుల్లో రోగులను నిరంతరం పర్యవేక్షించాల్సిన స్టాఫ్ నర్సులు చేస్తున్న తప్పిదాల కారణంగా ఇలాంటి వివాదాలు చోటుచేసుకుంటున్నట్లు పలువురు పేర్కొంటున్నారు.

సబ్ జైలులో రిమాండ్ ఖైదీ ఆత్మహత్య



పులి కోటేశ్వరరావు మృతదేహం

అవనిగడ్డ: రిమాండ్ ఖైదీ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కృష్ణాజిల్లా అవనిగడ్డ సబ్ జైలులో శనివారం జరిగింది. ఇన్‌చార్జి సబ్ జైలర్ తెలిపిన వివరాలు ప్రకారం.. భార్య హత్య కేసులో ఉయ్యూరు మండలం కాటూరుకు చెందిన పులి కోటేశ్వరరావు(38)ను శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో అతడికి రిమాండ్ విధించగా మచిలీపట్నం సబ్‌జైల్‌లో ఖాళీ లేకపోవడంతో అతడిని అవనిగడ్డ సబ్ జైలుకు తరలించారు. శనివారం బాత్ రూం కోసమని బయటకు వచ్చిన కోటేశ్వరరావు బాత్ రూంలోనే లుంగీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోస్టుమార్టం నిమిత్తం కోటేశ్వరరావు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. వార్డర్ పెద్దిరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ రమేష్ తెలిపారు.

బహిరంగ చర్చకు సిద్ధం

మాజీ ఉప సభాపతి బుద్ధప్రసాద్‌కు ఎమ్మెల్యే సింహాద్రి సవాల్



జగనన్న లేఅవుట్లలో జరిగిన అభివృద్ధి ఫొటోలు చూపిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి

అవనిగడ్డ: నియోజకవర్గ ప్రజలకు, రైతులకు ఏ ప్రభుత్వ హయాంలో మేలు జరిగిందనే అంశంపై దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు ఎమ్మెల్యే సింహాద్రి సవాల్ విసిరారు. కృష్ణాజిల్లా అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి దానికి విమర్శలు చేసే బుద్ధప్రసాద్ మంత్రిగా, ఉప సభాపతిగా, అధికార భాషా సంఘం చైర్మన్‌గా నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. బుద్ధప్రసాద్ హయాంలో నాగాయలంక మండలంలో అవుట్‌ఫాల్ స్లూయిస్‌గేట్ల నిర్మాణం కోసం రూ.4.21 కోట్లు, కోడూరు మండలంలో రూ.10.63 కోట్లు నిధులు మంజూరైనా వాటిని నిర్మించకుండా డెల్టా ఆధునికీకరణ నిధులతో బుద్ధప్రసాద్ రహదారులకు రక్షణ గోడలు నిర్మించారని ఎద్దేవా చేశారు. రైతుల దుస్థితికి బుద్ధప్రసాద్ విధానాలే కారణమన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో ఏ ఒక్క రైతూ సాగునీటి కోసం ఇబ్బందులు పడలేదన్నారు. ఎదురుమొండి దీవుల్లో ఓట్లు వేయలేదని అక్కడ అభివృద్ధి జరగకుండా అడ్డుకున్న దెవరని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత దీవులో రహదారి పనులు జరిపించామని, ఎదురుమొండి వారధి మంజూరు చేయించామని ఇవన్నీ కంటికి కనబడటం లేదా అని నిలదీశారు. పాత ఎడ్లంక జగనన్న కాలనీలో మెరక పనులు జరగకుండా కోర్టుకు వెళ్లి ఆపించిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు. సమావేశంలో ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, సర్పంచ్ గొరుముచ్చు ఉమా తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

ఆర్ 5 జోన్‌పై సుప్రీం కోర్టులో రైతుల పిటిషన్

హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ ఎస్‌ఎల్‌పీ దాఖలు

సాక్షి, న్యూఢిల్లీ: రాజధాని ప్రాంతంఆర్ 5 జోన్‌లో పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించాలని, రాష్ట్ర ప్రభుత్వ జీవోలను రద్దు చేయాలని కోరుతూ అమరావతి రైతులు సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్‌ఎల్‌పీ) దాఖలు చేశారు. కాగా, ఇదే అంశంపై హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వలేదని, తగిన ఉత్తర్వులు ఇవ్వాలంటూ సర్వోన్నత న్యాయస్థానంలో గతంలో దాఖలు చేసిన పిటిషన్‌ను రైతులు వెనక్కి తీసుకున్నారు. హైకోర్టు ఇచ్చే ఉత్తర్వుల ఆధారంగా మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం అప్పట్లో అవకాశం కల్పించింది. ఇప్పుడు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వడంతో వాటిని సవాలు చేస్తూ అమరావతి రైతులు పిటిషన్ దాఖలు చేశారు.

అనంతపురం మహిళకు బాంబే బ్లడ్ గ్రూపు రక్తదానం



బాంబే గ్రూపు రక్తాన్ని అందజేస్తున్న సుమన్

కర్నూలు(హాస్పిటల్): లక్షల్లో ఒకరికి ఉండే బాంబేబ్లడ్ గ్రూపు రక్తాన్ని కర్నూలులో ఓ దాత ఇవ్వగా.. దానిని అనంతపురంలోని ఓ మహిళకు దానంగా పంపించారు. అనంతపురంలోని జయలక్ష్మి అనే గర్భిణి ఆరోగ్యం విషమించి రక్తం అవసరమైంది. ఆమెది బాంబే బ్లడ్ గ్రూపు కావడంతో స్థానికంగా లభించడం కష్టమైంది. ఈ పరిస్థితిల్లో ఆమె కుటుంబ సభ్యులు కర్నూలులోని డేనియల్ రాజు ఫౌండేషన్ ఫౌండర్ సుమన్‌కు ఫోన్ చేసి సాయం కోరారు. వెంటనే ఆయన నగరంలోని కర్నూలు బ్లడ్ బ్యాంక్‌కు ఫోన్ చేసి అక్కడ నిల్వ ఉన్న బాంబే బ్లడ్ గ్రూపు రక్తాన్ని అనంతపురానికి పంపించారు. అనంతపురంలో ఆ రక్తాన్ని జయలక్ష్మికి ఎక్కించిన అనంతరం ఆమె కోలుకుంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారం వ్యవధిలో ఇద్దరు రోగులకు బాంబే బ్లడ్ గ్రూపు రక్తాన్ని అందించినట్లు సుమన్ చెప్పారు.

సెలవిక.. శత్రుంజయ!

సేవల నుంచి నిష్క్రమించనున్న 'ఐఎన్ఎస్ మగర్' యుద్ధ నౌక

1987 నుంచి 36 ఏళ్ల పాటు భారత నౌకాదళంలో కీలక పాత్ర

- విశాఖ కేంద్రంగా 29 ఏళ్ల పాటు సేవలందించిన నౌక
- 2004 సునామీ సమయంలో అండమాన్‌లో 1300 మందిని రక్షించిన మగర్
- ఎల్‌టీటీఈ ఆపరేషన్, కోవిడ్ కాలంలో ఆపరేషన్ సేతులో ముఖ్యభూమిక
- నేడు కొచ్చిలో ఐఎన్ఎస్ మగర్‌కు ఘన వీడ్కోలు పలకనున్న భారత నౌకాదళం



ఐఎన్ఎస్ మగర్ యుద్ధ నౌక

సాక్షి, విశాఖపట్నం: నీటిలోనే కాదు.. నేలపైనా దాడిచేసే స్వభావం ఉన్న మొసలి (మగర్) లక్షణాల్ని పుణికిపుచ్చుకున్న ఆ యుద్ధ నౌక వస్తుందంటే శత్రువుల వెన్నులో వణుకు పుట్టేది. ఆయుధ సంపత్తిని మోసుకొస్తున్న ఆ నౌక కనిపిస్తే చాలు.. శత్రు సైన్యంతో పోరాడుతున్న బలగాలకు కొండంత ధైర్యం పోగవుతుంది. ఆపదలో ఉన్నవారికి ఆత్మీయత పంచుతూ.. విపత్తులో ఉన్నవారిని ఒడ్డుకు చేర్చుతూ.. 36 ఏళ్లపాటు భారత నౌకాదళానికి సుదీర్ఘ సేవలందించిన ఐఎన్ఎస్ మగర్ ఆదివారంతో విధులకు స్వస్తి పలకనుంది. వార్‌ఫేర్ వెసెల్‌గా అంతర్జాతీయ విన్యాసాల్లో సత్తా చాటిన మగర్‌కు భారత నౌకాదళం ఆదివారం ఘనంగా వీడ్కోలు పలికేందుకు సిద్ధమవుతోంది.

ఒడ్డుకు వచ్చి మరీ..

భారత నౌకాదళ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించిన ఉభయచర యుద్ధ నౌకల్లో కీలకమైనదిగా ఐఎన్ఎస్ మగర్ ఖ్యాతి ఆర్జించింది. విశాఖలోని హిందుస్థాన్ షిప్‌యార్డు సహకారంతో కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ (జీఆర్‌ఎస్ఈ)లో మగర్‌ని యాంఫిబియాస్ షిప్‌గా తీర్చిదిద్దారు. అంటే.. సాధారణంగా షిప్‌లు ఒడ్డు వరకూ రాలేవు. కానీ.. మగర్ మాత్రం ఒడ్డు వరకూ వచ్చి.. సైన్యానికి అవసరమైన ఆయుధ సంపత్తిని అందించగల సామర్థ్యాన్ని సొంతం చేసుకుంది. అందుకే.. దీనికి మగర్ (తెలుగులో మొసలి అని అర్థం) అనే పేరుపెట్టారు. 1987 జూలై 15న భారత నౌకాదళంలో ఈ షిప్ ప్రవేశించింది.

విశాఖ నుంచి సుదీర్ఘ సేవలు

తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రమైన విశాఖపట్నానికి ఐఎన్ఎస్ మగర్‌ని కేటాయించారు. ల్యాండింగ్ షిప్ ట్యాంక్(ఎల్ఎస్‌టీ) హోదాలో యుద్ధ ట్యాంకులు, ఆయుధాలు తీసుకెళ్లగల సామర్థ్యం దీని సొంతం. నలుగురు ల్యాండింగ్ క్రాఫ్ట్ వెహికల్ సిబ్బంది, అత్యవసర సమయంలో దళాల్ని మోహరించేందుకు మగర్ యుద్ధ నౌకను వినియోగించేవారు. శ్రీలంకలో ఎల్‌టీటీఈని నిరోధించే సమయంలో నిర్వహించిన ఆపరేషన్ పవన్‌లో మగర్ కీలక పాత్ర పోషించింది. నిరంతర పోరాటం చేసిన ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్(ఐపీసీకే)కు అవసరమైన సామగ్రిని అందించింది. వివిధ దేశాల్లో జరిగిన ద్వైపాక్షిక విన్యాసాల్లో మగర్ సత్తా చాటింది. 2006 ఫిబ్రవరి 22న విశాఖ తీరానికి 70 కి.మీ. దూరంలో మగర్ యుద్ధ నౌకలో ఘోర ప్రమాదం సంభవించింది. షిప్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ముగ్గురు నావికులు మృతి చెందారు. మరో 19 మంది గాయాల పాలయ్యారు. 2018వ సంవత్సరం వరకూ విశాఖ కేంద్రంగా సేవలందించిన మగర్‌ను 2018 ఏప్రిల్‌లో కొచ్చికి తరలించి.. మార్పులు చేర్పుల అనంతరం మొదటి స్క్వాడ్రన్ శిక్షణ నౌకగా సేవలు అందించింది.

సునామీలో విశిష్ట సేవలు

మగర్ అందించిన సేవల్లో ముఖ్యంగా 2004లో వచ్చిన సునామీ సమయమనే చెప్పుకోవాలి. ఎప్పుడు మళ్లీ సముద్రం ఉప్పొంగి.. విలయం వస్తుందో తెలీని సమయంలో ధైర్యంగా సాగర జలాల్లో ప్రయాణించిన మగర్.. అండమాన్ నికోబార్ దీవుల్లో చిక్కుకున్న 1,300 మందిని రక్షించి సురక్షిత ప్రాంతానికి తీసుకొచ్చింది. అంతేకాకుండా.. అక్కడి నుంచి వివిధ విపత్తు ప్రాంతాలకు తరలివెళ్లి నిరాశ్రయులుగా మిగిలిన వారికి సహాయక సామగ్రి అందజేయడంలోనూ కీలకంగా వ్యవహరించిన మగర్‌కు భారత రక్షణ దళం నుంచి అద్భుత ప్రశంసలందాయి. కోవిడ్ సమయంలో నిర్వహించిన ఆపరేషన్ సముద్ర సేతులోనూ మగర్ విశిష్ట పాత్ర పోషించింది. వివిధ ప్రాంతాల్లో ఉన్న భారతీయుల్ని స్వదేశానికి తీసుకురావడం, స్నేహపూర్వక దేశాలకు వైద్యసామగ్రి అందించడం మగర్ ద్వారానే సాధ్యమైంది.

మగర్ సామర్థ్యమిదీ..

నౌకాదళంలో సేవలు ప్రారంభం: 15 జూలై, 1987
పొడవు: 390 అడుగులు
వెడల్పు: 57 అడుగులు
డ్రాఫ్ట్: 13 అడుగులు
వేగం: గంటకు 28 కి.మీ.
ప్రయాణ సామర్థ్యం: ఏకధాటిగా 3 వేల మైళ్ల ప్రయాణం
ఆయుధ సామర్థ్యం: బీఈఎల్-1245 రాడార్ నావిగేటర్, నాలుగు బోఫోర్స్ 40 ఎంఎం గన్స్, 2 మల్టిపుల్ బ్యారెల్ రాకెట్ లాంచర్స్, ఒక సీ కింగ్ హెలికాప్టర్
వార్ ఫేర్ యూనిట్: 15 యుద్ధ ట్యాంకులు, 13 బీఎంపీ పదాతిదళ పోరాట వాహనాలు, 10 ట్రక్కులు, 8 భారీ మోటార్ వెహికల్స్‌తోపాటు 500 మంది సైనికుల్ని ఒకేసారి తీసుకెళ్లగల సామర్థ్యం దీని సొంతం.

నేడు కొచ్చిలో నిష్క్రమణం

నౌకాదళానికి 36 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలందించిన మగర్ యుద్ధ నౌకకు కొచ్చి పోర్టులో భారత నౌకాదళం ఘనంగా వీడ్కోలు పలికేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా నిర్వహించే డీకమిషన్ కార్యక్రమంలో ఐఎన్ఎస్ మగర్‌లో సేవలందించిన కెప్టెన్‌లు, అధికారులకు ఆత్మీయ సత్కారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 'అవర్ బోల్డ్ అండ్ బ్రేవ్ మగర్' పేరుతో షార్ట్ ఫిల్మ్‌ని ప్రదర్శించి యుద్ధ నౌకకు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు.

కోర్టు సిబ్బందిని కొట్టిన సీఐపై విచారణ

- అడ్వొకేట్ కమిషనర్, కోర్టు సిబ్బందిపై దాడి చేసిన హిందూపురం సీఐ ఇస్మాయిల్
- తీవ్రంగా పరిగణించిన హైకోర్టు.. సుమోటో పిల్‌గా పరిగణిస్తూ నిర్ణయం
- సోమవారం విచారణ

సాక్షి, అమరావతి: ఓ వ్యక్తి నిర్బంధం విషయంలో వాస్తవాలను తేల్చేందుకు నియమితులైన అడ్వొకేట్ కమిషనర్, అతనికి సహాయంగా వెళ్లిన కోర్టు సిబ్బంది, ఇతరులను అనంతపురం జిల్లా హిందూపురం వన్‌టౌన్ సీఐ ఇస్మాయిల్ కొట్టిన ఘటనను హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనపై అనంతపురం జిల్లా జడ్జి ఇచ్చిన నివేదికను సుమోటో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)గా మలిచింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, అనంతపురం రేంజ్ డీఐజీ, జిల్లా ఎస్పీ, సీఐ ఇస్మాయిల్ తదితరులను ప్రతివాదులుగా చేర్చింది. ఈ వ్యాజ్యంపై సోమవారం ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది.

విచారణ కోసం వెళ్లగా..

హిందూపురానికి చెందిన దేవాంగం గిరీష్ అనే వ్యక్తిని అక్కడ పోలీసులు అక్రమంగా నిర్బంధించారంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన హిందూపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సదరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వాస్తవాలను పరిశీలించి నివేదిక ఇచ్చేందుకు న్యాయవాది ఉదయ్‌సింహారెడ్డిని అడ్వొకేట్ కమిషనర్‌గా నియమించింది. గిరీష్ అక్రమ నిర్బంధంలో ఉంటే తీసుకురావాలని అడ్వొకేట్ కమిషనర్‌కు స్పష్టం చేసింది. 2022 అక్టోబర్ 21న ఉదయ్‌సింహారెడ్డి హిందూపురం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. అతనికి సహాయకులుగా కోర్టు సిబ్బంది, గిరీష్ తరఫు న్యాయవాది, అతని కుటుంబ సభ్యులు వెళ్లారు. గిరీష్ పోలీసుల నిర్బంధంలో ఉన్నారని, అతన్ని పోలీసులు కొట్టినట్టు అడ్వొకేట్ కమిషనర్ గుర్తించారు. అతనికి తక్షణమే చికిత్స అవసరమని, కోర్టుముందు హాజరుపరిచేందుకు తనవెంట పంపాలని ఇన్‌స్పెక్టర్‌ను ఉదయ్‌సింహారెడ్డి కోరారు. ఇందుకు నిరాకరించిన ఇస్మాయిల్, అడ్వొకేట్ కమిషనర్‌తో పాటు అతని వెంట ఉన్న వారిపై చేయి చేసుకున్నారు. దీనిపై ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సదరు ఇన్‌స్పెక్టర్‌ను వివరణ కోరారు. అయితే, సంతృప్తికరమైన సమాధానం ఇవ్వకపోవడంతో జడ్జి ఈ విషయాన్ని డీఐజీ దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాక ఈ విషయాన్ని జిల్లా జడ్జి, హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా జడ్జి సైతం హైకోర్టుకు ఓ నివేదిక పంపారు. ఈ సమయంలో అనంతపురం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిగా ఉన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ దీనిపై డీజీపీ వివరణ కోరాలని రిజిస్ట్రీని ఆదేశించారు. ఇది చాలా తీవ్రమైన వ్యవహారమని, ఇందులో న్యాయవ్యవస్థ ప్రతిష్ఠ ముడిపడి ఉన్నందున దీనిని సుమోటో పిల్‌గా పరిగణించాలని, తగిన ఉత్తర్వుల నిమిత్తం సీజే ముందుంచాలని జస్టిస్ దేవానంద్ రిజిస్ట్రీని ఆదేశించారు. ఆ తరువాత డీజీపీ స్పందిస్తూ.. బాధ్యులైన పోలీసులకు శిక్ష విధించామని, రెండేళ్ల పాటు ఇంక్రిమెంట్‌ను నిలుపుదల చేశామని కోర్టుకు నివేదించారు. జిల్లా జడ్జి నివేదికను పరిశీలించిన హైకోర్టు దీనిని సుమోటోగా పిల్‌గా పరిగణించాలని నిర్ణయించింది. ఆ మేరకు రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది.

50మంది డీఎస్పీల బదిలీ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 50మంది డీఎస్పీలను పోలీసు శాఖ శనివారం బదిలీ చేసింది. ఈ మేరకు డీజీపీ కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

బదిలీ అయిన డీఎస్పీల వివరాలు

పేరు	ప్రస్తుత పోస్టింగ్	బదిలీ అయిన స్థానం
ఎం.అంబికా ప్రసాద్	రామచంద్రాపురం	అమలాపురం
టీఎస్ఆర్కే ప్రసాద్	ఏసీబీ	రామచంద్రాపురం
ఎం.కిశోర్ కుమార్	మార్కాపురం	రాజమహేంద్రవరం ఈస్ట్
కె.హనుమంతరావు	పోలవరం	ఏసీపీ, విజయవాడ
బి.ఉమామహేశ్వరరావు	జమ్మలమడుగు	గుంటూరు వెస్ట్
ఎన్.సత్యానందం	వెయిటింగ్	పత్తికొండ
ఎ.శ్రీనివాసులు	పత్తికొండ	పోలవరం
ఎన్.నాగరాజు	ఏసీబీ	జమ్మలమడుగు
ఆర్.గోవిందరావు	మెరైన్ పోలీస్ (ఉత్తరకోస్తా)	విజయనగరం
ఎన్.కాళిదాస్	విజయనగరం	మెరైన్ పోలీస్(ఉత్తరకోస్తా)
టి.శ్రీనివాసులు	పీటీసీ	ధర్మవరం
ఇ.శ్రీనివాసులు	వెయిటింగ్	ఏలూరు టౌన్
సి.శరత్‌రాజ్‌కుమార్	ఏసీపీ(ట్రాఫిక్), విశాఖ	తాడేపల్లిగూడెం
జి.శివభాస్కర్‌రెడ్డి	రాజంపేట	కుప్పం
బి.జనార్ధన్‌రావు	ఏసీపీ, విజయవాడ	తెనాలి
పి.శ్రీధర్	వెయిటింగ్	బొబ్బిలి
కేవీ మహేశ్	వెయిటింగ్	నరసారావుపేట
ఎన్.భాస్కర్‌రెడ్డి	సీఐడీ	తిరుమల
జి.శివనారాయణస్వామి	ఏసీబీ	ఆదోని
వి.గిరిధర్	బొబ్బిలి	తిరుపతి
ఆర్.రామరాజు	వెయిటింగ్	కనిగిరి
బి.మోహన్‌రావు	ఇంటెలిజెన్స్	రైల్వే(విశాఖపట్నం)
టి.అశోక్‌వర్ధన్	ఒంగోలు	దర్శి
వి.నారాయణ స్వామిరెడ్డి	దర్శి	ఒంగోలు
టి.వెంకటేశ్వర్లు	సీఐడీ	బాపట్ల
ఎం.జాన్‌మనోహర్	వెయిటింగ్	ఏసీపీ(ట్రాఫిక్-1), విశాఖపట్నం
జి.రాజీవ్‌కుమార్	దిశ, కృష్ణా జిల్లా	ఏసీపీ(ట్రాఫిక్-2), విశాఖపట్నం
సీహెచ్ శ్రీనివాసరావు	విజిలెన్స్	దిశ, ఒంగోలు
ఎం.బాలసుందరరావు	ఇంటెలిజెన్స్	ట్రాఫిక్, గుంటూరు
టి.మోహన్‌రావు	వెయిటింగ్	ఎస్సీ, ఎస్టీ సెల్, కాకినాడ
డి.విశ్వనాథ్	వెయిటింగ్	ట్రాఫిక్, విజయనగరం
బి.వేణుగోపాల్	వెయిటింగ్	దిశ, పాడేరు
కె.స్రవంతి రాయ్	వెయిటింగ్	సీసీఎస్, విజయవాడ
ఎ.జెస్సీ ప్రశాంతి	వెయిటింగ్	సీఎస్‌బీ, విజయవాడ
ఎ.సుభాష్	వెయిటింగ్	ఎస్‌బీ, గుంటూరు
యు.నాగరాజు	వెయిటింగ్	దిశ, మచిలీపట్నం
జీఎం జయరామ్ ప్రసాద్	వెయిటింగ్	దిశ, కాకినాడ
జేవీ సంతోశ్	వెయిటింగ్	ఎస్‌బీ, నంద్యాల
జి.ఏలియా సాగర్	వెయిటింగ్	ఏపీఎస్పీ బెటాలియన్, విశాఖపట్నం
వై.హరినాథ్‌రెడ్డి	వెయిటింగ్	పీటీసీ, అనంతపురం
వి.శ్రీపాదరావు	వెయిటింగ్	డీఎస్పీ, ఇంటెలిజెన్స్
ఎస్.రామాకాంత్	వెయిటింగ్	దిశ, కడప
జె.శ్రీనివాసులు	వెయిటింగ్	పీటీసీ, ఒంగోలు
కేవీఎన్ ప్రసాద్	వెయిటింగ్	దిశ, పుట్టపర్తి
ఎం.రాజారావు	వెయిటింగ్	పీటీసీ, తిరుపతి
కేసీహెచ్ రామరావు	వెయిటింగ్	దిశ, గుంటూరు
కె.నాగేశ్వరరావు	వెయిటింగ్	దిశ, బాపట్ల
జీవీ రమణకుమార్	వెయిటింగ్	ఏపీఎస్పీ బెటాలియన్, కర్నూలు
ఐ.సుధాకర్ రెడ్డి	ఎస్‌బీ, తిరుపతి	దిశ, కర్నూలు
ఎన్.మురళీకృష్ణ	ఏపీఎస్పీ బెటాలియన్, విశాఖపట్నం	జీఎన్ఎస్, అనంతపురం

బాబు రాజకీయ క్రీడలు చెల్లలేదు

- రైతుల్ని రెచ్చగొట్టాలని ప్రయత్నించి అభాసుపాలయ్యారు
- రైతులు ఎదురు ప్రశ్నించడంతో పలాయనం చిత్తగించారు
- వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజం



సాక్షి ప్రతినిధి, నెల్లూరు: నీతి, నిజాయితీ, కనీస విలువల్లేని వ్యక్తి చంద్రబాబు అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులను రెచ్చగొట్టాలని ప్రయత్నించి అభాసుపాలయ్యారని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. నెల్లూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ.. రైతులతో అబద్ధాలు చెప్పించాలనే చంద్రబాబు రాజకీయ క్రీడలు చెల్లలేదన్నారు. రైతులు ఎదురు ప్రశ్నించడంతో చంద్రబాబు పలాయనం చిత్తగించారన్నారు. చంద్రబాబు కొందరి చేత రైతులకు నష్టం కలిగినట్టు చెప్పించాలని చూశారన్నారు. కానీ.. చంద్రబాబు మాటల్లో వాస్తవం లేదని రైతులే చెప్పారన్నారు. 2022-23 వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేయ డం లేదని బాబు అబద్ధాలు చెబుతున్నారన్నారు. టీడీపీకి చెందిన ఓ సానుభూతిపరుడి చేత అబద్ధం చెప్పించి లబ్ధి పొందాలని చూశాడని, అయితే.. రైతు వాస్తవం చెప్పడంతో నిజం బయటపడిందన్నారు. బస్తా ధాన్యానికి రైతు రూ.600 నష్టపోతున్నారని చంద్రబాబు అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారన్నారు. 2022-23 సీజన్‌కి పంటల బీమా కింద పంటలను గుర్తించలేదనేది ఏమాత్రం వాస్తవం కాదన్నారు. వైఎస్సార్ బీమా-2022 నవంబర్‌లోనే జీవో నంబర్ 66, 67 విడుదల చేశామని, వాస్తవాలు చూడలేకే బాబు పచ్చి అబద్ధాలు ఆడుతున్నారన్నారు. రైతులు చెల్లించాల్సిన ప్రీమియం సొమ్మును కూడా రాష్ట్ర ప్రభుత్వమే ఆయా కంపెనీలకు కడుతున్నట్టు చెప్పారు.

టీడీపీ బకాయిలనూ చెల్లించాం

టీడీపీ హయాంలో అప్పటి ప్రభుత్వం చెల్లించాల్సిన బీమా పరిహారం బకాయి రూ.715.84 కోట్లను తమ ప్రభుత్వం చెల్లించిందని మంత్రి కాకాణి తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న పంటల బీమా మోడల్‌ను అమలు చేయడానికి వివిధ రాష్ట్రాలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ వేదికలపై బీమా పథకం విశిష్టత గురించి అభినందించిందని గుర్తు చేశారు. అనేక రాష్ట్రాలు ఏపీ మాదిరిగా డిజిటల్ అగ్రి, నేషనల్ ఫార్మింగ్, ఆర్‌బీకే వ్యవస్థల ఏర్పాటుకు ఆలోచిస్తున్నాయన్నారు. అకాల వర్షంతో మినుము, వేరుశనగ, పెసర, మొక్కజొన్న, పండుమిర్చి, నువ్వులు, జీడి మామిడి, అరటి, నిమ్మ, టమోటా పంటలు ఏమేరకు నష్టపోయాయో గుర్తించినట్టు చెప్పారు. నష్టపోయిన పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించేలా చర్యలు చేపడతామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో మొక్కజొన్నతోపాటు తడిసిన, రంగుమారిన ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తున్నామన్నారు. సుమారు 2 వేల రైతుభరోసా కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ నెల 8వ తేదీ వరకు వర్షాలు ఉన్న నేపథ్యంలో నష్ట నివారణ చర్యల్లో ప్రభుత్వం అన్నిరకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తే ఏ శాఖ కొనుగోలు చేస్తుందో కూడా తెలియని వారు కూడా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అకాల వర్షం వల్ల జరిగే నష్టాన్ని పూడ్చేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు.

నాడు రైతులకు ఏం ఒరగబెట్టారు?

- చంద్రబాబుకు ఎమ్మెల్యే కన్నబాబు ప్రశ్న
- మామను, బంధువులను వాడుకొని వదిలేసిన బాబే సైకో
- టీడీపీ పాలనలో రైతులకు ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదు
- ప్రస్తుతం పంట నష్టానికి అదే సీజన్‌లో రైతులకు పరిహారం



బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): ఎక్కువకాలం ముఖ్యమంత్రిగా పని చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మళ్లీ అధికారంలోకి వస్తే కళ్లాలను నిర్మిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బాబు ముఖ్యమంత్రిగా పని చేసిన రోజుల్లో రైతులకు ఏం ఒరగబెట్టారో చెప్పాలని నిలదీశారు. ముఖ్యమంత్రిని సైకో అనడం సరైనది కాదని అన్నారు. ఎమ్మెల్యే కూడా కాలేని లోకేశ్ సైతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పిల్లనిచ్చిన మామను, బంధువులను అవసరానికి వాడుకొని వదిలేసిన సైకో చంద్రబాబేనన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రం కరువుతో అల్లాడిపోయిందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకపోవడానికి కారణమూ బాబేనని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ సంక్షేమ, అభివృద్ధి పాలనతో చంద్రబాబుకు రాజకీయంగా ఊపిరాడటంలేదని, మరోపక్క టీడీపీకి ఆయన కొడుకు లోకేశే భవిష్యత్తు లేకుండా చేస్తున్నాడని, దీంతో బాబులో ఫ్రస్టేషన్ రోజురోజుకూ పెరిగి పోతోందని చెప్పారు. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లేదంటున్న చంద్రబాబుని ఏమనుకోవాలో తెలియడంలేదన్నారు. ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తుంటే సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లేదనడం హాస్యాస్పదమన్నారు. గతంలో టీడీపీ హయాంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే ఒక్క రూపాయి కూడా ఇవ్వని పరిస్థితిని రాష్ట్ర రైతులు చూశారన్నారు. ప్రస్తుతం ఏ సీజన్‌లో పంట నష్టం సంభవిస్తే అదే సీజన్‌లో రైతుల ఖాతాల్లో నష్ట పరిహారం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు.

రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు పాకులాట

రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత



కొవ్వూరు: అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు పడుతుండగా, వారి వద్దకు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు వెళ్లి రాజకీయ లబ్ధి కోసం పాకులాడుతున్నారని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత విమర్శించారు. కొవ్వూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె శనివారం మాట్లాడుతూ చంద్రబాబు ఎన్ని కుయుక్తులు పన్నినా రైతులు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఇప్పటికే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలు నిర్వహించి ప్రతీ గింజ కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారని చెప్పారు. రంగుమారిన, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మిల్లర్లకు కూడా చెప్పారని తెలిపారు. తాము వడివడిగా ధాన్యం కొనుగోళ్లు చేస్తుంటే రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బందోబస్తు కోసం వచ్చిన పోలీసులను సైతం కించపరిచేలా చంద్రబాబు మాట్లాడటం దుర్మార్గమన్నారు. వ్యవసాయం దండగని నాడు చంద్రబాబు అంటే... దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఉచిత విద్యుత్, రుణమాఫీ అమలు చేసి వ్యవసాయాన్ని పండుగ చేసి చూపించారని గుర్తుచేశారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి హమాలీల ఖర్చులు, గోనెసంచులు, రవాణా చార్జీలు సైతం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి వనిత స్పష్టంచేశారు.

ఆర్బీకేలు దోపిడీ కేంద్రాలు

- ధాన్యం కొనుగోలులో పెరిగిన దళారుల జోక్యం
- అధికారంలోకి రాగానే పోలీసుల సంగతి చెబుతా
- చివరి రోజు పర్యటనలో ప్రతిపక్ష నేత చంద్రబాబు



నిడదవోలు మండలం కాటకోటేశ్వరంలో తడిసిన ధాన్యం పరిశీలిస్తున్న చంద్రబాబు

సాక్షి, రాజమహేంద్రవరం/కొవ్వూరు/చాగల్లు/నిడదవోలు రూరల్: 'ధాన్యం కొనుగోళ్లలో దళారుల జోక్యం ఎక్కువైంది. ఆర్బీకేలు దోపిడీ కేంద్రాలుగా మారాయి. కొన్న ధాన్యం నేరుగా మిల్లులకు పోవాల్సి ఉండగా.. ఆర్బీకేలకు ఎందుకు తీసుకెళ్తున్నారు? వ్యవస్థను నాశనం చేశారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే' అని ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. పంట అమ్మాలంటే లారీకి రూ.15,000 రైతులు ఇవ్వాలంటే ఎలా? అని ప్రశ్నించారు. ధాన్యానికి 20 సంచులు పంపిస్తే.. అందులో 10 చిరిగినవి ఉంటున్నాయని చెప్పారు. అదేమని ప్రశ్నిస్తే ధాన్యం పడిపోకుండా గడ్డి అడ్డం పెట్టండని చెబుతున్నారన్నారు. ఇంత దారుణం ఎక్కడైనా ఉంటుందా? అని నిలదీశారు. వీటన్నింటిపై సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో మూడవ రోజు శనివారం ఆయన చాగల్లు మండల పరిధిలోని చాగల్లు, ఊనగట్ల, ఎస్.ముప్పవరం, బ్రాహ్మణగూడెం, నిడదవోలు మండలం కాటకోటేశ్వరం, సమిశ్రగూడెం గ్రామాల్లో తడిసిన, మొలకెత్తిన ధాన్యం, పనలను పరిశీలించారు. పర్యటన ఆద్యంతం 'ఏయ్ విను.. నువ్వు ఉండవయ్యా..' అంటూ రైతులను బెదిరించడం, ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడమే అజెండాగా సాగింది. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. 'అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు అడ్రస్ లేరు. ఇలాంటి పరిస్థితుల్లో నేను కూడా రాకపోయుంటే రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి. లేదంటే పిచ్చిపట్టి తిరిగేవాళ్లు. నేనొచ్చే వరకు గోతాలకూ దిక్కులేదు' అని అన్నారు.

ప్రచారం కోసం పాకులాట

చంద్రబాబు మరోమారు పోలీసులపై విరుచుకుపడ్డారు. ఓ కానిస్టేబుల్ ఫొటోలు తీస్తుండగా ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులా.. వైసీపీ గుండాలా? అని ఆగ్రహంతో ఊగిపోయారు. అధికారంలోకి వచ్చాక వదలమని హెచ్చరించారు. కాటకోటేశ్వరం, సమిశ్రగూడెం గ్రామాల్లో ధాన్యం తడిసిపోయిన ముగ్గురు రైతులకు మాత్రమే చంద్రబాబు ఆర్థిక సాయం చేసి.. ఫొటోలు తీసుకుని ముందుకు సాగారు. దీంతో మిగతా రైతులంతా తీవ్ర నిరాశకు గురయ్యారు. మూడు రోజుల పర్యటన ముగించుకున్న చంద్రబాబు మధురపూడి ఎయిర్‌పోర్టు నుంచి హైదరాబాద్ బయలుదేరారు.

శ్రీశైలం ఘాట్‌లో టూరిస్టు బస్సు బోల్తా



ఘాట్ రోడ్డులో బోల్తా పడ్డ టూరిస్టు బస్సు

పెద్దదోర్నాల/శ్రీశైలం ప్రాజెక్ట్: వేగంగా వెళ్తున్న టూరిస్టు బస్సు బ్రేకులు ఫెయిలై అదుపు తప్పి లోయ పక్కనే రోడ్డుపై బోల్తా పడిన ఘటన శనివారం శ్రీశైలం ఘాట్ రోడ్డులోని చిన్నారుట్ల గిరిజనగూడెం సమీపంలోని దెయ్యాల మలుపులో చోటు చేసుకుంది. పెద్దదోర్నాల ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెందుగొండ మండలం మద్దుకూర్ గ్రామానికి చెందిన 80 మంది భక్తులు శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దర్శనార్థం శుక్రవారం రాత్రి రెండు టూరిస్ట్ బస్సుల్లో బయల్దేరారు. ఏపీ05టిజీ2907 టూరిస్ట్ బస్సులో 37మంది ప్రయాణికులు ఉన్నారు. శనివారం మధ్యాహ్నం బస్సు దయ్యాల మలుపు వద్దకు రాగానే బ్రేకులు ఫెయిలై బోల్తా పడింది. బస్సు వేగంగా వెళ్లి రక్షణ గోడను ఢీకొని లోయలో పడి ఉంటే భారీగా ప్రాణనష్టం జరిగేది. ప్రమాదంలో పాల్వంచకు చెందిన డ్రైవర్ షేక్ సయ్యద్, మద్దుకూర్‌కు చెందిన నాగలక్ష్మి, సరళ, శోభారాణి తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటు మరో 22 మంది స్వల్పంగా గాయపడ్డారు. 108 వాహనంలో 9 మంది క్షతగాత్రులను శ్రీశైలం దేవస్థానానికి చెందిన వైద్యశాలకు, మరో 17 మంది క్షతగాత్రులను శ్రీశైలం ప్రాజెక్టు కాలనీకి చెందిన ప్రభుత్వ వైద్యశాలలకు తరలించారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.